సమావేశము - V
వాల్యూం - I
నెం. 6

వెల : రూ. 125-00
21 మార్చి, 2025
శుక్రవారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

I. **సభా సమక్షంలో ఉంచే పత్రాలు.** ... 1

II. **2025-26 సంవత్సరానికిగాను వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్) :** ... 2
2025-26 సంవత్సరానికిగాను వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ

III. **ప్రభుత్వ బిల్లులు:** ... 91

1. 2025, తెలంగాణా న్యాయవాదుల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు (2025 సం.వు. ఎల్.ఎ. బిల్లు నెం.6) పరిశీలన మరియు ఆమోదం.

2. 2025, తెలంగాణా న్యాయవాదుల గుమాస్తాల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు (2025 సం.వు. ఎల్.ఎ. బిల్లు నెం.7) పరిశీలన మరియు ఆమోదం.

IV. **వాయిదా ప్రతిపాదన** ... 99

V. 2025-26 సంవత్సరానికిగాను వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ కొనసాగింపు

VI. 2025-26 సంవత్సరానికిగాను వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్) పై జరిగిన సాధారణ చర్చకు ఉప ముఖ్యమంత్రి (ఆర్థిక - ప్రణాళిక మరియు ఇంధన) గారి ప్రత్యుత్తరం. ... 104

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి వి.ఎన్.ప్రసన్నకుమారి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎస్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్ శ్రీ సి.కె. వినోద్‌కుమార్ శ్రీమతి బి. ప్రమీల శ్రీ ఆర్. రమణయ్య శ్రీ సిహెచ్. నాగరాజు శ్రీ పి. వెంకటేశం శ్రీ మహమ్మద్ హమీదుద్దీన్ శ్రీ పి. వి.సునీల్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వరరెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(3వ శాసన సభ)

(ఐదవ సమావేశం – ఆరవ రోజు)

శుక్రవారం, మార్చి 21, 2025

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

***

MR.SPEAKER:- All the papers listed in the Agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE

1. A copy of the **3rd Annual Report and Accounts of the of the Telangana State Leather Industries Promotion Corporation Limited, for the year, 2017-18,** as required under Section 395(1) (b) of the Companies Act, 2013 along with reasons for delay.

2. A copy in each of **the 1st, 2nd and 3rd Annual Reports of the Telangana State Civil Supplies Corporation Limited, for the years, 2015-16, 2016-17 and 2017-18 respectively** as required under Section 395 of the Companies Act, 2013 along with reasons for delay.

ANNOUNCEMENT

I am to announce to the House that the following Bills will be taken-up for Consideration and Passing by the Assembly today, the 21st March, 2025 and the Amendments to the Bills will be received up to 11-30 A.M today.

1. THE TELANGANA ADVOCATES' WELFARE FUND (AMENDMENT) BILL, 2025 (L.A. BILL NO. 6 OF 2025.)

2. THE TELANGANA ADVOCATES' CLERKS' WELFARE FUND (AMENDMENT) BILL, 2025 (L.A. BILL NO. 7 OF 2025.)

I am to announce to the House that the **Demand No. XXXIII – Irrigation and Command Area Development** and also **Demand No. XXXVIII - Civil Supplies Administration** will be taken up for Discussion, Consideration and Passing on 26.03.2025 instead of 22.03.2025.

I am also to announce to the House that the Cut Motions to the Demands for Grants for the Budget 2025-26 will be received by the Secretary to State Legislature, up to 5.00 P.M today, the 21st March, 2025.

MR.SPEAKER: Now, General Discussion on Annual Financial Statement (Budget) for the year 2025-26. Sri Harish Rao garu.

శ్రీ టి. హరీష్ రావు (సిద్ధిపేట):- ధన్యవాదాలు అధ్యక్షా. Before I go to Budget speech, ఒక చిన్న

రిక్వెస్ట్ అధ్యక్షా. ఎందుకంటే, బడ్జెట్ అనేటువంటిది ఈ శాసనసభకు చాలా ముఖ్యమైనది అధ్యక్షా. మన శాసనసభ నిర్వహించే అతిముఖ్యమైన కార్యక్రమాలలో బడ్జెట్ పాసింగ్ అనేది, one of the important Agenda items. నా రిక్వెస్ట్ ఏమంటే అధ్యక్షా, కొంచెం సమయమివ్వండి. నిన్న భట్టీగారి 72 పేజీల ఉపన్యాసాన్ని చాలా శ్రద్ధగా విన్నాం. 500ల పేజీల పెన్‌డ్రైవ్ కూడా ఇచ్చారు. నిన్న మీరు మాకు సెలవు కూడా ఇచ్చారు. మీరు బాగా ప్రిపేర్ కండి, చదువుకుని రండి అని మీరు సెలవిస్తే, ఆ 500ల పేజీల పెన్‌డ్రైవ్ చదువుకున్నాం. 72 పేజీల ప్రసంగాన్ని బాగా విన్నాం.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:- (మైకు లేకుండా) అందరూ వెళ్ళిపోయారు కదా హరీష్‌రావు గారూ.

శ్రీ టి. హరీష్ రావు:- నేను చివరి దాకా ఉన్నాను. నేనున్నా అన్నా. నేను మాట్లాడేదే ఇందుకు సార్. నా అప్పీల్ అదే చెబుదాం అనుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్...

శ్రీ టి. హరీష్ రావు:- ఎందుకంటే అధ్యక్షా, మేము స్కూలుకి పోయేటప్పుడు, కాలేజీలో ఉన్నప్పుడు ఇంత శ్రద్ధగా చదివినమో, లేదో గానీ, ఈ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం, ఈ రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని బాగా ప్రిపేర్ అయి వచ్చినం.

నా రిక్వెస్ట్ ఏమిటంటే, భట్టీ గారు చాలా అనుభవజ్ఞులు. బాగా సమాధానం చెప్పగలిగిన శక్తివంతులు. కాబట్టి, మధ్య మధ్యలో ఈ మినిస్టర్స్ ఇంటరప్షన్స్ లేకుండా చూడాలని నేను సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

ప్రభుత్వానికి ఓపిక ఉండాలి శ్రీధర్‌బాబు గారూ. మీకు సహనశీలత ఉండాలి. సహనశీలత ఉండాలి, ఓపిక ఉండాలి. అందువల్ల, నేను మీతో కోరేది...

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

చూడండి అధ్యక్షా, నేను స్టార్ట్ చేయకముందే ఇట్లా డిస్టర్బ్ చేస్తే ఎట్లా? అధ్యక్షా.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

ఇట్లయితే ఎట్లా? అధ్యక్షా. నేనేమంటున్నానంటే...

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్... ప్లీజ్.., కోమటిరెడ్డిగారూ.. ప్లీజ్...

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, నేననేది ఒక్కటే అధ్యక్షా. నేను మాట్లాడినదానిలో... మీరు మధ్య మధ్యలో ఇంటరప్షన్స్ కాకుండా, గౌరవనీయులు ఉపముఖ్యమంత్రి గారు తమ సమాధానంలో మీరు మాకు చెప్పండి. గట్టిగా చెప్పండి. ఎల్.ఏ. మినిస్టరు గారు మాట్లాడినా మాకు అభ్యంతరం లేదు. భట్టీ గారు మాట్లాడితే అభ్యంతరం లేదు, వారు బడ్జెట్‌కు సంబంధిత మంత్రి. కానీ మిగతా మంత్రులు డిస్టర్బ్ చేసి.., ఎందుకంటే, వాళ్ళ పద్దులు వచ్చినప్పుడు వాళ్ళని మాట్లాడుకోమనండి గానీ, డిస్టర్బెన్స్ లేకుండా చూడాలని నేను తమకి విజ్ఞప్తి చేస్తున్నాను.

(శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు శ్రీ డి.శ్రీధర్‌బాబు గారు తనకు మాట్లాడేందుకు మైకు ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరుతూ తమ స్థానంలో లేచి నిలబడ్డారు)

అదిగో, స్టార్ట్ అయ్యింది...

SRI D.SRIDHAR BABU:- (HON'BLE MINISTER FOR LEGISLATIVE AFFAIRS):- Nothing Sir, మీ సలహాలు, సూచనలనే అందరం కూడా పాటించాలని కోరడానికే. అధ్యక్షా, మీద్వారా అర్థవంతమైన చర్చ జరగాలని మేము కూడా ఆశిస్తున్నాం. సీనియర్ శాసనసభ్యులు, వారు మాట్లాడే సందర్భంలో అంతా కూడా సత్యం మాట్లాడతారనే ఆశిస్తున్నాం.

(సభలో నవ్వులు)

సరే, వాస్తవాలకు దగ్గరగా ఉండే అంశాలు మాట్లాడినా కూడా మా వాళ్ళందరూ హర్షిస్తారు. నిబంధనల ప్రకారం, ఆ పరిధిలో మాట్లాడమనండి సార్, ఎంత సేపైనా మాట్లాడమనండి. We will welcome because his input is also required. వారు సీనియర్ శాసనసభ్యులు. డెఫినెట్‌లీ, ఆయనకున్న అనుభవం కూడా మాకు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాం. డెఫినెట్‌లీ ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నం.., కానీ, మీరు కూడా క్రోడీకరించి మాట్లాడండి. ఎందుకంటే, మీకు అనుభవం ఉంది గనుక

దీర్ఘంగా మాట్లాడకుండా..., మేము చెప్పే పది వాక్యాలని ఒక్క వాక్యంలో చెప్పగలిగే శక్తి మీకుంది. ఆవిధంగా మాట్లాడితే మనకు సమయం కూడా వృథా కాకుండా ఉంటుందని నేను గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు:- శ్రీధర్‌బాబు గారంత తెలివితేటలైతే లేవు అధ్యక్షా,

(సభలో నవ్వులు)

ఆయన చాలా తెలివిగలవాడు. అదేం మాట్లాడాలో మరి రాసిస్తే, అదైనా చదివేస్తాం చప్పుడు చేయక. అధ్యక్షా, మా ప్రసంగం ఎట్లుంటది? భట్టీగారు చెప్పిన ప్రసంగాన్నిబట్టి మా ప్రసంగముంటది.

అధ్యక్షా, ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌తో కలిపి ముచ్చటగా మూడు బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి నా అభినందనలు. అదేవిధంగా, భారతదేశంలోనే అత్యధికంగా 14 సార్లు బడ్జెట్ ప్రణాళికలు రూపొందించి, రికార్డు సృష్టించిన మన రాష్ట్ర ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు గారికి కూడా నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

10.10 ఉ. అధ్యక్షా, బడ్జెట్ ప్రసంగంలో నిజాలను ప్రచారంలో పెట్టాలని భట్టిగారు నీతులైతే బాగానే చెప్పారు. ఈ సంవత్సరం భట్టిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్ గట్టి బడ్జెటా, వట్టి బడ్జెటా అనేది పరిశీలించేముందు భట్టిగారు గత సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ఒకసారి సమీక్షించుకుందాం. Before we go to this year.. గత సంవత్సరం భట్టిగారు పెట్టిన బడ్జెటు ఎలా ఉంది, దానిని సమీక్షించుకొని నేనీ సంవత్సరం బడ్జెట్‌లోకి వస్తాను. వారప్పుడు ఏమన్నారంటే..

(ఈ సందర్భంలో సభ్యులు హరీష్‌రావు గారు గత సంవత్సరం బడ్జెట్ ప్రసంగం కాపీని చూపుతూ)

భట్టిగారూ.. మీ దగ్గర గత సంవత్సరం బడ్జెట్ ప్రసంగం కాపీ ఉందా? పంపించాలా? నా స్పీచ్ మొత్తం ఈ ప్రసంగం నుంచే ఉంటుంది, పంపించమంటే ఒక కాపీ పంపుతాను..గత సంవత్సరం భట్టిగారు ఇదే సభలో పోయినసారి ఏం చెప్పారంటే, పేజి నెం.6, పదేండ్ల తరువాత వాస్తవానికి దగ్గరగా ప్రణాళికాబద్ధమైన బడ్జెటును తొలిసారిగా మా ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిందని అన్నారు. ఇది అబద్ధమూ, నిజమూ ఇప్పుడే తేల్చేద్దాం.

గత బడ్జెట్‌లో రూ.2,91,159 కోట్లని గొప్పగా చెప్పుకున్నారు. ఇది వాస్తవిక అంచనాలని చెప్పారు. నేను ఆరోజే చెప్పాను, ఇది అవాస్తవిక అంచనాలు, ఇది రీచ్ కాదు అని నేను ఆరోజే ఈ సభలో చెప్పాను. ఇవాళ రివైజ్డ్ ఎస్టిమేట్‌లో ఏం పెట్టారు? 27వేల కోట్ల రూపాయలు తక్కువ చేసి చూపారు.

ముఖ్యమంత్రిగారు నిన్నో, మొన్నో ఎక్కడో మాట్లాడుకుంటూ, మా బడ్జెట్ 60-70 వేల కోట్ల రూపాయల లోటు ఉంటోందని సెలవిచ్చారు. అంటే, గతంలో మీరు చెప్పిన అంచనా అవాస్తవము అని ఈరోజు తేలిపోయింది.

First, they promise reforms, అంటే కాంగ్రెస్‌కు సూట్ అయ్యే ఒక కోట్ చెబుతాను. First, they promise reforms; then, they reform their promises. పైన చెప్పిని కొటేషన్ ఎవరు చెప్పారో గానీ కాంగ్రెస్ పార్టీకి బాగా సూట్ అయితది. ఎన్నికల ముందు మార్పు పేరిట వాగ్దానాలిచ్చారు, ఎన్నికలయ్యాక ఆ వాగ్దానాలను ఏమార్చారు. సింపుల్‌గా, సూటిగా చెప్పాలంటే ఎన్నికల ముందు ఏమన్నారు? LRS వద్దు, no LRS, no BRS అన్నారు, LRS ఉచితంగా చేస్తామన్నారు. కానీ ఇప్పుడేమంటున్నారంటే, ముక్కుపిండి LRS వసూలు చేస్తాం, LRS కట్టాల్సిందేనని పేద ప్రజల రక్తమాంసాలు పీల్చి LRS వసూలు చేస్తా ఉన్నారు.

రెండవది, ఆనాడు భట్టిగారు, సీతక్కగారు, ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు ఫార్మాసిటీకి మేము భూములు సేకరిస్తా ఉంటే, ఆరోజక్కడ పాదయాత్ర చేసి పచ్చని భూములెలా తీసుకుంటారు? మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఫార్మాసిటీ భూములు తిరిగి వాపసు ఇస్తామన్నారు. ఈరోజేమంటున్నారు, ఇంకా 14 వేల లాక్కుంటాం, 16 వేలు ఇచ్చుడు లేదు కానీ ఇంకా 14 వేలు లాక్కుంటామని చెప్పి బలవంతంగా రైతుల నుంచి భూములు సేకరించి ఆ ఫార్మాసిటీ పేరును అందంగా ఫ్యూచర్ సిటీ అని చెప్పి పెట్టి తిరిగి భూములు లాక్కుంటున్నారు. ఆనాడు నిరర్థకమైన ఆస్తులు అమ్మితే ప్రభుత్వ భూములు ఎలా అమ్ముతారు, ఇది పెద్దలు ఇచ్చిన ఆస్తి, రేపు బొందపెట్టనీకి జాగా ఉండదని గంభీరమైన

ఉపన్యాసాలు చేశారు. ఇవాళేమంటున్నారు, బరాబర్ భూములమ్ముతామంటున్నారు. ఇవాళ 30 వేల కోట్ల రూపాయల భూములు అమ్మకానికి పెట్టినారు. అంటే, అప్పుడేమో they promised reforms; now, they reform their promises ఈ రకంగా ఉంది.

ఇకపోతే, గత సంవత్సరం బడ్జెట్‌లో చెప్పిన కొన్ని విషయాలు పరిశీలిద్దాం. గత సంవత్సరం భట్టిగారు చెప్పిన బడ్జెట్‌లో పేజి నెం.15 భట్టిగారు చూసుకోండి.. పేజి నెం.15లో ఏమన్నారంటే, 'రైతుకు నిజమైన మేలు జరగాలనే ఉద్దేశ్యంతో మా ప్రభుత్వం ఒక్కసారి రూ.31 వేల కోట్ల ఋణ మాఫీ చేయాలని సంకల్పించింది. ఇప్పటికే ఇచ్చిన మాట ప్రకారంగా, రూ.2 లక్షల ఋణ మాఫీకి అవసరమైన రూ.31 వేల కోట్లను సమీకరించుకున్నాం'. అంటే, డబ్బులు రెడీగా పెట్టుకున్నారు. ఈసారి బడ్జెట్‌లో ఏం చెప్పారు, రూ.20 వేల కోట్లు మాత్రమే చేశారని చెబుతున్నారు.

(సిగ్గు, సిగ్గు అంటూ బీఆర్ఎస్ సభ్యులనుండి నినాదం)

పోనీ, మిగతావి ఎప్పటిలోగా చేస్తారో చెప్పడం లేదు. ఆ ఉపన్యాసంలో భట్టిగారు ఎంత దూరం పోయి మమ్మల్ని విమర్శించారంటే సిగ్గుచేటు.. చేతకానమ్మకు మాటలెక్కువ అన్నట్లు, ఋణ మాఫీలో పూర్తిగా విఫలమైన గత ప్రభుత్వ నాయకులు మా చిత్తశుద్ధిని శంకిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు శతవిధాల ప్రయత్నం చేస్తున్నారంటున్నారు. ఇవాళ ఎవరు చేతకాని వారు? ఇవాళ చేతకాని వాళ్ళెవరూ? మాట తప్పిన వాళ్ళెవరూ? చిత్తశుద్ధి లేనివాళ్ళెవరో ఈ శాసనసభ సాక్షిగా రాష్ట్ర ప్రజలందరికీ అర్థమైంది కదా? ఏమైంది రూ. 31 వేల కోట్లు? నిధులు సమీకరించు కున్నామని మీ ప్రసంగంలో చాలా గట్టిగా చెప్పారు కదా? ఏమైంది భట్టిగారు అని చెప్పి నేను అడుగుతా ఉన్నాను. అదే విధంగా పేజి నెం. 17, రైతు భరోసా పేరిట ఎకరానికి రూ.15 వేలు చెల్లిచడం మా ప్రభుత్వ సంకల్పం అన్నారు. ఏమైంది మీ సంకల్పం? ఎక్కడికి పోయింది మీ రైతు భరోసా? పథకం పేరు మార్చారు తప్ప రూ. 15 వేలు ఇవ్వలేదు. పోయిన బడ్జెట్ స్పీచ్‌లో రూ. 15 వేలు ఇస్తామని చెప్పి స్పష్టంగా మీ ఉపన్యాసంలో చెప్పారు. వానకాలం ఎగబెట్టిను, యాసంగికి రూ.12 వేలన్నారు, ఆ రూ.12 వేలు సగం మందికి కూడా ఇవ్వని పరిస్థితి ఉన్నది.

పేజి నెం.27లో బడ్జెట్‌లో రైతులతోబాటు, కౌలు రైతులకు గతంలోకన్నా భిన్నంగా రైతు భరోసా సహాయాన్ని ఇవ్వడానికి మార్గదర్శకాలు చేసుకున్నాం అన్నారు. కౌలు రైతులకు రైతు బీమా కూడా ఇస్తామని ఎంత గొప్పగా చెప్పారు. అది విన్న కౌలు రైతుల గుండెలుప్పొంగినాయి ఆరోజు. కానీ ఇవాళ అదే కౌలు రైతుల గుండెలు అవిసిపోతున్నాయి. ఇప్పుడేమంటున్నారు, రైతులు, కౌలు రైతులు మీరే ఇద్దరు చూసుకోవాలని చెప్పి వ్యవసాయ మంత్రిగారు సెలవిచ్చారు. కౌలు రైతుల బీమా గురించైతే మొత్తానికే మరిచిపోయారు. ఈసారి బడ్జెట్‌లో కౌలు రైతుల ప్రస్తావనే లేకుండాపోయింది.

పేజి నెం.19లో భట్టిగారు ఫసల్ బీమా పథకంలో చేరాం, అమలు చేస్తాం. రైతులకు పైసా ఖర్చు లేకుండా మొత్తం ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందంటే మేము కూడా సంతోషంగా ఇక్కడ కూర్చొని బల్లలుకొట్టినాం. సంతోషడ్డాం. బడ్జెట్‌లో రూ.1300 కోట్లు పెట్టామని చెప్పారు. మరి ఏమైంది? ఒక్క రూపాయి విడుదల చేసింది లేదు. ఫసల్ బీమా అమలు చేసింది లేదు. వడగండ్ల వాన వల్లనో, అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు కన్నీళ్లే మిగిల్చారు తప్పా, ఒక్క రూపాయి కూడా ఈ ప్రభుత్వం బీమా కింద చెల్లించలేదని చెప్పి నేను మనవి చేసుకుంటున్నాను.

ఇక మహిళల గురించి. మహిళల గురించి భట్టిగారు 34వ పేజిలో చాలా గొప్పగా చెప్పారు. పేజి నెం.34లో 'వచ్చే ఐదు సంవత్సరాలలో లక్ష రూపాయల వడ్డీ లేని ఋణాలు అందించాలని మా ప్రభుత్వం సంకల్పించింది' ఇది పోయిన బడ్జెట్‌లో చెప్పారు, ఈ బడ్జెట్‌లో చెప్పారు. నిజాలేంటి అధ్యక్షా? ఈ ఆర్థిక సంవత్సరంలో వడ్డీ లేని ఋణాలకు సంబంధించి ఈరోజు వరకు ఒక్క రూపాయి కూడా ఈ ప్రభుత్వం విడుదల చేయలేదు. వడ్డీలేని ఋణాల పరిమితిని గత ప్రభుత్వంలో మేమిచ్చిన ఐదు లక్షల రూపాయలకంటే ఎక్కువ పెంచింది లేదు. ఇదే గత శాసన సభలో మేమడిగిన ప్రశ్నకు సమాధానంగా ఐదు లక్షల రూపాయలవరకు మాత్రమే వడ్డీ లేని ఋణం వర్తిస్తుందని అసెంబ్లీలో చెప్పారు. ఇదే అసెంబ్లీలో నేనడిగిన ప్రశ్నకే

మీరు మహిళలు తీసుకున్న మొత్తం ఋణాలకు వడ్డీ లేని ఋణం ఇస్తారా? ఏ రకమైన పద్ధతుల్లో మీరు మహిళలకు వడ్డీ లేని ఋణం అందిస్తారంటే, ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన G.O.No.27, dt.12.03.2015 లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ. ప్రకారమే ఐదు లక్షల రూపాయల వరకు మాత్రమే వడ్డీ లేని ఋణం వర్తిస్తుందని ఇదే అసెంబ్లీలో చెప్పారు. మరి ఇదే అసెంబ్లీలో భట్టిగారు లేసి మహిళలు తీసుకున్న మొత్తం ఋణాలకు వడ్డీ లేని ఋణం వర్తిస్తుంది అంటున్నారు. అంటే, మహిళా మంత్రి సీతక్కగారు చెప్పింది నిజమా? ఆర్థిక మంత్రి భట్టిగారు చెప్పింది నిజమా? ఎంతకాలం మహిళలను ఈ రకంగా మోసం చేస్తారు? నేను భట్టిగారిని సూటిగా అడుగుతా ఉన్నాను. మహిళా సంఘాలు తీసుకున్న మొత్తం ఋణానికి వడ్డీ లేని ఋణం వర్తించినట్లయితే ఆ ఉత్తర్వులు సభ ముందు పెట్టండి. ఆ ఉత్తర్వులు మాకందించండి. లేదంటే, ఈ సభను తప్పుదోవ పట్టించినందుకు, మహిళా లోకాన్ని మోసం చేసినందుకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని చెప్పి నేను డిమాండ్ చేస్తున్నాను.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులచే హర్షధ్వానాలు)

తన బడ్జెట్ ప్రసంగంలో పోయిన సారి, ఈసారి పేజి నెం.35లో స్కూల్ యూనిఫాములు కుట్టినటువంటి మహిళా సంఘాలకు కుట్టు ఛార్జీల క్రింద రూ.50/- నుంచి రూ.75/- పెంచాం, రూ.75/- మహిళా సంఘాలకు అందించామని చెప్పి బడ్జెట్ ప్రసంగంలో పోయినసారి చెప్పారు, ఈసారి కూడా చెప్పారు. నేను భట్టిగారిని అడుగుతా ఉన్నా, ఈ రాష్ట్రంలో ఏ ఒక్క గ్రామంలో నైనా, ఏ ఒక్క మహిళా సంఘానికైనా రూ.75/- కుట్టుకూలి అందించి ఉంటే, ఆ మహిళా సంఘం పేరు, ఆ గ్రామం పేరు చెప్పండి, లేదా క్షమాపణ చెప్పండని నేను కోరుతా ఉన్నాను.

ఇకపోతే ఇందిరమ్మ ఇండ్లు.. బడ్జెట్ బుక్‌లో పోయినసారి పేజి నెం.27... పేజి నెం.27లో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున 4,50,000 ఇండ్లు కడుతామని దానికి బడ్జెట్‌లో నిధులు పెట్టామని చెప్పారు. మేము కూడా బల్లలు కొట్టినాం, వారు కూడా బల్లలు కొట్టారు. నిజంగానే ఇళ్ళు వచ్చేసినాయనుకున్నాం. 16 నెలల కాంగ్రెస్ పాలనలో నాలుగున్నర లక్షల ఇండ్లు కాదు కదా నాలుగు ఇండ్లు కూడా కట్టలేదు.

(షేమ్, షేమ్ అంటూ బీఆర్ఎస్ సభ్యుల నుండి నినాదం)

నేను భట్టిగారిని అడుగుతున్నాను. పోనీ, మీ మధిరలో ఎక్కడైనా ఒక్క ఇళ్లు కట్టారా? చెప్పండి ఎక్కడ కట్టారో, పోదాం, చూద్దాం. ఒక్క ఇళ్ళైనా కట్టారా ఏడాది కాలంలో అని నేను అడుగుతా ఉన్నాను.

10.20 ఉ. ఇంకా బాధ కలిగేది ఈ రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, మా బిడ్డ ఉపముఖ్యమంత్రిగా ఉన్నాడు. మా బిడ్డ ఆర్థిక మంత్రిగా ఉన్నాడు, మాకు మేలు చేస్తారని ఆశించారు అధ్యక్షా. పోయిన సారి 2024-25 బడ్జెట్ ప్రసంగంలో ఎస్.సి, ఎస్.టిలకు ఒక లక్ష రూపాయలు అదనంగా ఇచ్చి పేదలు ఇండ్లు కట్టుకుంటే ఆరు లక్షల రూపాయలు ఇస్తాము. అందరికీ ఐదు లక్షలు ఇస్తాం. దళిత గిరిజనులకు ఆరు లక్షలు ఇస్తామని భట్టి గారు తన ప్రసంగంలో చెప్పారు. ఈ సంవతరం ప్రసంగంలో చూస్తే ఆ లక్ష రూపాయలు మాయం అయిపోయాయి అధ్యక్షా. ఆ లక్ష రూపాయలు మాయం అయిపోయింది. అంటే దళిత, గిరిజనులను ఈ ప్రభుత్వం మోసం చేసింది, ధగా చేసిందని నేను ఈరోజు చెప్తున్నాను.

I appeal to Hon'ble Dy.CM gaaru. ఒక దళిత బిడ్డగా మీరంటే మాకు ఎంతో గౌరవం. ఈ రాష్ట్రంలోని దళిత గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోలో చెప్పిన విధంగా పోయిన సారి బడ్జెట్ ప్రసంగంలో మీరు ఇచ్చిన హామీ విధంగా లక్ష రూపాయలు పెంచి ఈ రాష్ట్రంలో ఎస్.సి, ఎస్.టి ఇళ్ళ నిర్మాణానికి ఆరులక్షల రూపాయలు ఇవ్వాలని సవినయంగా నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా. I think మీరు కూడా నా మాటతో అంగీకరిస్తారని భావిస్తున్నాను స్పీకరు గారు.

అధ్యక్షా, నిరుద్యోగులకు ఇచ్చిన వాగ్దానం. ఇది పేజీ నెం.6. పేజీ నెం.6 లో నిరుద్యోగులకు ఏమి మాట ఇచ్చారో, ఏమి అమలు చేశారో ఒక్కసారి చూద్దాము. నిరుద్యోగులకు సంబంధించి ఏమి చెప్పాలి అధ్యక్షా.. జాబ్ క్యాలెండరు ఇస్తాం అన్నారు. ఏమైంది అధ్యక్షా? ఈ జాబ్ క్యాలెండర్‌ని కూడా భట్టి గారే పోయినసారి అసెంబ్లీలో పెట్టారు. జాబ్ క్యాలెండరు కాస్తా జాబ్‌లెస్ క్యాలెండరు అయింది. ఏమైంది జాబ్

క్యాలెండర్ అని నిరుద్యోగ యువత అడిగితే, ఈరోజు అశోక్‌నగర్‌లో వాళ్లనీపులు పగలగొడుతున్న పరిస్థితి అధ్యక్షా.

నేనెక్కడా కూడా తప్పు మాట్లాడను, ఆధారాలు లేకుండా మాట్లాడను. ఇది భట్టి గారు అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన జాబ్ క్యాలెండరు. ఆరోజు దీనిమీద చర్చించాలని నేనిక్కడ నుంచి లేచి ఎంత మొత్తుకున్నా, భట్టిగారు కుర్చీలోనుంచి లేచి లోపలికి వెళ్ళిపోయారు. ఈ జాబ్ క్యాలెండరు మీద ఆరోజు చర్చ జరగలేదు. ఈ జాబ్ క్యాలెండరులో ఏముంది అధ్యక్షా? ఒక్కటన్నా అమలైందా? జాబ్ క్యాలెండరు జ్యాబ్‌లెస్ క్యాలెండరు అయింది అధ్యక్షా. ఈ జ్యాబ్ క్యాలెండరులో అక్టోబరు 2024వ సంవత్సరం గ్రూప్-1 నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు, ట్రాన్స్‌కో, జెన్‌కోలో నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు. అదేవిధంగా ఆల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్స్‌లో ఎ.డబ్యుల నియామకానికి అక్టోబరు 2024వ సంవత్సరం నోటిఫికేషన్ ఇస్తామని అన్నారు. జనవరి నెలలో degree and above level professional services యొక్క గెజిటెడ్ పోస్ట్‌ల నోటిఫికేషన్ ఇస్తామని అన్నారు. ఫిబ్రవరి 2025లో సెకండ్ డి.ఎస్.సి ఇస్తామన్నారు. ఫిబ్రవరి 2025లో ఫారెస్టు బీట్ ఆఫీసరు నోటిఫికేషన్ ఇస్తామన్నారు. ఇంకా చాలా వున్నాయి. ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చిందా అధ్యక్షా? ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా? అని నేను అడుగుతున్నాను.

అదేవిధంగా బడ్జెట్ బుక్కులో త్రిబుల్ ఆర్ అధ్యక్షా. త్రిబుల్ ఆర్ విషయంలో పోయిన సారి బడ్జెట్‌లో భట్టి గారు చెప్పారు. ఏమి చెప్పారు? మేము చాలా అద్భుతంగా త్రిబుల్ ఆర్ సాధించాము. వాస్తవానికి 2022వ సంవత్సరంలోనే మా ప్రభుత్వమే త్రిబుల్ ఆర్ ఉత్తర భాగానికి అనుమతులు తెచ్చింది. సరే మీరు చెప్పారు, సంతోషం. ఏమి చెప్పారు బడ్జెట్‌లో? దీని నిర్మాణానికి తగిన భూమిని సేకరించడానికి ప్రయత్నం జరుగుతావుంది, దీనికోసం బడ్జెట్‌లో 1525 కోట్ల రూపాయలు పెట్టామని భట్టిగారు చెప్పారు. ఏడాది అయిపోయింది, మళ్ళీ బడ్జెట్ పెట్టారు. ఒక్క రూపాయన్నా చెల్లించారా? ఒక్క ఎకరం అయినా భూసేకరణ చేశారా? ఒక్క కిలోమీటరైనా రోడ్డు వేశారా? అంతా అబద్ధం అధ్యక్షా.

ఇకపోతే ఇరిగేషన్ రంగంలో పేజీ నెం.62, పోయిన సారి 2024-25వ సంవత్సరం భట్టి గారు తన బడ్జెట్ ప్రసంగంలో ఈ ఆర్థిక సంవత్సరంలో ఆరు పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్ళు ఇస్తాం అన్నారు. నేను భట్టి గారిని అడుగుతున్నాను. ఏ ఆరు ప్రాజెక్టులు పూర్తి చేశారో ఆ ఆరు ప్రాజెక్టుల పేర్లు చెప్పండి. ఎన్ని ఎకరాల ఆయకట్టు ఇచ్చారో వివరాలు చెప్పండని నేను మీద్వారా భట్టిగారిని కోరుతున్నాను. అంకెల గారడీలు తప్ప అమలు ఉండదా అని నేను మీ ద్వారా భట్టి గారిని అడుగుతున్నాను అధ్యక్షా? ఇంత దారుణంగా ఉంటుందా? మీ ప్రసంగాలు, మీ బడ్జెట్ లెక్కలు చూస్తున్న ప్రజలు ఏమనుకుంటారో అనే కనీస ఆలోచన, విజ్ఞత ఉండదా అని నేను అడుగుతున్నాను.

బడ్జెట్ అంటే లెక్కలు కాదు. బడ్జెట్ అంటే అంకెలు కాదు. బడ్జెట్ అంటే ఒక భరోసా. బడ్జెట్ అంటే రాష్ట్ర భవిష్యత్తు. బడ్జెట్ అంటే బ్రతుకుదెరువు. బడ్జెట్ అంటే బాధలు తీర్చాలి. కానీ వీళ్ల బడ్జెట్ అధ్యక్షా, చెప్పిన దాంట్లో ఒక్కటి కూడా అమలుచేయకుండా అంకెల గారడితో ప్రజలని మాయ చేసే ప్రయత్నం చేశారు అధ్యక్షా. అంకెలు చూస్తే ఆర్భాటం, పనులు చూస్తే డొల్లతనం., ఇది గత బడ్జెట్ కథ. ఇది గత బడ్జెట్ కథ.

ఇగ వర్తమానానికి, ఈ సంవత్సరం బడ్జెట్‌లోకి వద్దాము అధ్యక్షా. ఈ బడ్జెట్‌లో భట్టిగారు పేరా నెం.62లో ఒకమాట చెప్పారు. నది దాటే దాకా ఓడ మల్లయ్య - దాటిన తరువాత బోడ మల్లయ్య అని పేరా నెం.62లో భట్టి గారు చెప్పారు అధ్యక్షా. ఇది కాంగ్రెస్ పార్టీకి బాగా సూట్ అవుతది. నిజమే చెప్పారు. నిజమే చెప్పారు. ఓడ దాటేదాక ఓడ మల్లప్ప - దాటినాక బోడమల్లప్ప. ఎందుకంటే అధ్యక్షా ఎన్నికల ముందు వాగ్దానాల జాతర చేశారు. ఎన్నికలు కాగానే వాటిని పాతర వేశారు.

ఈరోజు మహాలక్ష్మి పథకానికి 2500 రూపాయలు - మోసం (మోసం అంటూ బి.ఆర్. సభ్యులు వెనుక నుంచి కోరస్), 4000 రూపాయల పెన్షన్- మోసం, రైతు భరోసా - మోసం, రుణమాఫీ - మోసం, తులం బంగారం - మోసం, నిరుద్యోగ భృతి - మోసం, ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు

– మోసం, ఉద్యోగులకు పి.ఆర్.సి, నాలుగు డి.ఏలు– మోసం, ఆటో డ్రైవర్లకు 12 వేల రూపాయలు – మోసం, అన్ని పంటలకు బోనస్ – మోసం, ప్రభుత్వంలో ఆర్.టి.సి విలీనం – మోసం, 5 లక్షల విద్యార్థి భరోసా కార్డు – మోసం.. భట్టి గారు ఇప్పుడు చెప్పండి. ఓడ మల్లయ్య ముచ్చట ఎవరికి వర్తిస్తదో ఒకసారి చెప్పాలని నేను భట్టిగారిని కోరుతున్నాను అధ్యక్షా.

(అధికార పార్టీ సభ్యులచే అంతరాయం)

కూర్చోండి భాయిసాబ్, ప్లీజ్. నేను మాట్లాడినాక ఉపముఖ్యమంత్రిగారు మాట్లాడతారు. అధ్యక్షా, ఎన్నికల ముందు ఒక ప్రముఖ టి.వి ఛానెల్ ఇంటర్వ్యూలో ఒక జర్నలిస్టు భట్టిగారితో రాష్ట్ర ఆదాయానికి, మీరు చేస్తున్న వాగ్దానాలకి తీవ్ర అంతరం ఉంది, ఎలా అమలుచేస్తారని అడిగారు అధ్యక్షా. భట్టిగారు జవాబు ఇస్తూ, మా కాంగ్రెస్ పార్టీకి వంద సంవత్సరాల అనుభవం ఉంది, ఆదాయం ఎలా పెంచుకోవాలో మాకు బాగా తెలుసు మా వ్యూహాలు మాకు ఉన్నాయి, ఆదాయాన్ని పెంచుతాం, హామీలన్నీ నెరవేరుస్తామని చాలా కాన్ఫిడెంటుగా ఆ రోజు ఎన్నికల ముందు భట్టిగారు చెప్పారు, ప్రజలని నమ్మించే ప్రయత్నం చేశారు అధ్యక్షా. అయితే ఈ పదిహేను నెలల ఆచరణలో ఏమి జరిగిందో, ఏమి ఒరిగిందో మనతోపాటూ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. వాస్తవిక బడ్జెట్ అంటూ డాంబికంగా ప్రవేశ పెట్టిన గత బడ్జెట్ ఏమయిందో చూశాం. ఇప్పుడు మళ్లీ రూ. 3 లక్షల 4 వేల 965 కోట్ల బడ్జెట్ అని మరో గాలిమేడ కట్టారు.

అధ్యక్షా, ఇది మోస్ట్ డిజాస్టరస్‌గా ఉంది, ఇది మోస్ట్ డిసప్పాయింట్‌మెంట్ బడ్జెట్. కాంగ్రెస్ డిజాస్టరస్ పరిపాలన వల్ల రాష్ట్ర ఆదాయం మీద నెగిటివ్ ఎఫెక్ట్ చూపిస్తుంది. రాష్ట్ర ఆదాయం అంతకంతకు క్షీణిస్తావుంది. మరి అనుభవం గల భట్టిగారు ఇప్పుడు ఏమి చేయాలి? ఏమి చేయాలో ఈరోజు చెప్పాలి. అయితే తమయొక్క పరిపాలనా వైఫల్యాలు సరిచేసుకోవాలి, లేదంటే రేవంత్ రెడ్డిగారి ఫార్ములా ప్రకారం ప్రభుత్వ భూములు అమ్మాలి. ఎనుముల వారి పాలనలో మరి ఎన్ని భూములు ఖతం పట్టిస్తారో తెలియదు అధ్యక్షా.

ఎందుకంటే అధ్యక్షా, గచ్చిబౌలిలో 400 ఎకరాలను వేలం వేయడం ద్వారా 30 వేల కోట్లు రాబట్టాలని నిర్ణయించారు. ఇప్పటికే టిజిఐఐసి భూములు తాకట్టు పెట్టి 10 వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చారు. ఇప్పుడేమో హెచ్ఎండిఏ ఆస్తులు తాకట్టు పెట్టి మరో 20 వేల కోట్లు అప్పు తెస్తామని మొన్ననే అసెంబ్లీలో సవరణ చేప్పారు. హెచ్ఎండబ్యుఎస్ఎస్, జిహెచ్ఎంసి ఆస్తులు తాకట్టు పెట్టి మరో 20 వేల కోట్లు అప్పు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. హౌసింగ్ బోర్డు భూములు అమ్మకం ఇప్పటికే షురూ అయిపోయింది. నాడేమో ప్రభుత్వ భూములు పెద్దలు ఇచ్చిన ఆస్తి అని, జాతి సంపద అని, చచ్చిపోతే బొంద పెట్టడానికి జాగ ఉండదని రేవంత్ రెడ్డి గారు చాలా గొప్పగా సుభాషితాలు చెప్పారు. ఈరోజు అధికారంలోకి రాగానే బారాబర్ భూములు అమ్ముతాము అంటున్నారు, అమ్మకానికి నోటిఫికేషన్లు ఇవ్వడం షురూ అయిపోయింది.

అధ్యక్షా, అమ్మొద్దని ఆక్షేపించిన నోటితోనే ఈరోజు భూములను అర్రాస్ పాట పాడుతావున్నారు. దీనిని వాటం తీరు మాట్లాడే దిగజారుడు రాజకీయం అంటారు.

10.30 ఉ. అధ్యక్షా, మొత్తంగా రూ. 50 వేల కోట్ల ఆస్తులను సమీకరించే ప్రయత్నం చేస్తున్నారు. అంటే ఏంది అధ్యక్షా, అందిన కాడికి అప్పులు చేసుడు, విచ్చలవిడిగా భూములు అమ్ముడు ఇదేనా మీ మార్పు పాలన అని అడుగుతా ఉన్నా. తన పరిపాలన నెగెటివ్ ఎఫెక్ట్ వల్ల రాష్ట్ర ఆర్థిక వృద్ధి రేటు తగ్గిపోతుంది. తన వైఫల్యాన్ని కప్పి పుచ్చుకోవడానికి ఈ మధ్య కొత్త వాదన షురూ చేశారు. ఏందంటే, దేశమంతా ఆర్థిక మాంద్యం ఉందని.అందుకే ఆదాయం తగ్గిందని సెలవిస్తున్నారు. కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్‌తో సహా, దేశంలో ఎక్కడా కనిపించని ఆర్థిక మాంద్యం ఇవ్వాళ తెలంగాణలో మాత్రమే ఎందుకు ఉంది? అంతా నాకే తెలుసు అని ఈ ప్రభుత్వం, ఈ ముఖ్యమంత్రిగారు అహకారంతో, అజ్ఞానంతో అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్ర ఆదాయం కుంటుపడ్డది. తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఆర్థికమాంద్యం వచ్చిందని, ప్రపంచమే slow down అయిందని ప్రవచనాలు ప్రారంభించారు. ఏ

రాష్ట్రానికీ లేని ఆర్థికమాంద్యం తెలంగాణాకే వచ్చిందా? మీ negative policyల వలన, మీ రివెంజ్ పాలిటిక్స్ వల్ల ఈ రోజు రాష్ట్ర ఆదాయం తగ్గుతా ఉంది. రేవంత్‌గారి పాదం ..

శ్రీ కోవుటిరెడ్డి వెంకట్‌రెడ్డి (గౌరవ రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు):- స్పీకర్ సార్, హరీష్‌రావు గారు అమ్మకాల గురించి, ఇతర విషయాల గురించి చెబుతున్నారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా, ఎన్నికలకు రెండు మాసాల ముందు ఔటర్ రింగ్ రోడ్‌ని, future Hyderabad develop చేయడానికి గతంలో హైటెక్ సిటీ కట్టి, ఆ తరువాత ఇంకా expand చెయ్యాలని కాంగ్రెస్ ప్రభుత్వం రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఔటర్ రింగ్ రోడ్ వేసి, అక్కడే GMR Airport కట్టి, అక్కడే కోకాపేట్ SEZ కట్టారు. బెంగుళూరు తరువాత ఇవ్వాళ హైదరాబాద్ ఉన్నదంటే, కాంగ్రెస్ పార్టీ పి.వి. నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వే ని కలుపుకుంటూ, world-class Metro ని తీసుకొచ్చి, హైదరాబాద్‌ని డెవలప్ చేస్తే, వాళ్లు మన తెలంగాణ సభ్య సమాజం తలదించుకునే విధంగా Outer RingRoad ని కమీషన్లకి కక్కుర్తి పడి రూ.7,300 కోట్లకి అమ్మిన ఘన చరిత్ర వీళ్లది సార్.

రెండవది, ఎక్సైజ్ అమ్మకాలకి ఇంకా మూడు నెలల సమయం ఉంటే, వీళ్లు, మూడు నెలల ముందే అప్లికేషన్లు తీసుకుని, నిరుద్యోగుల దగ్గర డిపాజిట్ రూపంలో రూ.2,000 కోట్లు, non-refundable డబ్బులు వసూలుచేసి, షాపులు కేటాయించుకుని, ఎన్నికలకు ముందు చేసిన కథలు. ఇక భూముల అమ్మకాలు, కోకాపేటలో ఆక్షన్లు, ఇవన్నీ మా రిప్లైలో చెబుతాము. హరీష్‌రావు గారూ, దేశంలో, రాష్ట్రంలో, ప్రపంచంలో కూడా ఎక్కడా ఇది జరగలేదు. ఆ రోడ్డు విలువ లక్ష కోట్ల పైన ఉంటుంది అధ్యక్షా. ఎవరన్నా రోడ్డుని అమ్ముకుంటారా? ఈయన భూముల అమ్మకాల గురించి మాట్లాడుతున్నారు. హరీష్‌రావు గారికి మొత్తం తెలవదు, వారిని ముందు పెట్టి మాట్లాడిస్తున్నారు. ఎనక నడిపించే ఇద్దరు, ముగ్గురు వేరే ఉన్నారు. హరీష్‌రావు గారికి మొత్తం తెలవదు. దయచేసి మీ చరిత్ర తెలుసుకుని మాట్లాడండి.

శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్:- అధ్యక్షా, మేము రెండు రోజుల క్రితం చెప్పాము. ఇప్పుడు బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం మీరు ఇచ్చారు. దయచేసి గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు, అదే విధంగా ఎల్.ఎ. మినిస్టర్‌గారు వారు కూడా ఇక్కడే ఉన్నారు. నేనేమంటా, మొన్న కూడా చెప్పాను. ఇట్లా ప్రతిసారీ ఇంటరప్షన్ ఉండి, మీరు మాట్లాడతారు, మేం మాట్లాడతాం అనుకుంటూ పోతే, అది పద్ధతిగా ఉండదు. ఆల్‌రెడీ డెప్యూటి సిఎం గారు రాసుకుంటున్నరు. వారు రిప్లైలో చెబుతారు. మధ్యలో ఎల్.ఎ. మినిస్టర్‌గారు ఏమన్నాఉంటే, మాట్లాడతారు. అనవసరంగా అక్కడనుండి మీరు, ఇక్కడ నుండి మేము, ఇట్లా ప్రతిసారీ ఇలా వెళితే అధ్యక్షా, సభ నడవదు. ఇబ్బంది అయితది. మీరు మాకు అవకాశం ఇచ్చారు. వారు కంప్లీట్ చేసిన తరువాత మాట్లాడుకోమని చెప్పండి. ప్రతిసారీ ఇట్లా అయితే వాళ్లకి ఇబ్బందే, మాకూ ఇబ్బందే. ఇప్పుడు వాళ్లు అడుగుతారు, మేము అడుగుతాము. కాబట్టి దయచేసి మీకు రిక్వెస్ట్ చేసేది మధ్యలో ఎవరికీ అవకాశం ఇవ్వకుండా, వారు కంప్లీట్ చేసిన తరువాత మీరు మాట్లాడుకోండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, శ్రీనివాస యాదవ్‌గారు నీతులు మాకు చెబుతా ఉన్నారు. అటువైపు కూడా అందరికీ చెబితే బాగుంటుంది. రెండవది నేను దయచేసి హరీష్‌రావు గారిని కోరతా ఉన్నా. He is a senior Member, he held Legislative Affairs Ministry and also Finance Minister. స్లోగన్స్ అనేది సరికాదు, let him put forward his view point. We are here, and Hon'ble Deputy Chief Minister is taking his points. వాస్తవాలకు దగ్గరగా మాట్లాడమనండి అధ్యక్షా. మా సభ్యులు కూడా ఉన్నారు, యావత్ రాష్ట్ర ప్రజానీకం కూడా వింటా ఉంది. ఈరోజు వాస్తవానికి దూరంగా మాట్లాడి, స్లోగన్స్ ఇచ్చే కార్యక్రమం చేస్తే, definitely అధ్యక్షా ఇక్కడున్న మా కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు ఎందుకు వింటారు అధ్యక్షా? ఎందుకు వింటారు అధ్యక్షా? ఇష్టారాజ్యంగా, అడ్డగోలుగా సత్యదూరమైన మాటలు మాట్లాడుతూ, వింటూ కూర్చోమంటే ఎందుకు ఒప్పుకుంటారు సార్? సత్యం మాట్లాడండి, వినడానికి ఆస్కారం ఉంటుంది. మీరు చెప్పేదంతా చెప్పుకుంటూ పోతా ఉన్నారు. దయచేసి ఇప్పటికే

వారు 35, 40 నిమిషాలు మాట్లాడారు వారు. మొత్తం అన్ని సబ్జెక్ట్స్ అయిపోయినాయి. మహిళల గురించి, సంక్షేమం గురించి, విద్యార్థుల గురించి మాట్లాడారు. ఉన్న సబ్జెక్టులన్నీ మాట్లాడారు. పరిశ్రమలకు సంబంధించి, అన్ని సబ్జెక్టులు మాట్లాడారు. మళ్లీ ఇంకేంది అధ్యక్షా? దయచేసి కంక్లూడ్ చెయ్యమని కోరుతా ఉన్నా అధ్యక్షా.

శ్రీ టి. హరీష్ రావు:- ఏమన్యాయం శ్రీధరన్నా ఇది? అధ్యక్షా, శ్రీధర్ బాబుగారిని గౌరవిస్తూ, వారి మాటల్ని పాజిటివ్‌గానే తీసుకుంటా అధ్యక్షా. మా ప్రయత్నం ఏమిటంటే ప్రభుత్వం యొక్క దృష్టిని ఆకర్షించాలి, గౌరవనీయులు భట్టివిక్రమార్కగారి దృష్టిని ఆకర్షించాలి. ఎందుకంటే పేదలకు, దళితులకు, గిరిజనులకు ఏదన్నా లాభమయితదనే తాపత్రం తప్ప మిమ్మల్ని విమర్శిస్తే మాకేదో వస్తుందని కాదు. పోయిన బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీలకు ఇళ్లు కట్టించుకోవడానికి లక్ష రూపాయలు ఎక్కువిస్తామన్నారు. ఈ బడ్జెట్‌లో తీసేశారు. మా తన్లాట ఏంది, భట్టిగారి దృష్టిని ఆకర్షించడం ద్వారా ఈ రాష్ట్రంలో దళిత, గిరిజనులకు ఇళ్లు కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు రావాలనే తన్లాట తప్ప, ఇందులో విమర్శ ఏమన్నా ఉందా? అర్థం చేసుకోవాలి గాని.

ఈ రాష్ట్రంలో ఆర్థికవమాంద్యం వచ్చిందని ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. ప్రపంచమంతా ఆర్థిక మాంద్యం ఉంది, దేశమంతా ఆర్థికమాంద్యం ఉంది, మన రాష్ట్రంలో కూడా ఆర్థికవమాంద్యం వచ్చిందని గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ మధ్య మాట్లాడతా ఉన్నారు. నేను ఇక్కడ చెప్పాలనుకున్న పాయింట్ ఆర్థిక శాఖ మంత్రిగారు వింటే మన రాష్ట్రానికి మేలు అవుతుంది. నేను మంచి డేటాతో, రిసెర్చి చేసి కొన్ని మంచి సలహాలు ఇవ్వాలనే ఉద్దేశంతో వచ్చాను. అది మీరు రిసీవ్ చేసుకునే దాన్ని బట్టి ఉంటుంది. జీఎస్టీ వృద్ధి రేటులో తగ్గుదల. అధ్యక్షా 2023-24 జీఎస్టీలో రూ. 46,500 కోట్లు మన రాష్ట్రానికి వస్తే, వీళ్లు బడ్జెట్‌లో రూ. 58,594 కోట్లు ప్రతిపాదించారు. As per CAG Report, నా సొంతది కాదు అధ్యక్షా, కాగ్ రిపోర్ట్ నా దగ్గరుంది. CAG Report ప్రకారంగా గత 11 నెలల్లో మన రాష్ట్ర జీఎస్టీ వృద్ధి రేటు కేవలం 5.5 శాతం. మీరు పెట్టుకున్నదేమో 20 శాతం. కాగ్ రిపోర్టు ప్రకారంగా జీఎస్టీ వృద్ధి రేటు 5.5 శాతం మాత్రమే.అంటే దీన్ని బట్టి ఏమర్థమవుతుంది అధ్యక్షా, అంచనాలకు దూరంగా మీరు బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నారు. At the same time అధ్యక్షా, మన పక్కనుండే కర్నాటక 10.72 శాతం వృద్ధి రేటు, మహారాష్ట్ర 12 శాతం వృద్ధి రేటు, దేశ వృద్ధి రేటు 10 శాతంగా నమోదయింది. అంటే ఆర్థికమాంద్యం దేశం అంతా ఉండాలి కదా, కర్నాటకలో ఎందుకు లేదు, మహారాష్ట్రలో ఎందుకు లేదు, దేశంలో ఎందుకు లేదు? తెలంగాణాలోనే ఎందుకు ఉందో ఒక్కసారి మీరు ఆత్మ విమర్శ చేసుకోండి. జీఎస్టీ ప్రవేశపెట్టినప్పటి నుండి ఏ ఒక్క సంవత్సరం కూడా తెలంగాణ రాష్ట్ర జీఎస్టీ వృద్ధి రేటు దేశం కంటే తక్కువ ఎప్పుడూ లేదు. మీ పాలనలో మొదటిసారిగా దేశం యొక్క average కంటే తెలంగాణ రాష్ట్ర జిఎస్టీ వృద్ధి రేటు తగ్గడం అంటే ఇది సిగ్గు చేటు, ఇది మీ పరిపాలనా వైఫల్యం అని తెలియజేస్తున్నా.

రెండవది స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్. బిఆర్ఎస్ పాలనలో ఈ శాఖ ఆదాయం year on year పెరిగింది అధ్యక్షా. పెద్ద నోట్ల రద్దు, కరోనా వంటి ఆర్థిక ఉత్పాతాలను కూడా తట్టుకుని, మేము ఆదాయం పెంచి చూపించాం. 2014-15 మా ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఆదాయం రూ.2822 కోట్లు అధ్యక్షా. 2023-24వ సంవత్సరంలో మేము దిగిపోయే సంవత్సరానికి రూ.14,588 కోట్లకి పెరిగింది. Average aggregate growth rate 25.62 percent. ఇది కేసీఆర్‌గారి పరిపాలన సృష్టించిన positive vibration వల్ల ఇది సాధ్యమయింది అధ్యక్షా.

10.40 ఉ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 2024-25వ సంవత్సరంలో భట్టీగారి బడ్జెట్ ప్రతిపాదనలో రూ. 18,244 కోట్లు వస్తాయని అంచనా వేశారు. అయితే ఇప్పుడు మార్చి నెలలో ఉన్నాము. గత 11 నెలల్లో స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్స్ ఆదాయం దాదాపు రూ. 12,867 కోట్లు రాగా దానిలో ఈ నెల ఆదాయాన్ని కలుపుకున్నా రూ. 14 వేల కోట్లు దాటదు. అంటే గత సంవత్సరం బీఆర్ఎస్ పాలనలో వచ్చిన ఆదాయం కన్నా స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్స్‌లో తక్కువ ఆదాయం వచ్చి నెగిటివ్ గ్రోత్ రేట్ నమోదైంది. మీ అంచనాల కంటే దాదాపు

రూ.2 వేల కోట్ల ఆదాయం తగ్గిందంటే మీ అంచనాలు తప్పి, మీ పాలనలో ఎక్కడో లోపం ఉంది కావున, ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని మనవి చేసుకుంటున్నాను.

అదేవిధంగా ప్రక్కనున్న రాష్ట్రాల పరిస్థితిని కూడా పరిశీలిస్తే తమిళనాడు 90 శాతం, మహారాష్ట్ర 93 శాతం, కర్ణాటక 85 శాతాలను వారి ఆలోచనాలను చేరుకోగా, తెలంగాణ రాష్ట్రం మాత్రం 77 శాతం మాత్రమే రీచ్ అయ్యాము. అంటే ఆర్థికమాంద్యం ప్రపంచంలో, దేశంలో లేదు, మీ బుద్ధి మాంద్యంలో మీ ఆలోచనలో ఉందని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

అదేవిధంగా వాహనాల అమ్మకాల విషయానికి వస్తే, 2023-24 ఆర్థిక సంవత్సరంలో మా పాలన ఉన్నంతవరకు వాహనాల అమ్మకాలు జోరుగా సాగాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి నవంబర్ వరకు జరిగిన వాహనాల అమ్మకాల గ్రోత్ రేటులో తెలంగాణ -0.08 శాతానికి తగ్గిపోయింది. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ +12%, తమిళనాడు +32%, కర్ణాటక +8%, మహారాష్ట్ర +12%, కేరళా+10% అన్ని రాష్ట్రాలలో పెరుగుతూ ఉండగా తెలంగాణలో మాత్రం వాహనాల అమ్మకాలు తగ్గాయంటే దేశం మొత్తం ఆర్థికమాంద్యం లేదని, తెలంగాణలో పరిపాలనా వైఫల్యం వల్ల తగ్గుతుంది. జీఎస్టీ వృద్ధి రేటులో తగ్గుదల , స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్స్ ఆదాయంలో తగ్గుదల, వాహనాల అమ్మకాల్లో తగ్గుదల ఉండడం ఆర్థికమాంద్యం కారణమా అధ్యక్షా? ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోండి, గుండె మీద చెయ్యివేసుకొని ఆలోచించండి? ప్రక్క రాష్ట్రాలకు లేని ఆర్థికమాంద్యం తెలంగాణకు మాత్రమే ఎందుకు వచ్చింది? ఈ తగ్గుదలకు ఆర్థికమాంద్యం కారణమా? పరిపాలన వైఫల్యం కారణమా? ఒక్కసారి మీరు ఆలోచించుకోండి? నేను చాలా బాధతో చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఇస్తున్న నినాదం "Telangana Rising". అధ్యక్షా, Where is it rising? I am asking where is it rising?

అధ్యక్షా, జీఎస్టీ గ్రోత్ రేట్ డౌన్, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్స్ రెవెన్యూ డౌన్, వెహికల్ అమ్మకాలు డౌన్ అయ్యాయని, మేము అధికారంలో ఉన్నప్పుడు సేల్స్ ఎందుకు పెరిగాయని, ఇప్పుడు ఎందుకు తగ్గాయని ఆలోచన చేసి ఆర్థికనిపుణులు, మేధావులతో చర్చించి మేము అర్థం చేసుకునే ప్రయత్నం చేయగా మాకు తోచినవాటిని మీకు తెలియజేస్తాము మీరు సరిచేసుకుంటే మంచిదని, లేదంటే మీ ఇష్టం ఈ రాష్ట్ర ప్రతిపక్ష పార్టీలుగా ఈ రాష్ట్రమేలు గురించి చెప్పే ప్రయత్నం చేస్తున్నాము. మన రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలోనే ఈ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రిగారు దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాళా, దివాళా అనే దిక్కుమాలిన ప్రచారాన్ని చేయడం వల్ల పెట్టుబడులు రాకుండా పోయాయి. ప్రభుత్వం కొలువు తీరగానే ఫార్మాసిటీ రద్దు, ఎయిర్‌పోర్టుకు మెట్రో రైలు రద్దు వంటి వాటిని ప్రచారాన్ని చేయడం వల్ల నెగిటీవ్ వైబ్రేషన్స్ వచ్చాయి. హైడ్రా పేరిట సాగించిన విధ్వంసకాండ పేదల ఇండ్ల కూల్చి వేతల వల్ల ఒక నెగిటీవ్ మెసేజ్ వెళ్లింది. మూసీ ప్రక్షాళన, బఫర్‌జోన్ల పేరిట చేసిన హంగామా సృష్టించిన భయానక వాతావరణం రాష్ట్రంలో పెట్టుబడులు రాకుండా, రియల్ ఎస్టేట్ రంగం పడిపోవడానికి కారణమయ్యింది. ఆర్ఆర్ ట్యాక్స్‌లు, సంక్షేమ పథకాల పేరిట గ్రామాల వైపు సాగుతున్న ద్రవ్య ప్రవాహానికి అడ్డుకట్ట వేయడం వల్ల గ్రామీణ ఆర్థికవ్యవస్థ కూడా దెబ్బ తిన్నది. రైతు బంధు పథకాన్ని ఇవ్వకపోవడం, పంటల కోనుగోలు పూర్తిగా చేయకపోవడం, పింఛన్లు పెంచకపోవడం, కేసీఆర్ గారు ఇచ్చే పింఛన్లలలో రెండు నెలలు కోత పెట్టడం, నీళ్లు ఇవ్వక పంటలు ఎండగొట్టడం, చెరువుల్లో చేప పిల్లలను వదలకపోవడం, గొర్రెల పంపిణీ నిలిపివేయడం, గ్రామ పంచాయితీలకు నిధులు ఇవ్వకపోవడం, ఉద్యోగులకు పీఆర్సీ, డీఏలు చెల్లించకపోవడం, రియల్ ఎస్టేట్ కుప్పకూలడం లాంటి కారణాల వల్ల ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతూ, ఈ రాష్ట్రం ఆర్థికమాంద్యం వైపు అడుగులు పడుతున్నాయి.

నిజాలు ప్రచారంలో ఉండాలి, లేదంటే అబద్ధం నిజంగా మారి రాష్ట్రాన్ని, దేశాన్నే కాదు ప్రపంచాన్ని కూడా నాశనం చేస్తుందని భట్టీగారు తమ ప్రసంగంలో చెప్పిన మాటలతో నేను ఏకీభవిస్తున్నాను. నువ్వు రోజు అబద్ధం ఆడితే అది నిన్ను రేపు కూడా అబద్ధం ఆడే దుస్థితికి తెస్తుందని శ్రీశ్రీ గారు చెప్పిన మాటను ఒక్కసారి నేను భట్టీగారికి చెప్పదలుచుకున్నాను. ఎందుకంటే మీరు అదే పనిగా చేస్తున్న అబద్ధాలను పటాపంచలు చేసి సత్యాన్ని చెప్పదలుచుకున్నాను. 10 ఏండ్ల కేసీఆర్ పాలనలో భద్రం అనేది నిజం,

చిధ్రమైనదనేది అబద్ధం, ఆర్థిక వ్యవస్థ గాడీ తప్పడం అబద్ధం, బలోపేతమైంది అనడం నిజం. 10 ఏండ్ల పాలనలో ఆర్థిక అరాచకత్వం అనేది అబద్ధం, ఆర్థిక స్థిరత్వం సాధించిందనేది అసలు నిజం. దివాళా తీసిందనేది అబద్ధం, దివ్యంగా ఉన్నదన్నది నిజం. కేసీఆర్‌గారు సంపద పెంచిందనేది నిజం, ప్రజలకు పంచింది నిజం. 2013-14లో దాదాపు రూ. 4 లక్షల 50 వేలు ఉన్న జీఎస్‌డీపీ తొమ్మిదన్నర ఏండ్లలో దాదాపు రూ. 15 లక్షల కోట్లకు పెరిగిందన్నది అక్షర సత్యం. మా పాలనలో 12 శాతం ఉన్న జీఎస్‌డీపీ వృద్ధి రేటు కాంగ్రెస్ ఏడాది పాలనలో 10 శాతానికి తగ్గింది. దాదాపు రూ. 1 లక్షా 24 వేల కోట్లు ఉన్న తలసరి ఆదాయం దాదాపు రూ. 3 లక్షల 56 వేల కోట్లకు పెరిగిందన్న విషయం మీరు కూడా ఒప్పుకోని చెబుతున్న సత్యం. మా పాలనలో 12.5 శాతం ఉన్న తలసరి ఆదాయం వృద్ధి రేటు మీ ఏడాది పాలనలో 9.6 శాతానికి తగ్గింది.

మిస్టర్ స్పీకర్:- హరీష్‌రావుగారు మీరు మాట్లాడుతూ, మాట్లాడుతూ బుద్ధిమాంద్యం అనే పదాన్ని వాడారు.

శ్రీ టి. హరీష్ రావు:- ఆలోచన విధానంలో బుద్ధిమాంద్యం అన్నాను తప్పా సార్? సార్ ఒక్క మాట స్పీకర్ సార్.

మిస్టర్ స్పీకర్:- సభా హుందాతన్నాన్ని తక్కువ చేస్తుంది. మీరు చాలా సీనియర్ శాసన సభ్యులు.

శ్రీ టి. హరీష్ రావు:- సార్ మీరు ఏం అనుకోనంటే ఒక్క మాట దయుంచి వినండి ముఖ్యమంత్రిగారు సభా నాయకుడు అక్కడ నిలబడి బట్టలు ఊడదీసి కొడతా, బట్టలు ఇప్పి ఊరేగిస్తా అని మాట్లాడితే మీరు ఎందుకో వారికి చెప్పకపోతిరి అధ్యక్షా. నేను బుద్ధిమాంద్యం అంటే మీ ఆలోచన విధానంలో తప్పు ఉంది అన్నాను. ఇది తప్పు అవుతుందా అధ్యక్షా? అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క(గౌరవ ఉప ముఖ్యమంత్రి – ఆర్థిక మరియు ప్రణాళిక, ఇంధన శాఖామాత్యులు):- హరీష్ రావుగారు చాలా సంవత్సరాలు మంత్రిగా, శాసనసభ వ్యవహారాలు కూడా చూశారు. వారు మాట్లాడుతుంటే నేను పెన్ను తీసుకొని రాసుకుంటున్నాను. వారు గత బడ్జెట్, ప్రస్తుత బడ్జెట్ గురించి మాట్లాడుతున్నందుకు చాలా సంతోషం. రెండింటి మీద ఎనలైజ్ చేసుకొని చెబుతుంటే మేము రాసుకొని సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. కానీ, మీరు శ్రీధర్ బాబు గారు చెప్పినట్లు చెప్పే విషయం వదిలేసి పొలిటికల్‌గా స్లోగన్స్ ఇవ్వడానికి ఎక్కువ ప్రయత్నం చేస్తున్నారనేది మీ ఉపన్యాసం ద్వారా అర్థం అవుతుంది. దాని పరిధి కూడా దాటి ముఖ్యమంత్రి సభానాయకుల గురించి కూడా అజ్ఞానం వల్ల అని మాట్లాడారు. అజ్ఞానం వల్ల అంటే ఏమిటి అధ్యక్షా? ముఖ్యమంత్రిగారికి జ్ఞానం లేదనా? లేకపోతే మాకెవ్వరికీ జ్ఞానం లేదనా? సభా నాయకుడిని పట్టుకొని మీరు మాట్లాడే మాటలు కరెక్టేనా? సభాపతిగారు సభా విలువల్ని పెంపొందించాలని, మనం మాట్లాడే చర్చల్ని హుందాగా పార్లమెంటరీ లాంగ్వేజీలో ఉండాలని వారు మంచి సలహాను ఇస్తుంటే, మీరు బుద్ధిమాంద్యం ఉందని మా అందరి గురించి మాట్లాడుతుంటే అది కరెక్ట్ కాదని చెబుతున్నారు. మీరు నిజంగా విజ్ఞులైతే గౌరవ సభాపతిగారు చెప్పిన మాటలను విని, బుద్ధిమాంద్యం అన్న మాట పొరపాటైంది, నేను విత్‌డ్రా చేసుకుంటున్నాను అని చెప్పాలి గానీ, గౌరవ సభాపతిగారితో కూడా ఆర్గ్యుమెంట్ చేసి నేను ఏం అన్నాను, వారేమన్నారు, వారు మాట్లాడినప్పుడు మీరు చెప్పలేదు, ఇప్పుడే నాకు చెప్తున్నారు అని.., మొన్న జగదీష్‌రెడ్డిగారు మాట్లాడానికి ప్రయత్నం చేసి ఏం చేశారో ఇప్పుడు అదే ప్రయత్నంలో మీరు వెళ్లడం కరెక్ట్ కాదు. మమ్మల్ని, ముఖ్యమంత్రిగారిని అన్నారు, మాకు బుద్ధిమాంద్యం అన్నారు రైట్, మాకు బుద్ధి ఉందో నేను మొత్తం లెక్కలు రాసుకున్న తరువాత చెబుతాను. సభాపతిగారితో కూడా ఆర్గ్యుమెంట్ ఏమిటి? వారిని లెక్కలు చెప్పమంటే చెప్పమనండి రాసుకుంటాము. భాషవాడేటప్పుడు మాత్రం సభా నాయకుల గురించి గానీ, ప్రభుత్వంలో ఉన్న పెద్దల గురించి, మంత్రుల గురించి పరిధి దాటి మాట్లాడవద్దని, ఈ పద్ధతి కరెక్ట్ కాదని, మీరు బడ్జెట్ గురించి మాట్లాడేటప్పుడే ముందే సభలో సూచన కూడా చేశారు. లెక్కలు చెబుతాము, జాగ్రత్తగా వినాలి అంటే శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రిగారు లేచి మీరు చక్కగా ఉన్నది ఉన్నట్లుగా, అర్థవంతమైన చర్చ ఈ సభలో జరగాలని మేమంతా సిద్ధంగా

ఉన్నామని చెప్పారు. బడ్జెట్ పరిధి దాటిపోయి మీరు మాట్లాడడం కోసం మాట్లాడితే మా సభ్యులు ఎవ్వరూ ఊరుకోరని చెప్పినప్పటికీ కూడా మీరు అదే పనిలో ఉంటే ఎలా ఇది సరైన పద్ధతి కాదని, Please come to the point రావాలని, ప్రసంగం మొదలు పెట్టి గంట అవుతుంది, let him conclude Speaker Sir. Thank you.

10.50 ఉ. **శ్రీ టి. హరీష్ రావు :-** అధ్యక్షా, మీరు మాకు పెద్ద దిక్కు. మీరే మాకు పెద్దన్న వంటి వారు. మీరంటే మాకు ఎంతో గౌరవం అధ్యక్షా. మేము మా ఆవేదన, బాధ మీకు చెప్పే ప్రయత్నం, తమ ద్వారా ప్రభుత్వానికి చెప్పే ప్రయత్నం చేస్తాము తప్ప, మీ పట్ల మాకు రెండవ అభిప్రాయం లేనేలేదు. అయితే, మీ సమయం అయిపోయిందని ఇప్పటి నుండే మొదలుపెట్టారు. నేను మాట్లాడుతున్న సమయంలో ఎల్. ఏ మినిస్టర్ గారు 3సార్లు, మంత్రి వెంకట్‌రెడ్డి గారు ఒకసారి, భట్టి గారు ఒకసారి, శ్రీనివాస్ యాదవ్ గారు ఈవిధంగా ఒక్కొక్కరు లేచి మాట్లాడుతూనే ఉన్నారు. బడ్జెట్ అనేది చాలా ముఖ్యమైనది. మా సభ్యుల సంఖ్య 38 అని మీరే చెబుతున్నారు. దానికి అనుగుణంగా ప్రధాన ప్రతిపక్షానికి కనీసం 2, 3 గంటలపాటు సమయం ఇవ్వాలి. ఎందుకంటే, ఇతర సభ్యులకు ఏ విధంగా సమయమిస్తున్నారు? బీజేపీ పార్టీ వారు 8 మంది సభ్యులు, ఎంఐఎం ఏడుగురు సభ్యులున్నారు. దానిని బట్టి ఎవరికి ఎంత సమయం ఇవ్వాలో మీరే ఆలోచించి ఇవ్వండి. ఎవరికి ఎంత సమయం ఇచ్చినా మాకు అభ్యంతరం లేదు. ప్రపోర్షనేట్‌గా మాకు సమయం ఇవ్వండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- అధ్యక్షా, Approximately legislature partyకి సంబంధించి average time.. Indian National Congressకి సంబంధించి 65 మంది సభ్యులున్నారు. ఆ సభ్యులు 32 నిమిషాలు మాట్లాడతారు. బీఆర్ఎస్‌కు సభ్యుల సంఖ్య ప్రకారం 19 నిమిషాలు, బీజేపీ సభ్యుల సంఖ్య 8 మంది కాబట్టి వారికి 4 నిమిషాలు, ఎంఐఎంకి 4 నిమిషాలు, సీపీఐకి 2 నిమిషాలు.. ఈ విధంగా వారు ప్రస్తావన చేస్తున్న సందర్భంలో ఇక్కడ సభా సమయాన్ని వృధా చేయకుండా క్రియాశీలకంగా ఏదైనా ప్రొడక్టివ్‌గా మాట చెబితే వినటానికి ఆస్కారం ఉంటుంది. అప్పుడే వారు మాట్లాడి ఒక గంట 15 నిమిషాలు అయ్యింది. ఉన్న విషయాలు మాట్లాడాలి కాని, చెప్పిందే చెబుతున్నారు. వారు 2024కి సంబంధించి బడ్జెట్ విషయాలు మాట్లాడుతున్నారు. మేము 2014 నుండి ఈనాటి వరకు ప్రతి బడ్జెట్‌కు సంబంధించిన అంశం ప్రతి సంవత్సరం మీరు అమలు చేసినా విధివిధానాల గురించి, ఖర్చు పెట్టిన వాటి గురించి మాట్లాడవలసి వస్తోంది. అప్పుడు దాదాపు ఆరేడు గంటల సమయం పడుతుంది. Definitely Sir, I seek your intervention. స్పష్టంగా మీరు ఇన్ని నిమిషాలు మాట్లాడండని వారికి, మాకు కొనంగా, ఖచ్చితంగా చెప్పాలని కోరుతున్నాను. It is not a direction, I am only putting an appeal before the Hon'ble Speaker. నేను కోరుతున్నాను. లేదంటే, సభా సమయం వృధా అవుతుంది. ఇంకా మాట్లాడే గౌరవ సభ్యులు చాలామంది ఉన్నారు. హరీష్ రావు గారు ఇప్పటికే అన్ని సబ్జెక్ట్స్ గురించి మాట్లాడారు. తిరిగి అవే విషయాలు మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. దయచేసి తమ ద్వారా వారిని కూడా కోరుతున్నాను. ఈరోజు వారు మాట్లాడి 55 నిమిషాలు అయిపోయింది. ఇంకా మీరు 5 నిమిషాలపాటు సమయం ఇచ్చిన పర్వాలేదు కాని, పూర్తి చేయమని చెప్పండి సార్. వారి ప్రసంగాన్ని పూర్తి చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, మాట్లాడమంటే మాట్లాడతాను పొమ్మంటే పోతాను. ఎల్.ఏ మినిస్టర్ గారు బీజేపీకి 4 నిమిషాలు, ఎంఐఎంకి 4 నిమిషాలు కేటాయించామని అన్నారు. నిజంగా రికార్డులన్నీ తీయండి. గతంలో ఎవరెవరు ఎన్నెన్ని నిమిషాలు మాట్లాడారో, నిజంగా అంతే టైం ఇస్తారా? వారికి ఎంత సమయమిచ్చారో proporationateగా X 38 మీరు calculate చేసి ఇవ్వండి. మాకు అభ్యంతరం లేదు. కాని, ఇంకా సబ్జెక్ట్‌లోకి డిపార్ట్‌మెంట్‌వైజ్ ప్రారంభించలేదు, broader view చెప్పాను. Now I will go to Department wise. ప్రధాన ప్రతిపక్షం యొక్క సలహాలు సూచనలు తీసుకుంటే ప్రభుత్వానికి కొంతమేలు అవుతుంది. ప్రభుత్వానికి వినే ఓపిక, సహనం ఉండాలి.

2014-15లో రూ.62,306 కోట్లు ఉన్న ప్రభుత్వ వ్యయాన్ని 2023-24 నాటికి రూ.2,31,825 కోట్లకు పెంచాము. అంటే దాదాపు 4రెట్లు మన రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం పెరిగింది. 'సంపద పెంచినం, పేదలకు పంచినం' అనడానికి ఇదొక నిదర్శనం అధ్యక్షా. సొంత ఆదాయ వనరుల వృద్ధిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపామనే విషయాన్ని తమ ద్వారా గుర్తుచేస్తున్నాము. మా పాలనలో గ్రోత్ రేట్ ఆకాశం వైపు చూస్తే, మీ పాలనలో పాతాళం వైపు చూస్తున్నది. దివాళా తీసింది రాష్ట్రం కాదు, మీ ఆలోచన విధానంలో దివాళాతనం ఉంది. మీరు అనుసరిస్తున్న విధానంలో దివాళాతనం ఉంది తప్ప, బీఆర్ఎస్ పరిపాలనలో ఈ రాష్ట్రం దివాళా తీయలేదనే విషయాన్ని ఒకసారి ఆలోచించండి.

ఆవిరైపోయిన ఆరు గ్యారంటీలు. కేసీఆర్ గారి పాలనలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుకుంటూ, ప్రజల జీవితాలు చక్కగా సాగుతున్న సందర్భంలో వీరు స్వర్గాన్ని క్రిందికి దించుతామన్న రీతిలో హామీలు ఇచ్చారు. ఆరు గ్యారంటీల పేరుతో డిమాండ్ పేపర్లను ముద్రించి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారు. అధ్యక్షా, ఈరోజు ఆరు గ్యారంటీలకు సంబంధించిన ప్రధానమైన అంశాలపై భట్టి గారి ప్రసంగంలో ప్రస్తావన లేదు. ఆరు గ్యారంటీల్లో మొదటి హామీ మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు రూ.2,500/- ఇచ్చే పథకం యొక్క ఊసే వారి ప్రసంగంలో కనపడలేదు. మాట కూడా ఎత్తని మరో హామీ వృద్ధులకు రూ.4,000/- పింఛన్. ముసలివాళ్ళు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేతన్నలు, గీతన్నలు తదితర 44 లక్షల మంది నిరుపేదల ఆశల్ని ఈ భట్టి గారి బడ్జెట్ అడియాశలు చేసిందని చెప్పక తప్పడం లేదు. మన ముఖ్యమంత్రి గారు మంచి వక్త, మంచి కూకారుడు. ఎన్నికల ముందు పల్లెపల్లెల్లో తిరుగుతూ, ఎంతో నాటకీయంగా డ్రమాటిక్‌గా వారు చెప్పిన మాటలు గుర్తు చేయదలచుకున్నాను. వచ్చే నెల డిసెంబర్ నాడు ఇందిరమ్మ రాజ్యం వస్తుంది. రూ.2,000/- కాకుండా రూ.4,000/- వృద్ధాప్య పింఛన్ వస్తుందని అన్నారు. ఇంకా మనవడు వచ్చి కాలు ఒత్తుతాడు, పెట్రోల్ కోసం రూ.500-, రూ.1000/- అవ్వా అని అడుకుంటాడని అన్నాడు. ఈ రోజు ముఖ్యమంత్రి గారు చెప్పిన మాటలు ఈ రాష్ట్రంలో 42 లక్షల మంది ఆసరా పింఛనుదారుల చెవ్వుల్లో ఇంకా గింగురుమంటున్నాయి. ఇంకా రింగు రింగున గుర్తు చేస్తున్నాయి. కానీ, ఈ రోజు ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు మనవడు కాళ్ళు ఒత్తుతలేడు. అవ్వా, తాతలు కన్నీళ్ళు ఒత్తుకుంటున్నారు అధ్యక్షా. రూ.4,000/- పింఛన్ ఎప్పుడు వస్తుందని ఎదురు చూస్తూనే పాపం కొంతమంది వృద్ధులు కాలం చేశారు. ఎప్పటి నుండి కొత్త పింఛన్లు ఇస్తారో చెప్పండి? ఈ రోజు జరుగుతున్నది ఏమిటి? కొత్త పింఛన్లు రాలేదు, రూ.4,000/- పింఛన్లు రాలేదు కానీ, లక్ష మందికి పింఛన్ల కోత మాత్రం పడింది. ఇంట్లో ఎంత మంది వృద్ధులుంటే అంత మందికి ఇస్తామని అన్నారు. ఈ రోజు అవ్వ లేదు, తాత లేడు, రూ.4,000/- పింఛన్ కూడా లేదు.

ఆరు గ్యారంటీల్లో విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు అని చెప్పారు. భట్టి గారు రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టినా కూడా ఎటువంటి ప్రస్తావన లేదు. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట రూ.12,500/-, ఈ రాష్ట్రంలో ఒక కోటి మంది ఉపాధి హామీ కూలీలు ఉన్నారు. కానీ, వీరు లక్షలోపు మందికే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. నిజంగా కోటి మందికి ఇందిరమ్మా ఆత్మీయ భరోసా ఇవ్వాలంటే బడ్జెట్‌లో రూ.12 వేల కోట్లు కేటాయించాలి. గత బడ్జెట్‌లో రూ.906 కోట్లు కేటాయించారు. ఈ బడ్జెట్‌లో రూ.300 కోట్లు కోత పెట్టి రూ.600 కోట్లకే కుదించారు. అంటే ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో ఆ కూలీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. ఇప్పుడే ఇండ్ల సంగతి చెప్పాను. బాండ్ పేపర్లు బంగాళాఖాతంలో కలిశాయి. గాంధీలు ఇచ్చిన వాగ్దానాలు గాలి మాటలయ్యాయి. ఆరు గ్యారంటీలకు దిక్కులేదు గానీ అందాల పోటీలు పెడతామని ఈ ప్రభుత్వం తెగ ఆరాట పడుతోంది.

(ఈ సందర్భంగా అధికార పార్టీచే అంతరాయం)

'మింగ మెతుకు లేదు, మీసాలకు సంపంగి నూనె' అన్నట్లు ఉంది. మొత్తం మీద రెండు పూర్తి స్థాయి బడ్జెట్‌ల తర్వాత ఈ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు విషయంలో చేతులు ఎత్తివేసిందని స్పష్టంగా అర్థమవుతోంది. నేను ఈ

ఆరు గ్యారంటీల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ఏ విధంగా ఉందనడానికి ఒక వేమన పద్యంతో వివరించే ప్రయత్నం చేస్తాను. 'ఆత్మ శుద్ధి లేని ఆచారమదియేల, భాండశుద్ధి లేని పాకమేల, చిత్తశుద్ధిలేని శివపూజలేలరా, విశ్వదాభిరామ వినరవేమ! ఈ ఆరుగ్యారంటీల అమలు తీరు చిత్తశుద్ధి లేని శివ పూజ లెక్కనే ఉందని చెప్పక తప్పడం లేదు.

11.00 ఉ. అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు తీరు, చిత్తశుద్ధి లేని శివపూజలాగా ఉందని చెప్పక తప్పడం లేదు. మన రాష్ట్రంలో అత్యధిక మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడ్డారు. ఈ రాష్ట్రంలో ఇవాళ వ్యవసాయ రంగానికి ఒక కొత్త దశా, దిశనిచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం. ఈ మధ్య రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ, 2లక్షల 60 వేల ధాన్యం పండిందని చాలా ఘనంగా ప్రకటించారు. ఈ ఘనత వెనక బీఆర్ఎస్ కృషిని ఉద్దేశ పూర్వకంగా మరుగునపరుస్తున్నారు. 'అర చేతిని అడ్డం పెట్టి సూర్య కాంతిని ఆపలేరు, తప్పుడు ప్రచారాలతో సత్యాన్ని దాచలేరు'.

2014-15లో 1కోటి 31లక్షల ఎకరాలు సాగువిస్తీర్ణం ఉంది. తొమ్మిదిన్నర సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో సాగువిస్తీర్ణం 2కోట్ల 21లక్షల ఎకరాలకు పెరిగింది. రికార్డు స్థాయిలో 68% తొమ్మిది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో సాగువిస్తీర్ణం పెరిగింది. ఎట్లా పెరిగింది అధ్యక్షా. మంత్రమేస్తే పెరిగిందా, మాయ చేస్తే పెరిగిందా, సాగువిస్తీర్ణం వెనక బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన వ్యవసాయాభివృద్ధి ప్రణాళిక కీలకపాత్ర పోషించింది. వ్యవసాయ స్థీరీకరణ కోసం కేసీఆర్ గారు ఐదంచెల వ్యూహాన్ని అమలు చేశారు. పెండింగ్ ప్రాజెక్టుల రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చడం, కొత్త ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టడం, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ, పెద్దఎత్తున చెక్‌డ్యామ్‌ల నిర్మాణంతో సాగునీటి వసతులు అభివృద్ధి చేశాము. కరెంట్‌కోతల కష్టాలకు తెరదించి రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్తును సరఫరా చేశాము. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రైతులకు పెట్టుబడి సహాయం అందించడానికి రైతుబంధు పథకాన్ని ప్రారంభించి కేసీఆర్ గారు అమలు చేశారు. ఐక్యరాజ్య సమితి సైతం ప్రసంశించిన ఈ పథకం కేంద్ర ప్రభుత్వ 'పియం కిసాన్'కు మార్గదర్శకమయింది.

బీఆర్ఎస్ హయాంలో 73 వేల కోట్ల రూపాయలను నేరుగా రైతుబంధు క్రింద రైతుల ఖాతాల్లో జమ చేసి రికార్డు సృష్టించింది బీఆర్ఎస్ ప్రభుత్వం. వరి నుండి జొన్నల దాకా పండిన ప్రతి పంట చివరి గింజ దాకా కొన్నాము. ఏ రైతైనా ఏ కారణం చేతనైనా మరణిస్తే 5లక్షల రూపాయల ఉచిత బీమా పథకాన్ని రైతుబీమాను కూడా తెచ్చాము. బిల్లులు లేకుండా కరెంట్ ఇచ్చాము, పన్నులు లేకుండా సాగునీరందించాము. ఇట్లా ఇంకా ఎన్నో చేశాము అధ్యక్షా.

బీఆర్ఎస్ హయాంలో ఏమి చేయకుండానే సాగు విస్తీర్ణం దాని కదే పెరిగిందని ఈ ప్రభుత్వం సత్య దూరమైన ప్రచారం చేస్తుంది. చెప్పేవాడికి చెవుడైనా, వినేవాడికి వివేకం ఉంటుంది. బీఆర్ఎస్ కృషి వల్ల సాగువిస్తీర్ణం పెరిగితే కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల లక్షల ఎకరాల్లో నేడు పంట ఎండిపోతుంది. పక్క రాష్ట్రం నీళ్ళు దోచుకుపోతుంటే నీళ్ళు నమిలారే తప్ప నిరోధించలేకపోయారు. పెరిగిన సాగువిస్తీర్ణం బీఆర్ఎస్ ఘనత. ఎండిపోయిన పొలాలు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకం. ముఖ్యమంత్రి గారు ఎంత గొప్పగా చెబుతున్నారంటే ఎండల వల్ల పంట ఎండిపోతుందని చెప్పారు. పంటలు ఎండుతున్నది ఎండల వల్ల కాదు, ఈ ప్రభుత్వం యొక్కనేరపూరిత నిర్లక్ష్యం వల్ల ఈ రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయి. ఈ సంవత్సరం వానలు సమృద్ధిగా కురిసాయి. నది జలాల్లో ప్రవాహాలు పెరిగాయి. కానీ నీళ్ళను ఒడిసి పట్టడంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయింది. ఎంత దారుణం అంటే అధ్యక్షా, దేవాదుల ప్రాజెక్ట్‌కు సంబంధించి ఆరు కోట్ల ఓ అండ్ యం బిల్లులు చెల్లించక ఈ రోజు ఆరు వందల కోట్ల విలువైన పంట వరంగల్ జిల్లాల్లో ఎండిపోతుంది. మోటర్లను ముప్పై మూడు రోజులు ఆలస్యంగా మొదలుపెట్టారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు.

రైతుబంధు ఇప్పుడైతే రూ. 10,000, మేమొస్తే రూ. 15,000 అన్నారు. ఎనుముల వారిని నమ్ముకుంటే ఏమి జరిగింది, ఎగవేతే మిగిలింది అధ్యక్షా. వానా కాలం రైతు భరోసా ఎగ్గొట్టారు. యాసంగిలో రూ. 15,000 ఇవ్వాల్సిన భరోసా రూ. 12,000కు కుదించారు. ఇది కూడా కొందరి రైతుల ఖాతాల్లోనే వేశారు. రైతు కూలీలకు భరోసా లేదు, కౌలు రైతుల ప్రస్తావన లేదు, చేతి గుర్తు వారి చేత గాని పాలనలో రైతు మళ్ళీ అప్పు కోసం చేయి చాపాల్సి వస్తుంది అధ్యక్షా.

రుణమాఫీ విషయానికి వస్తే, స్టేట్ లెవల్ బ్యాంకర్స్ మీటింగ్‌లో సంపూర్ణ రుణమాఫీకి ఎంత కావాలంటే 49వేల 500కోట్ల రూపాయలని చెప్పారు. ఆరోజు ముఖ్యమంత్రి గారు ఒక్క సంవత్సరం అవినీతి చేయకుండా కడుపు కట్టుకుంటే 41వేల కోట్లు ఒక్క దెబ్బకు మాఫీ చేయవచ్చని ఆ రోజు చాలా గొప్పగా చెప్పారు. గౌరవనీయులు భట్టిగారు తన బడ్జెట్ ప్రసంగంలో 31వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పారు. ఈ బడ్జెట్‌లో 21వేల కోట్లు ఇచ్చామని చెబుతున్నారు. వాస్తవంగా అయితే అది దాదాపు 15,16 వేల కోట్లు కూడా చేయడం లేదు. వాస్తవమేమిటంటే, రైతు ఇంటికి, బ్యాంకుకు తిరుగుతానే ఉన్నాడు. చివరికి రైతుకి మిగిలింది ఒడవని దుఃఖం, తీరని అప్పు.

ఇంకా బాగా అర్థం చేసుకోవాలంటే ఇది వ్యవసాయ శాఖాధికారుల నుంచి తీసుకున్న లెక్కనే చెబుతున్నాను. నా సిద్ధిపేట నియోజకవర్గంలో పరిస్థితిని ఈ రాష్ట్ర ప్రజలకు, ఈ రైతాంగానికి అర్థం కావడానికి ఉదాహరణగా చెబుతున్నాను. నా సిద్ధిపేట నియోజకవర్గంలో 43,363 మంది రైతులు బ్యాంకుల్లో అప్పు తీసుకుంటే, 20,514 మంది రుణమాఫీ అయింది. రుణమాఫీ కాని రైతులు 22,849 మంది ఉన్నారు. అంటే అయింది తక్కువ, కానటువంటి రైతుల సంఖ్య ఎక్కువ. ఇందులో 2 లక్షల లోపు రుణం ఉండి కూడా రూణమాఫీ కానటువంటి సంఖ్య 10,212 మంది ఉండడం గమనార్హం. Please, note this point Sir. 2లక్షల లోపు రుణం ఉండి కూడా మాఫీ కాని రైతులు ఒక్క సిద్ధిపేట నియోజకవర్గంలో 10,212 మంది ఉన్నారు. కానీ ఈ ప్రభుత్వం రుణమఫీ అయిపోయింది అని చెబుతున్నారు. పోతే అధ్యక్షా, 2 లక్షల కంటే ఎక్కువ రుణం ఉన్న వాళ్ళ సంగతి, పాపం వాళ్ళ పరిస్థితి అయితే చాలా ఆందోళనకరంగా ఉంది. 2లక్షల మీద ఉన్న వాళ్ళు అప్పు కట్టండి, మీకు కూడా 2లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. ముఖ్యమంత్రి గారి మాట నమ్మి.. నా నియోజకవర్గంలో ఉదాహరణకు రెండు మూడు పేర్లు చెబుతాను, చాలా ఉన్నాయి. బూరలబండి గ్రామంలో శ్రీనివాస్ రెడ్డి అనే రైతు యుబిఐ బ్యాంకులో 30, ఆగస్టు 2024న రూ. 2లక్షల మీద ఉన్న 50 వేలు కట్టిండు కానీ ఈ రోజు వరకు మాఫీ కాలేదు. నారాయణరావుపేట్‌కు చెందిన సత్తిరెడ్డి అనే రైతు రూ. 2లక్షల 60వేల రుణం ఉంటే మిత్తితో కలిపి మీద 76వేల రూపాయలు కట్టిండు. బంజేపల్లికి చెందిన మరో రైతు అక్తర్ కుస్‌రోక్ రూ. 2లక్షల 600 రూపాయలు అప్పుంటే మిత్తితో కలిపి మీదున్న 10వేల రూపాయలు కట్టిండు అధ్యక్షా. వారికి మరి ఈ రోజు వరకు కూడా ఈ ముఖ్యమంత్రి మాట నమ్మి రూ.2లక్షల మీదున్న డబ్బు కడితే ఈ రోజు వరకు రుణమాఫీ కాలేదు. కొత్త అప్పులు మీద పడ్డాయి తప్ప మాఫీకాక రూ.2లక్షల పైన ఉన్న రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. దయచేసి రెండు చేతులు జోడించి భట్టి గారిని, ముఖ్యమంత్రి గారిని ఈ రాష్ట్ర రైతుల పక్షాన సవినయంగా ప్రార్థిస్తున్నాను రూ.2లక్షల మీద ఉన్న రైతులకు, రుణమాఫీ కానీ రైతులందరికీ రుణమాఫీ చేయాలని మీరిచ్చిన మాట నిలబెట్టుకోవాలని నేను ప్రార్థిస్తున్నాను.

నేను మాట్లాడుతుంటే తప్పని మీరు మాట్లాడుతున్నారు. నేను భట్టి గారిని అడుగుతున్నాను. మధిర నియోజకవర్గానికి పోదామా లేదా నా సిద్ధిపేట నియోజకవర్గానికి వస్తారా, లేదు ఈ రాష్ట్రంలో ఏ గ్రామానికి పోదామా చెప్పండి, సంపూర్ణ రుణమాఫీ అయిందంటే నేను బహిరంగంగా క్షమాపణ చెప్పడానికి సిద్ధం, మీరు సిద్ధంగా ఉన్నారా?

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులు బల్లలు చరిచారు.)

అధ్యక్షా, ఈ రోజు ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రి గారు ఆ రోజు ఏమి చెప్పారు, ఒక్కసంవత్సరం కడుపు కట్టుకుంటే..,

(ఈ సందర్భంలో కాంగ్రెస్ సభ్యులు సభకు అంతరాయం కలిగించారు)

ఒక్క సంవత్సరం కడుపు కట్టుకుంటే రుణమాఫీ అవుతుందని చెప్పారు. ఇవాళ కడుపు కట్టుకోంది ఎవరో, అవినీతి ఆకలి అవుతోంది ఎవరికో వాళ్ళకే తెలియాలి.

అధ్యక్షా, నీటిపారుదల రంగం విషయానికి వస్తే, గత బడ్జెట్‌లో మీరు ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. అధ్యక్షా, ఒక వేళ నేను భట్టి గారిని అడుగుతున్నాను., ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే వాటి పేర్లు చెప్పండి, ఎన్ని ఎకరాలకు ఆయుకట్టు ఇచ్చారో చెప్పండి.

అధ్యక్షా, పదిహేను నెలల కాంగ్రెస్ పాలనలో ఖమ్మంలో పెద్దవాగు ప్రాజెక్టు కొట్టుకుపోయింది, ఎస్ఎల్బిసి కూలిపోయింది, వట్టెం పంప్ హౌస్ మునిగిపోయింది, సాగర్ ఎడమ కాలువకు గండ్లు పడ్డాయి, సుంకిశాల కుప్పకూలింది. ఇవాళ మీ నిర్వాకం ఇట్లా ఉంది. మీ బడ్జెట్ ప్రసంగంలో.., అఫ్కోర్స్ నేను దీని మీద ఇరిగేషన్ పద్దు వచ్చినప్పుడు డిటెయిల్డ్‌గా మాట్లాడుతాను. టైం లేదు. జస్ట్ ఒక్క నిమిషంలో దీన్ని పూర్తి చేస్తాను. భట్టి గారి బడ్జెట్ ప్రసంగంలో 511 టియంసీలు ఆంధ్రప్రదేశ్‌కు అప్పజెప్పారని చెప్పారు. I have all the records with me. పోయిన సంవత్సరం మీరు అధికారంలోకి వచ్చిన తరువాత చేసిన అగ్రిమెంట్ కాపీ కూడా నా చేతుల్లో ఉంది. 511 టియంసీలు .. మరి 299 ఎక్కడి నుంచి వచ్చింది అధ్యక్షా? ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వీళ్ళే ఆరోజు మంత్రులుగా ఉన్నారు. మీ నిర్వాకం. ఇది ఏ రకంగా వచ్చిందో ఈ అగ్రిమెంట్‌లో స్పష్టంగా ఉంది. Hon'ble Speaker Sir, I will read-out and tell to you. ఆది ఎదో మేము ఒప్పుకున్నాం మేము చేశామని చెబుతున్నారు. Agreement dated 26th June, 2015. However, as per the arrangements, various decisions taken by the erstwhile State of Andhra Pradesh revised allocations in both the parts of the State came to be 512 TMC in Andhra Pradesh and 299 TMC in Telangana. List of the projects dated 18-10-2013 may be followed as the working arrangement for the current year only without prejudice to the rights of the two States about their entitlements which have been raised or to be raised before the Appropriate Forum. అంటే 299, 512కు గత కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంతంలో ప్రాజెక్టులు కట్టకపోవడం వల్ల, నీటి కేటాయింపులు జరిగకపోవడం వల్ల, ఆరోజు వరకు ఉన్న నీటి కేటాయింపుల ప్రాతిపదికన ఈ వాటర్ ఇయర్‌కు తాత్కాలికంగా అగ్రిమెంట్ చేశారు.

11.10 ఉ. అందులోనే స్పష్టంగా ఒక్క అడుగు ముందుకు వేసి కేసిఆర్ గారు సంతకం పెట్టారు, హరీష్‌రావు గారు సంతకం పెట్టారు అని అంటున్నారు. దీని మీద పెట్టింది ఒకవైపు ఆదిత్యనాథ్ దాస్, ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ రోజు మీ సలహాదారునిగా పెట్టుకున్నారు. ఆనాడు తెలంగాణకు అన్యాయం చేసిన ఆదిత్యనాథ్‌ను, సలహాదారునిగా పెట్టుకున్న ఆదిత్యనాథ్, మన రాష్ట్రం నుంచి ఎస్.కే జోష్ గారు దీని మీద అగ్రిమెంట్ సంతకం పెట్టారు. ఇవాళ దీనికి శాశ్వత పరిష్కారం మనకు సెక్షన్-3, సెక్షన్-3 నిజంగా ఆనాడు కృష్ణా నదీ జలాలపై తెలంగాణ న్యాయమైన హక్కులను సాధించుకోవడానికి దోహదపడుతుంది.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- అధ్యక్షా, కృష్ణా జలాల గురించి మొన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు, మా ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు కూడా చెప్పారు. కృష్ణా జలాలకు సంబంధించి ఖచ్చితంగా మేము కూడా మాట్లాడుతాం. సమయం ఇవ్వండి ఎవరు చేశారు ఎవరి వల్ల ఈ విధంగా జరుగుతుంది ఎవరి పాపం , అన్నింటి మీద స్పష్టంగా మాట్లాడుదాం. నీళ్లు నీళ్లుగా, పాలు పాలుగా తెలంగాణ రాష్ట్రప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది డిమాండ్స్‌లో మాట్లాడుదాం, తరువాత మీరు చర్చకు అవకాశం ఇవ్వండి ఖచ్చితంగా మాట్లాడుదాం.

మిస్టర్ స్పీకర్:-: హరీష్‌రావు గారు, కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ టి. హరీష్ రావు :- సార్, నేను కేవలం 45 నిమిషాలే మాట్లాడాను. నాకు మినిమమ్ ఇంకా 45 నిమిషాలు కావాలి kindly please sir.. గౌరవనీయుల శ్రీధర్‌బాబు గారి ప్రతిపాదనను నేను అంగీకరిస్తున్నాను. దయచేసి ఈ బడ్జెటు సెషన్స్‌లోనే ఒక రోజు చర్చ పెట్టండి, ఈ రాష్ట్రప్రజలకు పాలు ఏందో నీళ్లు ఏందో తెలియాలి. ఎందుకంటే మీ నిర్వహకం వల్ల ఈ సంవత్సరంలో 34 శాతం వాడుకోవాల్సిన నీళ్లు 24శాతం వాడుకోవడం వల్ల నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలలో పంట భూములు ఏవిధంగా ఎండిపోతున్నాయో, ఈ ప్రభుత్వం నీటిని రాబట్టడంలో ఏవిధంగా విఫలమైందో, డిస్కషన్ చేద్దాం. సెషన్స్‌లో శ్రీధరుబాబు గారు దయచేసి ఈ సభలో చర్చకు పెట్టాలని మీ ద్వారా కోరుతున్నాను. అయితే సెక్షన్-3లో ఈ వాటర్ విషయం ఒక్కటే మాటలో చెప్పి ముగిస్తాను. సెక్షన్-3 అనేది తెలంగాణకు ఒక వరం . దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించింది, ట్రిబ్యునల్ ముందు వాదనలు జరుగుతున్నాయి. మీరు మంచి న్యాయవాదులను పెట్టండి వాదనలు వినిపించండి. తెలంగాణ రాష్ట్రానికి న్యాయబద్ధమైన వాటా 512 టిఎంసీలు రాబట్టండని కోరుతున్నాను.

ఇకపోతే విద్య.. గురుకులాలు ఈ రాష్ట్రంలో ఏరకంగా జరుగుతున్నాయో వారు బడ్జెట్‌లో పెట్టిన లెక్కలు ఏడాది పాలనలో ఏం జరిగిందో ఒకసారి చూడాలి. తెలంగాణ రాష్ట్రంలో పదిహేను నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఒక్కొక్క వ్యవస్థ విధ్వంసం అవుతూ వచ్చింది. వ్యవసాయ విధ్వంసం వల్ల ఈ రోజు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, హైడ్రా విధ్వంసం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు గుండె ఆగి చనిపోతున్నారు, రియల్ ఎస్టేట్ కుప్పకూలి రియల్టర్లు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఉపాధి దెబ్బ తిని రాష్ట్రంలో జీవితాలు తమకు తాము బలి తీసుకుంటున్నారు. హాస్టల్స్‌లో చదువుకుంటున్న విద్యార్థులు సరైన తిండి లేక 33 మంది పిల్లలు ఈ రాష్ట్రంలో చనిపోవడం జరిగింది. బాధ ఏందంటే ముఖ్యమంత్రిగారే హోం మంత్రి, ముఖ్యమంత్రిగారే విద్యాశాఖమంత్రి, ముఖ్యమంత్రి గారే సోషల్ వెల్ఫేర్ మంత్రి వారి దగ్గరున్న శాఖలలోనే 83 మంది పిల్లలు చనిపోవడం ఇది చాలా బాధాకరం, సిగ్గుచేటు.

గౌరవనీయులు కేసిఆర్ గారు గురుకులాల సంఖ్య 289 నుండి 1,020 కి పెంచారు, విద్యార్థుల సంఖ్య దాదాపు లక్షా యాభైవేల నుండి ఆరు లక్షలకు పెరిగారు. కానీ నేడు గురుకులాల పరిస్థితి చూస్తే గుండె తరుక్కుపోతుంది. అధ్యక్షా మీరు మాకు చాలా గర్వకారణం. మీరు కూడా దళిత సామాజికి వర్గం నుండి వచ్చారు. నేను కూడా ప్రతి సంవత్సరం డిసెంబర్ 31st ఒక ఎస్సీ హా స్టల్‌కు పోయి పిల్లలతో కేక్ కట్‌చేసి పిల్లలతో భోజనం చేసి ఆ పిల్లలతో పడుకోవడం అలవాటుగా చేసుకున్నాను. నూతన సంవత్సర వేడుకలు ఒక ఎస్సీ హాస్టల్‌లో, బీసీ, మైనారిటి హా స్టల్‌లో ఒక పదిహేను సంవత్సరాలు జరుపుకున్నాను. కానీ ఈరోజు ఆ గురుకులాల్లో తిండి లేక ఆపిల్లలు పడుతున్న బాధ , మెస్ చార్జీలు ఇవ్వక, చెప్పడమేమో గ్రీన్‌ఛానల్ కానీ నిధులు విడుదల అవ్వడం లేదు. ఈ రోజుకు కూడా హాస్టల్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి I charge this government . మాటల్లో గ్రీన్ ఛానల్ but విడుదలలో ఎస్సీ,బీసీ హాస్టళ్లకు నిధులు విడుదల కాక పిల్లలకు సరైన భోజనం అందడం లేదు. ఇవాళ పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం పదిహేను నెలల కాలంలో 83 మంది అమాయక గురుకుల పిల్లలు చనిపోయారు. గురుకులాలకు కేసిఆర్ గారి హయాంలో ఎంట్రన్స్ ఎగ్జామ్ రాయాలంటే 1:5, 1:6 ఇలా చాలా పోటీ ఉండేది. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక గురుకులాలను దెబ్బ తీశారు, గురుకులాల మీద మాకు నమ్మకం నస్నగిల్లింది. ఇది నోటి మాటతో చెప్పడం లేదు. మా ప్రభుత్వం ఉన్నప్పుడు గురుకులాల్లో సీట్ల కోసం ఎంట్రన్స్ పరీక్ష రాయడానికి లక్షా ఇరవైవేలు ఉంటే, ఈ సంవత్సరం ఈ ప్రభుత్వ హయాంలో 74 వేలమందికి పడిపోయింది. యాభైవేల మంది పిల్లలు గురుకుల పాఠశాలకు పరీక్ష రాయడానికే బయపడుతున్నారంటే తల్లిదండ్రులు పిల్లలు బతికి ఉంటే చాలనుకుంటున్నారు కనుక గురుకులాల ప్రతిష్టమీరు దెబ్బ తీశారు. కనుక ఈ రోజు గురుకులాల విద్యార్థుల సంఖ్య తగ్గింది. కాంగ్రెస్ ప్రభుత్వం మా మీద ఆ రోజు చాలా ఆరోపణలు చేశారు. మా సబితక్క సమాధానం చెప్పేది. కానీ ఏడాది కాంగ్రెస్ పాలనలో ఈ రాష్ట్రంలో 1,913 ప్రభుత్వ పాఠశాలలు మూతబడ్డాయి. ఎన్నికల ముందు ఆరోజు 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ అన్నారు కానీ ఇరవైఐదు వేలు రాలేదు, కేవలం 5వేలు పెంచి మెగా డిఎస్సీని దగా డీఎస్సీ చేశారు.

ఇక ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి భట్టి గారు తన బడ్జెటు ప్రసంగంలో చాలా గొప్పగా చెప్పారు. నేను చాలా సంతోషపడ్డాను ఫీజు రీయింబర్స్‌మెంట్ తెచ్చింది కాంగ్రెస్ పార్టీ, గత బీఆర్ఎస్ పార్టీ గతంలో నిధులు విడుదల చేయలేదు, ఈ రీయింబర్స్‌మెంట్ ద్వారా మేము క్రమం తప్పకుండా విడుదల చేస్తాము, గత బీఆర్ఎస్ పార్టీ హయాంలో పేద విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక, వారి సర్టిఫికేట్‌లు రాక చాలా బాధలు పడ్డారని భట్టీ గారు చాలా గొప్పగా సెలవిచ్చారు. నేను అడుగుతున్నాను మీరందరూ బడ్జెట్ ప్రసంగంలో మా మీద ఆరోపణలు చేశారు. పదిహేను నెలల కాలంలో మీప్రభుత్వం ఒక్క రూపాయైనా ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసిందా? ఇదే నా మీ ప్రభుత్వానికి దళిత, గిరిజన, బీసి, బలహీన వర్గాల విద్యార్థుల మీద ఉన్న ప్రేమ ? ఆవేదనతో అడుగుతున్నాను. మీరు అంటున్నారు మమ్మల్ని, నిధులు విడుదల చేయలేదని. కానీ మేము రెండు సంవత్సరాలు కరోనా ఉన్నా , దేశంలో పెద్ద

నోట్ల రద్దు అయినా ఆర్థికమాంద్యం ఉన్నా 18వేల కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు విడుదల చేశాము. 2500 కోట్ల రూపాయలను వరుసగా ప్రతిసంవత్సరం విడుదల చేశాము. మీ మాటలు ఘనం, చేతలు శూన్యం. పదిహేను నెలల కాంగ్రెస్ పాలనలో ఒక్క రూపాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడం ఇది చాలా చాలా బాధాకరం.

విదేశీ విద్య విషయానికొస్తే.. కేసిఆర్ గారు దేశంలో ఎక్కడా లేని విధంగా చేశారు . అప్పు లేదు, దళిత, గిరిజన, బలహీన వర్గాల పిల్లలు, మైనారిటీల పిల్లలు డబ్బులున్న వారి పిల్లల మాదిరి అమెరికా, యూరప్‌లో చదువుకోవాలని 20 లక్షల రూపాయలు గ్రాంటుగా ఇచ్చి 6 వేల మంది పిల్లలను వెయ్యి కోట్ల రూపాయలు నిధులు ఇచ్చి చదివించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోకి వచ్చాక ఇంటర్ ఫీజు కట్టలేక, పిల్లలు చాలా ఆందోళన చెందుతున్నారు. ఫీజు రాక 2nd semester ,3rd semester మధ్యలోనే ఆగిపోయింది. నేను భట్టి గారిని అడుగుతున్నాను ఎస్సీ ల కోసం ఓవర్సీస్ స్కాలర్‌షిప్, బీసీల కోసం జ్యోతిరావుఫూలే స్కాలర్‌షిప్, మైనారిటీల కోసం సీఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్, బ్రాహ్మణుల కోసం వివేకానంద ఓవర్సీస్ స్కాలర్‌షిప్ ..వీటన్నింటికి పెండింగ్ నిధులు విడుదల చేయండి. పిల్లల విలువైన విద్యా సంవత్సరం కొనసాగేలా చూడండి. కొత్త విద్యార్థులను ఎంపిక చేసి ఈ పథకాన్ని కొనసాగించాలని నేను భట్టి గారిని సవినయంగా ప్రార్థిస్తున్నాను.

ఇక ఉద్యోగ నియమాకాల విషయానికొస్తే.. భట్టి గారి బడ్జెటు మీద నిరుద్యోగులు చాలా ఆశలు పెట్టుకున్నారు. ఎందుకంటే కొత్త ఉద్యోగాలు ఇచ్చేది ఉంటే బడ్జెటులో కేటాయింపులు జరుగుతాయి కదా. కొత్త ఉద్యోగాలకు అనుగుణంగా ఒక్కొక్క ఉద్యోగికి 30 వేలు, 40 వేలు పెట్టుకున్నా గానీ బడ్జెటులో కేటాయింపులు పెరిగాలి. నేను కూడా చాలా జాగ్రత్తగా చూశాను. ఏమైనా పెట్టారేమో కొత్త ఉద్యోగాలు ఎన్ని ఇస్తారో చూద్దాం అని.

11.20 ఉ. ఏమీ పెరగలేదు అధ్యక్షా. భట్టి గారి బడ్జెట్ నిరుద్యోగుల ఎన్నో ఆశల్ని వమ్ము చేసింది. అధ్యక్షా, పోయిన ఏడాది ఇవ్వలేదు. కనీసం ఈ ఏడాది అయినా ఇవ్వకపోతారా అని ఎదురు చూసిన నిరుద్యోగుల ఆశల మీద భట్టిగారు బకెట్లకొద్ది నీళ్లు చల్లారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి గారి నుండి రాహుల్ గాంధీ దాకా అశోక్‌నగర్‌కు ప్రదక్షిణ చేశారు. అధ్యక్షా, ఇది రాహుల్ గాంధీ గారి ట్వీట్. ఆరోజు దీనిని తెలుగులో పెట్టారు. ఏమన్నారు, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే రెండు లక్షల నియామాకాలను పూర్తి చేసి యువతకిచ్చిన మాట నిలబెట్టుకుంటాం, నిలబెట్టుకుంటాం. ఇది ఎవరు చెప్పారు అధ్యక్షా? కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు గౌరవనీయులు రాహుల్ గాంధీ గారు చెప్పిన మాట. ఏడాది దాటి 16 నెలలకు వచ్చింది. ఏమైంది మీ జాబ్ క్యాలండర్, ఏమైంది రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు అని నేను అడుగుతున్నాను.

అధ్యక్షా, ఆరోజు నిరుద్యోగులను రెచ్చగొట్టారు. ఊరూరా బస్సు యాత్రలు చేయించారు. వారిని నమ్మించి ఈరోజు నిండా ముంచారు.

الٹا چور کوتوال کو ڈانٹے

అన్నట్లు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని దుష్ప్రచారం చేశారు. అధ్యక్షా, ఇక్కడ ఒక మంచి పాయింట్. అందరు కూడా విని అర్థం చేసుకుంటే మంచిది. తెలంగాణ ఉద్యమం ఎందుకు వచ్చింది అధ్యక్షా – ముల్కీ రూల్స్ .. 610 జి.ఓ. ఎందుకు వచ్చింది అధ్యక్షా – స్థానిక ఉద్యోగాలు స్థానికులకే దక్కాలి. మా ఉద్యోగాలు మాకే కావాలి. దానిని సాధించారు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారు. ఎందుకంటే, ఆరోజు ఏముండే అంటే. Group-I లో 60% Local, 40% Non Local. Group-II లో 70% Local, 30% Non Local. Group-IV లో 80% Local, 20% Non Local ఉండేది. ఇట్లా నాన్ లోకల్ పేరిట మన ఉద్యోగాలు పోతున్నాయని ఢిల్లీకి స్వయంగా వెళ్లి నాలుగు సార్లు తిరిగి 95% ఉద్యోగాలు స్థానికులకే దక్కేవిధంగా రాష్ట్రపతి ఉత్తర్వులను సవరించి బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు మేలు చేసింది.

అటెండర్ నుండి ఆర్డీఓ ఉద్యోగం దాకా 95శాతం స్థానికులకు దక్కే విధంగా బిఆర్ఎస్ రాష్ట్రపతి ఉత్తర్వులను

సాధించింది. బిఆర్ఎస్ ఏడాది పాలనలో 1.62లక్షల ఉద్యోగాలు ఇచ్చింది. ఈ మాటకు మేము కట్టుబడి ఉన్నాం. ఒక్క ఉద్యోగం ఇవ్వలేదనే మీ తప్పుడు విషప్రచారాన్ని మానుకోండి. 1.62లక్షల ఉద్యోగాలు బిఆర్ఎస్ పార్టీ ఇచ్చింది. ఇవాళ్ల అబద్ధమే మీ ఆత్మ, అబద్ధమే మీ పరమాత్మ లాగా పదే, పదే మామీద బురద జల్లుతున్నారు.

అధ్యక్షా, జాబ్ క్యాలండర్ సంగతి తెలుసు. ఈరోజు మీరు 57,000 ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్నారు. జాబ్ క్యాలండర్ కూడా నా దగ్గర ఉంది. కానీ, టైమ్ లేదని చదవడం లేదు. మళ్లీ నెక్స్ట్ డిస్కషన్‌లో చెబుతాను. 57,000 ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. ఇది ఎంత అబద్ధం అధ్యక్షా. ఈ 57,000 ఉద్యోగాల్లో ఉదాహరణకు అర్థం కావడానికి ఒక్కమాట చెబుతాను. ఒక్కటే ఒక్కమాట చెబుతాను. ఉదాహరణకు కానిస్టేబుల్ నియామక ప్రక్రియ చూద్దాం. 17,516 కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎప్పుడు నోటిఫికేషన్ ఇచ్చాం అధ్యక్షా, ఏప్రిల్ 25, 2022న నోటిఫికేషన్ ఇచ్చాం. ఆగష్టు 28, 2022న ప్రిలిమినరీ టెస్ట్ పెట్టాం. డిసెంబర్ 8, 2022న ఫిజికల్ టెస్ట్ పెట్టాం. ఏప్రిల్ 23, 2023న ఫైనల్ రిటెన్ టెస్ట్ కూడా మేము పెట్టాం. సెలక్షన్ లిస్ట్ కూడా అక్టోబర్ 4, 2023 నాడు ఇచ్చాం. ఎన్నికల కోడ్‌తో నియామకపత్రాలు ఇవ్వకపోతే, మీ ప్రభుత్వం వచ్చాక నియామక పత్రాలు ఇచ్చి మేమే అంతా చేశామని చెబుతున్నారు. నియామక పత్రాలు ఇచ్చి ప్రచారం చేసుకున్నది ఎవరు అధ్యక్షా? ఈ పద్ధతి ఎట్లా ఉందంటే, వెనకటికి ఎవడో వంట అంతా వండిపెట్టినాక గంటె తిప్పి అంతా నేనే చేశానని చెప్పాడంటా. ఇవాళ్ల వీళ్ల పరిస్థితి అట్లా ఉంది. వీళ్లు చెబుతున్నటువంటి 57,000 ఉద్యోగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక నోటిఫికేషన్ ఇచ్చి వీళ్లు ఇచ్చిన ఉద్యోగాలు 6,000కు మించి లేవు. మిగతావన్ని కూడా బిఆర్ఎస్ హయాంలో వచ్చినవే.

కామారెడ్డి డిక్లరేషన్‌లో బి.సిలకు ఏడాదికి రు.20,000కోట్లు ఇస్తామన్నారు. బి.సి సబ్‌ప్లాన్ ఇస్తామన్నారు. 42శాతం ప్రభుత్వ కాంట్రాక్ట్‌ల్లో వాటా ఇస్తామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పిన ఏ ఒక్కటి కూడా అమలు కాలేదు. ఈ బడ్జెట్‌లో పెట్టింది కేవలం రూ.11,000కోట్లు మాత్రమే. బి.సిలకు రెండవ విడత గొర్రెల పంపిణీ చేస్తామని మాట తప్పారు. ముదిరాజ్‌లకు, గంగపుత్రులకు ఉచిత చేప పిల్లలు ఇచ్చి ఉపాధి పెంచింది కేసీఆర్. రూ.650కోట్లతో మత్స్యకారులకు పని కల్పించింది బిఆర్ఎస్. కెసిఆర్ గారు ఉపాధి పెంచితే ఈ ప్రభుత్వం ఉపాధి కోల్పోయేలా చేస్తుంది. నాయి బ్రాహ్మణులకు, రజకులకు కెసిఆర్ గారు ప్రారంభించిన ఉచిత విద్యుత్ పథకం ఈరోజు ప్రశ్నార్థకమైంది. 15 నెలలుగా నిధులు విడుదల చేయక నాయి బ్రాహ్మణులను, రజకులను ఈ ప్రభుత్వం గోసపుచ్చుకుంటుంది. నాడు కెసిఆర్ గారు గొడ్డన్నల మేలు కోసం చెట్టు పన్ను రద్దు చేశారు. పాత బకాయిలు రద్దు చేశారు. ఆటోమేటిక్ రెన్యువల్ విధానం తెచ్చారు. వైన్ షాపుల్లో 15శాతం రిజర్వేషన్ తెచ్చారు. నీరా కేఫ్‌లు పెట్టి ఉపాధి పెంచాం. కానీ, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా కల్లు డిపోలమీద దాడి చేసి మా గొడ్డన్నలని జైలులో పెట్టిన ఘనత ఈ కాంగ్రెస్ పార్టీకి దక్కుతుంది. కులానికో కార్పొరేషన్ పెట్టారు. కనీసం చైర్మన్ పదవులను వేశారు తప్ప, ఈరోజు ఆ కార్పొరేషన్లకు నిధులు లేవు, ఆ కార్పొరేషన్లకు విధులు కూడా లేని పరిస్థితి.

ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమం – ఎస్సీలకు గత బడ్జెట్‌లో ఎస్సీ సబ్‌ప్లాన్‌లో రూ.33,127కోట్లు కేటాయిస్తే, మొన్న డిసెంబర్ నాటికి కేవలం రూ.9,800కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. అంటే అధ్యక్షా, ఎస్సీ సబ్ ప్లాన్ కూడా అమలుకాక రాష్ట్రంలో అన్యాయం జరుగుతున్న పరిస్థితి. అంబేద్కర్ పేరు పెట్టినందుకన్నా దయచేసి అమలు చేయండి. అధ్యక్షా, దళితబంధు పథకం అమలు కావడం లేదు. ఏడాది కాలంలో దళితుల సంక్షేమం కోసం ఒక్క కార్యక్రమం కూడా ప్రారంభించలేదు. భట్టిగారు బడ్జెట్‌లో అంబేద్కర్ కొటేషన్స్ బాగా చెప్పారు. చాలా సంతోషం, మేము కూడా గౌరవిస్తాం. ప్రపంచంలో అతి పెద్దదైన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని కెసిఆర్ గారు నిర్మిస్తే దానివద్దకు ప్రజలు వెళ్లకుండా తాళం ఎందుకు వేశారో కూడా చెబితే బాగుంటుంది అధ్యక్షా.

కేసీఆర్ గారు గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారంగా తండాలను గ్రామ పంచాయతీలుగా చేశారు, పోడు భూములకు పట్టాలు

ఇచ్చారు. ఈ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలలకు పోయిన బడ్జెట్‌లో పక్కా భవనాలు ఇస్తామని చెప్పారు. ఒక్క భవనం కూడా కట్టలేదు. చివరికి అద్దె బకాయిలు కూడా విడుదల చేయకపోతే యజమానులు వచ్చి తాళాలు వేసే పరిస్థితి ఈ ప్రభుత్వంలో వచ్చింది. ST SDF కింద పోయిన బడ్జెట్‌లో రూ.17,000కోట్లు పెడితే డిసెంబర్ నాటికి కేవలం రూ.6,000కోట్లు మాత్రమే విడుదల చేశారు.

ہمارے مسلمان بھائیوں اور بہنوں کو اور اقلیتوں کو بھی اس کانگریس حکومت نے دھوکا دیا۔ کابینہ میں ایک مسلمان کیلئے بھی جگہ نہیں ہے۔ پچھلے بجٹ میں 3,003 کروڑ روپے رکھ کر ابھی تک 1,000 کروڑ روپے بھی ریلیز نہیں کئے۔ مسلمانوں کی اوورسیز اسکالرشپ بند ہوگئی۔ مسلم طلبہ کے فیس ری ایمبرسمنٹ کے پیسے نہیں آئے۔ ایک تولہ سونا دینے کا وعدہ کیا گیا تھا، وہ سونا کہاں گیا نہیں معلوم۔ شادی مبارک کے چیکس میں بھی بہت تاخیر ہورہی ہے۔ کے سی آر صاحب نے رمضان کے لئے تحفہ لایا تھا، آج وہ تحفہ بھی ختم ہوگیا۔ وہ تحفہ بھی نہیں مل رہا ہے۔ 203 اقلیتی اقامتی اسکولس لائے گئے تھے، لیکن بھٹی صاحب نے اپنی بجٹ کی تقریر میں کہا کہ ان اسکولس کو ختم کردیا جائے گا اور کہا کہ ان اسکولس کو انگریزی اسکولس میں ضم کردیا جائے گا۔ آپ کو اقلیتوں کے ووٹ چاہئے لیکن کیا آپ کی حکومت اقلیتوں کی بھلائی کے لئے کچھ نہیں کرنا چاہتی، یہ میں پوچھنا چاہتا ہوں۔

మిస్టర్ స్పీకర్:- హరీష్‌రావు గారు గంటన్నర అయింది.

శ్రీ టి. హరీష్ రావు :- అధ్యక్షా, 25 నిమిషాలు ఇంటరప్షనే అయింది. Kindly Sir, kindly Sir... మీరు ఒక్కొక్క పార్టీకి గంట యాభై నిమిషాలు ఇచ్చారు సార్. మొన్న గవర్నర్ గారి ధన్యవాద తీర్మానంలో గంటా యాభై రెండు నిమిషాలు మా మిత్రపక్షాలు మాట్లాడారు. మాకు వచ్చేవరకే ఎందుకు గొంతు నొక్కుతారు సార్. దయ ఉంచండి సార్.

అధ్యక్షా, పంచాయతీ రాజ్ శాఖ – భట్టిగారు బడ్జెట్‌లో గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యం అన్నారు. Yes, I agree Sir. గాంధీ గారు చెప్పిన నినాదాన్ని గౌరవనీయులు భట్టి గారు చాలా గొప్పగా చెప్పారు. కానీ, ఆచరణలో ఏమి జరుగుతుంది. ఏ గ్రామానికైనా పోదామా? ఈరోజు పల్లెల్లో పరిస్థితి ఏందీ? ఈ రాష్ట్రంలో ప్రతి పంచాయతీ సెక్రెటరీ లక్ష నుండి పది లక్షల రూపాయల అప్పులపాలు అయిపోయిండు. అప్పులు లేని పంచాయతీ సెక్రెటరే లేడు. బుగ్గలేయాలన్నా, ట్రాక్టర్‌లో డీజిల్ పోయాలన్నా గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల కాక ఈరోజు పారిశుద్ధ్యం కుంటుపడింది. బిల్లులు రాకా మాజీ సర్పంచ్‌లు ధర్నాలు చేస్తున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆనాడు పల్లె ప్రగతి కింద ప్రతినెల పల్లెలకు రూ.280కోట్లు, పట్టణాలకు రూ. 174కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అది బంద్ అయింది. ఈ రాష్ట్రంలో ప్రతిపల్లెకు ట్రాక్టర్, మొత్తంగా 12,941 ట్రాక్టర్లు ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం దేశం మొత్తంగా ప్రతి సంవత్సరం ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు ఇస్తుంది. మా ప్రభుత్వం ఉన్నప్పుడు 2022వ సంవత్సరంలో తెలంగాణకు 19 ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు రావడం జరిగింది. 2023లో 13 ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు రావడం జరిగింది. వీళ్ల ప్రభుత్వం వచ్చినాకా ఒకే ఒక్క ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు వచ్చింది. ఇంతకంటే ఇంకా సాక్ష్యం ఏమి కావాలి అధ్యక్షా. మా పనితీరుకు, కాంగ్రెస్ పాలనకు ఇంతకంటే ఏమి నిదర్శనం కావాలని నేను అడుగుతున్నాను.

వైద్య, ఆరోగ్య శాఖ – చాలా పెద్ద సబ్జెక్ట్. కానీ, ఒకటే లైన్‌లో ముగిస్తాను. వైద్య, ఆరోగ్య శాఖ గురించి చెప్పాలంటే, రాస్తే రామాయణం అంతా, వింటే భారతమంతా. రాష్ట్రంలో ఈరోజు పరిస్థితి ఏ రకంగా ఉందో నాకు తెలుసు, మనందరికీ కూడా తెలుసు. కానీ, పద్దుల మీద వచ్చినప్పుడు మా సభ్యులు దానిమీద మాట్లాడుతారు. ఒక రెండు లైన్లలో దానిని ముగించే ప్రయత్నం చేస్తాను. బడ్జెట్‌లో భట్టిగారు చాలా గొప్పగా ఏమి చెప్పారంటే, ఆరోగ్యశ్రీని మేము ఐదు లక్షల నుండి పది లక్షల రూపాయలకు పెంచామని అన్నారు.

11.30 ఉ. సంతోషం. నేను మొన్న ఇన్ఫర్మేషన్ యాక్ట్ ద్వారా ఆరోగ్యశ్రీ నుంచి వివరాలు సేకరించాను. నా దగ్గర ఆ డేటా ఉంది అధ్యక్షా. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.5 లక్షలపైన ఆరోగ్యశ్రీలో ఎంత మందికి లబ్ధి చేకూరింది? ఎన్ని రూపాయలిచ్చారు? అని అడిగాను. నేను అడిగిన దానికి అప్పుడు 110 అని చెప్పారు గానీ, మొత్తం రూ.5 లక్షల పైన ఈ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ క్రింద వైద్యం అందింది కేవలం 200ల లోపు మాత్రమే. వీళ్ళు ఖర్చు పెట్టింది, కేవలం రూ.12 కోట్ల లోపు మాత్రమే.

అయితే అధ్యక్షా, ఇక్కడ ఇంకొక విషయం చెప్పాలి. మాదేమో చేసింది ఎక్కువ, చెప్పుకునేది తక్కువ. వాస్తవానికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాములో...

(ట్రైజరీ బెంచెస్‌చే సభకు అంతరాయం)

I am on record. If I am wrong, you please correct me Bhatti garu. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాములో ఆరోగ్యశ్రీ క్రింద రూ.5 లక్షలపైన 607 మందికి మేము వైద్యం అందించాం. 607 మందికి రూ.40 కోట్లతో ఉచిత గుండె శస్త్రచికిత్సలు, కిడ్నీ మార్పిడులు... మేము పది, పన్నెండు లక్షల రూపాయలు కూడా ఆరోగ్యశ్రీ క్రింద ఇచ్చాము. అధ్యక్షా, మేమేమో చేసింది చెప్పుకోలేదు. వీళ్ళదేమో చేసింది తక్కువ, చెప్పుకునేది ఎక్కువ ఉన్నది అధ్యక్షా.

ఇక, మా ఆర్ అండ్ బి శాఖ. గౌరవనీయులు భట్టీ గారు ఆర్ అండ్ బి శాఖ గురించి మాట్లాడుతూ, మేము హ్యామ్ మోడల్ తెస్తున్నామని చెప్పారు. హ్యామ్ మోడల్ అంటే, హైబ్రీడ్ యాన్యుయిటీ మోడల్. ఫార్టీ-సిక్స్టీ. రాష్ట్రం 40% ఇస్తుందట, కాంట్రాక్టర్లు 60% పెట్టాలట. మరి 60% కాంట్రాక్టర్లు పెట్టిన డబ్బు ఏరకంగా చెల్లిస్తారు? టోల్‌గేట్లు పెడతారా? లేదా, రాష్ట్ర ప్రభుత్వం మీద వచ్చే పదేళ్ళపాటు అప్పుల భారాన్ని మోపుతారా? గౌరవనీయులు భట్టీ గారు తమ రిప్లైలో చెప్పాలని నేను భట్టీగారిని కోరుతున్నాను అధ్యక్షా. ఎందుకంటే,

(రోడ్లు రహదారులు భవనాల శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు తమకు మాట్లాడేందుకు మైకివ్వవలసిందిగా గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

మీది కాదండీ, నేను భట్టీ గారిని అడుగడుతున్నాను. What is this? What is this? Sir, What is this?

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి(గౌరవ రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు):- గౌరవ సభ్యులు హరీష్‌రావు గారికి తెలిపేదేమంటే, 40% కాంట్రాక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించి, 60% ప్రభుత్వం ష్యూరిటీ ఇచ్చి, బ్యాంకర్స్ ద్వారా లోన్లు తీసుకొని కంప్లీట్ చేయాలి. మీరు 60% కాంట్రాక్లర్లని అన్నారు, అది తప్పు. పంచాయతీరాజ్‌లో కూడా అదేవిధంగా 12 వేల కిలోమీటర్లు, మాదొక 12 వేల కిలోమీటర్లు, ప్రతీ సంవత్సరం 4 వేల కిలోమీటర్ల లెక్కన పూర్తి చేయాలని, ఏప్రిల్ 2వ వారంలో టెండర్స్ ప్రాసెస్ స్టార్ట్ చేసి, మే, జూన్ వరకు వర్క్స్ స్టార్ట్ చేయాలి. ఎందుకంటే, మీ పది సంవత్సరాలలో ఒక్క గుంట పూడ్వలేదు, ఒక్క రోడ్డు వేయలేదు. కట్టిన కాళేశ్వరమేమో కూలిపోయింది. ఏమైనా వీళ్ళ దోపిడీ...

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి అంతరాయం)

అధ్యక్షా, నేను ఆర్ అండ్ బి మినిస్టరుగా ఒక్కటే చెప్పదలచుకున్నాను. ప్రపంచంలోనే భారతదేశంలో ఎక్కువ మందికి యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. మన భారతదేశంలో ఈ తెలుగు రాష్ట్రాలలో జరిగే యాక్సిడెంట్లలో ఎక్కువగా మరణించడమో, హ్యాండీక్యాప్డ్ కావడమో జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రంలో ఐదేండ్లలో రోడ్ల అభివృద్ధిని మరచిపోయి...

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి అంతరాయం)

ఇప్పుడు కూడా, మా ఫైనాన్స్ మినిస్టరు గారు ఎమర్జెన్సీ రిపేర్స్ క్రింద రిలీజ్ చేశారు. మేము టెండర్లు పిలిచాం. ఇవి జూన్ నుంచి... దేశంలో రోల్ మోడల్ రోడ్లు ఎక్కడున్నాయనంటే తెలంగాణ కేరాఫ్ అని చూపిస్తాం.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి అంతరాయం)

మనం ఏదైనా మాట్లాడొచ్చు. కమీషన్లు వచ్చే ప్రాజెక్టుల గురించి మాట్లాడొచ్చు. రోడ్లలో కమీషన్లు రావు కాబట్టి, దాన్ని పక్కన బెట్టారు. మేము చేసి చూపిస్తాం. మినిస్టరుగా క్లారిఫై చేస్తున్నాను. 40% కాంట్రాక్టర్లే, 60% from financial institutes.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, నేను భట్టీగారిని ఏమడుగుతున్నానంటే, 40% కాంట్రాక్టర్లు పెట్టిన డబ్బుని ఏరకంగా చెల్లిస్తారో ఆర్థికమంత్రిగారు చెప్పాలి. ఎందుకంటే, నేషనల్ హైవేస్‌లో అయితే టోల్‌గేట్లను పెట్టి వసూలు చేసి కాంట్రాక్టర్లకు చెల్లిస్తారు. మరి, మీరు తమ ఊరి నుంచి ప్రక్క ఊరికి పోవాలంటే, గ్రామం నుంచి మండలానికి పోవాలంటే టోల్‌గేట్లను పెట్టి ప్రజల దగ్గర డబ్బులను వసూలు చేస్తారా? లేదా, వచ్చే పదేళ్ళపాటు రాబోయే ప్రభుత్వాల మీద అప్పుల

భారం వేస్తారా? దానిపై స్పష్టంగా తమ రిప్లైలో చెప్పాలని నేను భట్టీగారిని సూటిగా కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:- అధ్యక్షా, సభ ద్వారా ప్రజలను మిస్‌గైడ్ చేయొద్దు. ఎప్పుడూ కూడా... టోల్ అనే ప్రసక్తే లేదు. మేము కాంట్రాక్టర్లకు ఆ 40% కూడా ప్రతీ 6 నెలలకా, 2 నెలలకా..., డిస్ట్రిక్ట్‌వైజ్ టెండర్లు పిలిచి, ఆ 40 శాతాన్ని కాంట్రాక్టర్లకు మేము పేచేస్తాం. 60 శాతం తీసుకున్న లోన్లు కూడా మేమే పేచేస్తాం. టోల్ అనే ప్రసక్తే లేదు. ఇది ట్రాన్స్‌ఫరెంట్‌గా..., రాష్ట్రం మొత్తం పంచాయతీరాజ్ విలేజ్ టు మండల్, మండల్ టు డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ డబుల్ రోడ్లతో...., వచ్చే రెండేళ్ళ తరువాత, అప్పుడు మీరే రోడ్ల మీద తిరుగుతారు. అప్పుడు మీకు అర్థమవుతుంది. టోల్ ప్రసక్తే లేదు. టోల్ అనే మాటే లేదు.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, మా ప్రశాంత్ రెడ్డిగారు ఆర్ అండ్ బి శాఖామంత్రిగా ఉన్నప్పుడే కేసీఆర్ గారు, ఈ రాష్ట్రంలో ప్రతీ మండలానికీ డబుల్ రోడ్డు వేశారు. ప్రతీ జిల్లా కేంద్రానికీ 4లైన్ రోడ్లు వేశారు.

(అధికార ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

అయితే, ఆర్థిక మంత్రిగారిని నేనడుగుతున్నాను, ఈ 40% కాంట్రాక్టర్ల డబ్బు ఎన్ని సంవత్సరాలలో చెల్లిస్తారు? అంటే, రేపటి ప్రభుత్వాల మీద, భవిష్యత్తరాల మీద ఈ అప్పు భారం వేస్తారా? ఈ అప్పు ఎఫ్.ఆర్.బి.ఎం. పరిధిలోకి వస్తుందా? ఈ అప్పు ఎన్ని సంవత్సరాలు చెల్లిస్తారు అనే విషయానికి గౌరవనీయులు భట్టీగారు సమాధానం చెప్పాలి.

(అధికార ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

ఇక, ఫైనాన్స్‌కు సంబంధించి. ఇది యాక్చువల్ ఫైనాన్స్ డిపార్ట్‌మెంటుకు సంబంధించి వస్తున్నాను. గౌరవనీయులు భట్టీగారు వినాలి. అధ్యక్షా, దయచేసి సభను మీరు ఆర్డర్‌లో పెట్టాలి.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:- గౌరవ స్పీకర్ గారూ, ఒక్కటే నిమిషం సార్. హరీష్‌రావు గారూ, నేను ఒక్కటే రిక్వెస్ట్ చేస్తున్నాను. హరీష్‌రావు గారూ, దాన్ని ఏ ల్యాంగ్వేజ్‌లో చెప్పాలో.., చెప్పలేను. ఇంతకంటే పెద్ద జోక్ ఉండదనుకుంటాను. ఒక్క సిరిసిల్ల, సిద్ధిపేట, గజ్వేల్...

(అధికార ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

ఈ మూడూ సింగరేణి ద్వారా సింగరేణి మినరల్ ఫండ్, సీఎస్సార్ ఫండ్, స్టేట్ గవర్నమెంట్ ఫండ్...

(అధికార ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

ఈ మూడు నియోజకవర్గాలలో...

(అధికార ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

అధ్యక్షా, మీరు కూడా మూడు సార్లు శాసనసభ్యులుగా, ఇప్పుడు స్పీకరుగా ఉన్నారు. ఇవాళ తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గారు చెప్తున్నారు. మొన్న వికారాబాద్ పోయినాం మనం. అసలు రోడ్లు లేక, గ్రామాలలో తిరగలేని పరిస్థితి. ఈ మూడు నియోజకవర్గాలలో మామ, అల్లుడు, బావమరిది... మీరు సింగరేణి మినరల్ ఫండ్ కూడా ఇక్కడేసుకున్నారు. నా దగ్గర లెక్కలున్నాయి. కొత్తగూడెం కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎంపీ గారు ఎన్నిసార్లు అడిగినా ఆయనకు రోడ్లకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. దుబ్బాకలో రోడ్లు లేవు. ఈ ముగ్గురిదే రాజ్యం. ముగ్గురే డబుల్ రోడ్లు వేసుకున్నారు. ఇది ఛాలెంజ్ చేస్తున్నా. పోయి చూద్దాం. వాస్తవంలో ఎక్కడైనా డబుల్ రోడ్లున్నాయా? ఛాలెంజ్ చేసి చెప్పండి. హరీష్‌రావు గారు ఇంత మంచి నాయకుడు, ఎట్లా మారిపోయాడు? ఇంత మంచి నాయకుడు. అబద్ధాలు చెప్పొద్దు సార్, సభలో. ప్రజల్ని మిస్‌గైడ్ చెయ్యొద్దు.

శ్రీ టి. హరీష్ రావు:- సార్ మీరేమో టైమ్ అయిపోయిందని అంటారు. మధ్యలో ఇన్ని ఇంటరప్షన్స్ చేస్తే కష్టం. మేము కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి ఛాలెంజ్‌ని స్వీకరిస్తున్నా. ఒకరోజు ఆర్ అండ్ బి శాఖలో, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాములో జరిగిన పని, గౌరవనీయులు తుమ్మల నాగేశ్వర రావు గారు ఫస్ట్ టర్మ్‌లో మా ప్రభుత్వంలో పనిచేశారు. ఎంతపని చేశారో? మాట్లాడదాం.

(అధికార ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

ఒక్క నల్గొండ పట్టణంలోనే రూ.200 కోట్లు ఆర్ అండ్ బి కింద చేశాం. డీటెయిల్డ్ డిస్కషన్ చేద్దాం. ఇక, ఫైనాన్స్‌కు సంబంధించి గౌరవనీయులు భట్టీగారూ, నేనూ...

(ట్రెజరీ బెంచెస్‌చే అంతరాయం)

అరే, ఆగండి భాయ్,

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావు గారూ...,

శ్రీ టి. హరీష్ రావు:- సార్, ఒక్క పదిహేను నిమిషాలు...

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావు గారూ..., నేను కూడా ఇంటర్వీన్ అవుతున్నా. మీరన్నారు కదా, మొత్తం రాష్ట్రంలో ఊరి నుంచి మండలంకు, మండలం నుంచి జిల్లాకు...

(అధికార ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

మా వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక పిల్లనిచ్చే పరిస్థితి లేదు.

(ట్రెజరీ బెంచెస్ షేమ్ అంటూ ఒక్కసారిగా అనడంతో సభకు అంతరాయం కలిగింది)

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, పాత మండలాలు, అంటే ఈమధ్య కొత్తగా ఏర్పడిన మండలాలు మినహా, రాష్ట్రంలో ఉండే అన్ని పాత మండలాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ రోడ్లు వేసింది. నేను చెప్పింది వాస్తవం.

11.40 ఉ. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో రోడ్లు లేక పిల్లనీయని పరిస్థితి ఉన్న మాట వాస్తవం.

(అధికార పార్టీ సభ్యుల నుండి అభ్యంతరం)

రోడ్ల మీద కూడా చర్చపెట్టండి, detailగా మాట్లాడుదాం. Now, let us discuss on finance.

(అధికార పార్టీ సభ్యుల నుండి అభ్యంతరం)

శ్రీధర్‌బాబు గారు.. మీరు ఆపాలి సార్, ఇది కరెక్టుకాదు.. ఫైనాన్స్ మీద..

(అధికార పార్టీ సభ్యుల నుండి అభ్యంతరం)

గౌరవనీయులు.. ఇదే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిగారు యాదాద్రి కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి వచ్చినప్పుడు ప్రెస్‌లో మాట్లాడారు. పక్క రాష్ట్రాల సచివాలయాలకంటే మన కలెక్టరేట్ అద్భుతంగా ఉందని మాట్లాడిన విషయాన్ని నేను గుర్తుచేస్తున్నాను. ఇకపోతే ఇప్పటివరకూ వెంకట్‌రెడ్డిగారు నాలుగుసార్లు, ఎల్.ఎ.మినిస్టర్‌గారు నాలుగుసార్లు, భట్టిగారు ఒకసారి మొత్తం 9-10 సార్లు డిస్టర్బ్ అయింది. నాకు కొద్దిగా డిస్టర్బ్ కాకుండా చూడండి అధ్యక్షా.

భట్టిగారూ దయచేసి నేను చెప్పే విషయాలు కొంచెం జాగ్రత్తగా విని మీరు క్లారిఫై చేయండి. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో ఇది Statement of Fiscal Policy to be laid on the table of the Telangana State Legislature. నిన్న మీరిచ్చిన కాగితం. నిన్న బడ్జెట్‌లో మీరిచ్చిన పేపర్. ఇందులో పేజి నెం.14, ప్యారా D-5, (స్టేట్‌మెంట్ కాపీని చూపుతూ) ఒకసారి చూసుకోండి. దీని ప్రకారం, అప్పుల గురించి చెబుతున్నాను, ప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వని బుణాలు Outstanding Risk Weighed Guarantees క్రిందకు రావని చెప్పారు. ఇది నెం.1. మీరిచ్చిన White Paper ..(వైట్ పేపరు చూపుతూ) అసెంబ్లీలో భట్టిగారు పెట్టిన వైట్ పేపర్. White Paper ప్రకారమైనా, నిన్న మీరు అసెంబ్లీలో పెట్టిన Socio-economic Outlook - 2025 pg.36 లో అప్పుల గురించి చెప్పారు. దాని ప్రకారమైనా, మన బీఆర్ఎస్ హయాంలో Special Purpose Vehicles (SPVs) ల ద్వారా చేసుకున్న అప్పు రూ. 1,15,599 కోట్లు మాత్రమే. అయితే వీళ్ళు కార్పొరేషన్లు తీసుకున్న అప్పులు, కార్పొరేషన్లే చెల్లించే అప్పులను 5 శాతం, Very Low Risk క్రింద చూపించారు. రూ.89,569 కోట్లకు Very Low Risk క్రింద తీసుకుంటే కూడా రూ.4,478 కోట్లు మాత్రమే. అంటే, మీరు చెప్పినటువంటి బడ్జెట్ బుక్ ప్రకారం fiscal management క్రింద మీరు చెప్పిన దాని ప్రకారంగా Form D5 ప్రకారంగా బీఆర్ఎస్ ప్రభుత్వం యొక్క SPV ల ద్వారా చేసిన అప్పు రూ. 1,20,077 కోట్లు మాత్రమే. ఇకపోతే బీఆర్ఎస్ ఐదేండ్ల కాలంలో చేసిన FRBM అప్పు, రూ. 3,01,897 కోట్లు. దీనికి కార్పొరేషన్ అప్పు కూడా జత చేస్తే మొత్తం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పు రూ.4,22,674 కోట్లు. ఇదే సభలో పోయినసారి అప్పుల మీదనే మాట్లాడుతూ రూ. 4,17,000 మాత్రమే అని చెప్పాను, ఇప్పుడు రూ. 4,22,000 ఎందుకు తీసుకున్నా? సరే, మీరు పెట్టిన ఈ Statement of Fiscal Policy లో 5 శాతం రిస్క్ ఉంటాదన్నారు కనుక అది కూడా కలిపితే రూ. 4,22,000

కోట్లు మాత్రమే బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు. నేనీ డాక్యుమెంటు కూడా భట్టిగారికి పంపిస్తాను, ఈ స్టేట్‌మెంట్ కూడా వారు చూసి క్లారిఫికేషన్ ఇవ్వమనండి. నేను దయచేసి మీ ద్వారా కోరుతున్నాను. ఈ బట్ట కాల్చి మీద వేసి, దివాళా, దివాళా అని దిక్కుమాలిన ప్రచారం చేస్తే అది రాష్ట్రానికి నష్టమువుతది. కేవలం బీఆర్ఎస్ మీద బురద జల్లాలనే ఉద్దేశ్యంతో అప్పుల లెక్క ఎక్కువ చూపొద్దని, ముఖ్యమంత్రిగారు, ఇతర మంత్రులు, ఫైనాన్స్ మినిష్టర్‌గారికి నేను మనవి చేస్తున్నాను..దయచేసి ఇప్పటి నుంచి వాస్తవాలు చెప్పండి. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పు, ప్రభుత్వం చెల్లించే అప్పు, రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి చెల్లించే అప్పు కేవలం రూ.4,22,000 కోట్లు మాత్రమే.

ఇకపోతే, టైం లేదన్నారు కాబట్టి one, one line లో ఖతం చేస్తాను only to enlighten, భట్టిగారికి లాభం చేయడానికే చెబుతా.. చాలా రాసుకున్నాను కానీ, ఒకొక్క లైన్‌లో చెబుతా.. GST లు ఈ సంవత్సరం 59 వేల కోట్ల రూపాయలు పెట్టారు, నేనిప్పుడున్న growth rate ప్రకారం చూస్తే, GST లో ఇంకో 4,5 వేల కోట్ల రూపాయలు కోతపడే ప్రమాదముంది, జాగ్రత్తగా ప్లాన్ చేసుకోండి. Stamps and Registration లో ఇప్పటికే పోయినసారికంటే మైనస్ పోయినాం, మీరు ఏంచేశారు, ఇంకా పెంచి రూ.18,228 కోట్లు పెట్టారు. రూ.14 వేల కోట్లే వస్తలేదంటే, రూ.18 వేల కోట్లు పెట్టారు, ఇక్కడ కూడా 2,3 వేల కోట్ల రూపాయల కోత పడే ప్రమాదం ఉంది. జాగ్రత్తగా ప్లాన్ చేసుకోండి, మీరు సమాధానం చెప్పేటప్పుడు చెప్పండి.

Grant-in-Aid: కేంద్ర ప్రభుత్వం నుండి రూ.22 వేల కోట్లు వస్తాయని మీరు పెట్టారు. వాస్తవానికి ఇది 22 కాదు రూ.10 వేల కోట్లు కూడా మనకు గత రెండు, మూడు సంవత్సరాలుగా రావడం లేదు. ఇక్కడ కూడా ఏడెనిమిది వేల కోట్లు కోతపడే ప్రమాదం ఉంది. Non Tax Revenue అంటే భూముల అమ్మకం, రూ.31,618 కోట్లు పెట్టారు. ఇప్పటికే రియల్ ఎస్టేట్ స్లో డౌన్ అయింది. ఈ రూ.31,618 కోట్లు Non Tax Revenue లో రావడం కూడా ఇది unrealistic estimate. ఇక్కడ కూడా 10,15 వేల కోట్లు తగ్గే అవకాశముంది, దయచేసి చూసుకోండని మనవి చేస్తున్నాను. బడ్జెట్ అంచనాలు 2024-25లో పెట్టిన దాంట్లో 60-70 వేల రూపాయలు తక్కువస్తుందని ముఖ్యమంత్రిగారే చెప్పారు. మళ్ళీ ఈ సంవత్సరం పెంచి రూ. 3,04,000 కోట్లు పెట్టారు. అంటే, నేనారోజు కూడా చెప్పాను, 2024-25లో మీరు పెట్టింది వాస్తవిక బడ్జెట్ కాదు అని ఆరోజు చెప్పినా, ఇవాళ కూడా చెబుతున్నాను. 2025-26లో మీరు పెట్టిన రూ. 3,04,000 కోట్ల బడ్జెట్ అవాస్తవిక బడ్జెట్ తప్ప ఇది రియలిస్టిక్‌గా లేదని చెప్పి మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

(కన్‌క్లూడ్ చేయమనండి.. అంటూ పలువురు అధికార పార్టీ సభ్యులు కోరారు)

(బెల్)

కన్‌క్లూడ్ చేస్తున్నాను సార్. చేస్తున్నా అధ్యక్షా..వీరి నాయకుడు రాహుల్ గాంధీగారు మహబ్బత్ కా దుఖాన్ అని దేశమంతా తిరుగుతున్నారు, చాలా మంచి మాట, we also appreciate. కానీ రాష్ట్రంలో రేవంత్‌గారి పాలన నఫ్రత్ కా మఖాన్‌గా మారిపోయింది.

(షేమ్, షేమ్ అంటూ ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నినాదాలు)

తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వస్తుందంటే, జనం ఏమనుకున్నారు? మంచి లాభమైతుందనుకున్నారు. కానీ ఇవాళ ఎమర్జెన్సీ నాటి పరిస్థితులు, నిర్బంధాలు, అణచివేతలు కనపడుతున్నాయి. ఏడవ గ్యారెంటీగా ప్రజాస్వామ్య హక్కులు కల్పిస్తామని చెప్పారు, ఆరు గ్యారెంటీలకేమైందో గానీ, ఏడవ గ్యారెంటీ మాత్రం అధ్వాన్నమైనటువంటి గతి పట్టింది. ప్రశ్నిస్తే అరెస్టులు, నిరుద్యోగులు నిలదీస్తే లాఠీచార్జీలు, మా భూముల్లో ఫార్మా పెట్టొద్దంటే లంబాడీ బిడ్డలపై లాకప్ హింసలు, లంబాడీ రైతులకు బేడీలు, ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థుల నిరసన చేసే హక్కును కూడా ఈరోజు తొలగించారు.

(అంతరాయం)

ఎన్నికల ముందు ప్రజలారా స్వేచ్ఛగా పోరాడండన్నారు. ఇప్పుడేమో మాట్లాడితే ప్రతివారిని చావగొట్టే పరిస్థితి ఉంది.

(అంతరాయం)

ఇవాళ పసిపిల్లలు తమ పుస్తకాలు తీసుకోనివ్వకుండా ఇండ్లు కూలగొడుతున్నారు. లైబ్రరీలో చొరబడి పోలీసులు విద్యార్థుల వీపులు వాచే దాకా కొడుతున్నారు. శాసనసభ బయట ప్రశ్నిస్తే జైలుకు పంపిస్తున్నారు. శాసన సభలో ప్రశ్నిస్తే సస్పెండ్ చేసి బయటకు వెళ్ళగొడుతోంది ఈ ప్రభుత్వం. ఇవాళ రేవంత్ రెడ్డిగారిని ఎన్నుకున్న ఒకే ఎర్రర్ ఈ రాష్ట్రంలో టెర్రర్‌గా చూపిస్తున్న పరిస్థితి ఉంది.

(అంతరాయం)

ఈ రాష్ట్ర క్రైం రేటు.. నేను చెప్పలే, రాష్ట్ర DGP గారే చెబుతున్నారు..ఈరోజు రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించినాయి. గత సంవత్సరం కంటే 24 శాతం క్రైం రేటు పెరిగిందని మీరు పెట్టుకున్న DGP గారే ఈరోజు చెబుతున్నారు..

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- హరీష్‌రావు గారూ..కన్‌క్లూడ్ చేయండి ప్లీజ్..

శ్రీ టి. హరీష్ రావు:- ముగిస్తున్నాను అధ్యక్షా, just five minutes. I am concluding. కొన్ని మంచి సూచనలిచ్చి ముగిచ్చేస్తా.

(అంతరాయం)

ఈ బడ్జెట్ రేవంత్ రెడ్డిగారు, భట్టిగారు కలిపి నిర్మించిన గాలి మేడల బడ్జెట్. ఎన్నికల ముందు పాతాల భైరవి – నరుడా ఏమి నీ కోరిక.. ఎన్నికల తరువాత పాపాల భైరవి – నన్నేమీ అడగొద్దు, నాకేమీ తెలియదు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాళ బడ్జెట్‌లో ప్రతిపాదనలు జోరుగా ఉంటున్నాయి. హామీల అమలుకు వచ్చేసరికి నీరు కారిపోతున్నాయి. 9 డిసెంబరు, 2023 నాటికి చేస్తానన్న హామీలు, మరి ఎన్ని డిసెంబర్లు దాటుతాయో మాకైతే అర్థం అవుతలేదు. రావలసిన డిసెంబరు అసలు వస్తుందో, లేదో అనే అనుమానాలు ఇవాళ కలుగుతున్నాయి. ఊకదంపుడు ఉపన్యాసాలు, ఉత్తరకుమార ప్రగల్భాలు.

(అంతరాయం)

వ్యక్తిగత దూషణలతో మార్చురీ కంపుకొడుతున్న ఈ సీయంగారి హేయమైన ప్రసంగాలను వినలేకపోతున్నారు. చెవులకు చిల్లులు పడుతున్నాయికానీ చేయూత పెన్షన్లకు చిల్లిగవ్వ కూడా రావడం లేదు. ముఖ్యమంత్రిగారు ఇదే అసెంబ్లీలో ఏమన్నారు, ఒక్కనొక్కని తోడ్కలు తీస్తా, బట్టలిప్పి రోడ్డు మీద తిప్పుతా అని ఈ సభలో ముఖ్యమంత్రిగారు చెప్పారు. నిండు సభలో ఛైర్‌ను ఉద్దేశించి చెప్పగల ఈ ముఖ్యమంత్రిగారికి ఎంత గొప్ప సంస్కారం ఉందో ఒక్కసారి ఆలోచించండి అధ్యక్షా? మీ సంస్కారానికి ఆస్కార్ అవార్డు...

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- సార్, దాదాపు రెండు గంటలు మాట్లాడారు హరీష్‌రావుగారూ.. ముఖ్యమంత్రిగారు ఏ సందర్భంలో మాట్లాడారో వారికికూడా తెలుసు. ఏ సందర్భం పురస్కరించుకొని.. ముఖ్యమంత్రిగారి కుటుంబంపైన, గౌరవ శాసన సభ్యులకు సంబంధించిన కుటుంబాలపైన, లేకుంటే ప్రతిపక్షాలకు సంబంధించిన కుటుంబ సభ్యులపైన మాట్లాడుతూ ఉన్న కొన్ని సోషల్ మీడియా ఛానల్స్‌కు సంబంధించిన అంశం విషయంలో మాట్లాడడం జరిగింది. ఈరోజు మేము చెబుతూ ఉన్నాం. చట్ట పరిధిలోనే ఏ యాక్షన్ అయినా ఉంటుంది. రాజ్యాంగం పరిధిలో చట్టసభ పనిచేస్తుంది. ఈరోజు సీయంగారికి సంబంధించి వారు చేసిన వ్యాఖ్యలను తప్పుదారి పట్టించడానికి ఈరోజు హరీష్ రావుగారు చాలా పకడ్బందీగా ఒక వ్యూహరచనతో సూచనలను చెప్పుకుంటూ, విమర్శలు చేస్తూ ఉన్నారు... సూచనలను చెప్పుకుంటూ, విమర్శలు చేస్తూ ఉన్నారు.

(అంతరాయం)

ఒక్క సూచన చెప్పి, పది విమర్శలు చేస్తూ ఉన్నారు. నేనీరోజు చెబుతూ ఉన్నాను. ప్రతి అంశానికి కూడా సమాధానముంది. మా డెప్యూటీ సీయంగారు తప్పకుండా సమాధానం చెబుతారు. మేమెంతో ఓపికతోకూర్చున్నాం. ఒక్కసారి కూడా వేరే మాటలు మాట్లాడలేదు. మేము సభా సమయానికి సంబంధించిన అంశం విషయంలో మాట్లాడుతూ ఉన్నప్పుడు, ఎందుకు సార్, సబ్జెక్ట్ ఉంటే సబ్జెక్ట్‌మీద మాట్లాడి క్లోజ్ చేయమని చెప్పండి. రెండు గంటలవుతోంది సార్. మాకెప్పుడైనా అక్కడ కూర్చున్నప్పుడు రెండు గంటలిచ్చారా? మాకెప్పుడైనా రెండు గంటలిచ్చారా? మాకు గంట కూడా ఇవ్వలేదు, పది నిముషాలు కూడా ఇవ్వలేదు. పది నిముషాలు

కూడా ఇవ్వలేదు అక్కడ మేము కూర్చుంటే. అదే సీట్లో కూర్చొని ఉన్నాం నేనూ, భట్టిగారు, సీతక్కగారు, జగ్గారెడ్డిగారు, పొడెం వీరన్నగారు, రాజగోపాల్ రెడ్డిగారు.... ఒక 5 నిముషాలిస్తే పది నిముషాలు interruptions వస్తుండే.

11.50 ఉ. ఒక్క ఐదు నిమిషాలు మాట్లాడటానికి అవకాశం వస్తే, పది నిమిషాలు అంతరాయం జరిగేది. మీరు పెద్ద హృదయంతో రెండు గంటల సమయం ఇచ్చి, మేము కూడా పెద్ద హృదయంతో వారు ఇచ్చే సూచనలు విందామని అలోచన చేస్తే, ఇష్టారాజ్యంగా విమర్శలు చేస్తూ పోతున్నారు అధ్యక్షా. వారు ఇప్పటికే ఎక్కువ సమయం తీసుకున్నారు. మా గౌరవ సభ్యులు కూడా చాలా మంది మాట్లాడే వారు ఉన్నారు అధ్యక్షా. దయచేసి..

(చాలా మందా? అంటూ బి.ఆర్.ఎస్ సభ్యుల కామెంట్లు)

అవును, మా సంఖ్య ప్రకారం మాట్లాడుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- హరీష్‌రావు గారూ, సభా నాయకుడు సభలో లేనపుడు, వారి గురించి ప్రస్తావించడం సరైన పద్ధతి కాదు. రెండవది ఈ చర్చ బడ్జెట్‌కు సంబంధించిన చర్చ కాబట్టి, ఇతర అంశాలను తీసుకురాకుండా దయచేసి సభా మర్యాదలను కాపాడండి. కంక్లూడ్ చేయండి ప్లీజ్.

శ్రీ టి. హరీష్ రావు:- థాంక్యు స్పీకర్ సార్. నేను కూడా ఏమీ ఆరోపణ చేయలేదు అధ్యక్షా. వారు సభలో అన్న మాటను ఉచ్చరిస్తూ మాట్లాడాను. సంస్కారం అనేది ఎంత గొప్పగా ఉందో చెప్పే ప్రయత్నం చేశాను. అసలు సంస్కారానికి అస్కార్ అవార్డు లేదు గానీ, ఉండి ఉంటే అది గౌరవ ముఖ్యమంత్రిగారికే ఇవ్వొచ్చని చెప్పే ప్రయత్నం చేశాను. అంతకంటే ఏమీ లేదు.

అధ్యక్షా, నేనొక్కటే అంటున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పదహారు నెలలు అయింది. వారు ఎంతసేపు బీఆర్ఎస్‌ను తిట్టుకుంటారు. ఎంతసేపు ప్రతిపక్ష నాయకుడి మీద ఆడిపోసుకుంటూనే కాలం గడుపుతారు అధ్యక్షా. ఇంక ప్రతిపక్ష నాయకుడిని, బీఆర్ఎస్‌ని తిట్టడం మానేయండి. మీ హనీమూన్ పీరియడ్ అయిపోయింది. రెండవ బడ్జెట్‌ని కూడా ప్రవేశ పెట్టారు. మీరు ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయండి మహాప్రభో అని రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని కోరుకుంటున్నారు. నేను కోరేది ఒక్కటే అధ్యక్షా. మీరు పూర్తి స్థాయిలో పెట్టగలిగే బడ్జెట్లు నాలుగే. అందులో రెండు అయిపోయాయి. అంటే సగం అయిపోయాయి. ఇగ రెండు బడ్జెట్లు ఉన్నాయి. అయితే మిగిలిన రెండు కూడా ఇట్లనే చేస్తే పుణ్యకాలం కరిగిపోతది అధ్యక్షా. దయచేసి ఇప్పటికైనా ప్రజలకిచ్చిన హామీలు అమలుచేయండి. ఈరోజు మీరు ఈ ప్రతికూల పాలసీలు, ప్రతీకార రాజకీయాల వల్ల రాష్ట్ర ఆర్థిక వృద్ధి రేటు వల్ల నెగిటివ్ ప్రభావం చూపుతావుంది. రాష్ట్ర ఆదాయం తగ్గుతావుంది. ఇప్పటికైనా మేల్కొనకపోతే ముందు ముందు రాష్ట్రం మరింత గడ్డు పరిస్థితిని ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. జనరల్‌గా రాష్ట్రం అసమర్థంగా మారినపుడు ప్రజలపైన అణిచివేతను ప్రయోగిస్తుంది. ఈరోజు ఈ ప్రజల అనుభవంలో ముఖ్యమంత్రిగారి తిట్లు, పోలీసోళ్ళ కొట్లు, అక్రమ కేసులు తప్ప ఏమీ కనపడట్లేదు అధ్యక్షా.

కేసీఆర్ గారి పాలనలో ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని చవిచూస్తుంటే, మీరు కొత్త ఆశలు రేపారు. మిమ్మల్ని నమ్మిన పాపానికి జనాల్ని తాటగలిపారు. వైకుంఠపాళిలో పెద్దపాము మింగినట్లు అయిపోయింది ప్రజల పరిస్థితి. ఆ మార్పు ఏమిటో జనానికి తెలిసిపోయింది. జనం తీర్పు ఏమిటో వాస్తవ రూపంలో తెలవడానికి ఇంకా కొంత సమయం మిగిలి వుంది అధ్యక్షా.

ఒక చిన్న కథ చెప్పి నా ఉపన్యాసాన్ని ముగిస్తాను. ఒక్క నిమిషం. ఓన్లీ వన్ మినిట్. అధ్యక్షా, పంచతంత్రంలో చిన్నయసూరి గారు చెప్పిన కథ. ఒక నక్క ఆహారాన్ని వెతుక్కుంటూ ఊర్లోకి వచ్చిందట. అక్కడ రజకులు ఉపయోగించే నీలి రంగు ఉన్న తొట్టిలో పడిపోయింది. ఆ తొట్టిలో పడితే ఆ నక్క ఒంటి నిండా నీలి రంగు అంటుకున్నది. ఆ నీలిరంగు అంటుకున్న తరువాత ఆ నక్క మళ్ళీ అడవిలోకి పోయింది, ఇదేదో కొత్త జంతువు అనుకుని అడవిలో ఉన్న జంతువులన్నీ భయపడ్డాయట...

(అధికార పక్ష సభ్యులచే అంతరాయం)

ఈ నక్క కూడా ఇదేదో బాగుంది, అందరూ నాకు భయపడుతున్నారని, నేను దేవుడు పంపిన దూతను, ఈరోజు నుంచీ నేనే మీకు రాజుని అని నక్క అన్నదట. జంతువులు భయంతో అంగీకరించాయి. ఆ నక్క జంతువులను అనేక రకాలుగా కష్టపెడితే భరించాయట. ఒకరోజు ఆ నక్క పెద్ద సభ పెట్టింది. కొత్త చట్టాల గురించి చెప్పింది, అంతలోనే పెద్ద వర్షం పడి ఆ నక్కకి అంటిన నీలి రంగు అంతా పోయింది. నక్క నిజ స్వరూపం బయటపడింది. మాయ మాటలతో, మారు వేషాలతో పెట్టే భ్రమలు ఎక్కువ కాలం నిలువదు అన్నది ఆ కథ యొక్కనీతి సూత్రం అధ్యక్షా. వీళ్ళ మాయ మాటలు కూడా ఎక్కువ కాలం నిలువవు, వీళ్ళ మాటలు, వీళ్ళ నీతి ఈ రాష్ట్రప్రజలకు అర్థమయిపోయింది. జై తెలంగాణ, జై కేసీఆర్.

శ్రీ నేనావత్ బాలూనాయక్ (దేవరకొండ):- అధ్యక్షా, ఈ బడ్జెట్‌పై ప్రసంగించడానికి అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒక పది సంవత్సరాల అరాచక పాలన అనంతరం, ఈరోజు ఒక అరాచకపు స్పీచ్ వింటున్నాము అధ్యక్షా ఈ శాసనసభలో. వాస్తవాలకు దూరంగా, అబద్ధాల యొక్క ప్రసంగాన్ని విని.. నిజంగా చెవులకు హెడ్‌ఫోన్స్ పెట్టుకుని కూర్చున్నాను రెండు గంటలు. హరీష్ రావు గారి లాంటి వ్యక్తులు కూడా ఇంత పెద్ద ఎత్తున అబద్ధాలు చెప్తారని నేను మొదటిసారిగా శాసనసభలో చూస్తున్నాను. ఈరోజు గౌరవ ఆర్థిక మంత్రిగారు ప్రవేశ పెట్టినటువంటి 2025-26 బడ్జెట్, ఒక ప్రజారంజకమైన బడ్జెట్‌ని, బడుగు బలహీన పేద వర్గాలకు సంబంధించిన బడ్జెట్‌ని ఈరోజు గౌరవ డెప్యూటి సి.ఎం గారు, ఆర్థికమంత్రి గారు, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఈ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది అధ్యక్షా.

గత ప్రభుత్వ పాలన మీరు చూశారు అధ్యక్షా. ప్రాజెక్టుల పేరుతో అడ్డగోలుగా బుక్కేయడం కాదు అధ్యక్షా పరిపాలన అంటే. అధికారాన్ని అడ్డం పెట్టుకుని, ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం కాదు అధ్యక్షా ప్రజాపాలన అంటే. పరిపాలన అంటే పరిక్ష పేపర్ల లీకేజీల ద్వారా పబ్లిక్ సర్వీస్ కమిషన్ పాలకులు తమ యొక్క అడ్డగోలు సంపాదన కేంద్రాలుగా మార్చడం కాదు. పరిపాలన అంటే పరివారానికి, సంతానానికీ లిక్కర్ స్కాంల విద్య నేర్పడం కాదని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

నీళ్ళు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ఆవశ్యమైంది. ఈ అంశాలే నాటి అమర వీరుల పోరాట ప్రతిభకు ఊపిరి ఊదాయి అధ్యక్షా. కానీ గత పది సంవత్సరాల పాలకుల నిర్వాకం ఫలితంగా అమర వీరుల త్యాగాలు వృధా అయిపోయాయి. స్వరాష్ట్రం సిద్ధించడం ద్వారా బంగారు కలలు సాకారం అవుతాయనుకున్న తెలంగాణ సమాజపు కలలు కల్లలయ్యాయి. ఒక్క మాటలో చెప్పాలంటే తెలంగాణ అమరవీరుల చితి మంటలను గత పది సంవత్సరాలలోని పాలకులు తమ ఇంటి వెలుగులుగా వాడుకునే దుస్థితికి తెలంగాణ రాష్ట్రం దాపురించింది. ఈ తరహా ప్రజాస్వామ్యం పోకడ ఉండకూడదు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు ఇది నా ప్రభుత్వం, ఇది సామాన్యుడి ప్రభుత్వం అని గర్వంగా చెప్పుకునే విధంగా ఈరోజు రేవంత్‌రెడ్డి గారి సారధ్యంలో ఉన్నటువంటి ప్రజాప్రభుత్వం పరిపాలనకు శ్రీకారం చుట్టిందని తమరి ద్వారా తెలంగాణ ప్రజలకు తెలియజేసుకుంటున్నాను అధ్యక్షా

12.00 మ. అధ్యక్షా, ఈ బడ్జెట్ అంటే కేవలం అంకెల గారడి కాదు. ఆనాటి ప్రభుత్వాలకు బడ్జెట్ అంటే అంకెల గారడి, ఆ నాటి ప్రభుత్వానికి ప్రజలంటే అవహేళన. కాని ఈనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో ఉన్నటువంటి ప్రభుత్వం బడ్జెట్ అంటే ఇవ్వాళ మాకు పేద ప్రజల యొక్క ఆస్తి అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అందుకే రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. అనుసరమైన హంగామా లేకుండా, వాస్తవికతకు అద్దం పట్టేలా ఈ బడ్జెట్‌ను రూపొందించారు. పేదలు, రైతులు, మహిళలు, దళితులు, బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీలను సంతృప్తి పరిచే విధంగా ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. రేవంత్‌రెడ్డిగారు, డెప్యూటీ సిఎం గారు వారి దార్శనికతకు అద్దం పట్టేలా ఈ బడ్జెట్‌ను రూపొందించారు.

ఈ బడ్జెట్‌లో కేటాయింపులు భవిష్యత్ తెలంగాణాకు మరింత గట్టిగా పునాదులు వేసేలా ఇందులో చర్యలు తీసుకున్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి

హామీలను నెరవేర్చడమే ధ్యేయంగా ఈ బడ్జెట్‌ను అడుగులు ముందుకు వేస్తున్నాయి. ఆరు గ్యారెంటీలను మరింత పకడ్బందీగా అమలుచేయడానికి ఈ బడ్జెట్ దోహదపడుతుంది. Telangana Rising -2050 కి ప్రణాళికలు విజయవంతం అయ్యేందుకు ఈ బడ్జెట్ ఉపయోగపడుతుంది. వచ్చే పదేళ్ల కాలంలో తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి మా సిఎం రేవంత్‌రెడ్డిగారు కంకణం కట్టుకున్నారు.

ఇంతకుముందు చాలా విషయాలు గౌరవ ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ, మహిళా సోదరీమణులకు సంబంధించి చెప్పారు. గతంలో మహిళా సోదరీమణుల విషయం ఒక్కసారి చూసుకుంటే ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఉన్నప్పుడే మహిళలకు అనేకమైనటువంటి సంక్షేమ కార్యక్రమాలు ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వాలు మహిళలను కేవలం ఓట్ల కొరకు వాడుకోవడం తప్ప, ఎక్కడా కూడా వారికి అభివృద్ధిలో సహకరించలేదనే విషయాన్ని ఈ సందర్భంగా తమరి ద్వారా తెలియజేసుకుంటున్నాను. ఇవ్వాళ ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యం ద్వారా రాష్ట్రంలో ఉన్న మహిళా సోదరీమణులందరూ, 149 కోట్ల ఉచిత ప్రయాణాల సౌకర్యం కల్పించి, సంస్థకు రూ.505 కోట్లు అందించినటువంటి ప్రభుత్వం ఈ నాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. ఈరోజు ఆర్టీసి గురించి మనం ఒక్కసారి ఆలోచిస్తే ఆనాడు ఆర్టీసి కార్మికుల యొక్కన్యాయమైన డిమాండ్లకోసం ధర్నాలు చేస్తే, ఆర్టీసి ఉద్యోగులు అనేకమంది ప్రాణాలు కోల్పోవడానికి కారణం ఆనాటీ కేసీఆర్ పాలనలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వమే అని చెప్పి, ఈ సందర్భంగా మనవి చేస్తున్నా అధ్యక్షా. ఆనాడు ఆర్టీసీని దివాలా తీయించి, ఆ సంస్థలో పనిచేస్తున్న చిన్న ఉద్యోగులందరూ ధర్నాలు చేసి, నిరాహార దీక్షలు చేస్తే, వారిని ఉద్యోగాల నుండి తొలగించి, వాళ్లకుటుంబాలు రోడ్డున పడే విధంగా చేశారు. అనేకమంది ఆత్మహత్యలు చేసుకోవడానికి కారణం అయింది ఆనాటి టిఆర్ఎస్ పార్టీ, ప్రభుత్వం అని మనవి చేస్తున్నాను. అందుకనే నేడు మహిళల గురించి మాట్లాడే సందర్భంలో మహిళల కొరకు అనేకమైన కార్యక్రమాలను మొదలుపెట్టింది ఈ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అధ్యక్షా. రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో ఉన్న మహిళా సోదరీమణులందరినీ కోటీశ్వరులను చేయాలనే ఒక లక్ష్యంతో పావలా వడ్డీకి, వడ్డీలేని రుణాలను ఇవ్వాలనే ఒక లక్ష్యంతో ముందుకు వెళుతున్న ప్రభుత్వం ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం. మహిళా సంఘాలను బలోపేతం చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం మహిళలకు ఆర్టీసి నుండి 600 బస్సులను వారికే ఇచ్చి, వారిని బలోపేతం చేయడానికి గొప్ప నిర్ణయం తీసుకున్నది, ఈనాటి ఈ ప్రభుత్వం అని మనవి చేస్తున్నాను. ఇలా ఒక్క ఆర్టీసి బస్సులే కాదు, జిల్లా కొక పెట్రోల్ బంక్‌లను కూడా మహిళా సంఘాలకు కేటాయించడం జరిగింది. దాని ద్వారా వారికి ఆర్థిక పరిపుష్టి కలుగుతుంది.

అలాగే సోలార్ పవర్ ద్వారా నియోజకవర్గాల్లో, గ్రామాల్లో వెయ్యి మెగావాట్ల విద్యుత్తును వారి ద్వారా ఉత్పత్తి చేయడానికి వీలు కల్పించి, వారిని బలోపేతం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. ఆనాటి ఆ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న సోదరీమణులందరికీ చీరెల పంపిణీ చేయడం జరిగింది. ఆ చీరెల సంగతి మనం చూశాము. కిలోల చొప్పున లాతూర్‌లో కొనుక్కొచ్చారు. పేదవాళ్లు పండుగలు చేసుకోలేదా అధ్యక్షా, అనేక సంవత్సరాలుగా తరతరాలుగా చేసుకుంటున్నాము. మన శక్తిమేరకు ఆ పండగల సందర్భంగా చీరెలుకొనుక్కునే సంస్కృతి తెలంగాణ ఆడపడుచులకు ఉంది. కాని వీరు ఆ సంస్కృతిని అవహేళన చేసే విధంగా చీరెలు కొన్నారు. ఆ చీరెలు చూస్తే పొలాల చుట్టూ పిట్టలకి కాపలాగా ఉన్నాయి. అటువంటి నాసిరకం చీరెలు తీసుకొచ్చి, పంపిణి చేసి తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులను అవహేళన చేసింది, అవమానం చేసింది ఆనాటి టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అని మరొక్కసారి తమరి ద్వారా ఈ సభకు తెలియజేసుకుంటున్నాను. అటువంటి వాళ్లు ఇవ్వాళ మహిళల అభివృద్ధి గురించి మాట్లాడడం చాలా శోచనీయం అని మరొక్కసారి తెలియజేసుకుంటున్నాను.

ఆనాడు యుపిఏ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీగారు ఈ దేశంలో ఉన్న ఆడపడుచులు కట్టెల పొయ్యి మీద వంట చేయడం ద్వారా వారి ఆరోగ్యం పాడవుతున్నది, క్యాన్సర్ వ్యాధులకి గురవుతున్నారు, ఊపిరి తిత్తుల వ్యాధులు వస్తున్నాయని ప్రధాని శ్రీ మన్మోహన్ సింగ్‌గారి ప్రభుత్వం అనేక

సంక్షేమ కార్యక్రమాలను అమలుచేసింది. అందులో భాగంగా రూ. 400 కే గ్యాస్ సిలెండర్ పంపిణీ చేసిన ఆ కార్యక్రమంలో తమరు కూడా ఉన్నారు, మేము కూడా ఉన్నాము. స్టాతో సహా రూ. 400 కే గ్యాస్ సిలెండర్ పేద మహిళలకు పంపిణీ చేశాము. కాని తరువాత వచ్చిన ప్రభుత్వాలు ఒక గ్యాస్ సిలెండర్ రూ. 1250కి పెంచడం జరిగింది. అందుకే మొన్న జరిగిన ఎన్నికల్లో మనం చెప్పాము రేవంత్‌రెడ్డిగారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే రూ. 500 కే గ్యాస్ సిలెండర్ ఇస్తామని చెప్పి, ఆ విధంగానే ఇవ్వాళ అక్కా చెల్లెళ్లందరికీ రూ. 500 కే గ్యాస్ సిలెండర్ ఇస్తున్నాము. కాని ఈనాటి కేంద్ర ప్రభుత్వం వాళ్లని మళ్లీ గ్యాస్ పొయ్యి నుండి కట్టెల పొయ్యికి వెళ్లే విధంగా కార్యక్రమాలు చేస్తున్నారు. కాని ఈనాటి మన రేవంత్‌రెడ్డిగారి ప్రభుత్వం మళ్లీ ఆడపడుచులకు గ్యాస్ పొయ్యి ఇవ్వాలనే ఆలోచనతో రూ. 500 లకే గ్యాస్ సిలెండర్‌ను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపడుతూ ఉంది. అందుకే ఇవ్వాళ ఒక్క ఈ గ్యాస్ సిలెండర్‌కే రూ. 433 కోట్లు గత సంవత్సర కాలంలో ఖర్చు చేసిందని మనవి చేసుకుంటున్నాను.

ఇక ఉచిత విద్యుత్తు. చాలా గొప్పగా వాళ్లు చెప్పుకుంటుంటే ఒకసారి బాధ, మరొకసారి నవ్వు అనిపిస్తుంది. ఆనాడు మేమందరం కూడా వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో ఆనాడు శాసనసభ్యులుగా ఉన్నాం. రాజశేఖరరెడ్డి గారు పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, రైతాంగానికి ఉచిత విద్యుత్తును అందిస్తామని చెప్పారు. ఎన్నికల్లో గెలిచిన వెంటనే ఎల్.బి. స్టేడియంలో వారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మొట్టమొదటి సంతకం పెట్టింది ఈ రాష్ట్రంలో రైతాంగానికి ఉచిత విద్యుత్తు పైన అని గుర్తు చేస్తున్నాను. కాని ఇవ్వాళ ఆ ఉచిత విద్యుత్తును తమ అబద్ధపు మాటలతోటి తెలంగాణ రాష్ట్రంలో మా పేటెంట్‌గా ఉచిత విద్యుత్తును రైతులకు అందిస్తున్నామని ఒకవాస్తవ దూరమైన మాటలు, అబద్ధపు ప్రచారంతో, తెలంగాణలో ఉచిత విద్యుత్తు ఇచ్చింది కేసీఆర్ అని, బిఆర్ఎస్ పార్టీ అని వారు చెప్పుకోవడం చాలా బాధ కలిగిస్తున్నది. కాని ఉచితంగా రైతులకు విద్యుత్తును అందించింది ఎవరు అధ్యక్షా? ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ఆనాటి ముఖ్యమంత్రి డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డిగారు మొట్టమొదటి సంతకం పెట్టి, ఈ రాష్ట్రంలో రైతాంగానికి అండగా నిలబడిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అదే విధంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నది. సాధారణంగా విద్యుత్తు వినియోగం గృహాలలో 200 యూనిట్లకు మించదు. ఈ రాష్ట్రంలో ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ పేద వర్గాలు అంతకుమించి విద్యుత్తును వినియోగించరు అధ్యక్షా. ఎందుకంటే మేము గ్రామాల్లో ప్రాక్టికల్‌గా చూస్తుంటాము. మా ఇళ్లలో, తండాల్లో చూస్తుంటాము. ఎక్కడా కూడా 200 యూనిట్ల కంటే ఎక్కువ కరెంటు కాలదు, పేద వర్గాల్లో. అందుకనే ఈ రోజు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును అందించింది ఈనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, రేవంత్‌రెడ్డిగారి నాయకత్వంలోని ప్రభుత్వం. దాని వలన నేడు దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్తు ప్రయోజనం చేకూరుతున్నది. ఈ సంవత్సర కాలంలోనే ఈ 200 యూనిట్ల ఉచిత విద్యుత్తుకి రూ.1575 కోట్లను విద్యుత్తు సంస్థలకు బకాయిలను చెల్లించింది ఈనాటి ప్రభుత్వం అని తెలియజేసుకుంటున్నాను.

12.10 మ. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల విషయానికి వస్తే, ఇందిరమ్మ ఇండ్లు కట్టలేదని, వీరు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కట్టిస్తామని మాట్లాడారు. ఆనాడు వారు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కట్టించి.., ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మేము ఇందిరమ్మ ఇండ్లు కట్టించినప్పుడు మీరు కట్టించిన ఇండ్లు డబ్బా ఇండ్లు, అగ్గిపెట్టంత ఇండ్లు, ఈ ఇంటిలో కొడుకులు ఎక్కడ పండుకుంటారు? బిడ్డా, అల్లుళ్లు వస్తే ఎక్కడ పండుకుంటారు? మేకపిల్లల్ని ఎక్కడ కడతారనే విధంగా అనేక సభల్లో అవహేశన చేస్తూ అనేక రకాలుగా అబద్ధాలు ప్రచారం చేసి 2014లో టీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

ఎన్నికల తరువాత రాష్ట్రం అధికారంలోకి వచ్చిన తరువాత మీ అందరికీ డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కట్టిస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కింది ఆనాటి కేసీఆర్ టీఆర్ఎస్

ప్రభుత్వం. వీరు ఏ ఏ గ్రామాల్లో, ఎన్ని నియోజక వర్గాల్లో ఎన్ని డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కట్టించారో చూపించమనండి. మా నియోజక వర్గంలో 1000 ఇండ్ల కంటే ఎక్కువ కట్టించలేదు. దేవరకొండలో 500, చింతపల్లి రెండు గ్రామాల్లో కలిసి మొత్తం కలిపి ఒక వెయ్యి ఇండ్ల నిర్మాణం చేశారు. వాటిలో కూడా పూర్తి సౌకర్యాలైన కరెంట్, డ్రైనేజ్ మరియు వారికి కావలసిన ఇతర వసతులు కల్పించకుండా ఆ ఇండ్లను అట్లనే విడిచిపెట్టి పోతే, నేను ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వాటిని సందర్శించిన సమయంలో అక్కడి ప్రజలందరూ అయ్యా మాకు డబుల్ బెడ్రూమ్ ఇండ్ల కేటాయింపుకు సంబంధించిన కాగితాలను ఇచ్చి పోయారు కానీ, దానిలో వసతి ఏర్పాట్లు లేవని చెబితే నేను ప్రభుత్వాధికారులతో, హౌజింగ్ మంత్రిగారితో మాట్లాడి ఈ రాష్ట్రంలో కేటాయించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లను వెంటనే మరమ్మత్తులు చేసి కనీస సౌకర్యాలను ఏర్పాటు చేసి ప్రజలను పంపించడం జరిగింది. వీరు ఈనాడు ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్రూమ్ ఇండ్ల గురించి మాట్లాడే అర్హత టిఆర్ఎస్ పార్టీకి గానీ, వారి నాయకులకు గానీ లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

కానీ, ఈనాడు చిత్తశుద్ధితో, ఈ రాష్ట్రాన్ని దివాళా తీయించి, ఈ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేసిన ఈ రాష్ట్రం అనేక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం ఈనాటి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు కట్టాలని నిర్ణయించి, పేదవారి ఒక్కొక్క కుటుంబంలో ఇద్దరు, ముగ్గురు పిల్లలు ఉండి, వాళ్లకు పెళ్లిళ్లు అయి పిల్లలు పుట్టారు గానీ, సుమారుగా ఈ రాష్ట్రంలో 10 సంవత్సరాల నుండి డబుల్ బెడ్రూమ్ ఇండ్లు రాక ఇండ్లు కూడా లేని పరిస్థితి ఏర్పడింది. అందుకని ఈనాడు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లును, ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరిగింది. నా నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్లను ఎక్కడా కేటాయించలేదని ఇందాక హరీష్‌రావుగారు చెబుతుంటే చాలా బాధ అనిపించింది అధ్యక్షా. ఈరోజు సుమారుగా మండలానికి ఒక గ్రామం ప్రకారం తీసుకున్న గ్రామాల్లో ఇప్పటికీ 500 ఇండ్లకు ముగ్గులు పోసి, పునాదులు తీశారు. కావాలంటే హరీష్‌రావుగారు నా నియోజకవర్గానికి వెళదాము, రేపు పొద్దున పెట్టండి నేను నిరూపిస్తానని మరొక్కసారి తమరి ద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని, ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మా రేవంత్ రెడ్డి గారి కల అధ్యక్షా. పేదవారు పది సంవత్సరాలు ఇండ్లు లేక ఎంత ఇబ్బంది పడుతున్నారో మా అక్కకు తెలియదు, ఎందుకంటే మేము పేద గుడిసెల్లో నుండి వచ్చాము కాబట్టి, నలుగురు కుటుంబ సభ్యులున్న కుటుంబాల వారికి ఇండ్లు లేకపోతే ఆ బాధ ఏమిటో మాకు తెలుసు గానీ బీఆర్ఎస్ పార్టీలో ఉన్న వారికి ఆ బాధ తెలియదు అధ్యక్షా. అందుకని రేవంత్ రెడ్డిగారి ప్రభుత్వం పేద వర్గాల వారికి అండగా నిలబడాలని, ప్రతి పేదవాడి ఇందిరమ్మ ఇండ్ల కల నెరవేర్చాలనే ఆలోచనతో 4 లక్షల ఇండ్లు కేటాయించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఆరోగ్యశ్రీ పథకం విషయానికి వస్తే, ఈ పథకం గురించి మాట్లాడే నైతిక హక్కు కూడా వీరికి లేదు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డిగారు తమ పాద యాత్రలో పాద యాత్ర చేస్తూ, పేద వర్గాల వారు అనేక జబ్బుల భారిన పడితే వారికి వైద్యం అందక పేదవాడు పెద్ద హాస్పిటల్స్‌కు పోలేక తమ ప్రాణాలు కోల్పోయి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితుల్లో పేదవారికి కార్పొరేట్ వైద్యాన్ని అందించాలనే ఆనాటి కాంగ్రెస్ పార్టీ ఆలోచనలకు అనుగుణంగా ఆరోగ్య శ్రీ పథకానికి దాదాపు రూ.5 లక్షలను కేటాయించింది. కానీ, 2014-18 నుండి 2018-22 వరకు అధికారంలో ఉన్న వీరు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేదవారు కార్పొరేట్ హాస్పటల్‌కు వైద్యం కోసం వెళితే హాస్పటల్స్‌కు చెల్లించవలసిన ప్రభుత్వ డబ్బులు చెల్లించలేనందున పేదలకు వైద్యం అందలేని పరిస్థితి ఏర్పడి, పేదలు ఆపరేషన్ కోసం హాస్పటల్‌కు వెళితే వారిని బయటికి నెట్టివేయబడ్డారు. ఆనాటి ఆరోగ్యశ్రీ పథకాన్ని అనారోగ్యశ్రీగా మార్చించింది టీఆర్ఎస్ ప్రభుత్వమని, ఇది పేదవారిపై వారికున్న చిత్తశుద్ధని తెలియజేస్తున్నాను. మా ప్రభుత్వం ఆనాడు అమలు చేశాము, ఈనాడు కాంగ్రెస్ పార్టీ అమలులోకి రాగానే ప్రతి పేదవారు వైద్యం అందక ప్రాణాలు కోల్పోవద్దని

కార్పొరేట్ హాస్పటల్‌లో వైద్యం చేయించుకోవడం కోసం రేవంత్‌రెడ్డిగారి నాయకత్వంలో గతంలో ఉన్న రూ. 5 లక్షలు ఉన్న ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ. 10 లక్షలకు పెంచి ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా వైద్యం అందేలా అమలు చేస్తూ మా కున్న చిత్తశుద్ధిని తెలియజేస్తే వీరు ఆరోగ్య శ్రీని అనారోగ్యశ్రీగా మార్చినందుకు దీని గురించి మాట్లాడే నైతిక హక్కు వీరికి లేదని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

అదే విధంగా రుణమాఫీ విషయానికి వచ్చినట్లైతే, 2014 -23వరకు మేము లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చి తక్కువ సమయం కాని, గొప్ప అవకాశం వచ్చిన పది సంవత్సరాల పరిపాలన కాలంలో వీరు చేసిన రుణ మాఫీ వల్ల లక్ష రూపాయల రుణాలు కల్గిన రైతులకు మిత్తినే సరిపోయింది గానీ అసలు తీరలేదు. ఒకవేళ వీరు నిజంగానే లక్ష రూపాయల రుణమాఫీ చేసి ఉంటే, రైతులు నిజంగానే రుణవిముక్తులై ఉంటే ఈరోజు ఈ రాష్ట్రంలో ఇంతమందికి రుణమాఫీ చేసే అవకాశం మాకెలా వచ్చింది అధ్యక్షా? ఆరోజు వీరు రుణమాఫీ చేయకుండా కేవలం మిత్తీ, మిత్తీకి మిత్తీ కట్టుకుంటూ వెళ్లడం వల్ల అసలుతోపాటు ఇంక వడ్డీ కూడా అలానే మిగిలి ఉంది, కనుకనే ఈరోజు రెండు లక్షలు రుణమాఫీ చేసే అవకాశం మాకు వచ్చింది. వీరు 10 సంవత్సరాల్లో లక్ష రూపాయల రుణమాఫీ సరిగ్గా అమలు చేయలేని బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకులు రైతుల గురించి మొసలి కన్నీరు కార్చడం చాలా శోచనీయమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఆనాడు రాహుల్‌గాంధీగారు వరంగల్ డిక్లరేషన్‌లో మా నాయకులు రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మేము ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణం కల్గిన ప్రతి రైతాంగానికి రుణమాఫీ చేస్తామని హామీని ఇవ్వడం జరిగింది. ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అందరికీ తెలుసు. వారు మనం మాట్లాడేవి టీవీలలో, పత్రికలలో ప్రతిరోజు వింటున్నారు. ఈ రాష్ట్ర ప్రజలు చాలా చాలా తెలివైనవారు కాబట్టే, వీరికి మూడుసారి అవకాశం ఇవ్వలేదు. ప్రజలు చాలా అమాయకులని, వీరిని మా మాటల ద్వారా ఎట్లా అన్నా నమ్మించవచ్చు అని వీరు అనుకుంటున్నారు. అబద్ధం ఆడే గొప్ప కళను కేసీఆర్ కుటుంబానికి ఆ దేవుడు బ్రహ్మాండంగా ఇవ్వడం వల్ల ఇటు సభను, అటు తెలంగాణ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఆనాడు వారు అమలు చేయలేని మొసలి కన్నీరు కార్చిన రైతుల పట్ల ఈరోజు రాహుల్‌గాంధీ గారు రేవంత్ రెడ్డిగారు ఇచ్చిన మాట ప్రకారం ఆర్థికపరంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా, ఎన్ని కష్టాల్లో ఉన్నా, ఈ రాష్ట్రం సంక్షోభంలోకి నెట్టివేయబడినా , మా డెప్యూటీ సియంగారు, ఫైనాన్స్ మినిస్టర్‌గారు, ముఖ్యమంత్రిగారు అనేక కష్టాలు ఉన్నా, అనేక నిద్ర లేని రాత్రులు గడిపి ఈరాష్ట్రంలో ఉన్న రైతాంగానికి రెండు లక్షల లోపు ఉన్న రుణాలకు రుణమాఫీ చేయాలని సుమారుగా 25 లక్షల రైతాంగానికి ఒక్కటే పెన్ను కలంపోటుతో దాదాపు రూ. 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత ఈనాడు భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డిగారి, భట్టి విక్రమార్కగారి నాయకత్వంలో ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసింది ఈనాటి కాంగ్రెస్ పార్టీ అని రైతుల పట్ల మాకున్న చిత్తశుద్ధని తెలియజేస్తున్నాను. కానీ వీరు రైతుల రుణమాఫీ చేయలేదని అన్న విషయాన్ని ఇప్పుడే విన్నారు. గజ్వేల్‌కు, మా దేవరకొండకు వెళదాము. ఒక్క నా నియోజకవర్గానికి సంబంధించి రోజులవారీగా, సభల వారీగా, గ్రామాల వారీగా రైతుల సభల్లో నేను పాల్గొన్నాను.

12.20 మ. అధ్యక్షా, హరీష్ రావు గారు అబద్ధపు, వాస్తవాలకు దూరంగా ఉండే విధంగా మాట్లాడుతున్నారు. దేవరకొండ నియోజకవర్గంలోనే రూ.350 కోట్లు 40 వేల 675 మంది రైతులకు రుణమాఫీ చేసి రికార్డు సృష్టించడం జరిగింది. మా దేవరకొండకు హరీష్ రావు గారిని రమ్మని చెప్పండి, ఈ సభ ద్వారా నేను సవాలు విసురుతున్నాను. ఇది రైతుల రుణమాఫీ పట్ల మాకున్న చిత్తశుద్ధి అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. వీరు రూ.2లక్షలకు పైబడి రుణం తీసుకున్న రైతుల పరిస్థితి ఏమిటని అడుగుతున్నారు. ఆ రోజు ఎన్నికల్లో గానీ, అదేవిధంగా సభలో డెప్యూటీ సీయం గారు గానీ, ముఖ్యమంత్రి గారు గానీ రూ.2 లక్షల లోపు ఉన్న వారికే రైతు రుణమాఫీ చేస్తామని మాట ఇవ్వడం జరిగింది. రూ.2 లక్షల లోపు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేశాము. రూ.2 లక్షల పై బడిన వారు ఎంత మంది ఉన్నారని నేను ఒక గ్రామ సభలో పాల్గొనప్పుడు చూసినట్లైతే,

రూ. 2 లక్షల పై బడి రైతు రుణమాఫీ కానివారు దాదాపు 20, 30 మంది కంటే ఎక్కువ లేరు. కానీ, తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి అవాస్తవాలు చెప్పే ప్రయత్నం ప్రతిపక్ష పార్టీలు చేస్తున్నాయనే విషయాన్ని ఈ సందర్భంగా తెలుపుతున్నాను. ఆనాటి ప్రభుత్వం రైతులకు స్ప్రింక్లర్లు, డ్రిప్ఇరిగేషన్, ట్రాక్టర్లు, పనిముట్లు వంటి అనేక రకాల సబ్సిడీలు ఇస్తామని అమలు చేసి, గత 10 సంవత్సరాలలో ఏమి ఇవ్వలేదు. ఈనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మా వ్యవసాయ శాఖా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు ఇక్కడే ఉన్నారు. అనేక గ్రామాల్లో వేరుశనగ పంట వేసిన రైతులకు స్ప్రింక్లర్లు, డ్రిప్ఇరిగేషన్, వ్యవసాయానికి సంబంధించిన పనిముట్లు గత ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాన్ని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో తిరిగి అమలు చేయడం జరిగిందని తమ ద్వారా తెలుపుతున్నాను.

ఈనాటి ప్రభుత్వం రెండు పంటలకు కలిపి ఎకరానికి రూ. 12 వేలు రైతు భరోసా ఇచ్చే కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. మాకున్న బాధ ఏమిటంటే, వ్యవసాయానికి అనువుగా ఉన్న భూమికి రైతు భరోసా ఇవ్వాలని మేము ఆలోచన చేస్తున్నావు. కానీ, ఆనాటి ప్రభుత్వం పెట్టుబడిదారులకు సంబంధించి.., ఇదే నాకు బాధ కలిగించింది. హైదరాబాద్ నుండి శ్రీశైలం పోయే రోడ్డు అది మా నియోజకవర్గంలోకి వస్తుంది. దానికి ఆనాటి ప్రభుత్వం రైతు బంధు ఇవ్వడం జరిగింది. ఎంత బాధ అనిపిస్తుందంటే, ప్రజల యొక్క సొమ్మును దోపిడిదారులకు పంచి పెట్టిన కార్యక్రమాన్ని ఆనాటి ప్రభుత్వం చేపట్టింది. కానీ, ఈనాటి ఈ ప్రభుత్వం వ్యవసాయానికి పనికి వచ్చే భూములకు రైతు భరోసా ద్వారా రూ. 12 వేలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపడుతుందని తమ ద్వారా ఈ సభకు తెలుపుతున్నాను.

అదేవిధంగా కూలీలకు సంబంధించి భారతదేశంలో మా లాంటి రైతు కూలీ బిడ్డలకు డబ్బులివ్వాలనే ఆలోచన ఎవరికీ రాలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారికి, ఉపముఖ్యమంత్రి గారికి, కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఇటువంటి ఆలోచనలు వస్తాయి. గిరిజనులు, హరిజనులు, బడుగు బలహీన వర్గాల పేదవారికి అండగా నిలబడాలనే ఆలోచన కేవలం కాంగ్రెస్ పార్టీకే వస్తుందని తమద్వారా తెలుపుతున్నాను. ఎందుకంటే, ఆనాటి నుండి ఈ నాటి వరకు ఆ ప్రభుత్వాలకు రుణపడి ఉన్నాము. ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు మా వెన్నంటే ఉన్నాయి కాబట్టి, ఈనాడు మేము ఈ స్థాయిలో ఉన్నాము. గ్రామాల్లో రైతు కూలీలు ఎవరున్నారు? ఉపాధి హామీ కూలీకి పోయేవారు ఎవరు అధ్యక్షా? ఎస్సీలు, ఎస్టీలు, బీసీ వర్గాల వారే కూలీలుగా పనిచేస్తారు. మైనారిటీల వర్గాల వారు టౌన్‌లల్లో ఎక్కువ మంది, గ్రామాల్లో చాలా తక్కువ మంది ఉంటారు. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలకు సంబంధించి భూమి ఉన్న వారికి రైతు భరోసా ఇస్తున్నాము. కానీ, సెంట్ భూమి కూడా లేని నిరుపేద కూలీలకు రైతు భరోసా ఇవ్వాలని ఇందిరమ్మ భరోసా ద్వారా సంవత్సరానికి రూ. 12 వేలు ఇవ్వడం జరుగుతోంది. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అమలు చేస్తుందనే విషయాన్ని తమద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను. భారతదేశంలో ఎక్కడా కూడా కూలీలకు డబ్బులిచ్చే ఆలోచన ఆనాటి ప్రభుత్వాలకు గానీ, ఏ ముఖ్యమంత్రులకు గానీ, ఏ ప్రభుత్వానికి రాలేదు. రైతుబంధు ఇచ్చి పేద పేద వాళ్ళను పెద్ద వాళ్ళు చేసేటువంటి ఆలోచన ఆనాటి ప్రభుత్వానికి ఉంది.

అదేవిధంగా ధరణీ విషయానికి వస్తే.. భూములు అమ్ముకున్నారని చాలా బ్రహ్మాండంగా హరీష్ రావు గారు మాట్లాడుతున్నారు. ఆనాటి ఆ ప్రభుత్వం అమ్మిన భూముల లెక్కలు తీయండి అధ్యక్షా, తప్పేమి లేదు. ఈ సంవత్సరంలో మేము ఎంత అమ్ముకున్నాము, వారు ఎంత అమ్మారో లెక్కలు తీయండి. అసలు భూమి అమ్మడం ఒక భాగమైతే, ధరణీ అనే ఒక దరిద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలపైన రుద్దిన గొప్ప ఆనాటి వారి నాయకులు, ఆనాటి ప్రభుత్వం, వారి పార్టీ అని తెలుపుతున్నాను. ఎందుకంటే, గ్రామాల్లో అనేకమంది పేదవారు ఈ ధరణీ వల్ల భూములను కోల్పోవడం మనందరం చూస్తున్నాము. ఆ ధరిణీని తీసుకొని వచ్చి ప్రభుత్వానికి ఉన్న భూములు, అసైన్డ్ భూములు అదేవిధంగా బలహీన వర్గాలకు చెందిన వారి దగ్గర భూములు, హైదరాబాద్‌లో గాని, హైదరాబాద్ చుట్టుప్రక్కల ప్రాంతంలో గాని బలహీనంగా ఉన్న

రైతు కనపడితే ఆ భూమిని లాక్కోవడం, ఉన్నటువంటి భూములను అమ్మడమే కాకుండా ఆ భూమలను లాక్కొని తమ సంపాదన పెంచుకున్న నాయకులు తమ నాయకులని, అటువంటి ప్రభుత్వం ఆనాటి ప్రభుత్వమని ఈసందర్భంగా తెలుపుతున్నాను. అందుకే భూములను అమ్ముకున్నారనే నైతికమైన హక్కుమీకు లేదు. మీరు భూములను అమ్మడమే కాకుండా ఇంత చేసిన మీరు మీ ప్రభుత్వం భూములు అమ్ముకున్నారని అడుగుతారా? ఇది మీరు చేసిన ఘనకార్యం. ఈ ధరణీ వల్ల పేదవారి భూములను గుంజుకొని లక్షల వేల కోట్ల రూపాయలు సంపాదించుకున్నది మీరు, మీ ఆనాటి నాయకులని ఈ సందర్భంగా తెలుపుతున్నాను. అందుకే పేద రైతుల సమస్యలు పరిష్కరించబడాలని, వారు భూముల విషయంలో అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భంలో, గౌరవ ముఖ్యమంత్రి గారు గొప్ప ఆలోచనతో ఈ రాష్ట్రంలో భూ భారతి అనే కార్యక్రమాన్ని తీసుకురావడం వల్ల పేదవారి భూములు రక్షించబడి అండగా ఉంటుందని విషయాన్ని ఈ సందర్భంగా తమరి ద్వారా తెలుపుతున్నాను.

అదేవిధంగా గత 10 సంవత్సరాల కాలంలో పేదవారికి ఒక్క రేషన్ కార్డు ఇవ్వకపోగా, ఒక కుటుంబంలో ఎవరైన చేరాలంటే కూడా వీరి పరిపాలనలో అవకాశం లేకుండా పోయింది. వీరి ప్రభుత్వంలో అర్హత ఉన్న వారికి రేషన్ కార్డులు ఇవ్వలేదని, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వారిని దరఖాస్తు పెట్టుకోమని అడిగితే, లక్షల దరఖాస్తులు వచ్చాయి. రేషన్ కార్డు ఉంటేనే ఏదైనా వస్తుందనే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆ రేషన్ కార్డుల కోసం అనేక మంది దరఖాస్తులు పెట్టుకున్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి పేద వారికి డిజిటల్ రేషన్ కార్డు ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి గారు, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ఇద్దరు నిర్ణయం తీసుకొని అతి త్వరలో రేషన్ కార్డుల పంపిణీ చేసే కార్యక్రమాన్ని పేదవారికి ఈ ప్రభుత్వం అందించబోతుందని ఈ సందర్భంగా తెలుపుతున్నాను. 10 సంవత్సరాల్లో రేషన్ కార్డు ఇవ్వకపోగా, కొత్త కార్డులతోపాటు పేద వర్గాలందరికీ సన్నబియ్యం పంపిణీ చేయాలన్నదే గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన, ఈ ప్రభుత్వం యొక్క ఆలోచన అని తమద్వారా తెలుపుతున్నాను. అధ్యక్షా, వీరికి అటువంటి ఆలోచనలు రావు. కొత్తరేషన్ కార్డుతో పాటు, ఒక డిజిటల్ కార్డు ఇచ్చినట్లైతే, బాలునాయక్ దేవరకొండలో ఉన్నా, హైదరాబాద్‌లో ఉన్న, ఎక్కడ ఉన్నా సరుకులు తీసుకునే విధంగా ఆ డిజిటల్ కార్డును ప్రభుత్వం తయారు చేయడం జరిగింది. ఎందుకంటే, మా నియోజకవర్గ ప్రజలు చాలామంది హైదరాబాద్‌లోనే ఉంటారు. కానీ, వారికి రేషన్ కార్డు ద్వారా సరుకులు తీసుకోవాలంటే ఇబ్బంది కలుగుతోందని, మీరు ఎక్కడ ఉన్నాసరే, అక్కడే రేషన్ తీసుకునే విధంగా ఈనాటి ప్రభుత్వం డిజిటల్ కార్డు ఇవ్వడంతోపాటుగా అనేకమందికి రేషన్ కార్డులను ఈ ప్రభుత్వం ఇవ్వబోతుందని సభ ద్వారా తమరికి తెలుపుతున్నాను.

అదేవిధంగా వరిధాన్యం గురించి మాట్లాడుతున్నారు. ఈ రాష్ట్రంలో సన్న వడ్లకు ప్రతి రైతుకు క్వింటాలుకు రూ. 500/– ఇచ్చే బాధ్యత కూడా ఈ ప్రభుత్వం తీసుకున్నది.

12.30 మ. నిజంగా రైతులు మనం దానంగా ఇచ్చే డబ్బుల కంటే, కష్టపడి పని చేసి నేను పండించిన పంటకు ఆత్మగౌరవంగా నాకు ఇన్ని డబ్బులు వచ్చాయంటే, ఆ రైతు యొక్క సంతోషమే వేరు. అందుకే ఈనాటి ప్రభుత్వం రైతాంగానికి సంబంధించి, సన్నవడ్లను కొనుగోలు చేసి క్వింటాల్‌కు రూ. 500 అదనంగా ఇచ్చే కార్యక్రమాన్ని తీసుకున్నాము. ఇవాళ ఒక్కరైతు కోసం ఒక ముప్పై క్వింటాళ్ళు పండిస్తే రూ. 500 చొప్పున రైతుకు ఒక్క ఎకరానికి రూ. 15,000 వచ్చే అవకాశముంది. అంటే అది ఎంతో గొప్ప అవకాశమని ఇవాళ చాలా మంది అంటున్నారు. మేము గ్రామాల్లో తిరుగుతున్నాము. రైతుల ఈ వరి ధాన్యం పట్ల ఎంత సంతోషంగా ఉన్నారు. రూ. 500 బోనస్ ఇచ్చి, ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతాంగానికి అండగా నిలబడేటటువంటి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో రైతులు ఎంత సంతోషంగా ఉన్నారో ఒక్కసారి క్రిందికి వెళ్ళి చూడమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, వీళ్ళు రాష్ట్రంలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలల గురించి మాట్లాడారు. హాస్టళ్ళలో బాధలు, హాస్టళ్ళలో కష్టాలు నాకు తెలుసు, మీకు తెలుసు అధ్యక్షా. హరీష్ రావు గారికి తెలియదు. ఎందుకంటే హాస్టళ్ళలో తింటే ఎంత కష్టంగా ఉంటుంది, హాస్టళ్ళలో తినే అన్నంలో పురుగులు వస్తే ఏమి బాధ ఉంటుంది, కష్టమంటే ఎట్లా ఉంటుందో మనకి

తెలుసు కానీ, హరీష్ రావు గారికి తెలియదు. మనం ప్రాక్టికల్‌గా తిన్న వాళ్ళం అధ్యక్షా. మనం చదువుకున్నాం, కష్టపడ్డాము, ఈ స్థాయికి ఇక్కడికి వచ్చాం. కానీ ఈ రోజు గురుకులాల్లో పిల్లల గురించి వాళ్ళు చెబుతున్నారు.

గురుకులాల్లో చదివే పిల్లలు ఎవరి పిల్లలు అధ్యక్షా? పేద వాళ్ళైనా బలహీనవర్గాల పిల్లలు, ఎస్సీ పిల్లలు, ఎస్టీ పిల్లలు, బీసీ, మైనార్టీ పిల్లలు చదువుతారు. వీళ్ళు ఏమి చేశారు అధ్యక్షా, ఈ రాష్ట్రంలో గురుకులాలను మొదలు పెట్టిందే కాంగ్రెస్ పార్టీ. ఈ రాష్ట్రంలో గురుకులాలను పి.వి నర్సింహారావు గారు మొదలుపెట్టారు. పేదవర్గాల పిల్లల పట్ల, హరిజన, గిరిజన, బడుగు, బలహీనవర్గాల పిల్లలకు అండగా ఉండాలనే ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ఆనాటి ముఖ్యమంత్రి పి.వి నర్సింహారావు గారు గురుకులాలను మొదలుపెట్టారు. ఒక్క గురుకులమే మొదలు పెట్టలేదు, అనేకమైన ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్ళను నిర్మించారు. నేను ఎస్టీ హాస్టళ్ళలో చదువుకున్నాను, తమరు కూడా చదువుకున్నారు. ఎస్టీ హాస్టల్లో సీటు దొరకడానికి అనేక కష్టాలు పడ్డాము. హాస్టళ్ళల్లో చదువుకునే వారి ఇబ్బందులు, కష్టాలు మాకు తెలుసు. కానీ గురుకుల్లాలో చదువుకునే వారి హాస్టళ్ళ గురించి చెప్పే వీళ్ళు ఎక్కడా ఒక్క బిల్డింగ్ కూడా కట్టలేదు. వీళ్ళు ఎక్కడా ఒక్క బిల్డింగ్ కట్టలేదు. గురుకులాలకు పోయి చూస్తే ఆ బాత్‌రూమ్‌లు, చిన్న, చిన్న బిల్డింగుల్లో గురుకులాలను పెట్టారు. ఆ గురుకులాలను పెట్టి, కేసీఆర్ గారు గురుకులాలను ఉద్ధరించారని ఉప్పదండు ఉపన్యాసం ఇస్తున్నారు. అక్కడ ఎన్ని ఇబ్బందులు ఉన్నాయో చూస్తే తెలుస్తుంది. అందుకే ఈ రోజు ఏదైతే ప్రభుత్వం ఇవాళ ఎక్కడా కూడా ఇటువంటి ఇబ్బందుల్లో పేదవాళ్ళ పిల్లలు చదవకూడదని, ఇటువంటి ఇబ్బందులతో బలహీనవర్గాల పిల్లలు చదువు సాగించకూడదని, ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవాడు, కులం, జాతి, మతంతో సంబంధం లేకుండా ఒకే పాఠశాలలో చదువుకోవాలని, ఒక్కొక్క పాఠశాలకు రూ.200 కోట్లు కేటాయించి, నియోజకవర్గానికి ఒక్కటి చొప్పున ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఇచ్చింది రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం. సుమారు 11వేల కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టబోతుంది ఈనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

వీళ్ళు ఏమి చేశారు అధ్యక్షా? ఎక్కడైతే చిన్న పిల్లలు జనరల్‌గా.., మనం హాస్టళ్ళలో ఉన్నప్పుడు చాలా ఇబ్బందులు ఉండేవి. కానీ ఇప్పుడున్న హాస్టళ్ళలో పిల్లలకు వాంతులైనా, జనరల్‌గా మగపిల్లలకు, ఆడపిల్లలకు ఫుడ్ పాయిజన్ వంటివి చిన్న చిన్నవి జరుగుతాయి. మన ఇళ్ళలోని మన పిల్లలకు కూడా జరుగుతుంది, మనకు కూడా జరుగుతుంది అధ్యక్షా. మనం ఒక్కొక్కసారి ఎక్కడైనా భోజనం చేసినప్పుడు, అతిగా తిన్నా జరుగుతుంది, వంట సరిగ్గా లేకపోయినా జరుగుతుంది, సరిగ్గా ఉడకకపోయినా జరుగుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో దాన్ని కూడా వీరు రాజకీయం చేశారు. హాస్టళ్ళకు పోయి మేము చూశాము. అన్ని హాస్టళ్ళు, వీళ్ళు చెప్పినట్లు ప్రతి హాస్టల్‌కు వీళ్ళు కావాలని పోతున్నారని చూస్తే అన్ని హాస్టళ్ళలో మేము చూశాము అధ్యక్షా. వీళ్ళు ఒక్కళ్ళే శాసన సభ్యులు లేరు అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఉన్న మిగతా శాసన సభ్యులందరూ కూడా ఆయా హాస్టళ్ళకు వెళ్ళారు, ఆయా హాస్టళ్ళలో పిల్లలతో కలిసి భోజనం చేశారు. వాళ్ళ సమస్యలు తెలుసుకున్నాము. ప్రభుత్వానికి వారి పట్ల చిత్తుశుద్ధి ఉన్నది. వీళ్ళు పది సంవత్సరాలు అధికారంలో ఉంటే, పది సంవత్సరాల్లో ఎప్పుడైనా వీళ్ళు పిల్లలకు కనీసం డైట్ ఛార్జీలు పెంచాలని గానీ, ఆడపిల్లలకు కనీసం కాస్మెటిక్ ఛార్జీలు పెంచాలనే ఆలోచన వచ్చిందా అధ్యక్షా. కేసీఆర్ రెసిడెన్షియల్ పాఠశాలలు అమలు చేశారని గొప్పలు చెప్పుకుంటారు. ఎప్పుడైనా కనీసం ఆ పిల్లల అవసరాలు గురించి ఆలోచన చేశారా. వీళ్ళు చేయలేదు. కానీ ఈనాడు గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రంలో ఉన్న ఆర్థికమంత్రిగారు ఒక దళిత బిడ్డగా, మన పిల్లల కష్టాలు తెలిసిన వ్యక్తిగా గౌరవ ముఖ్యమంత్రి గారు, డిప్యూటీ సియం గారు ఉన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు 40% డైట్ ఛార్జీలు, 200% కాస్మెటిక్ ఛార్జీలు పెంచిన ఘనత ఈనాటి మా ప్రభుత్వానిది, రేవంత్ రెడ్డి గారిదని చెప్పి ఒరొకసారి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

నీటి రంగానికి సంబంధించి, ఏదైతే ప్రాజెక్టుల పైన, ప్రాజెక్టులన్నీ కూలీపోయాయి, మేము కట్టిన ప్రాజెక్టులు బ్రహ్మాండంగా ఉన్నాయన్నారు. అధ్యక్షా, వీళ్ళు పది సంవత్సరాల్లో, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రాజెక్టులన్నీ కూడా

విధ్వంసం చేశారు. వీళ్ళు ఏమి ప్రాజెక్టులు కట్టారు. ఈ రాష్ట్ర బడ్జెట్‌ను అంతా తీసుకుపోయి, ఈ రాష్ట్రంలో ఉన్న మొత్తం బడ్జెట్ తీసుకుపోయి, కేవలం ఒక్క కాళేశ్వరం కోసం లక్ష కోట్లు ఖర్చు పెట్టి, ఆ కాళేశ్వరంలో కమీషన్ కొరకు కూలేశ్వరంగా మార్చిన ఘనత వీరిదే. వారే దానికి నీటి పారుదల శాఖామంత్రి, వారి మామగారు ముఖ్యమంత్రి. ఇది వీళ్ళు చేసిన ఘనత అధ్యక్షా. కానీ ఆ కాళేశ్వరం కూలిపోవడంతోబాటుగా.., మేము కూడా అనుకున్నాము అధ్యక్షా. ఈ దక్షిణ తెలంగాణలో ఉన్నటువంటి ప్రాజెక్టులన్నీ కూడా నిర్లక్ష్యం చేసి దక్షిణ తెలంగాణకు అందాల్సిన సాగునీటి ప్రాజెక్టులన్నీ కూడా పూర్తిగా పక్కకు పెట్టేసి, ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు కడుతుంటే నాలాంటి వాళ్ళమనుకున్నాము, ఈ ప్రాజెక్టు నిజంగానే ఇంత గొప్పగా ఉంటుందేమో, మా ఉత్తరాంధ్ర ప్రజలకు కూడా మేలు జరుగుతుందేమో..

(ఈ సందర్భంలో.. ఉత్తర ఆంధ్ర కాదు, ఉత్తర తెలంగాణ అని కాంగ్రెస్ సభ్యులన్నారు)

సారీ అధ్యక్షా, మా ఉత్తర తెలంగాణ ప్రజలకు, రైతాంగానికి మేలు చేసే కార్యక్రమం జరుగుతుందేమో, ఈ ఉత్తర తెలంగాణలో నిజంగా ప్రాజెక్టులకు సంబంధించి గొప్పగా ఆ ప్రజలకు మేలు జరుగుతుందని అనుకున్నాము. మాది ఎట్లాగూ మూలకు వేశారు. కనీసం అక్కడ ఉన్న వాళ్ళన్నా బాగుపడతారని అనుకుంటే లక్ష కోట్లు పెట్టి, అందులో కమీషన్ తిని, అవి కూలిపోయి, ఇవాళ ఆ ప్రాజెక్టు పనికి రాకుండాపోయింది. లక్ష కోట్లు పోయాయి, ప్రాజెక్టు అగిపోయింది, మా ప్రాజెక్టు ఎట్లాగూ అపేశారు. ఇవాళ వారు చేసింది ఎంటి అధ్యక్షా, ఇవాళ నల్గొండ గురించి చెప్పి మేము గొప్పగా చేశామని చెబుతారు. ఇంతకు ముందు ఎస్ఎల్‌బీసీ కూలిపోయింది, ఎస్ఎల్‌బీసీ కూలిపోవడం ఎవరి పుణ్యం అధ్యక్షా?

(బీఆర్ఎస్ సభ్యుల నుంచి అంతరాయం)

అన్నా, నేను చెప్పేది రెండు నిమిషాలు ఓపికగా విను. మేము చాలా చెప్పాము. అన్ని చెబుతా. ఇవాళ అధ్యక్షా, ఎస్ఎల్‌బీసికి సంబంధించి ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.., ఇక్కడనే మా మంత్రి గారు కోమటిరెడ్డి వెంకట రెడ్డి గారు, ఆనాటి మంత్రివర్యులు పెద్దలు జానారెడ్డి గారు, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నల్గొండ జిల్లాకు వచ్చిన సందర్భంలో ఏదైతే లిఫ్ట్ స్కీముల మీద ఆధారపడకుండా గ్రావిటీ ద్వారా నీళ్ళు అందించాలని, ఆనాటి మా నాయకులు ఆ ప్రాజెక్టును సాధించుకోవడం జరిగింది.

నిజంగా మా ప్రాంతానికి అది కలల ప్రాజెక్టు. కానీ మొత్తం 43 కి.మీల ప్రాజెక్టును మా ప్రభుత్వం ఉన్నప్పుడు అంతా పూర్తి చేశాము. అది కేవలం 11 కి.మీలు మాత్రమే మిగిలిపోయింది. ఆ మిగిలిపోయిన వాటిని పూర్తి చేయడానికి పది సంవత్సరాల్లో ఒక్కపైసా ఖర్చు పెట్టలేదు. ప్రాజెక్టు పూర్తి చేయడానికి ఖర్చు పెట్టకపోతే పెట్టకపాయే అధ్యక్షా, కరెంటు బిల్లులు.., ఆ కరెంటు బిల్లులు కట్టి ఉంటే ఏదైతే నీటిని ఈ ప్రాజెక్టు నుంచి బయటకు పంపిస్తామో, మనం డివాటరేషన్ అంటాము, ఆ నీటిని బయటకు తొలగించి ఉంటే ఈ రోజు ఆ ప్రాజెక్టు కూలిపోయేది కాదు. ఆ కరెంటు బిల్లులు కట్టక, ఆ నీటి నిలువ అలాగే ఉండి, మట్టి అంతా నాని, మీ పుణ్యాన ఆ ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును ఇవాళ కూలిపోయే పరిస్థితికి తీసుకువచ్చారు. కరెంటు బిల్లులకు ఒక్క రూపాయి కేటయించలేదు. మా ప్రాజెక్టులను మూలన పడివేశారు. ఎస్ఎల్‌బీసీని నిజంగానే పూర్తి చేసి ఉంటే, గ్రావిటీ ద్వారా మా నల్గొండ జిల్లాకు ఇవాళ 3లక్షల 50వేల ఎకరాలకు సాగునీరు అందించే గొప్ప ప్రాజెక్టు అయి ఉండేది. అది మా నాయకులు సాధించిన ప్రాజెక్టు. అదేవిధంగా పాలమూరు, రంగారెడ్డి .., ఇవాళ పాలమూరు, రంగారెడ్డి బాగా వెనకబడిన జిల్లాలు. ఈ జిల్లాలు నీటి సౌకర్యం లేక అనేక సంవత్సరాలుగా బాధపడుతున్న జిల్లాలు. అందుకే పాలమూరు-రంగారెడ్డి నత్తనడకన నడిచింది. ఇవాళ పాలమూరు-రంగారెడ్డిని పూర్తి చేయాలి.

12.40 మ. డిండి ఎత్తిపోతలకు కూడా శాంక్షన్ ఇచ్చి పూర్తి చేయలేదు. దక్షిణ తెలంగాణలో ఉన్న పాలమూరు-రంగారెడ్డి, ఎస్ఎల్‌బిసి, డిండి ఇవన్నీ మూలకు పడేసి ఆ ప్రాజెక్టులన్నీ కూలిపోవడానికి కారణం..... ఎస్ఎల్‌బిసి టన్నెల్ కూలి ఏడు మంది చనిపోవడానికి కారణం ఆనాటి టీఆర్ఎస్ ప్రభుత్వమని చెప్పక తప్పదు. ఈరోజు ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక హక్కు గత ప్రభుత్వానికి లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం యాదవులకు గొర్రెలను, ముదిరాజ్, బెస్త సోదరులకు చేప పిల్లలను పంపిణీ చేసి వారిని లక్షాధికారులను, కోటీశ్వరులను చేశామన్నారు. వారు లక్షాధికారులు, కోటీశ్వరులు కాలేదు. నానియోజకవర్గంలో ఎక్కువగా లంబాడి సోదరులు ఆ తరువాత ఉన్నది యాదవ సోదరులు, ఆ తరువాత ముదిరాజ్‌లు ఉంటారు. వారెవరూ లక్షాధికారులు కాలేదు. బీఆర్ఎస్ పార్టీ సభ్యులైన వారు లక్షాధికారులే కాదు కోటీశ్వరులైనారు. లక్షాధికారులను చేస్తామని వారి పేరు చెప్పి చేప పిల్లల దోపిడీ, గొర్రెల దోపిడి, వారిపైన ఏసీబీ కేసులు కూడా ఉన్నాయి, ఇది మేము చెప్పేది కాదు, ఇది ఆన్‌రికార్డ్. గత ప్రభుత్వంలో మా యాదవ సోదరులను మోసం చేశారు. మునుగోడు నియోజకవర్గంలో ఉప ఎన్నికల సమయంలో గొర్లు ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని వారితో డీడీలు కట్టించుకొని ఒక్క మునుగోడు ఏరియాలోనే కాదు అన్ని ప్రాంతాలలో డీడీలు కట్టించుకొని గొర్రెలు ఇవ్వకపోతే మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ అవినీతి పథకం అమలు చేయలేమని యాదవ సోదరులకు సంబంధించిన డీడీలను తిరిగి వారికే అప్పజెప్పాము. గొర్రెల దోపిడి, చేప పిల్లల దోపిడి చేసి మా యాదవ సోదరులు, ముదిరాజ్ సోదరులు లక్షాధికారులు కాలేదు, బెస్త సోదరులు లక్షాధికారులు కాలేదు కానీ కోటీశ్వరులయింది బీఆర్ఎస్ పార్టీ, బీఆర్ఎస్ ప్రభుత్వం వారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈరోజు లెక్కలన్నీ కలుపుకొని ప్రభుత్వ పాఠశాలలు మూతబడ్డాయని అంటున్నారు. నాకు వ్యక్తిగతంగా సబితా మేడం గారంటే చాలా అభిమానం ఉందనే విషయం వారికి కూడా తెలుసు. గత ప్రభుత్వంలో వారు మంత్రిగా ఉన్నారు. ఆ ప్రభుత్వంలో ఎన్ని స్కూళ్లు మూతపడ్డాయనేది నిజంగా ఈ సభలో చెప్పాలి. తండాలో, గూడెంలో ఉన్నటువంటి స్కూళ్లు అన్ని ఏకోపాధ్యాయ స్కూళ్లు వాటన్నింటిని మూసివేసి, గూడెంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ ఆదివాసీ పిల్లలను బడికి, చదువుకు దూరం చేసింది ఆనాటి ప్రభుత్వం అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఆనాడు మూతబడ్డ పాఠశాలలను మళ్లీ ఓపెన్ చేసి ప్రతి తండాలో, ప్రతి గ్రామపంచాయితీలో స్కూలు ఉండాలని గొప్ప ఆలోచనతో రేవంత్‌రెడ్డి గారి ప్రభుత్వం డిఎస్సీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో టీచర్లను నియమించింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. నిన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ చాలా గొప్పగా చెప్పిందెమంటే టీచర్ల జోలికి ఎవరూ పోరు, వాస్తవంగా చెప్పాలంటే పది సంవత్సరాల కాలంలో ఒక్క టీచర్‌ను బదిలీ చేయడం కానీ, ప్రమోషన్ ఇవ్వడం కానీ చేయలేదు. జి.ఓ.నెం.317ను తీసుకొచ్చి భార్యాభర్తలను విడదీయడం వలన అనేక మంది టీచర్లు పాపం భార్య ఒక దగ్గర, భర్త ఒక దగ్గర ఉండి ఇబ్బందులు పడలేక టీచర్లు, ఆత్మహత్యలు చేసుకున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జి.ఓ.నెం.317ను తీసుకొచ్చి టీచర్లను, ఉద్యోగులను ఇబ్బంది పెట్టారు. రేవంత్‌రెడ్డి గారి ప్రభుత్వం ఒకేసారి ఈ రాష్ట్రంలో ఉన్న టీచర్లందరినీ బదిలీ చేయడంతోబాటు అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు కూడా ఇవ్వడం జరిగిందనడానికి ప్రత్యక్ష సాక్ష్యం నా నియోజకవర్గమే. నానియోజకవర్గంలో 8 మండలాలు ఉంటే నలుగురు ట్రైబల్ టీచర్లు ఎమ్ఇఓలు అయ్యారని నేను చాలా గర్వపడుతున్నాను. వాళ్లకు ప్రమోషన్లు రావడం వల్ల నా జాతి వారు నలుగురు ఎమ్ఇఓలు అయినారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క ట్రాన్స్‌ఫర్ లేదు, ఒక్క ప్రమోషన్ ఇచ్చిన పాపానా పోలేదు. నేను ట్రాన్స్‌ఫర్ అయిన టీచర్లందరినీ రెవ్యూ చేశాను, గతంలో చేశాను, ప్రస్తుతం కూడా చేశాను. ప్రతి తండాలోని స్కూల్‌లో ప్రభుత్వ టీచరు ఉన్నందుకు నేనొక గిరిజన బిడ్డగా నేను గర్వపడుతున్నాను. నా తండాలో ఉన్న ప్రతి స్కూల్‌లో టీచర్ వచ్చిండు మా పిల్లల భవిష్యత్తుకు అక్కర వస్తుందని మేము గర్వపడుతున్నాము. గత ప్రభుత్వంలో స్కూల్ మూతపడేలా చేసిందంతా చేసి ఇవ్వాళ కేవలం రేవంత్ రెడ్డి గారి మీద ఉన్న కక్షతో..... ఎందుకంటే బీఆర్ఎస్ పార్టీ వారు ఇంకొక పది సంవత్సరాలు, 20 సంవత్సరాలు అధికారంలో ఉండి పరిపాలన చేయాలని కలలు ఉండేవి కానీ వారి కలలన్నింటిని ప్రజలు తారుమారు చేశారు. అందుకని రేవంత్‌రెడ్డి గారి మీద వారు కక్ష కట్టారు. వ్యక్తిగతమైన ద్వేషం పెంచుకున్నారు, ఒక నాయకుడికి ఎప్పుడైనా వ్యక్తిగత ద్వేషం ఉండకూడదు ప్రజలపట్ల గానీ, నాయకుల పట్ల గానీ ద్వేషం ఉండకూడదు. రేవంత్‌రెడ్డి గారి

మీద వ్యక్తిగత ద్వేషం పెంచుకున్న బీఆర్ఎస్ పార్టీ రేవంత్‌రెడ్డి గారిని టార్గెట్ చేసి మాట్లాడడం చాలా దురదృష్టకరం. ప్రభుత్వంలో ఏమైనా తప్పిదాలు జరిగితే ..కేసీఆర్ గారు గౌరవ ప్రధాన ప్రతిపక్ష నేతగా సభలో కూర్చోని ఉంటే చాలా గర్వంగా ఫీల్ అయ్యేవాళ్లం. ఎందుకంటే వారు పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారు, ప్రతిపక్ష నాయకుడిగా ఈ ప్రభుత్వానికి మంచి సలహాలు ఇస్తే ఈ రాష్ట్ర ప్రజలకు, పేదలకు ఎంతో మేలు జరిగేది. కానీ కేవలం ముఖ్యమంత్రి సీటు మాత్రమే నాకు పరిమితం అవతలికి పోతే నేను కూర్చోలేను అని ఫామ్ హౌస్‌లో కూర్చోవడం చాలా దురదృష్టకరం. ఇది నిజంగా ఎంతోబాధపడుతున్న సంఘటన అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

బీఆర్ఎస్ పార్టీవారు ఉద్యోగ నోటిఫికేషన్ల గురించి మాట్లాడుతున్నారు. ఎన్ని ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చారు, నోటిఫికేషన్ల కోసం ఎంతమంది విద్యార్థులు రోడ్డు ఎక్కారు, ఎన్ని ధర్నాలు జరిగినాయి. ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ విద్యార్థుల ఉద్యమం కోసం బలిదానాలు చూసి ఆరోజు తల్లి సోనియాగాంధీ గారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత నోటిఫికేషన్‌లు ఎక్కడా ఇవ్వలేదు, ఒకవేళ ఇచ్చినా గానీ విద్యార్థులు పోరాటం చేస్తే ఇచ్చారు. ఆ నోటిఫికేషన్ ఇచ్చి ఎగ్జామ్ రాస్తే ఏం చేశారు? పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పబ్లిక్ కమిషన్ అంటే ఒక దేవాలయం. ఉద్యోగాలు నియమించే ఒక పెద్ద వ్యవస్థ కానీ అటువంటి వ్యవస్థను దిగజార్చి ఎగ్జామ్ పెట్టి అందులో అవినీతి జరిగే విధంగా పేపర్‌లు లీక్ చేసి అనేకమంది విద్యార్థుల భవిష్యత్తు చెడగొట్టిన ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా ఇచ్చిన నోటిఫికేషన్‌ను, ఇచ్చిన మాట ప్రకారం ఇవ్వాళ పరీక్షలు రాయించావు, రాయించడమే కాదు రాసిన పరీక్షలకు నియామకాలు చేపట్టే కార్యక్రమం చేసి మొట్టమొదటిసారిగా ఒక్క సంవత్సరంలోనే యాభైవేల ఉద్యోగాలను ఇచ్చింది ఈనాటి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. బీఆర్ఎస్ పార్టీ వారనుకుంటున్నారు మేము గొప్పగా మాట్లాడితే తెలంగాణ విద్యార్థులు మమ్మల్ని నమ్ముతారని అనుకుంటున్నారు కానీ మా పాలనలో ఎక్కడైనా చూడండి మాకు ఉద్యోగనోటిఫికేషన్లు ఇవ్వలేదని విద్యార్థులు ఎక్కడైనా రోడ్డు మీదకు వచ్చారేమో చూపించండి. అది మా ప్రభుత్వం చిత్తశుద్ధి అని చెప్పవచ్చు. గత ప్రభుత్వం నోటిఫికేషన్‌లు ఇచ్చి ఉద్యోగ నియామకాలు చేపట్టలేదు, జరిగినా అందులో అవినీతి నియామకాలు జరిగాయి, నోటిఫికేషన్లు రద్దు అయ్యాయి. అదే విధంగాపేపర్ లీకేజీలు అయ్యాయి. నేను ఒకసారి చూశాను అధ్యక్షా, నాకు చాలా బాధ అనిపించిందేమంటే ఇంటర్మీడియట్ పిల్లలు పేపర్ లీక్ అయిందని ఆత్మహత్య చేసుకున్నారు. తల్లిదండ్రులకు కడుపుకోత, ఇది ఎంత బాధ అనేది గత పాలకులకు తెలిసుండాలి. చిన్న చిన్న పిల్లలు చనిపోతే కనీసం పరామర్శించ లేదంటే ఇంతకంటే దురదృష్టం ఉంటుందా? మా ప్రభుత్వంలో గురుకులాలలో పిల్లలు చనిపోయారని చెబుతున్నారు కదా, మరి ఇంటర్మీడియట్ పిల్లలు బీఆర్ఎస్ పార్టీ హయాంలో ఆత్మహత్యలు చేసుకుంటే ఎందుకు వారిని పరామర్శించలేదు, వాళ్ల సంస్కారం ఎక్కడికి పోయింది? ఏమైంది వారి సంస్కారం అని అడుగుతున్నాను.

12.50 మ. ఆ చిన్న పిల్లల తల్లితండ్రుల కడుపుకోతే ఈరోజు మిమ్మల్ని అక్కడ కూర్చోబెట్టింది. ప్రజలు బాగా ఆలోచిస్తారు. ఈ తెలంగాణ రాష్ట్ర ప్రజలు విజ్ఞులు అధ్యక్షా. అప్పుడున్నటువంటి ముఖ్యమంత్రి గారు ఆ స్థానంలో ఉండి తెలంగాణ ఇంటర్‌మీడియెట్ పిల్లలు చనిపోతే కనీసం పరామిర్శించలేదు. ఇటువంటి ప్రభుత్వం, ఆనాటి పార్టీ ఈరోజు ఈ ప్రభుత్వాన్ని విమర్శించేటువంటి నైతిక హక్కు హరీష్‌రావు గారికి లేదని తెలియజేస్తున్నాను. అంబేద్కర్ విగ్రహం గురించి చాలా గొప్పగా మాట్లాడారు.

గ్రూప్-1 నోటిఫికేషన్ ఇచ్చాం, 57,000 ఉద్యోగాలు ఇచ్చాం కాబట్టే రాష్ట్రంలోని విద్యార్థులు అందరూ చదువుకుంటున్నారు. మాకు ఇప్పుడే నోటిఫికేషన్స్ ఇవ్వవద్దని యూనివర్సిటీ విద్యార్థులు కోరుతున్నారు. నోటిఫికేషన్స్ వెలువడిన వాటికి చదువుకోవడానికి విద్యార్థులకు సమయం సరిపోవడం లేదు. మీరు నోటిఫికేషన్స్ మీద నోటిఫికేషన్స్ వేస్తున్నారు. మాకు చదువుకోవడానికి కొంత సమయం ఇవ్వమని విద్యార్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో ఈనాటి ప్రభుత్వం ఒక చిత్తశుద్ధితో ముందుకు వెళుతోంది.

అంబేద్కర్ విగ్రహం గురించి హరీష్‌రావు గారు చాలా గొప్పగా చెప్పారు. తాళం వేశారని చెబుతున్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ గారు రాజ్యాంగ నిర్మాత. వారి చలువ వల్లనే మీరు అక్కడ, నేను గానీ, గౌరవ సభ్యులు గానీ ఇక్కడ కూర్చున్నాము. ముఖ్యమంత్రి సీటు కూడా భారత రాజ్యాంగానికి లోబడే ఉంటుంది. తెలంగాణ ఏర్పడింది కూడా వారు వ్రాసిన రాజ్యాంగతోనే. ఈ రాష్ట్రంలో అందుబాటులో ఉండే ముగ్గురు ముఖ్యమంత్రులను చూశాను. నేను విద్యార్థి దశలో శ్రీ ఎన్.టి. రామారావు గారిని చూశాను, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఉన్నప్పుడు నేను జడ్.పి.టి.సి.ని, తరువాత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారిని, కిరణ్‌కుమార్ రెడ్డి గారిని అలాగే శ్రీ కొణిజేటి రోశయ్య గారిని చూశాను. ఇప్పుడు మన గౌరవ ముఖ్యమంత్రి గారిని కూడా చూస్తున్నాను.

ఇంతమంది ముఖ్యమంత్రులు అంబేద్కర్ జయంతి మరియు వర్ధంతి రోజుల్లో ఆ ట్యాంక్‌బండ్ మీదకు వచ్చి అంబేద్కర్ విగ్రహానికి దండ వేసి వారిని గౌరవించేది. ఏ ముఖ్యమంత్రి ఉన్నా గౌరవించేది, ప్రతిపక్ష పార్టీలు గౌరవించేది. నాకు తెలిసి అప్పుడు ట్యాంక్‌బండ్ మీద అదొక్కటే విగ్రహం ఉండేది. ఆ విగ్రహాన్ని పది సంవత్సరాలు, ఎవరో కట్టిన విగ్రహం అనుకున్నారా? లేదంటే అంబేద్కర్‌కు నేను ఎందుకు దండవేయాలని అనుకున్నారో నాకైతే తెలియదు. కానీ, పది సంవత్సరాల్లో ఒక్కరోజు కూడా ఆ అంబేద్కర్ విగ్రహానికి దండ వేయలేదు వాళ్లు. పది సంవత్సరాల్లో దండ వేయకపోగా కేవలం ఆ విగ్రహం కట్టిన ఒకనాడు దండ వేశాడు తప్ప, పది సంవత్సరాల్లో అంబేద్కర్ గారిని గౌరవించని వ్యక్తులు వాళ్లు అధ్యక్షా, మేము కాదు. అంబేద్కర్ గారిమీద చిత్తశుద్ధి ఉంది కాబట్టే మా ముఖ్యమంత్రి గారు ప్రతి అంబేద్కర్ జయంతికి, వర్ధంతికి దండ వేసే సంస్కృతి మాది. గిరిజనులకు హాత్‌కర్లు వేసి ఈ ప్రభుత్వం జైలుకు పంపించారని చెబుతున్నారు. ఎవరు అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో హాత్‌కర్లు వేసింది ఎవరు అధ్యక్షా? సంకెళ్లు వేసి జైలుకు పంపించింది ఎవరు? ఖమ్మం జిల్లాలో మిర్చి రైతుకు రెండు హాత్‌కర్లు వేసి నడిపించుకొంటూ పోయింది ఆనాటి ప్రభుత్వం కాదా అధ్యక్షా?

అదేవిధంగా అప్పుడు హుజూర్‌నగర్‌లో వీళ్ల శాసనసభ్యుడు, ఇప్పుడు వాళ్ల దాంట్లో లేరు, బిజెపి పార్టీలోకి వెళ్లి పార్లమెంట్‌కు పోటీ చేశాడు, సైదిరెడ్డి అని. వారు లేని సమయంలో వారి పేరు చెప్పాలో లేదో నాకు తెలియదు. సుమారు 400 ఎకరాల్లో లంబాడీలు అనేక సంవత్సరాలుగా అక్కడ సాగు చేసుకుంటుంటే, వాళ్ల మీద దాష్టికమైన దాడి చేశారు ఆనాటి శాసనసభ్యుడు. వందలాది మంది రౌడీలు, పోలీసులతో దాష్టికమైన దాడి చేసి ఆ లంబాడీలను వెళ్లగొడితే మొన్న మా మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు వచ్చిన తరువాత మళ్లీ ఆ రైతులను పొలాలకు పంపించడం జరిగింది. ఆనాడు ఆ లంబాడీల పైన దాడి చేసింది వారు కాదా?

నేరెళ్లలో, సిరిసిల్లలో ఇసుక ట్రాక్టర్ల కింది, ఇసుక బండ్ల కింద ఎస్సీలను ఎవరు తొక్కించారు? ఆరోజు ఎస్సీ పిల్లలు గుర్తుకు రాలేదా? వాళ్లను సంసారానికి కూడా పనికి రాకుండా చేశారు. వాళ్లు దళిత పిల్లలు పాపం. పోలీసోళ్లతో విద్యుత్ షాక్‌లు పెట్టించారు, వీళ్లా ఈరోజు ఎస్సీల గురించి మాట్లాడేది. ఎస్సీ, ఎస్టీల గురించి మాట్లాడే నైతిక హక్కు వీళ్లకు లేదు.

మీరా కుమార్ గారు మీ స్థానంలో అక్కడ పార్లమెంట్‌లో కూర్చొని, వారియొక్క హస్తాలతోని మన తెలంగాణ ఇచ్చింది. మీరా కుమార్‌గారు దళిత సోదరీమణి కాబట్టి, దళిత నాయకురాలిగా మాజీ స్పీకర్‌గా వారిని(ఎస్సీలను) మందలించడానికి వెళ్దామంటే వారికి వీళ్లు అప్పుడు పర్మిషనే ఇవ్వలేదు. అంటే, వీళ్ల సంస్కారం ఎంత గొప్పగా ఉందో అర్థం చేసుకోవచ్చు. సంస్కారం గురించి వీళ్లు కాంగ్రెస్ పార్టీకి నేర్పాల్సిన అవసరం లేదని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ముస్లింల గురించి చాలా గొప్పగా మాట్లాడారు. నాకు ఆ భాష రాదు. నేను గ్రామాల్లో పుట్టాను కాబట్టి, నాకు అంత తెలియదు. శ్రీమతి సోనియా గాంధీ గారి నాయకత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ముస్లింలకు 4శాతం రిజర్వేషన్ కల్పించింది ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. మేము అధికారంలోకి రాగానే వారు

12 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పారు. ముస్లిం మైనారిటీలకు సంబంధించి 12శాతం రిజర్వేషన్ ఎక్కడికి పోయింది. నిజంగా మైనారిటీల గురించి మాట్లాడితే ఎస్సీలు, బీసీలు ఆర్థికంగా ఏవిధంగానైతే ఇబ్బంది పడుతున్నారో అంతకంటే ఎక్కువ ఆర్థిక ఇబ్బందులు పడేటువంటి కులాలు ఏమైనా ఉన్నాయంటే ముస్లింలే. ఒక్కొక్క ఇంట్లో నలుగురు, నలుగురు ఉంటారు. వాళ్లు చాలా కష్టాల్లో ఉన్నటువంటి వారు. వాళ్లకు ఇస్తామన్న 12శాతం రిజర్వేషన్ ఎటుపోయింది. ఆనాడు కోర్టుకు పోయినా, మేము మళ్లీ తెచ్చుకొని ఈనాడు అమలు చేస్తున్నది మా ప్రభుత్వం. వాళ్లు 12శాతం రిజర్వేషన్ ముస్లింలకు అమలు చేయలేదు. మైనారిటీలకు సంబంధించి బడ్జెట్‌లో వాళ్లు 10 సంవత్సరాల్లో ఎంత కేటాయించారు? మేము ఈ యాడాదిన్నరలో ఎంత కేటాయించామో ఈ ప్రభుత్వం తెలియజేస్తుంది.

సర్పంచ్‌ల ఆత్మహత్యల గురించి వాళ్లు మాట్లాడారు. సర్పంచ్‌లు ఎప్పుడు ఆత్మహత్యలు చేసుకున్నారంటే, వాళ్లకు రావాల్సిన బిల్లులు ఇవ్వక టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారు. అనేకమంది సర్పంచ్‌లు రోడ్ల మీదకు వచ్చి, ధర్నాలు చేసి నిరాహార దీక్షలు చేస్తే, వారిని కేసులపాలు చేసినాక చాలామంది తీసుకున్నటువంటి అప్పులు కట్టలేక ఆత్మ గౌరవంతోటి ఆత్మహత్యలు చేసుకున్నది వాళ్ల ప్రభుత్వంలో కాదా అధ్యక్ష. రికార్డు తీయండి అధ్యక్షా. మీరు తెప్పించండి. ఆత్మహత్యలు చేసుకున్నది వాళ్ల ప్రభుత్వంలో అధ్యక్షా. సర్పంచ్‌ల ఆత్మహత్యలకు కారణం ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ గారు అధ్యక్షా.

ప్రశాంత్‌రెడ్డి గారు మాట్లాడుతూ, అన్ని మండలాల నుండి జిల్లా కేంద్రాలకు రోడ్లు వేసినామని చెప్పినారు. బిఆర్ఎస్ పార్టీవారు ఎవరైనా ఉంటే నోట్ కూడా చేసుకోవచ్చు. అధ్యక్షా, నాది దేవరకొండ నియోజకవర్గం. దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గం హెడ్‌క్వార్టర్. అక్కడినుండి నల్గొండ పోవాలంటే 60 కిలోమీటర్లు ఉంటుంది. ఇప్పుడు ఇక్కడినుండి బండి తీసుకొని సక్కగా పోదాం. మన మిత్రులు బిజెపి నాయకులు మహేశ్వర్ రెడ్డి గారిని కూడా తీసుకొని పోదాం. నిజంగానే అది డబుల్ రోడ్డు ఉంటే ఈ అసెంబ్లీలో నేను ముక్కునేలకు రాస్తాను. ఇవాళ కోసం మొకిల్ వెళ్లడానికి కూడా అవకాశం లేదు. నేను అబద్దం చెప్పను, వాస్తవాలు ఉంటే, వాస్తవాలను కూడా ఒప్పుకుంటాను. నాది తప్పు ఉంటే తప్పని కూడా ఒప్పుకుంటాను, నాకు కొంత ఆ అలవాటు ఉంది. ఇక్కడ చెప్పినటువంటి హరీష్‌రావు గారిని, ప్రతిపక్ష పార్టీ సభ్యులందరినీ తీసుకొనిపోదాం. లేకపోతే ఇక్కడ ఉన్నటువంటి వాళ్ల పార్టీ నాయకులను అడగాలి. దేవరకొండ నియోజకవర్గం నుండి నల్గొండ హెడ్‌క్వార్టర్‌కి డబుల్ రోడ్డు అయిందా తెలుసుకోండి. డిండి హెడ్ క్వార్టర్ నుండి నల్గొండకు డబుల్ రోడ్డు అయిందా తెలుసుకోండి. చందంపేట నుండి నల్గొండ హెడ్‌క్వార్టర్‌కు డబుల్ రోడ్డు అయిందా తెలుసుకోండి. అలా, నా నియోజకవర్గంలో ఒక్క మండలం నుండి కూడా జిల్లా హెడ్‌క్వార్టర్‌కి డబుల్ రోడ్డు లేదు, ఇది వాస్తవం, నేను అబద్ధం చెప్పను. కావలంటే అసెంబ్లీ వాయిదా పడగానే మిమ్మల్ని, మిగతా సభ్యులందరినీ తీసుకొని పోతాను నాతోపాటు అందరు రండి. అక్కడి ప్రజల కష్టాలు తీర్చమని నేను రోడ్లు, భవనాల శాఖా మాత్యులను రిక్వెస్ట్ చేస్తే ఇప్పుడు మల్లెపల్లి నుండి నల్గొండ వరకు రిపేరు చేయించడం జరిగింది. భవిషత్తులో దానిని జాతీయ రహదారి చేయడానికి గౌరవ మంత్రివర్యులు ప్రయత్నం చేస్తున్నారు.

1.00 మ. విద్యార్థులపైన లాఠీ ఛార్జ్‌లు.. యూనివర్శిటీలలో

వాళ్ళను బందీలను చేసి, ఆ ఒకసారి లిస్ట్ చూస్తే, ఒక్కొక్కరి మీద ఎన్నెన్ని కేసులున్నాయో! అధ్యక్షా, ఈ తెలంగాణ రావడానికీ, ఈ కుర్చీలో కూర్చోడానికీ కారణమైనటువంటి విద్యార్థులపట్ల అమానుషంగా ప్రవర్తించారు అధ్యక్షా, ఆనాటి ప్రభుత్వము, ఆనాటి ముఖ్యమంత్రి. వందల కేసులున్నాయి అధ్యక్షా, పాపం వాళ్ళు ఉద్యోగావకాశాలు కూడా కోల్పోయారు. వాళ్ళకు ఉద్యోగావకాశాలు కూడా లేకుండా పోయాయి. అనేకమైన అక్రమ కేసులను బనాయించింది ఆనాటి ప్రభుత్వం.

ధర్నా చౌక్ కూడా తీసేశారు అధ్యక్షా. ప్రజాస్వామ్యంలో ఇక ప్రజాస్వామ్యమనేదే గత పది సంవత్సరాలుగా లేకుండా పోయింది. ఒకసారి పెద్దలు జానారెడ్డిగారు, వెంకట్‌రెడ్డిగారు, ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు ఇదే ఎస్.ఎల్.బి.సి.కి పోదామని

వచ్చారు. పాపం, మా జానారెడ్డి గారు జనరల్‌గా ధర్నాకు రారు. ఆరోజెందుకో నేనూ వస్తానని వచ్చారు. వారిని మాల్ ఎంట్రన్స్‌లోనే అరెస్ట్ చేశారు అధ్యక్షా. కేసుంది అధ్యక్షా, తీసుకొచ్చి ఇవ్వమంటే ఇస్తా. జానారెడ్డిగారితో సహా వెంకట్‌రెడ్డి గారిని, ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారిని అరెస్ట్ చేశారు. నన్నూ, మా డి.సి.ప్రెసిడెంట్ శంకర్‌నాయక్ ఇద్దరినీ దేవరకొండలో అరెస్ట్ చేశారు. డబ్బులు కేటాయిస్తలేరు, ఆ ప్రాజెక్టులను చూద్దామని పోతే, అరెస్ట్ చేశారు. వీళ్ళు, అక్రమ కేసుల గురించి మాట్లాడే ఆలోచన చేస్తున్నారు.

పాపం, కోదండరామ్ గారు, ఉద్యమ కారుడు. ఈ ఉద్యమం నడుస్తున్న క్రమంలో, ఒక దశలో ఈ ఉద్యమాన్ని ఎత్తేసిన్రు. కొంత మంది ఇంట్లో పడుకున్నరు. నిద్రపోయే టైమ్‌లో ఆయనే లేపిండు. వీళ్ళు మంచిగా, హాయిగా నిద్రపోయే టైమ్‌లో, ఇక తెలంగాణ వస్తే రానీ, పోతే పోనీ అని వదిలిపెట్టిన టైమ్‌లో కోదండరామ్ గారు నిద్ర లేపి, ఉద్యమాన్ని మళ్ళీ తీసుకొచ్చారు. అటువంటి వారింటికి పోయి తలుపులు పగులగొట్టారు అధ్యక్షా. పాపం. ఆయనేమైనా నక్సలైటా? లేకపోతే ఆయనేమైనా ఉగ్రవాదా? ఆయనింటికి పోయి కేసులు పెట్టారు అధ్యక్షా. అటువంటి నాయకులు వీళ్ళు.

ఆఖరిగా అధ్యక్షా.. వీళ్ళు మాట్లాడేటువంటి క్రమంలో.., ముఖ్యమంత్రి గారు ప్రసంగాలు చేస్తూ చాలా భయంకరంగా మాట్లాడుతున్నారు, ఇంకా, ఏవేవో అన్నారు సార్. అధ్యక్షా, ఈ తెలంగాణ రాష్ట్ర సంస్కృతిని చెడగొట్టింది ఎవరు? తెలంగాణ రాష్ట్ర సంస్కృతిని, తెలంగాణ యాసని, భాషని వాళ్ళ స్వార్థం కోసం వాడుకొని, కనీసం ఇక్కడ సంస్కృతిని లేకుండా చేసింది వారు అధ్యక్షా. వారే అధ్యక్షా. కేసీఆర్ గారే తెలంగాణ భాష... అందరికీ, మనమందరం తిట్లు నేర్చుకుంటే, భాష నేర్పేదేమో కేసీఆర్ గారు అధ్యక్షా. బండి సంజయ్ గారు, పాపం ఎక్కడనో బయట మాట్లాడినారు, మంత్రిగారు. మాట్లాడితే అధ్యక్షా, వారి చెయ్యి నరికేస్తా అన్నారు. నాకు నువ్వు గ్లాసు అందించినావా, నీ చెయ్యి నరికేస్తా అన్నారధ్యక్షా. నేను చూసినా. టి.వి.లో రికార్డు ఉంది. మీరు చూడండి. నేను అబద్ధం చెప్పడం లేదు అధ్యక్షా. నాలుక కోసేస్తా. నా ఫామ్‌హౌస్‌కి వస్తే నేను కొట్టేస్తా. ఒక ముఖ్యమంత్రి, ఈ రాష్ట్రాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షించవలసిన ఒక ముఖ్యమంత్రి మాట్లాడిన భాష ఇది. ఇవాళ రేవంత్ రెడ్డిగారి భాష గురించి మాట్లాడే నైతికహక్కు ముందు మీకు లేదు. ఈ రాష్ట్రానికి భాష నేర్పి, యాస నేర్పి, తెలంగాణ ప్రజలను చెడగొట్టింది మీరు.

మీ అందరికీ తెలుసు. ఇవాళ మనం కూడా చూస్తున్నాం. ఒక ఫ్యామిలీపైన.... అది ఎవరింట్లో అయినా కావచ్చు. సోషల్ మీడియాలోగానీ, యు-ట్యూబ్‌లోగానీ, చాలా విపరీతమైనటువంటి దుర్భాషలాడుతున్నారు. మనం రాజకీయాల్లో ఉన్నాం. మనం పని చేయకుంటేనో, ఇంకా వేరేది ఏమైనా ఉంటే, నాయకులను మెన్షన్ చేయవచ్చు. తప్పులేదు. కానీ, కుటుంబంలో ఉన్నటువంటి ఫ్యామిలీ, ఫ్యామిలీని... మొత్తం వాళ్ళను విపరీతమైనటువంటి, అంటే తట్టుకోలేనటువంటి పరిస్థితి తీసుకువచ్చినటువంటి..., అన్ని కుటుంబాలను, చాలా చూస్తున్నాం మనం. అటువంటి పరిస్థితిలోకి కుటుంబాన్ని లాగారని గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడితే, ఇవాళ వీళ్ళు సమర్థించి మాట్లాడుతున్నారా? అధ్యక్షా. రేపు మీ ఇంట్లోనో, మీ కేసీఆర్ ఇంట్లోనో మాట్లాడితే, ఇట్లే ఉంటారా మీరు? ఏం భాష మాట్లాడుతున్నారు? ఇవాళ ముఖ్యమంత్రిగారి బాధ, వారి ఆవేదన..., మీకు జరిగితే గానీ తెలియదు ఆ బాధ, ఆ కష్టం. ఇవాళ ముఖ్యమంత్రి గారి భాష గురించి మాట్లాడే ముందు, మీ కుటుంబాలకు ఆ బాధ, ఆ కష్టమొస్తే ఎట్లుంటదో ఒక్కసారి ఆలోచన చేయండి. ఈ భాషని, ఈ యాసని, తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా చెడగొట్టి, తెలంగాణ రాష్ట్ర ప్రజలని విపరీతమైనటువంటి ఒక దౌర్భాగ్య పరిస్థితిలోకి తీసుకుపోయింది ఆనాటి ముఖ్యమంత్రి, ఆనాడున్నటువంటి పరిపాలకులు అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అందుకనే ఈ రాష్ట్రంలో ఇవాళ అనేకమైనటువంటి సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలని చేపడుతూ, రూ.8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా ఉన్నటువంటి ఈ రాష్ట్రాన్ని, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఆర్థిక పరిస్థితిని ముందుకు తీసుకెళ్ళి, ఈ రాష్ట్ర ప్రజల యొక్క సంక్షేమాన్ని, బడుగు బలహీనవర్గాలు, మైనారిటీలు, రైతులు, రైతు కూలీలు ప్రతి వర్గానికీ మేలు చేయాలని ఏదైతే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి

నాయకత్వంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, భట్టి విక్రమార్క గారు, ఈరోజు ఒక అద్భుతమైనటువంటి, ప్రజారంజకమైనటువంటి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది, ఈనాటి ఈ ప్రభుత్వమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ప్రతిపక్షాలు, మనం చెప్పినవన్నీ ప్రజలు కూడా వింటున్నారు. మనం ఎక్కువగా బాగా స్పీచ్ ఇస్తేనో... అబద్ధాలధ్యక్షా, వాళ్ళవి. వాస్తవాలకు..., నిజంగా అది వరం అధ్యక్షా. అందరికీ రాదు. అది దేవుడు గొప్పగా కేసీఆర్ కుటుంబానికి ఎట్లా ఇచ్చిండో, ఆ వరం వాళ్ళకే ఇచ్చిండు అధ్యక్షా. నేను చాలా మందిని చూసినా. వాళ్ళెవరికీ రాలేదు అధ్యక్షా అది. నేను చాలా మంది నాయకులని చూసినా. ఎవ్వరికీ రాలే. ఆ కుటుంబానికి అబద్ధాలను కూడా అద్భుతంగా నిజంలాగా మాట్లాడే, చిత్రీకరించే ఒక గొప్ప అవకాశం దేవుడు వాళ్ళకే ఇచ్చిండు. కానీ, ప్రతీసారి అమాయకులు కాదు అధ్యక్షా, ప్రజలు. ప్రతీసారీ మీ అబద్ధపు భాషను ప్రజలు నమ్ముతారనే మాట మీరేదైతే అనుకుంటారో, అది మీ భ్రమ. ఎందుకంటే, మిమ్మల్ని నమ్మలేదు కాబట్టి, ఇటునుంచి అటు తీసుకుపోయారు. మీరు ఇంకనూ ఇట్లనే మాట్లాడితే ఇక్కడి నుంచి బయటకు తీసుకుపోయే కార్యక్రమాన్ని కూడా తప్పకుండా తెలంగాణ ప్రజలు చేస్తారని, ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన గౌరవ డిప్యూటీ సీఎం గారికి...

(అధికారపక్ష సభ్యులు–చివరికి సబితక్కతో కూడా అబద్ధాలు చెప్పించారు)

నేను ముందే చెప్పినా. అలాంటి వాళ్ళు కొంతమందున్నారు. వాళ్ళతో కూడా చెప్పిస్తారు అధ్యక్షా. మనం ఏమిచేస్తాం. వాళ్ళ పార్టీలో ఉన్నారు కదా! తప్పదు వాళ్ళకి.

ఇటువంటి గొప్ప ప్రజారంజకమైనటువంటి బడ్జెట్‌ను ప్రవేశపెట్టినటువంటి గౌరవ డిప్యూటీ సీఎం మరియు ఫైనాన్స్ మినిస్టరు గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు. ఇవాళ ఈ బడ్జెట్‌పైన మాట్లాడేందుకు అవకాశం కల్పించిన మీకు, నాకు ఇవాళ ఇక్కడ నిలబడే అవకాశం కల్పించిన దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి, గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను. ధన్యవాదాలు.

J. 41-10

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి (బీజేపీ ఫ్లోర్ లీడర్):- అధ్యక్షా, బడ్జెట్ ప్రసంగంపై చర్చ సందర్భంగా నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. మొన్న భట్టివిక్రమార్క గారు ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ అంశంపై నేను మీడియా పాయింట్ వద్ద కూడా మాట్లాడడం జరిగింది. ఇది పూర్తిగా హామీలను పాతర వేసే బడ్జెట్‌గా, ఇచ్చినటువంటి హామీలని ఎగవేత చేసేటువంటి బడ్జెట్‌గా ఉన్నదని, పూర్తిగా పేదల సంక్షేమాన్ని పాతరేసి, తెలంగాణకు మొండిచేయి చూపిన బడ్జెట్‌గా ఉన్నదని నేను మొన్న చెప్పడం జరిగింది.

మరి వాస్తవానికి ఈ రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్రం రాకముందు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏరకంగా పరిస్థితులుండేవో మీకు కూడా తెలుసు అధ్యక్షా. ఎందుకంటే, మీరు కూడా 2009లో నాతోపాటుగా ఎమ్మెల్యేగా ఉన్నారు, మీరు మంత్రిగా కూడా పనిచేశారు. మీకు తెలుసు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిఎస్‌డిపి కేవలం 5 లక్షల కోట్లు మాత్రమే ఉంది. కానీ, అప్పటి ప్రభుత్వం కేవలం పాదుపుగా 19% మాత్రమే అప్పు తీసుకొచ్చి, రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నడిపించినటువంటి అంశాలు మీకు తెలుసు.

కానీ, తెలంగాణ రాష్ట్రం కోసం ఒకవైపు ఉద్యమం వస్తే, తెలంగాణ రాష్ట్రం వస్తే బంగారు తెలంగాణ వస్తుంది, అందరూ బాగుపడతారని ఎంతో ఆశగా తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమంలో అనేకమంది, అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తే అధ్యక్షా, ఈరోజు తెలంగాణ రాష్ట్రమంతా అప్పుల కుప్పగా మారి, తెలంగాణ రాష్ట్రం దేనికోసమొచ్చిందంటే, కేవలం అప్పులకుప్పగా మార్చుకోవడానికి తెలంగాణ రాష్ట్రం వచ్చినట్లుగా చాలా స్పష్టమవుతోంది.

ఇది గత పది సంవత్సరాలకు ముందున్న పాలకుల తప్పిదమా? లేదా, గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వం చేసిన తప్పిదమా? ఈ రాష్ట్రం పూర్తిగా లక్షల కోట్లు అప్పులు చేసేసి, ఈరోజుకి దాదాపు రూ.16 లక్షల కోట్లకు జిఎస్‌డిపి పెరిగినప్పటికీ, వారు పెరిగినటువంటి జిఎస్‌డిపి మీద దాదాపు 50% అప్పు తీసుకొచ్చేటువంటి దుస్థితికి ఈ రాష్ట్రం వచ్చిందంటే, మరి ఈ రాష్ట్రం ఏ దిశలో పయనించి, ఏవిధంగా ఈరాష్ట్రం పూర్తిగా ఆర్థికంగా సంక్షోభంలో కూరుకుపోయిందో అర్థమవుతోంది.

మరి గొప్పలకు పోయి గత ప్రభుత్వం ఎన్నో తప్పిదాలు చేసుండొచ్చు. గొప్పలకు పోయి ఎన్నో తప్పుడు కార్యక్రమాలని ప్రవేశపెట్టి ఉండొచ్చు. కాళేశ్వరంలాంటి, మిషన్ భగీరథలాంటి, మిషన్ కాకతీయలాంటి... ఈరోజు ఇవన్నీ కూడా ఈ రాష్ట్రంలో వైట్ ఎలిఫెంట్స్ అయ్యేటువంటి కార్యక్రమాలను చేసి, లక్షల కోట్లు వాటి మీద వృథాగా ఖర్చయి ఉండొచ్చు. కానీ, ఏది ఏమైనా వారు చేసినటువంటి లక్షల కోట్ల అప్పుల వల్ల ఈ రాష్ట్రం పూర్తిగా అప్పులపాలు అయినప్పటికీ, ఇది తెలిసీ, రేవంత్ రెడ్డిగారు కూడా, ఇంకా నేనేదో చేస్తాను, ఈ రాష్ట్రాన్ని పూర్తిగా నేను దోవలో పెడతాననిచెప్పి వారు ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను గుర్తుచేసుకుంటే అధ్యక్షా, ఆరోజు ఎంతో మంది నిపుణులు అడిగారు, నీకు రాష్ట్ర పరిస్థితి తెలిసినప్పటికీ కూడా ఇన్ని హామీలు ఎట్లా ఇస్తున్నావు? 6 గ్యారెంటీలు ఎట్లా ఇస్తావు? ఈరకంగా 420 హామీలు ఏవిధంగా ఇస్తావని అడిగితే, గత ప్రభుత్వ పాలకులు చేసినటువంటి అనేకమైనటువంటి అవినీతుల్లో లక్షల కోట్ల రూపాయల కుంభకోణాలున్నాయి, అవన్నీ కక్కించి, వాటితోటే తెలంగాణ రాష్ట్రంలో 6 గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి గారు, ఈరోజు ఎక్కడా కూడా ఆ ప్రస్తావన చేయడం లేదు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు అధ్యక్షా, ఇది బడ్జెట్ అధ్యక్షా అన్నారు.)

1.10 మ. 14 నెలలైనా ఏ ఒక్కరి మీద కేసు పెట్టలేదు, ఏ ఒక్క విచారణ పూర్తి కాలేదు, ఏ ఒక్క రూపాయి కూడా రికవర్ చేయలేని పరిస్థితిలో ఉందంటే, అది వారు చేసింది అబద్ధపు హామీలా ఒకసారి తెలియజేయవలసిన అవసరముంది. వాస్తవంగా కుంభకోణాలు జరిగాయా? మీరు చెప్పిన ఆరోపణలన్నీ వాస్తవాలా, అవి వాస్తవాలైతే దేనికోసమని దానిపైన ఎంక్వైరీలు జరుగుతలేవు. సిబిఐ ఎన్క్వైరీకి ఎందుకివ్వడం లేదు? అవన్నీ ఎప్పుడు రికవరీ చేస్తారు? ఎప్పటిలోపల ఈ రాష్ట్రంలో మీరు చెప్పినట్లుగా లక్షల కోట్ల రూపాయలు రికవరీ చేసి మీరు ఎప్పటిలోపల రాష్ట్రంలో మీరిచ్చిన హామీ నెరవేరుస్తారని నేను అడుగుతా ఉన్నాను.

(సబ్జెక్ట్ మీద మాట్లాడమని పలువురు అధికార పార్టీ సభ్యుల అభ్యంతరం)

మంత్రిగారి ప్రసంగం మొదటి పేరాలోనే వాస్తవానికి విరుద్ధంగా ఉంది. ప్రజాప్రయోజనాలంటే పథకాల ఎత్తివేతలేనా? ఎందుకంటే, ఉప ముఖ్యమంత్రిగారి బడ్జెట్‌లో మొదటి పేరాలోనే డొల్లగా.. అందులో విషయం తక్కువ ఊకదంపుడు ఎక్కువగా ఉన్నది. ఎందుకంటే, మొదటి పేరాలో వారు చెప్పిన అంశంలోపల ప్రజాప్రయోజనాలే ధ్యేయంగా అని చెప్పారు. అంటే, ప్రజాప్రయోజనాలే ధ్యేయం అని అంటే హామీలు నెరవేరడమే, హామీల కోసం నిధులు కేటాయించకపోవడమే వారు చెప్పిన ధ్యేయమా అని చెప్పి మరి అనుమానాలు వస్తా ఉన్నాయి. కాంగ్రెస్ అభయహస్తం, ఆరు గ్యారెంటీల పథకాలకు నిధుల కేటాయింపులేవి? మహాలక్ష్మి, మహిళలకు నెలకు రెండున్నర వేల సాయం కానీ, రైతు భరోసా అనే హామీలకు సరిపోయే నిధులు లేవు, ఇందిరమ్మ ఇళ్ళు ఇప్పటివరకూ ఇవ్వలేదు. ఇప్పుడు కేటాయించిన నిధులు సరిపోవు. యువ వికాసం, విద్యార్థులకు ఐదు లక్షల రూపాయల విద్యాభరోసా కార్డుకు నిధులు లేవు, చేయూత, పెన్షన్ పెంపుకు నిధులు లేవు, ఈ గ్యారెంటీ కార్డుల హామీలు కాకుండా, ఇంకా నిరుద్యోగ భృతి, పది పంటలకు బోనస్, అంబేద్కర్ అభయ హస్తం వంటి పథకాలు వరుసలో రెండో బడ్జెట్‌కు కూడా నిధులు కేటాయించకపోవడం ఇదంతా చూస్తూ ఉంటే ఇది మోసపూరిత బడ్జెటు, ప్రజలను మోసం చేయడం కాదా అని చెప్పి మేముప్రశ్నిస్తున్నాం.

ప్రభుత్వ పథకాలకు మంగళం పాడాలనుకుంటా ఉన్నారు. ఎందుకంటే, మంగళవారం ఎప్పుడొస్తుందని ఎదురుచూసే భట్టీగారు, ఎప్పుడు మంగళవారం వస్తే ఆరోజు బాండ్లను అమ్ముకోడానికి చేసే ఆలోచన, ఇచ్చిన పథకాల విషయంలో ఎందుకు వారు ఆలోచన చేయడం లేదని నేను ప్రశ్నిస్తున్నాను.

పారదర్శకత, జవాబుదారీతనం అంటే అప్పుల వివరాలు వెల్లడించకపోవడమేనా అధ్యక్షా? ఇదేనా మీ జవాబుదారీతనమంటే..మీరిచ్చిన బడ్జెట్‌లో చాలా స్పష్టంగా చెప్పారు. మా ప్రభుత్వం జవాబుదారీతనం అని. బడ్జెట్ ప్రసంగంలో మొదటి పేరాలో పారదర్శకత, జవాబుదారీతనం అని చెప్పారు. అంటే, అప్పులు ఎంతవరకు చేశారో, వేటి

కోసం చేశారో, బడ్జెటేతర అప్పులు ఎన్ని చేశారు? కార్పొరేషన్ ద్వారా ఎన్ని వడ్డీలు తెచ్చారు? ఎంత అప్పులు తెచ్చారు, ఎన్ని వడ్డీలు తెచ్చారనే అంశాలు ఎక్కడా చెప్పకపోవడం చాలా బాధాకరం.

జవాబుదారీతనం అంటే నిధులు ఏ విధంగా సమకూరుస్తారు? ప్రభుత్వ భూముల్ని, యూనివర్శిటీ భూముల్ని అమ్మడం ద్వారా, ప్రజలచే లిక్కర్‌ని మరింత తాగించడం ద్వారా లేకుంటే లిక్కర్, పెట్రోల్, డీజల్ అమ్మకాలతో సేల్స్ ట్యాక్స్ పెంచడం ద్వారా ఏ రకంగా నిధులు సమకూరుస్తారో ప్రజానీకానికి చెప్పాల్సిన అవసరముందని తెలియజేస్తా ఉన్నాను. రెవెన్యూ వ్యయంలో మూల ధనం వ్యయం 16 శాతం అంటే బడ్జెట్ సమపాలన ఎట్లైతది? బడ్జెట్‌లో చాలా స్పష్టంగా, సమతుల్యంగా ఏర్పాటు చేస్తాం, సమపాలన అని చెప్పారు కదా? ఈరోజు రెవెన్యూ వ్యయంలో రూ.2,26,982 కోట్లు చూపిస్తా ఉన్నారు. మూల ధన వ్యయం అంటే capital expenditure, అది రూ.36,504 కోట్లు చూపిస్తా ఉన్నారు. అంటే, కనీసం మొత్తం బడ్జెట్‌లో 12 శాతం అంటే, మూల ధనంకీ మీరు చెప్పిన revenue expenditureలో ఇది 16 శాతం. 16 శాతం కూడా కేటాయించకుండా సమతుల్యం అంటున్నారు, ఏ రకంగా సమతుల్యం అవుతదో ఈ సభకు, ప్రజానీకానికి చెప్పాల్సిన అవసరముంది.

అరకొర ప్రణాళికా వ్యయాన్ని కేటాయింపులు చేసి, సంక్షేమంలో సమతుల్యమని చెప్పి సమాన అభివృద్ధి అని చెప్పి, మీరు తప్పుడు... ఈ రకంగా పేర్కొనడం చాలా బాధాకరంగా ఉంది. కేవలం ఇది అబద్ధాల బడ్జెట్‌గా, అన్నీ అబద్ధాలతో నింపిన ప్రసంగం లాగా ఈ బడ్జెట్ ప్రసంగం ఉంది తప్ప, ఎక్కడ కూడా సమతుల్యం లేదని చెప్పి నేను తెలియజేస్తున్నాను. అంతేకాకుండా, అరకొర నిధులతో అభివృద్ధి ఎలా అవుతుందో ఒకసారి సభకు తెలియాల్సిన అవసరముంది. ఎందుకంటే, మీరు కేవలం మూల ధనం, capital expenditureకి రూ. 36 వేల కోట్లు కేటాయించి, అభివృద్ధి చేస్తామంటే ఏ రకంగా అభివృద్ధి చేస్తారో, మరి నిజంగా మీరు చెప్పినట్లుగా ఇంత రెవెన్యూ వస్తుందా అంటే మీరు 2023-24, 2024-25 బడ్జెట్ చూసుకున్నా, ఏ రకంగా తగ్గిందో మీకు తెలుసు. రూ.30 వేల కోట్లు ఈసారి, గతంలో రూ.60 వేల కోట్లు తగ్గినప్పుడు మీరు ఏ రకంగా మూలధనాన్ని capital expenditureని స్పెండ్ చేస్తారో సభకు తెలియజేయాల్సిన అవసరముంది.

ఏ రాష్ట్రంలోనైనా అభివృద్ధి, సంక్షేమం సమపాలలో ఉంటేనే సమగ్ర ప్రగతి సాధ్యమవుతుంది. అందుకే బ్యాలెన్స్డ్ బడ్జెట్ అంటే రెవెన్యూ వ్యయం, మూల ధన వ్యయం సమానంగా ఉండాలి. అది ఇక్కడ సమానంగా లేకుండా 16 శాతం మాత్రమే మీరు capital expenditure పెట్టి ఈ రకంగా చేయడం మోసం చేయడం కాదా? ఇదెలా ఉందంటే, గత బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైంది కాబట్టి, మేము కూడా అదే బాటలో నడుస్తాం. రాజుగారి గుఱ్రం రాను రాను గాడిదైందన్నట్లుగా ఉన్నది మీ పరిస్థితి. మీరు ఇంకా సంక్షోభంలోకి తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తా ఉన్నారు. గతంలో ఉన్నటువంటి అప్పులను, ఇంకా అప్పులకుప్పగా మార్చి సంక్షోభం దిశగా ఈ రాష్ట్రాన్ని తీసుకువెళ్ళే దిశగా మీరు వెళ్తా ఉన్నారు. ఎందుకంటే, గత 15 నెలల్లో మీరు తీసుకొచ్చినటువంటి అప్పులు మన ముఖ్యమంత్రిగారు చెప్పారు రూ. 1,58,000 కోట్లని, మంగళవారం రోజు మళ్ళీ రూ. 5 వేల కోట్లు తెచ్చినట్లుగా మాకు సమాచారమున్నదంటే రూ. 1,63,000 కోట్లు తీసుకువచ్చారంటే, మరి ఏ రకంగా ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తా ఉన్నారంటే, రాను రాను బీఆర్ఎస్ బాటలో నడుస్తా ఉన్నారనేది చాలా స్పష్టంగా తెలియబరుస్తా ఉన్నది. రాష్ట్రంలో మొన్నటికి మొన్న కేటాయింపులు మూలధనం, వ్యయం it is all time low 11.5 శాతం ఉంది. 2024-25 మొత్తం బడ్జెట్‌లో మూలధనం వ్యయం కేటాయింపులు కేవలం 11.5 శాతమే. అంటే, capital expenditureను తగ్గించుకుంటూ మీరు revenue expenditure పెంచుకుంటూ పోవడం అనేది ఇది ఏ రకంగా సమతుల్యమవుతదో తెలియజేయాల్సిన అవసరముంది. అభివృద్ధి సంక్షేమం సుపరిపాలన అంటూ, సూక్తి ముక్తావళి వాళ్ళు చేసినారుకదా, ఎన్నో రకాలుగా చెప్పుకోగలిగారు కదా, అసలు సూక్తి ముక్తావళి చూస్తా ఉంటే, ఇది అభివృద్ధి సంక్షేమం కాదు, కేవలం కమిషన్ల ప్రభుత్వంగా ముందుకు నడుస్తా ఉంది. ఇది చాలా బాధాకరంగా ఉంది.

బడ్జెట్ ప్రసంగంలో మొదటి పేరాలోనే సుపరిపాలనా రథాన్ని పరుగులు పెట్టించడంలో సఫలీకృతం అయ్యామని చెప్పి, ఆ తరువాత ఐదో పేరా వరకు అంతా సాంప్రదాయిని, సుప్పిని సుద్దపూసని అన్నట్లుగా సూక్తి ముక్తావళి వెల్లడించారు. ఎక్కడా ఇవన్నీ మీరు చెప్పినట్లు వాస్తవాలున్నాయో మన ప్రజానీకానికి తెలియజేయాల్సిన అవసరమున్నది.

మరి ప్రజా దర్బార్ ఎక్కడున్నది? ప్రజా దర్బార్ నిర్వహిస్తామని గొప్పలు చెప్పిన ఈ ప్రభుత్వం, ప్రజా దర్బార్‌ని పూర్తిగా వమూసేసుకున్నారు. నిధులు లేక కునారిల్లుతున్నాయి. గ్రామాలు, పట్టణాలు పాలకవర్గాలు లేక, నిధులు లేక మొత్తం కునారిల్లుతున్నాయన్న సంగతి నేను గుర్తుచేస్తా ఉన్నాను. సంక్షేమం లేక పేదలు ఇబ్బందిపడుతా ఉన్నారు. ఉద్యోగ ఖాళీల భర్తీ లేదు. ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు. ఇటీవల సాక్షాత్తు సెక్రటేరియట్ సాక్షిగా వందమందికి పైగా కాంట్రాక్టర్లు వచ్చేసి అక్కడ ధర్నా చేసే పరిస్థితి వచ్చిందంటే, గతంలో ఎన్నడూ చూడనటువంటి పరిస్థితి ఈరోజు చూస్తున్నాం. కాంట్రాక్టర్లు సైతం సెక్రటేరియట్‌కు పోయేసి 20 శాతం కోసం నినాదాలు ఇచ్చే దుస్థితిలో ఈరోజు ప్రభుత్వం ఉన్నదంటే ఏ పరిస్థితిలో పాలన సాగుతా ఉన్నదో ఒక్కసారి నేను గుర్తు చేయదలచుకున్నాను. అంతేకాదు, ఇప్పటివరకు 25 తారీఖు లోపల చెల్లించకుంటే అసెంబ్లీని ముట్టడి చేస్తామని చెప్పి చిన్న కాంట్రాక్టర్లు కూడా హెచ్చరించే పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదంటే, చాలా బాధాకరంగా ఉంది.

తెలంగాణ నమూనా ఉంటే దేనిలో నమూనానో అర్థం కావడం లేదు. హామీల ఎగవేతలో నమూనానా, లేకుంటే కబ్జాలల్లో, లేకుంటే హైడ్రా పేరు మీద కూల్చివేతల్లో నమూనానా దేనిలో నమూనానో తెలియజేయవల్సిన అవసరమున్నది.

బడ్జెట్ ప్రసంగంలో ఐదవ పేరా అభివృద్ధి, సంక్షేమం సుపరిపాలన అనేటటువంటి మూడు అంశాలతో తెలంగాణ నమూనా అని చెప్పి ఇవి దేశానికే ఆదర్శంగా నిలుస్తాయని చెప్పారు కదా, సంక్షేమమంటే ఇచ్చిన హామీల ఎగవేత, అభివృద్ధి అంటే లంకెబిందెల విజన్, ఇక సుపరిపాలన అంటే 20 శాతం కమిషన్లు తప్ప ఇంకొకటి కనబడుతలేదు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో లేనటువంటి ఫ్యూచర్ సిటీని ముందుకు తీసుకువస్తా ఉన్నారు. ఫ్యూచర్ సిటీ, మూసీ ముస్తాబు లాంటి, పెద్దల ఫార్మసీ ఉన్న చోట క్లస్టర్ల ఫార్మసీని రూపొందించి, ఈ రకంగా అభివృద్ధి కంటే పాలకులు కేవలం మ్యానిఫెస్టోలోని అంశాలను లేవనెత్తి లంకెబిందెల కోసం వెతుకులాడుతున్నట్లున్నది తప్ప, మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల అంశంలో ఇది ఎక్కడ కూడా మీ మోడల్ కనపడుతలేదు.

భూ సేకరణ పేరు మీద పేద రైతులని, గిరిజన రైతులని భయభ్రాంతులను చేసి, వాళ్ళ భూమిని కబ్జా చేయడానికి ఉన్నటువంటి శ్రద్ధ ఈ రాష్ట్రంలో మీరిచ్చినటువంటి హామీలపై లేకపోవడం చాలా బాధాకరం. బడ్జెట్ ప్రసంగం 6వ పేరాలో తెలంగాణ రైజింగ్, 2050 అనే ప్రణాళికతో ఆర్థిక వ్యవస్థ ముందుకు పోతుందని చెప్పుకున్నారు. నేనొకటే అడుగుతా ఉన్నాను. బీఆర్ఎస్ వాళ్ళు ఇలాగే బంగారు తెలంగాణ అని ఊరించారు, ఆ నినాదం ఉట్టి డొల్లా అని బంగారమంతా కేసీఆర్ కుటుంబానికే చెందిందని ప్రజలు గమనించి, ఆ ప్రభుత్వాన్ని ఓడగొడితే, ఈ ప్రభుత్వం వచ్చేసి ఈరోజు రైజింగ్ అంటున్నారు. రైజింగ్ కేవలం ఆ నలుగురు మంత్రులకే రైజింగ్ ఉన్నది. కేవలం కేబినెట్‌లో ఉన్నవారికే రైజింగ్ కనబడుతా ఉన్నది కానీ, ఇక్కడున్న పేద ప్రజలకంతా కూడా ఇది ఫాలింగ్‌లాగే కనపడుతా ఉన్నది. ఎక్కడా కూడా అభివృద్ధికి నోచుకోలేని, రైజింగ్ అనేది కనబడని కేవలం వారి కేబినెట్‌లోనే రైజింగ్ కనబడుతా ఉంది తప్ప పేద ప్రజానీకానికి కాదని చెప్పి నేను తెలియజేస్తా ఉన్నాను.

అంతేకాదు, 15 నెలల్లో రూ. 1,63,000 కోట్లు అప్పుజేసి ఏ రకంగా రైజింగ్ అని మీరు చెప్పుకుంటున్నారో అది తెలియజేయాల్సిన అవసరముంది అధ్యక్షా.

1.20 మ. ఈ రకంగా మంగళవారం వస్తే ఆర్.బి.ఐ ద్వారా బాండ్ల రూపంలో 500 కోట్ల రూపాయలు అప్పు చేయాలనే ఆలోచనే తప్ప.. కేవలం మంగళవారం ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్న ప్రభుత్వం ఏ రకంగా రైజింగ్ అవుతుందో ఒక్కసారి తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

అంతేకాదు అధ్యక్షా, ఈరోజు కాంగ్రెస్ సర్కార్ రోజుకు సుమారు 1517 కోట్ల రూపాయలు అప్పు చేస్తోంది. తలసరి

అప్పు 2 లక్షల 27 వేల రూపాయలు. మీడియా కథనాలను బట్టి ప్రస్తుతం తెలంగాణ అప్పు 8 కోట్ల 6 లక్షలకు పైగా ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నేటికి 470 రోజులు అంటే రోజుకి 1 వెయ్యి 717 కోట్లు అప్పు చేసింది ఈ సర్కార్. గంటకు 71 కోట్లకు పైగా, నిమిషానికి కోటి రూపాయలకు పైగా అప్పు చేస్తోంది ఈ ప్రభుత్వం అని తెలియజేస్తున్నాను.

కాంగ్రెస్ సర్కార్ తాజాగా నిర్వహించిన కులగణన సర్వేలో రాష్ట్ర జనాభా 3 కోట్ల 54 లక్షలని తేలింది. రాష్ట్రంలో ఉన్న అప్పు 8 కోట్ల 6 లక్షలు అంటే.. ఒక్కొక్క మనిషికి రెండు లక్షల 27 వేల రూపాయల అప్పుగా కనపడతావుంది. అంతేకాదు తెలంగాణ ఏ రకంగా రైజింగ్ అవుతదో ఉప ముఖ్యమంత్రిగారు చెప్పాలని కోరుకుంటున్నాము.

యుపిఎ హయాంలో కన్నా ఎన్డిఎ హయాంలో ఆర్థిక సంఘం విలువలు పెరిగాయనే సంగతి వారు ఒకసారి చెప్పి ఉంటే బాగుండేది. ఎందుకంటే బడ్జెట్ ప్రసంగం పేరా 21 నుంచి 23 వరకు కేంద్ర పన్నుల పంపిణీ విధానం., రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి కొన్ని సూచనలు చేసింది. యుపిఎ హయాంలో రాష్ట్రానికి కేంద్రం పన్నులు 32 శాతం మాత్రమే ఉండేది అధ్యక్షా. మన్మోహన్ సింగ్ గారి ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రులు రెండు శాతం, మూడు శాతం పెంచమని అడిగితే కూడా ఎన్నడూ పెంచనటువంటి యుపిఎ ప్రభుత్వం నరేంద్రమోదీగారు వచ్చిన తరువాత 10 శాతం పెంచి 42 శాతానికి చేసిన సంగతి నేను గుర్తు చేస్తున్నాను. 2021వ సంవత్సరం నుంచి 2026వ సంవత్సరం వరకు 41 శాతంగా 16వ ఆర్థిక సంఘం సిఫారసు మేరకు చేసిన సంగతి నేను గుర్తు చేస్తున్నాను. దాదాపు తొమ్మిది పది శాతం ఫండును పెంచిన తరువాత కూడా, డెవల్యూషన్ ఫండ్సును ఇచ్చిన తరువాత కూడా ఈ రాష్ట్రప్రభుత్వం ఇంకా కేంద్ర ప్రభుత్వాన్ని దూషించడం మంచి పద్ధతి కాదు అని తెలియజేస్తున్నాను.

అంతేకాదు ఈరోజు తెలంగాణ కేవలం 71 వేల కోట్ల రూపాయల అప్పులు తీసుకురావడానికి మాత్రమే జిఎస్డిపిని పెంచే ప్రయత్నం కనపడుతుంది తప్ప నిజంగా ఎక్కడా కూడా ఆ పెరుగుదల కంటికి కనిపించడం లేదు అధ్యక్షా.

అదేవిధంగా మేము సాధించామని చెప్పుకున్నారు.. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలోని రక్షణ శాఖ భూములు రాష్ట్రానికి ఇవ్వమని అడిగినపుడు యుపిఎ ప్రభుత్వంలో ఇవ్వని భూములు కూడా మీరు అడిగితే నరేంద్ర మోదీగారి ప్రభుత్వం ఇచ్చిన సంగతిని అప్రిషియేట్ చేస్తే బాగుండేదని తెలియజేస్తున్నాను. రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించి గత పదేళ్ళ కాలంలో పది లక్షల కోట్ల మేరకు తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించిన సంగతి కూడా బడ్జెట్లో అప్రిషియేట్ చేస్తే బాగుండేది అధ్యక్షా.

కాంగ్రెస్ అభయహస్తం ఎప్పుడూ శూన్య హస్తంగా, కుట హస్తంగా, భస్మాసుర హస్తంగా మారుతుందని .. బడ్జెట్ పుస్తకంలో పేరా -24లో అభయ హస్తం పేరుతో పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని చాలా గొప్పగా చెప్పారు కదా అధ్యక్షా? మరి ఆరు గ్యారెంటీలకు చట్ట బద్ధత కల్పిస్తామని 15 నెలల క్రితం 2023వ సంవత్సరం డిసెంబరు 17వ తేదీన ఇదే సభకు ఇచ్చిన మాటను ముఖ్యమంత్రిగారు ఎందుకు తప్పుకున్నారో సభకు తెలియజేయాల్సిన అవసరముంది. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని అభయహస్తం పేరుతో, ఆరు గ్యారంటీలు కార్డులో ప్రధాన హామీగా ఇచ్చింది కదా? అలాంటి హామీలకే నిధులు కేటాయించకపోవడం చాలా బాధాకరం అధ్యక్షా.

కాంగ్రెస్‌ను గెలిపించినటువంటి ఆరు గ్యారెంటీలను విస్మరించడం మోసం కాదా అని నేను అడుగుతున్నాను. కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేస్తే, ఈరోజు నమ్మి నానబోస్తే పుచ్చి బూరలైనట్టుగా ఈ సామెత గుర్తుకొస్తావుంది. అధికారాన్ని కట్టబెట్టిన హామీలను తుంగలో తొక్కడాన్నే మార్పంటారా? మార్పు మార్పు అని ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే ఈరోజు పూర్తిగా ప్రజలను విస్మరించి కేవలం అప్పుల పాలు చేయడానికి మాత్రమే పనిచేస్తున్నట్టుగా ఉన్నారు. తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నటువంటి మార్పు సాకారం చేస్తామని, అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిగా ప్రజలను అసంతృప్తి పాలు చేయడం ఇదేనా మార్పంటే అని నేనడుగుతున్నాను.

అభయహస్తానికి చట్ట బద్ధత కల్పించలేదు. బిల్లును ఎప్పుడు సభలో పెడతారో తెలియజేయాల్సిన అవసరం ఉంది.

కాంగ్రెస్‌ను ఆదుకున్న మహాలక్ష్మి పథకానికి బడ్జెట్‌లో మొండిచెయ్యేనా అధ్యక్షా. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీలలో మొదటిది మహాలక్ష్మి పథకం. ఇందులో మొదటి హామీ మహిళలకు ప్రతి నెలా 2500 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని. వరుసగా రెండు బడ్జెట్లల్లో కూడా ఈ స్కీంకి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం చాలా బాధాకరం అధ్యక్షా. అలాంటి మహిళలకు అభయహస్తం ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేస్తూ మళ్ళీ మొండి చేయి చూపించారు.

రైతు భరోసా పథకానికి 18 వేల కోట్లు కేటాయించారు. రైతులకు సంబంధించిన మూడు హామీలకు ఈ నిధులు ఎట్లా సరిపోతాయో తెలియజేయాలి అధ్యక్షా. ఎందుకంటే ఒకవైపు రైతు భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉంది, మరోవైపు రైతు కూలీలకు, కౌలు రైతులకు ఇస్తామన్న హామీలు నెరవేర్చాలంటే దాదాపు 42 వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయి. ఎందుకంటే రైతు భరోసా పథకానికి 15 వేల కోట్ల రూపాయలు కావాలి. రైతు భరోసా పథకానికి, పంట పెట్టుబడి సాయానికి అదేమాదిరి రైతు కూలీలకు 12 వేల 600 కోట్లు, ఈ రకంగా మొత్తం 42 వేల కోట్ల రూపాయలు అవసరమైతే, మీరిచ్చింది కేవలం 18 వేల కోట్ల రూపాయలు మాత్రమే. అంటే ఈ సారి కూడా మీరు రైతు కూలీలను మోసం చేసినట్లే. కౌలు రైతులను మోసం చేసినట్లే అని చాలా స్పష్టంగా అర్థమవుతావుంది అధ్యక్షా.

బోనస్‌కు ఇవ్వాల్సిన నిధుల గురించి ఎక్కడా మీరు చెప్పకపోవడం చాలా బాధాకరంగా ఉంది. క్వింటాకి 10 పంటలకు మీరు బోనస్ ఇస్తామని, ఇప్పటివరకు కేవలం సన్నవడ్లకు మాత్రమే బోనస్ అని రైతులను మోసం చేసిన మాట వాస్తవం కాదా? అని అడుగుతున్నాను.

ఇందిరమ్మ ఇళ్ళ విషయంలో కూడా.. కాంగ్రెస్ మేనిఫెస్టోలో నాలుగు గ్యారెంటీలలో ఇందిరమ్మ ఇళ్ళు ఒకటి అధ్యక్షా. ఈ పథకం క్రింద 10 అసెంబ్లీ సెగ్మెంట్లల్లో 3500 ఇళ్ళు కట్టిస్తామని చెప్పారు. గత బడ్జెట్లో ఈ అంశాన్ని చెప్పారు కానీ ఎక్కడా ఒక్క ఇల్లు కూడా కట్టలేదు. ఈ బడ్జెట్లో కూడా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ళు కట్టిస్తామని, ఇప్పటి వరకూ ఆ ఊసే లేదు. అంటే గత బడ్జెట్, ఈ బడ్జెట్ కలిపి దాదాపు 7000 ఇళ్ళు మీరు ప్రతి నియోజకవర్గంలో కట్టాల్సినటువంటి మీరు ఈ ఇళ్ళను కట్టిచ్చే ఆలోచన చేస్తున్నారా? లేకుంటే మళ్ళీ ఒకసారి అక్కడ వున్న పేద ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారా? ఒక్కసారి తెలియజేయవలసిన అవసరం ఉంది. ఇప్పటి వరకూ ఏ ఒక్క పేద కుటుంబానికీ మీరు ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వలేదు. ఇస్తామని ఆశ మాత్రమే పెడుతున్నారు, పెద్ద పెద్ద అడ్వర్టైజ్‌మెంట్లు వేసుకుంటున్నారు తప్ప ఏ ఒక్క పేద కుటుంబానికి మీరు ఇచ్చిన దాఖలాలు కనిపిస్తలేవు.

బి.ఆర్.ఎస్ డబుల్ బెడ్రూం ఇళ్ళు మాదిరిగానే కాంగ్రెస్ ఇందిరమ్మ ఇళ్ళు కనిపిస్తున్నాయి. ఇందిరమ్మ ఇళ్ళ విషయంలో రేవంత్ సర్కారు తీరు చూస్తుంటే కేసీఆర్ ప్రభుత్వ బాటలో నడుస్తున్నట్టుగా ఉంది. కేసీఆర్ గారు గతంలో ఈ రకంగానే డబుల్ బెడ్రూం ఇళ్ళను గురించి ప్రజలందరినీ మోసం చేసి ఎక్కడా కూడా డబుల్ బెడ్రూం ఇళ్ళు.. అల్లుడు వస్తే ఎక్కడ ఉంటాడు అని రకరకాల మాటలు మాట్లాడిన ఆ ముఖ్యమంత్రిగారి బాటలోనే ఇప్పటి ముఖ్యమంత్రిగారు కూడా నడుస్తున్నట్లు కనపడుతోంది అధ్యక్షా.

ఇదంతా చూస్తావుంటే కాంగ్రెస్ అభయహస్తం కాస్తా పేదలకు కుటిల హస్తంగా మారింది. చేయూతకు దక్కని నిధుల పెంపు. చేయూత పథకం, గత ప్రభుత్వం ఆసరా పేరిట అమలు చేసినటువంటి సామాజిక పెన్షన్ల విషయంలో కూడా మోసం చేసినట్లుగానే కనిపిస్తోంది. గతంలో రూ. 2000/- చొప్పున పెన్షను ఇస్తే, కాంగ్రెస్ పార్టీ ఆ పెన్షన్‌ని మొత్తం రూ. 4000/-లకు పెంచుతామని, అభయహస్తం ఆరు గ్యారెంటీలలో భాగంగా హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు ఆ రూ. 2000/-లు రూ. 4000/-లుగా మారలేదు. కొత్త పెన్షన్ల ఆలోచనే చేయడం లేదు. ఉన్న పెన్షన్లను పెంచుతామని ఎక్కడా మొదలు పెట్టకపోవడం, ఇప్పటి బడ్జెట్‌లో కూడా కేటాయించకపోవడం చూస్తావుంటే, మరొక్కసారి అన్ని వర్గాల పెన్షన్‌దార్లను ముఖ్యంగా వృద్ధాప్య పెన్షన్లు కానీ వితంతు పెన్షన్లు కానీ, వికలాంగులకు కానీ పెంచుతామన్నటువంటి పెన్షన్లు బడ్జెట్‌లో ఎక్కడా కేటాయించకపోవడం, కొత్త పెన్షన్ల గురించి ఆలోచన చేయకపోవడం చాలా బాధాకరంగా ఉంది అధ్యక్షా.

ఆరోగ్యశ్రీ పరిమితి పెంచారు కానీ, ఆరోగ్య శ్రీ పథకం– గతంలో ఆసుపత్రులకు చెల్లించాల్సిన పెండింగు బకాయిలు చెల్లించకపోవడంతో మొన్న జనవరి నెలలో ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ పథకం సేవలు నిలిపివేస్తే కొన్ని వేల మంది పేషెంట్లు ఇబ్బంది పడ్డసంగతిని కూడా నేను గుర్తు చేస్తున్నాను అధ్యక్షా. ప్రైవేటు ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ పథకం క్రింద పేషెంట్లను చేర్చుకోకపోవడంతో చాలా మంది పేద ప్రజలు చికిత్స కోసం వారి ఆస్తులు అమ్ముకున్న సంఘటనలు కూడా నేను చూశాను. ఈరకంగా బకాయిలు చెల్లించకుండా అన్ని వర్గాల ప్రజలను బాధ పెడుతున్న సందర్భాన్ని నేను గుర్తు చేస్తున్నాను.

బడ్జెట్ ప్రసంగంలో పేరా నెం.31 నుంచి 32 వరకు వ్యవసాయ రంగంలో వివిధ అంశాలపై ప్రభుత్వం దృష్టి పెట్టినట్టు చెప్పుకుంది. రైతుల రుణమాఫీ చేసినట్టుగా వారు కలలు కంటున్నారు తప్ప 40 శాతం మందికి ఇప్పటివరకు ఇంకా రుణమాఫీ పూర్తిగా చేయలేదు. వ్యవసాయ శాఖ మంత్రిగారే ప్రకటన చేశారు ఇంకా పదివేల కోట్లు అవసరం పడుతుందని.

1.30 మ. అధ్యక్షా, SLBC మీటింగ్‌లో రూ.49,500 కోట్లు అవసరం ఉంటుందని ఆ రోజు చెప్పారు. దాని తరువాత లేదు, రూ.42 వేల కోట్లు సరిపోతుందని స్వయాన ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇప్పుడు రూ.26 వేల కోట్లు, 20 వేల కోట్లు అని చెబుతూ, చేతులు దులుపుకుని, ఇరవై వేల కోట్ల రూపాయలతో ఏ రకంగా పూర్తిగా రుణ మాఫీ జరిగిందో చెప్పాలి. మరి వెళ్దామంటే, ఎక్కడికి వెళదామో చెప్పండి, వారు చెప్పిన చోటకే వెళదాం. అక్కడనే రైతులను అడుగుదాం, ఎంతమందికి జరిగింది, ఇంకా ఎంతమంది రైతులకు రుణ మాఫీ జరగలేదో అక్కడనే తేల్చుకుందాం. కేవలం మాటల గారడితో, ఈరోజు మీరు ప్రసంగంలో చోటుకల్పించినట్లు కనిపిస్తున్నది తప్ప, ఎక్కడా కూడా మీరిచ్చిన హామీలు నెరవేర్చలేదు. రుణ మాఫీ విషయంలో కూడా దేవుళ్ల మీద ఒట్టు పెట్టి, ఒక వైపు దేవుళ్లను మోసం చేసి, ప్రజలను, రైతులను మోసం చేసి, మీరు చెప్పినట్లు ఎక్కడా కూడా రుణ మాఫీ జరగకపోవడం చాలా బాధాకరంగా ఉంది అధ్యక్షా. అంతేకాదు, ప్రభుత్వం 4 విడతల్లో 25 లక్షల 30 వేల మంది రైతులకు రూ. 20,616 కోట్లు మాత్రమే రుణ మాఫీ చేసింది. ఈ లెక్కన ఇంకా 16.65 లక్షల మంది రైతులకు గాను రూ.10,380 కోట్ల రుణ మాఫీ చేయవలసి ఉందని స్వయాన మంత్రిగారు చెప్పడం, లక్షమంది రైతులకు వేల కోట్ల రూపాయలు పెండింగ్ ఉండగా, రుణ మాఫీ పూర్తయినట్లుగా ఎలా అవుతుందో ఒకసారి సభకు తెలియజేయవలసిన అవసరం ఉంది. రైతులకు మాఫీ చేయవలసిన మొత్తం ఇంకా రూ.29 వేల కోట్ల మేరకు కోత విధించిన కటింగ్ మాస్టర్‌గా మీరు చరిత్రలో మిగిలిపోతారు. గత ప్రభుత్వ టర్మ్‌లో రూ. లక్ష లోపు రుణ మాఫీ చేస్తేనే రూ.19 వేల కోట్లు అయితే, ఈరోజు రూ.2 లక్షల రుణ మాఫీ కేవలం రూ.20 వేల కోట్లతో ఏ విధంగా జరిగిందో మీరే ఒకసారి ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను.

అదే మాదిరిగా ఖరీఫ్ సీజన్‌లో రైతు భరోసా ఇవ్వకుండా అవే నిధుల్ని మళ్లించి రుణ మాఫీ చేశామని చెబుతా ఉన్నారు కదా అధ్యక్షా. మరి గత ఖరీఫ్‌గాని దాని తరువాత వచ్చిన రబీగాని, అంతకుముందు మీరిస్తామన్న అడిషనల్ మొత్తం అవన్నీ తీసుకుంటే లెక్క కట్టి, ప్రతి ఎకరానికి మీరు రైతులకు ఇస్తారా, ఒకసారి సభకు తెలియజేయాలని, దాని కొరకు ఎన్ని నిధులు కేటాయించారో ఒకసారి సభకు తెలియజేయాలి. ఈ రకంగా కేవలం మాటల గారడీ చేసేటటువంటి విషయం ఈ బడ్జెట్‌లో కనబడుతుందిగాని, ఎక్కడా కూడా మేనిఫెస్టోలో మీరు పెట్టిన అంశాల గురించి మాట్లాడకపోవడం చాలా బాధాకరంగా ఉంది అధ్యక్షా. ఇదంతా కూడా కేవలం రైతన్నలను మోసం చేసే బడ్జెట్‌గానే ఉందని తెలియజేస్తున్నాను. సిఎం రేవంత్‌రెడ్డిగారు లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా భువనగిరి సభలో యాభై వేల కోట్లతో మూసీ ప్రక్షాళన అని చెప్పారు. ఆ తరువాత జూన్ 14న ఒక కార్యక్రమంలో జూపల్లి కృష్ణారావు గారు మాట్లాడుతూ రూ.70 వేల కోట్లతో మూసీని ప్రక్షాళన చేస్తామని చెప్పారు. తాజాగా శేర్‌లింగంపల్లిలో మాట్లాడుతూ, లక్ష కోట్ల రూపాయలతో మూసీ ప్రక్షాళన కార్యక్రమం చేపడతామని చెప్పారు. పొంతన లేని మాటలు చెబుతున్నారు. నిజంగా దీనికి డిపిఆర్ రెడీ అయిందా, ఏ రకంగా దీనికి అంచనాలు పెరుగుతా ఉన్నాయో సభకు

తెలియజేయవలసిన అవసరం ఉంది. లక్షల కోట్లు వాళ్లు కాళేశ్వరమో, భగీరథ పేర్ల మీద వాళ్లు చేసుకున్నట్లు మీరు కూడా ఏటియం చేసుకోవడానికి ప్రణాళికలు పెంచుకుని, వ్యయం పెంచి, ఒక ప్యాకేజీ తయారుచేసి, ఆస్థాన గుత్తేదారుల జేబులు నింపడానికి చేస్తున్నారా, దేనికోసం ఈ అంచనాలు పెరుగుతా ఉన్నాయో, దేని కోసమో ఇదంతా జరుగుతున్నదో తెలియజేయవలసిన అవసరం ఉంది.

అంతేకాదు అధ్యక్షా. కోటి మందికి పైగా రైతాంగానికి మోసం చేశారు. కౌలు రైతులకి కూడా రైతు భరోసా ఇస్తామని ఎన్నికల మెనిఫెస్టోలో ఘనంగా మాటిచ్చిన విషయం నేను గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే తెలంగాణ ప్రాంతంలో అత్యధికంగా ఆత్మహత్యలు చేసుకున్న రైతుల్లో కౌలు రైతులు కూడా ఉన్నారు. వాళ్లకు సొంతంగా భూమి ఉండదు. యజమాని దగ్గర భూమిని కౌలుకు తీసుకుంటే, పంట నష్టం జరిగితే, పూర్తిగా దివాలా తీసినప్పుడు, అత్యధికంగా వాళ్లు ఆత్మహత్యలు చేసుకుంటే, వాళ్లను ఆదుకుంటామని గొప్పలు చెప్పిన ఈ ప్రభుత్వం ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తడం లేదు. గతంలో వ్యవసాయ శాఖ మంత్రిగారు యజమానితో మాట్లాడుకోవాలని చెప్పారు. ఏ రకంగా కౌలు రైతులు వెళ్లి, మీకు వచ్చిన రైతు భరోసా మాకు ఇవ్వమంటే, ఇస్తారా అధ్యక్షా? దేని కోసం ఈ లింక్ పెట్టారో తెలియజేయవలసిన అవసరం ఉంది. గొప్పలు చెప్పుకుని, మేము కౌలు రైతులకి భరోసా ఇస్తున్నాం, రైతు కూలీలకు కూడా మేం భరోసా ఇస్తున్నాం అని చెప్పి, ఇప్పటివరకు వాళ్ల గురించి ఆలోచన చేయనటువంటి ప్రభుత్వం వారికి నిధులు కేటాయించుకుండా, మోసం చేస్తున్న ఈ ప్రభుత్వం తప్పక క్షమాపణ చెప్పాలని మేము తెలియజేస్తా ఉన్నాం. ఎందుకంటే 15 లక్షల మంది కౌలు రైతులని నిలువునా మీరు దగా చేసినట్లుగా కనబడుతున్నది. రైతు డిక్లరేషన్‌లో మీరు ఇచ్చిన మాట తప్పడం ఆ రోజు స్వయంగా మీ రాహుల్ గాంధీగారు వచ్చి, మాట ఇవ్వడం వలన, రాహుల్ గాంధీగారు కూడా మాట తప్పినట్లుగా మేం భావిస్తున్నాం అధ్యక్షా. పది పంటలకు బోనస్ హామీ ఉత్త మాటేనా అని మేము అడుగుతా ఉన్నాం. పది పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి, ఈరోజు కేవలం వరి సన్నాలకు మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పడం, మరి గతంలో మీరిచ్చిన దొడ్డు బియ్యానికి గాని, గతంలో మీరు చెప్పినటువంటి జొన్నలకు గాని, మక్కలకు గాని, పత్తికి గాని పది పంటలకు బోనస్ అని చెప్పి, అందు కొరకు నిధులు కేటాయించకపోవడం చాలా బాధాకరం. మీరు నిధులు కేటాయించక పోవడంతో రైతులను చిన్న చూపు చూడడం, మోసం చేయడం కాదా అని చెప్పి మేము అడుగుతా ఉన్నాం. అలాగే ఈ రోజు భూ భారతి చట్టం గైడ్‌లైన్స్ ఎప్పటివరకు పూర్తి చేస్తారో చెప్పలేదు. ఎందుకంటే గతంలో మేము భూ భారతి మీద మాట్లాడినప్పుడు మరి స్వయంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డిగారు లేచి, ఫోరెన్సిక్ ఆడిట్ చేస్తామని చెప్పారు. ఆ అంశం గురించి ఇప్పటివరకు ఎక్కడా మాట్లాడడం లేదు. ఎందుకంటే బడ్జెట్ ప్రసంగం పేరా 42, 43 లో భూభారతి గురించి ప్రస్తావించారు. చరిత్రాత్మకంగా సంస్కరణలు చేశామని చెప్పుకున్నారు. మరి అసెంబ్లీలో భూ భారతి బిల్లు ఆమోదం పొంది మూడు నెలలు అవుతున్నది. మరి ఇప్పుడు దానికి సంబంధించిన మార్గదర్శకాలు రాష్ట్రప్రభుత్వం ఎందుకు జారీ చేయడం లేదు. ధరణి పోర్టల్‌లో జరిగిన అవకతవకలు నిగ్గు తేల్చేందుకు ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తామని హామీ ఇచ్చి, ఎందుకు దానిని బట్టబయలు చేయడం లేదు? ఎందుకంటే 22-A భూముల గుట్టు ఎప్పుడు బయటపెడతారు, ఎందుకంటే స్వయంగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిగారే చెప్పారు. గత డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సెషన్‌లో ఉప ముఖ్యమంత్రిగారు, మరియు రెవెన్యూ మంత్రిగారు మాట్లాడుతూ సుమారు 25 వేల ఎకరాలు చేతులు మారాయి, 2014కి ముందు 22-A క్రింద ఉన్న భూములు జాబితా నుండి తొలగించబడిన భూముల లెక్కలు కూడా తీస్తున్నాం, కచ్చితంగా ఫోరెన్సిక్ ఆడిట్ చేపడితే లావాదేవీల వెనక ఉన్న గుట్టు బయటపడుతుంది అని చెప్పిన శ్రీనివాస రెడ్డిగారు గమ్మున ఎందుకు కూర్చున్నారో సభకు తెలియాల్సిన అవసరం ఉంది. రెండున్నర లక్షల కోట్ల విలువైన 25 వేల ఎకరాల భూములు అన్యాక్రాంతమయినట్లుగా చెప్పారు. మరి దాని గురించి ఎందుకు మాట్లాడ్డం లేదు. చట్ట సభలో ఆ రోజు స్వయంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిగారు, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కగారు చెప్పిన అంశాలనే నేను మాట్లాడుతున్నా అధ్యక్షా.

నేను డీవియేట్ కావడం లేదు. 22-ఏ లో మీరు చెప్పినటువంటి 25 వేల ఎకరాల అసైన్డ్ భూమి అన్యాక్రాంతం అయిన విషయం మాట్లాడుతున్నాను అధ్యక్షా. అది కాక ఫారెస్ట్ భూమి సంగతి ఏమిటి, అలాగే కొన్ని లక్షల కోట్ల రూపాయల విలువైన భూముల సంగతి కూడా నేను అడుగుతున్నాను. ఆ భూములు అన్నీ అన్యాక్రాంతమై, ధరణిలో కనిపించకుండా మటుమాయం చేసిన గత ప్రభుత్వం లక్షల కోట్లు, దోచుకున్నారు, దోచుకున్న ఆ సొమ్మునంతా కక్కిస్తాం, వాటితోటి ఆరు గ్యారెంటీలు పూర్తి చేస్తాం అని చెప్పిన ముఖ్యమంత్రిగారు ఇప్పటి వరకు ధరణిలో జరిగినటువంటి ఆ misappropriation ని ఎందుకు బయట పెట్టడం లేదో తెలియజేయవలసిన అవసరం ఉంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తరువాత 2014 నుండి 2023 వరకు జరిగిన భూ లావాదేవీల్లో సుమారు 25 వేల ఎకరాల అసైన్డ్ భూములు అన్యాక్రాంతం అయినట్లుగా రెవెన్యూ మంత్రిగారు చెప్పారు. ఇబ్రహీంపట్నంలోనే పది వేల ఎకరాలు అన్యాక్రాంతం అయినట్లు చెప్పారు కదా. మరి అక్కడ ఎకరానికి విలువ రూ.పది కోట్లు అని చెప్పారు. మరి వీటన్నిటి గురించి ఎప్పటిలోగా నిగ్గు తేలుస్తారని చెప్పవలసిన అవసరం ఉంది. ఎందుకంటే సిట్ ఏర్పాటుచేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. మరి ఏమయింది, ఏం జరిగింది, ప్రభుత్వం సిట్ ఎందుకు వేయలేదు, విచారణ ఎప్పుడు మొదలవుతుందని చెప్పి, మేము అడుగుతా ఉన్నాం.

విద్యాశాఖకు సరిపోయే నిధులేవి? పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు నిర్దిష్ట విధానం ఏమిటని మేము అడుగుతున్నాము. బడ్జెట్ ప్రసంగంలో పేరా 45 నుండి 56 వరకు విద్యా రంగం గురించి ప్రస్తావించారు, మరి నిధులు మాత్రం సరిపోను కేటాయించకపోవడం బాధాకరం అధ్యక్షా. ఎందుకంటే మీ మేనిఫెస్టోలో పెట్టారు. 15 శాతం నిధులను విద్యా శాఖకు కేటాయిస్తామని చెప్పారు. మరి ఇప్పటివరకు సొంత భవనాలు లేని గురుకులాలుగాని, రెసిడెన్షియల్ స్కూల్స్‌గాని ఉన్నాయి. మరి దేనికోసమని 15 శాతం నిధులు కేటాయించలేదు. ఆ రకంగా 15 శాతం చొప్పున కేటాయించాలంటే రూ.45 వేల కోట్లు అవసరం ఉంటుంది. మీరు కేవలం రూ.23 వేల కోట్లు మాత్రమే కేటాయించి చెయ్యి దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారంటే మీరు కనీసం సగం కూడా విద్యా శాఖకు నిధులు కేటాయించకుండా ఏ రకంగా నాణ్యమైన విద్యను అట్టడుగు బడుగు, బలహీన వర్గాలకు, అక్క డ చదువుతున్న విద్యార్థులకు ఇస్తారో తెలియజేయ వలసిన అవసరం ఉంది. మీరు మాటల్లో గొప్పలుచెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. కాని బడ్జెట్‌లో కేటాయింపులు కనబడడం లేదు. Fees Regulation Committee ఏర్పాటుచేస్తామని , విద్యా కమిషన్ ఏర్పాటుచేస్తామని చెప్పి, ఇప్పటివరకు నిర్దిష్టవిధానం ఖరారు చేయలేదు. కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించడానికి నిధులుంటాయి, కాని ఫీ రీయింబర్స్‌మెంట్ కొరకు నిధులు ఉండవు అంటే చాలా బాధాకరం. కాంగ్రెస్ మేనిఫెస్టోలో మరింత మెరుగ్గా ఫీ రీయింబర్స్‌మెంట్ చేస్తామని చెప్పారు, మరి ఏమయింది? గత నెల 20న జరగాల్సిన సెమిస్టర్ పరీక్షలు నిర్వహించేది లేదని డిగ్రీ కాలేజీ యాజమాన్యం చెబుతున్నదంటే, వారికి ఫీ రీయింబర్స్‌మెంట్ లేకుంటే, మేము పరీక్షలు కూడా నిర్వహించమని ప్రైవేటు యాజమాన్యాలు చెబుతున్నాయంటే పరిస్థితి ఏ రకంగా ఉందో ఒకసారి ఆలోచన చెయ్యాలి. గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో food poisioning వలన పలువురు విద్యార్థులు మరణించినట్లుగా మనం పేపర్లలో చూస్తున్నాం. ఆ మరణాలన్నీ కూడా ప్రభుత్వ హత్యలుగా భావించవలసి వస్తుంది. తాండూరు గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ జరిగి విద్యార్థులకు అస్వస్థత, నారాయణపేట ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్, హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి, వారంలో మూడుసార్లు ఈ ఫుడ్ పాయిజనింగ్ జరిగితే అధికారులు ఏం చేస్తున్నారు అని మందలించిన హైకోర్టు. ఆసిఫాబాద్ కొమ్రం భీం జిల్లా వాంఖిడి గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ వల్ల 60 మంది విద్యార్థులకు అస్వస్థత.చికిత్స పొందుతూ శైలజ అనే విద్యార్థిని మృతి ఇలా గురుకుల పాఠశాలల్లో గత ఏడాది కాలంలో జరిగిన ఫుడ్ పాయిజన్ చూస్తా ఉంటే, నలుగురు విద్యార్థులు చనిపోయినట్లుగా పేపర్ కథనాలు వస్తున్నాయి.

1.40 మ. 1000మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు మనం వార్తాపత్రికల్లో చూశాము. వీటన్నింటిని ప్రభుత్వం ఎందుకు నిలదీయడం లేదని, ఎందుకు విచారణ జరిపించడం లేదని అడుగుతున్నాను అధ్యక్షా. 15 నెలల నుండి ఇంత పెద్ద శాఖకు విద్యాశాఖా మంత్రి లేకుండా నడపడం చాలా బాధను కల్గిస్తుంది. నిరుద్యోగులకు ఇచ్చిన హామీల విషయంలో ప్రభుత్వం పూర్తిగా వారిని విస్మరించిందనే మాటను ఎందుకంటున్నానంటే, పేరాగ్రాఫ్ 57 నుండి 70 వరకు యువత ఉద్యోగాలు అనే టైటిల్ క్రింద యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన కాంగ్రెస్ సర్కార్ ఆలోచన గురించి చెప్పించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు యువత గురించి ఎందుకు ప్రస్తావించలేదు..,

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- 35 నిమిషాలు గడిచింది.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- పదిహేను నిమిషాల్లో ముగిస్తాను అధ్యక్షా. బడ్జెట్ ప్రసంగంలో అసెంబ్లీలో ఇచ్చినటువంటి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న సంగతి గానీ, పోస్టుల భర్తీ గురించి అంశాల గురించి చెప్పి లాఠీఛార్జీ చేసిన సర్కారు ఇది. నిరుద్యోగులకు నాలుగువేల నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేసిన సంగతి గురించి మేము అడుగుతున్నాము. యూత్ డిక్లరేషన్ క్రింద ఏడు జోన్లలో ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజ్‌లను ఏర్పాటు గురించి, ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్ ఏర్పాటు చేస్తామని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పిన హామీలన్ని ఏమయ్యాయని వీటి గురించి గౌరవ ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను.

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి క్రింద రూ.10 లక్షలు వడ్డీ లేని రుణాలను కల్పిస్తామని యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ఇప్పుడు రూ. 4 లక్షల ఆర్థిక సహాయం అని దానికి రాజీవ్ యువ శక్తి వికాసం పథకం అని పేరు పెట్టిన దాని క్రింద ఎంత మందికి ఇవ్వగలుగుతారు? 35 లక్షల మంది నిరుద్యోగ యువత ఉంటే రూ.10 లక్షల ఆర్థిక సహాయం చేస్తామన్న ప్రభుత్వం ఎందుకు విస్మరించింది? అమరుల కుటుంబాలకు నెలకు రూ.25 వేలు గౌరవ పింఛన్, వారి కుటుంబాల్లోని ఒకరికి ఉద్యోగం ఇస్తామన్న హామీలన్నింటిని ఒకసారి ప్రభుత్వానికి గుర్తు చేయదలుచుకున్నాను. బడ్జెట్‌లో పెన్షన్ స్కీం చేయూత క్రింద కేటాయించింది రూ.14,861 కోట్లు నిధులు, వృద్ధాప్య పింఛన్‌ను రూ. 4000లకు పెంచుతామని, దివ్యాంగులకు రూ.6,000 పెంచుతామని కాంగ్రెస్ అభయహస్తం మేనిఫెస్టో హామీల్లో ఉంది కదా! అధక్షా. వంద రోజుల్లో పూర్తి చేస్తామని కేవలం రూ. 14,861 కోట్లు సరిపోవని, కొత్త పెన్షన్లు ఏ విధంగా ఇస్తారని, ఉన్న వారికి ఏ విధంగా పెంచుతారని ఉపముఖ్యమంత్రిగారు దీనికి సమాధానం చెప్పాలని మేము భావిస్తున్నాము.

ఆంధ్రప్రదేశ్‌లో సాధ్యమైన పెన్షన్ల పెంపు తెలంగాణలో ఎందుకు సాధ్యమవడం లేదు? వారికి కూడా అప్పులు ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబునాయుడు గారు ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి రాగానే పింఛన్‌ను రూ.4000లకు పెంచారు గానీ ఇక్కడ మాత్రం అప్పుల పేరు చెప్పి పింఛన్లను పెంచకుండా ఎందుకు ఆపుతున్నారన్న విషయాన్ని మరొక్కసారి ఈ సభకు తెలియవలసిన అవసరం ఉంది. తెలంగాణలో అన్ని రకాల పింఛన్లు తీసుకునే వారి లబ్దిదారుల సంఖ్య 44 లక్షల మంది ఉండగా, దీనిలో 5 లక్షల మంది వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, వితంతువులు, వృద్ధులు, హెచ్ఐవి, బోధకాల బాధితులు, డయాలసిస్ పేషంట్లు వీరందరినీ కలుపుకుంటే కొత్తగా వచ్చిన 5 లక్షల అప్లికేషన్లు తీసుకుంటే మీరు కేటాయించిన బడ్జెట్ అలకేషన్ ఏవిధంగా సరిపోతుందన్న విషయంలో సభకు వివరణ ఇవ్వవలసిన అవసరం ఉంది.

అదేవిధంగా కాంగ్రెస్ సర్కార్ స్థానిక ఎన్నికలను నిర్వహించడం లేదు. అక్కడ ప్రజా ప్రతినిధులు లేకుండా ఏడాది కాలం నుంచి స్పెషల్ ఆఫీసర్స్ పాలనలో కొనసాగడమంటే అది ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధం కాదా, ఎప్పటిలోగా పంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తారని అడుతున్నాం. ఎన్నికల విషయంలో జాప్యం చేస్తూ, కాంగ్రెస్ పాలన ఏ విధంగా ప్రజాపాలన అవుతుందో మీరు తెలియజేయవలసిన అవసరం ఉంది. మీరు కూడా ఎమ్మెల్యే కాబట్టి, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ఇబ్బందుల గురించి మీకు కూడా తెలుసు. అక్కడ ఉన్నటువంటి గ్రామ పంచాయతీ

వర్గాలకు కూడా జీతాలు ఇవ్వలేని అనేక పరిస్థితులు కూడా మీకు తెలుసు కాబట్టి, నాక్కూడా తక్కువసమయం ఉన్నందున దానిలోతుల్లోకి వెళ్లడం లేదు. దేశానికి పల్లెలు పట్టుకొమ్మలు అనే మహాత్ముని ఆశయానికి కాంగ్రెస్ సర్కారు గండికొడుతున్న మాట వాస్తవం కాదా? నిధులు లేక గ్రామాలు నీరసిస్తున్నాయి, బీఆర్ఎస్ పాలనలో కొంత నీరసించిన పల్లెలు ఇప్పుడు కాంగ్రెస్ 15 నెలల పాలనలో నిధులు లేక తమ పరిస్థితి పెనం నుండి పొయ్యిలోకి పడినట్లైందని భావిస్తున్నారు. ఆర్థిక సంఘం/ఎస్ఎఫ్సి నుండి రావలసిన నిధులు దాదాపు రూ. 2 వేల కోట్లు రాక, చిన్న చిన్న పనులు చేసే అవకాశం కూడా లేని పరిస్థితి ఏర్పడింది. మాజీ సర్పంచులకు ఏడాది దాటినా ఇప్పటివరకు 20 శాతం ఇచ్చినా, పెండింగ్లో ఉన్న బిల్లులు ఇవ్వకపోవడం వల్ల వారు మొన్న అసెంబ్లీనీ ముట్టడించే పరిస్థితి ఏర్పడి అల్టిమేటం కూడా ఇచ్చారు. వారు స్వయంగా సెక్రటేరియట్కు వెళ్లి భట్టివిక్రమార్క గారు కలవకపోతే నినాదాలు ఇచ్చిన సంఘటన గురించి గుర్తు చేస్తూ, అనేక రకాలుగా పెండింగ్లో ఉన్న బిల్లుల విషయంలో వారు చొరవ తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- ఇంకా నలుగురు గౌరవ సభ్యులు మాట్లాడవలసి ఉంది. ప్లీజ్, మీరు ఇప్పటివరకు 40 నిమిషాలు మాట్లాడారు. 5 నిమిషాలు మాట్లాడండి.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, ఇంకా సమయం ఉంది కదా? శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి గారు ఇక్కడే ఉన్నారు, కావాలంటే రాత్రి పదిగంటల వరకు సభను నడిపినా కూర్చోవడానికైనా మేము సిద్ధంగా ఉన్నాము.

స్థానిక సంస్థల నిధుల కేటాయింపుల్లో ఎందుకు శ్రద్ధ వహించడం లేదని, అరకొర నిధులతో మహిళా సంక్షేమం సాధ్యమేనా? ఎందుకంటే వీరి కోసం బడ్జెట్లో రూ. 2,862 కోట్లు కేటాయిస్తే ఈ నిధులతో మహాలక్ష్మి పథకం క్రింద రూ. 2,500 కోట్లు ప్రతి నెలా ఇవ్వడం సాధ్యం కాదని తెలుసు అంటే మీరు అప్పుడే మంగళం పాడేసినట్లు చాలా స్పష్టం అవుతుంది. కాలేజీలకు వెళ్లే విద్యార్థులకు స్కూటీలు ఇస్తామన్న సంగతి, పెండ్లి అయిన ఆడపిల్లలకు తులం బంగారం ఇస్తామన్న సంగతి, మహిళలకు ప్రతి నెలా రూ.2500 ఇస్తామన్న సంగతి ఇవన్ని ఏ రకంగా సాధ్యమవుతాయి? ఏ రకంగా ఈ నిధులు కేటాయించారన్న విషయాలను ఒక్కసారి సభకు తెలియజేయాలని కోరుతున్నాను. మహిళలను, ఆడపడుచులను మీరు ఇచ్చిన మాట తప్పి మోసం చేసిన మాట వాస్తవం కాదా? అధ్యక్షా.

అంబేద్కర్ అభయహస్తం పథకం క్రింద నిధులు లేవు, ఎస్సీ, ఎస్టీలను దగా చేయడం కాదా అని అడుగుతున్నాను. ఎస్సీల సంక్షేమం కోసం గత ప్రభుత్వం దళితబంధు పేరుతో రూ. 10 లక్షలు ఇస్తామని అరకొరగా ఇవ్వడం వల్ల ఆ ప్రభుత్వం మీద కోపంతో మిమ్మల్ని గెలిపిస్తే మీరు దాదాపు రూ. 12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. దీనిని ఇప్పటివరకు ఎంత మందికి, ఎన్ని కుటుంబాలకు ఇచ్చారు? మీరు ఏ నియోజక వర్గానికి తీసుకువెళ్లినా మేము రావడానికి సిద్ధంగా ఉన్నాము. కనీసం ఒక్క కుటుంబానికన్నా మీరు రూ. 12 లక్షలు దళిత సోదరులకు, గిరిజన సోదరులకు ఇచ్చారా మేము ప్రశ్నిస్తూ? కేవలం మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాల గురించే నేను అడుగుతున్నాను. ఎస్సీ, ఎస్టీలను పూర్తిగా మోసం చేశారని తెలియజేస్తున్నాను. బీసీ సబ్ ప్లాన్కు చట్టబద్ధత ఏదని, దీనికి రూ.20 వేల కోట్లు కేటాయిస్తారని మేనిఫెస్టోలో పెట్టి కేవలం రూ. 11 వేల కోట్లు మాత్రమే కేటాయించి దీనిలో 10 శాతం మైనార్టీ సోదరులున్నారని తెలిపారు. మైనార్టీలకు మీరు రూ.3వేల కోట్లు ఇచ్చి ఉండొచ్చు కానీ రూ.3500 కోట్లు వారికి ఇచ్చి ఉంటే 46 శాతం ఉన్నటువంటి 56 శాతం మైనార్టీలని చెబుతున్నారు. 46 శాతం ఉన్నటువంటి హిందూ బీసీ సోదరులకు కేవలం రూ. 11 వేలు కోట్లు ఇవ్వడం మోసం కాదా అధ్యక్షా? మీరు చెప్పినట్లు రూ.20 వేల కోట్లు ఇస్తామని ఆ నిష్పత్తిలో ఇచ్చినా 16 నుండి 18 కోట్లు ఇవ్వవలసి వస్తోంది కాబట్టి హిందూ, బీసీ సోదరులను మోసం చేయడం కాదా! అని అడుగుతున్నాను.

లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్న సంగతి గురించి ఇరిగేషన్ శాఖా మంత్రిగారిని అడుగుతున్నాను. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెండింగ్లో ఉన్నటువంటి అనేకమైన ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, తక్కువ డబ్బుతో ఎక్కువ ఆయకట్టు వచ్చేవిధంగా పెండింగ్లో ఉన్న టెయిల్ఎండ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని స్వయంగా మంత్రిగారు

అనేకసార్లు చెప్పినప్పటికీ కొద్ది ప్రాజెక్టుల మీద దండిగా వేల కోట్ల రూపాయలు కేటాయించే అంశంలో మీరు చూపుతున్న శ్రద్ధ బడా కాంట్రాక్టర్ల కోసం మీరు పెట్టిన శ్రద్ధ ఈరోజు చిన్న కాంట్రాక్టర్లకు, టేలెండ్‌లో ఉన్నటువంటి చిన్న చిన్న వర్క్స్‌ను పూర్తి చేయడంలో ఎందుకు శ్రద్ధ చూపించడం లేదని అడుగుతున్నాను. మొన్న మెయింటనెన్స్ విషయంలో కూడా నారాయణపేట్, కొడంగల్ విషయంలో వేలకోట్ల రూపాయలు ఇచ్చినట్లుగా ఉత్తర తెలంగాణలో అనేక ప్యాకేజీలు ఉండి కేవలం అక్కడ వందల కోట్ల రూపాయలతో వేల ఎకరాలు ఆయకట్టు వచ్చే విధంగా ఉన్న ప్రాజెక్టులను మీరు విస్మరించడం వాస్తవం కాదా! అని అడుగుతున్నాను. సాగునీటి ఎద్దడిని కాలం తెచ్చిన ఎద్దడి కాదని ఇది ప్రభుత్వం తెచ్చుకున్న ఎద్దడిగా కనపడుతుంది. ఎందుకంటే చెరువుల క్రింద ఉన్న పంట పొలాలు సాగునీరు లేక ఎండిపోతున్నందున రైతులంతా రబీలో వరి సాగు చేసి తరువాత రైతు ఛైర్మన్ కమిషన్ కోదండరెడ్డిగారు వరి వేసుకోవద్దని చెప్పడం రైతులను పూర్తిగా విస్మరించడం కాదా! దేవాదుల మోటర్లు 40 రోజుల పాటు నడవకపోవడంతో అక్కడ ఉన్నటువంటి వేల ఎకరాల భూములు ఎండిపోతే 41 రోజుల తరువాత అక్కడికి మంత్రులు వెళ్లి దేవాదుల మోటర్లను మరమత్తు విషయంగా వెళ్లినప్పుడు, మీరు ఎండిపోయిన తరువాత నీరు ఇస్తే లాభం లేదని, అదంతా పశువులకు గడ్డిగా మారిపోయే పరిస్థితి ఏర్పడిన తరువాత ఈరోజు దేవాదులలో 41 రోజులు మోటర్లు చెడిపోయినా ఇప్పటివరకు మీరు శ్రద్ధ పెట్టలేదంటే మంత్రులు ఏ రకంగా పనిచేస్తున్నారో అర్థం అవుతుంది. పంటలు ఎండిపోయిన ప్రతి ఎకరాకు రూ. 20 వేలు ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

1.50 మ. కాంగ్రెస్ సర్కార్ మొత్తం కమీషన్ల మీద పెడుతున్న శ్రద్ధ పేద రైతులపై ఎందుకు పెట్టడం లేదని అడుగుతున్నాను. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ చుట్టుప్రక్కల ఉన్న భూములు కబ్జా ద్వారా బీఆర్ఎస్ లక్షల కోట్లు అవినీతికి పాల్పడిందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆరోపించిన రేవంత్ రెడ్డి గారు దీనిపై సమాధానమివ్వాలని మరొక్కసారి అడుగుతున్నాను. అంతేకాదు ఈరోజు ఇది కేవలం పైరవీల ప్రభుత్వంగా కనపడుతుంది గాని, సంక్షేమం చేస్తారనే చిన్న ఆశ కూడా ప్రజలకు లేదంటే ఏ విధంగా ఈ ప్రభుత్వం కొనసాగుతోంది తమద్వారా తెలుపుతున్నాను. హైకమాండ్‌కు కప్పం కట్టడానికి కేవలం మంత్రుల వసూళ్ళకు మాత్రమే ఈ ప్రభుత్వం నడుస్తుంది తప్ప, నిజంగా ఉద్యోగులకు వేల కోట్ల రూపాయలు ఈ సర్కార్ బాకీ పడింది. ఇటీవల ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, జేఏసీ నేతలు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారిని కలిసి దాదాపు రూ. 10 వేల కోట్లు బకాయి ఉందని, వెంటనే విడుదల చేయాలని కోరిదంటే, ఈ ప్రభుత్వం ఏ పరిస్థితిలో అర్థమవుతుంది. బడా కాంట్రాక్టర్ల బిల్లులకే మోక్షం తప్ప, చిన్న కాంట్రాక్టర్లకు, మాజీ సర్పంచ్‌లకు, ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగులో ఉన్న వాటి గురించి ఎక్కడా ఈ ప్రభుత్వం ఆలోచన చేయడం లేదు. అంతేకాకుండా జీహెచ్ఎంసీ వద్ద కాంట్రాక్టర్లకు రావలసిన రూ. 11 కోట్ల బిల్లులు చెల్లించాలని గత జనవరి 9న ప్రదర్శన చేసి, ఇద్దరు ఆత్మహత్యకు ప్రయత్నం చేయడమనేది చాలా బాధకరమని తెలుపుతున్నాను.

రైతు భరోసా కోసం చేసిన అప్పు.., దాదాపు రూ.40 వేల కోట్లు విలువైన భూములను దాచిపెట్టి, ఈ రోజు రూ.10 వేల కోట్లు తెచ్చి, రూ.9 వేల కోట్లు రైతులకు రైతు భరోసా ఇస్తామని ఇవ్వకుండా బడా కాంట్రాక్టర్లకు ఖర్చు పెట్టడం అంటే ఎంత బాధాకరమే ప్రభుత్వం సభను కూడా తప్పుదోవ పట్టించడమే అధ్యక్షా. అంతేకాకుండా ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం వద్ద నిధులు లేకపోగా, టీఐసీ ద్వారా హైదరాబాద్‌లో ఉన్న విలువైన భూములను, యూనివర్సిటీ భూములను అమ్మడానికి ప్రయత్నం చేయడం చాలా బాధాకరం అధ్యక్షా. అంతేకాకుండా బిల్లులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ ప్రభుత్వం ఇంత భారీ స్థాయిలో అవినీతి చేస్తుందని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే మాట్లాడుతున్నారంటే, ఏ పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం కొనసాగుతుందో ఒకసారి ఆలోచించాలి.

చివరగా, ఒక అంశం. తప్పుడు అంచనాలతో బడ్జెట్ సైజ్ పెంచారనే విషయం.., 2025-26 బడ్జెట్ అంచనాల మొత్తం రూ.3 లక్షల 4 వేల 965 కోట్లు. రెవెన్యూ వ్యయం రూ.2 లక్షల 26 వేల 982 కోట్లు, మూల ధనం కేవలం రూ. 36,400 కోట్లు. బడ్జెట్ రాష్ట్ర ఆదాయంలో రూ. 2 లక్షల 29 వేలలకు

పైగా చూపారు. 2024-25కు గానూ సవరించిన బడ్జెట్ చూసినట్లైతే, రూ.2 లక్షల 2 వేల కోట్లు చూపిస్తున్నారు. అంటే అక్కడ దాదాపుగా రూ.27 వేల కోట్ల రాబడి తగ్గిపోయింది. 2023-24లో కూడా ఏడాదికి వచ్చిన ఆదాయం లక్షా 69 వేల కోట్ల రూపాయలు. ఇప్పుడు కూడా దాదాపుగా దాదాపు 40,50 వేల కోట్లు తగ్గుతుందని గతంలో కూడా చెప్పాము, ఇప్పుడు కూడా చెబుతున్నాము. రెవెన్యూ తగ్గించి కేవలం బడ్జెట్ సైజ్ పెంచి గొప్పలకు పోయే ప్రయత్నం చేస్తున్నారు. (మైక్ కట్ చేయడం జరిగింది.) ఒక్కనిమిషం అధ్యక్షా. పూర్తి చేస్తాను.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- త్వరగా పూర్తి చేయండి.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, బీఆర్ఎస్ బాటలో కాంగ్రెస్ పార్టీ నడుస్తుందని జానారెడ్డి గారు మాటను నేను గుర్తుచేస్తున్నాను. గతంలో పదేళ్ళుగా బీఆర్ఎస్ సర్కార్ చేసిన తప్పిదాన్ని కాంగ్రెస్ సర్కార్ చేస్తుందని, కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉండగా, అప్పటి అధికారంలో బీఆర్ఎస్ ఇలాగే భారీ బడ్జెట్‌ను అసెంబ్లీలో పెట్టినప్పుడు అప్పటి ప్రతిపక్షనేత జానారెడ్డి గారు రాష్ట్రానికి వచ్చే సొంత ఆదాయం కేంద్రం నుండి వచ్చే నిధులు, అప్పులు చేయడానికి ఉన్న వెసులుబాటు అన్నింటిని సరిగా బేరిజు వేసుకోకుండా కేసీఆర్ సర్కార్ తప్పు చేసిందని చెప్పారు. బడ్జెట్ ఆశల పల్లకిలో ఊరేగించే మాదిరిగా ఉందని ప్రజలను భ్రమింప చేసినట్లుగా అప్పుడు చెప్పారు కదా అధ్యక్షా. ఇప్పుడు మీరు కూడా అదే బాటలో నడుస్తున్న మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. అంచనాల బడ్జెట్ వేల కోట్లకు కోతలు లేకుండా సవరించే బడ్జెట్ ఉంటుందా? ఈరోజు రివైజ్ ఎస్టిమెట్ లేకుండా మీ బడ్జెట్ ఉంటుందా? సవరించే బడ్జెట్ లేకుండా ఈ బడ్జెట్ ఉంటుందా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు సభకు తెలపాలని తమద్వారా కోరుతున్నాను.

మొన్న నేను అసెంబ్లీకి వచ్చేటప్పుడు పోలీసులు డీటెయిన్ చేసిన సంగతి నేను గుర్తు చేస్తున్నాను. ఇది పేజీ నంబర్ 274లో ఉంది. (referring to a book in his hands) ... Even a Member has not been arrested within the strict legal meaning of the term 'Arrest' but has detained by the Police for some time and necessary intimation to the Speaker has been held constitute technically a beach of privilege of the House.

Sir, it is unfortunate that the police have detained me while coming to Assembly and without informing to the Speaker they have detained me and put me in detention for more than 2 hours which we brought to the notice of the Speaker. So far, no action has been initiated against them. I request you to kindly look into this matter.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు మహేశ్వర్ రెడ్డి గారు చెప్పిన అంశం అసెంబ్లీ ప్రాంగణంలో జరగలేదు. అసెంబ్లీ గేట్ నంబర్- 3 అవతల జరిగిన సంఘటన ఇది. వారు స్పెసిఫై చేసిన రూల్ మనకు వర్తించదు. తప్పకుండా గౌరవ సభ్యులకు సంబంధించిన అంశం విషయంలో వారి గౌరవం ఏ విధంగా కాపాడాలో చూస్తాము కాని, స్పెసిఫిక్‌గా ఆ రూల్ ప్రకారం వారు లేవనెత్తిన అంశం మన పరిధిలో రాదు. ఎందుకంటే, మన అసెంబ్లీ ప్రాంగణంలోకి వచ్చే అంశం కాదని గౌరవ సభ్యులకు తమ ద్వారా తెలుపుతున్నాను.

మిస్టర్ ప్యానల్ స్పీకర్:- వారు ఏమన్నారంటే, గౌరవ సభ్యుల పట్ల..,,

SRI ALLETI MAHESHWAR REDDY:- Unfortunately, the police brought me in their jeep to the Assembly. Sir, It was so unfortunate I was brought into the premises of the Assembly in a Police Jeep which is unconstitutional against our procedures. I think it is not in your notice that they brought me in the Police Jeep. And the second issue, if they have detained me, let them give a notice in detail and let the issue be informed to our Hon'ble Speaker.

Especially a major issue in my Constituency ..దీనిలోనే మాట్లాడదామని అనుకున్నాను. We accept Sir మేము సాగతిస్తున్నాము. గత ప్రభుత్వంలో ఒక పామాయిల్ ఫ్యాక్టరీ మంజూరైనప్పుడు గత ప్రభుత్వంలో ఉన్న మంత్రి గారు 40 ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక లిమిటెడ్ కంపెనీకి ఇచ్చారు. వారు ఇవ్వడంతో దాదాపు 4 సంవత్సరాల నుండి అక్కడ ఫ్యాక్టరీ కట్టకుండా ఇప్పుడు

కడదామని వస్తే, ఇచ్చిన ల్యాండ్.. Joint Inspection Committee was constituted to identify that land and to see the feasibility of the land. Unfortunately, the Joint Inspection Committee has mentioned that since the land is the part of Godavari River itself, the land is just in a distance of 100 mts. from the downstream flow of the Earth Dam of SRSP. Any construction activity in this area will lead to further increase in seepage and it may lead to piping action underneath the left Earth Dam. The huge quantity of 90 TMC of water will be stored in SRSP Reservoir, any disturbance to the ground strata due to the industrial construction activity in the located land may lead to the catastrophic failure causing downstream induction thereby posing such a huge life and property loss. Any construction activity in this island portion will obstruct the free flow of flood water as a entire proposed land will be under submarines of design discharge of 16 lakh cusecs of SRPC spill way. Sir, this has been given during the early Government in 2024, October 16th. Sir, in spite of this, there is a .....

2.00 మ. అక్కడ నేచురల్‌గా ఫామ్ అయిన కుంట ఏర్పడింది. అక్కడ దాదాపు 50,60 మొసళ్ళు దానిలో పెరిగాయి. అది ఎట్లా జమ అయిందో జమ అయింది. అక్కడ ఒక వైపు మొసళ్ళు ఉన్నాయి, దీన్ని అంటుకొని అప్పటి మంత్రిగారు ఏమి ఆశపడ్డారో తెలియదు ఆయన భూమి పక్కన ఇప్పించుకోవాలనుకున్నారు, ఇప్పించుకున్నారు. దానికి మాకు objection లేదు. నేను ఏమంటున్నాంటే, ఒక లిమిటెడ్ కంపెనీకి సంబంధించి అక్కడ ఒక ఆయిల్ ప్రెస్సింగ్ యూనిట్ వేసుకోవాలనుకుంటే, not at the cost of the project అధ్యక్షా. ఒక పదహారు లక్షల ఎకరాల ఆయకట్టు ఉన్న ప్రాజెక్టు సేఫ్టీకే ఇబ్బంది ఉన్న ఏరియాని ఎందుకు ఎంచుకుని.. అక్కడ ఇంత కాలం అధికారుల మీద ప్రెషర్ పెట్టి వ్యవసాయ శాఖ మంత్రి గారు ప్రయత్నం చేస్తున్నారో నాకు తెలియడం లేదు. మంత్రి గారికి ఏమన్నా పర్సనల్ ఇంట్రస్ట్ ఉంటే ఇంకొక ల్యాండ్ allocation చేయించుకోండి అధ్యక్షా. ఇంకొటి అధ్యక్షా, అక్కడ ఉన్నటువంటిది మేము స్వాగతిస్తున్నాము అధ్యక్షా, అక్కడ ఉన్న పామాయిల్ రైతులకు అన్యాయం జరగకుండా వెంటనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. వెంటనే alternate land లో ఆ ప్రాజెక్టు నిర్మాణం చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI (FLOOR LEADER - AIMIM):- Hon'ble Panel Speaker Sir, I take the opportunity to participate in the General Discussion on the State Budget for the year 2025-26. Sir, I compliment the Deputy Chief Minister, Janab Bhatti Vikramarka saheb for presenting the 3rd Budget of the Congress Government including Vote on Account Budget in the State. Sir, this is a historic Budget as the projected expenditure of Rs. 3,04,965 crores crosses the Rs.3 lakh crore mark for the first time in the State of Telangana. Sir, it is also a historic Budget with the projected fiscal deficit I would say of Rs. 54,010 crores which is poised to set an all time record. It is historic too as the State public debt is projected to cross Rs. 5 lakh crore mark and end up at Rs. 5,04,814 crores at the close of 2025-26 financial year Sir. Refreshingly, this time the Finance Minister saheb's marathon Budget Speech is on a positive note and it does not talk about the act of omission and commission of the earlier BRS Government that ruled the State for almost a decade. However, a glaring omission in the 72 page Telugu speech which was read out 108 minutes by the Finance Minister saheb, is the absence of any critical reference to the Central Government on record Sir. Though the Chief Minister saheb and other Ministers have been frequently highlighting the injustice done to the Telangana more so in the last 15 months of the Congress Government. Just now, we were seeing that our colleague BJP Member was criticizing the State Government so much in his speech, but when we see Bhatti saheb's speech, he has not told a single word about the injustice of the Central Government and about the right of Telangana which is being denied. He has not spoken anything about it.

(Interruptions from the Hon'ble Members belonging to the BJP.)

I will tell you and give you the details. Sir, before I go into the specifics of the Budget for the year 2025-26, I would like to speak on a few

related issues. Sir, the first is that I was elected as an MLA for the first time in 1999. In my 26 years of experience as a Member of this House firstly in united Andhra Pradesh and then in Telangana State, I have seen as many as 26 Annual Budgets apart from several Vote on Account Budgets being presented by successive Finance Ministers under the TDP, Congress, TRS/BRS, Congress regimes. Sir, when I came to the House initially, it was then the TDP Government led by Mr. Chandrababu Naidu. Thereafter it was the Congress Government and the Chief Ministers, Dr. Y.S. Rajasekhara Reddy, Janab Rosaiah saheb and Mr. N. Kiran Kumar Reddy saheb followed by a brief spell of President's Rule in 2014 in united Andhra Pradesh. Sir, after the formation of Telangana State in June, 2014 it was TRS/BRS Government led by Janab KCR saheb for almost 10 years and now the Congress Government under Revanth Reddy saheb. All the successive Governments, the Chief Ministers, the Finance Ministers and the Opposition Leaders and also all the Floor Leaders made a sincere effort to ensure all round development of the State and the welfare of the sections of the people Sir. Sir, the reason why I am mentioning that all the successive Governments, all the then Chief Ministers, the Finance Ministers, the Leaders of the Opposition, the reason is that the State has grown, there has been an effort and it has been the hard work of all the political parties, all the Governments, all the Chief Ministers and all the good criticisms of the then Opposition Leaders also has been the reason for the growth of the State. Sir, now I stand here, yes Sir, as being a part of the opposition, I think it is my democratic right and everybody's democratic right and I should be criticizing the wrongdoings and the doings which are not in favour of the State and the people of the State. So that is what I have been doing and other political parties have been doing Sir. Sir, the successive Finance Ministers who presented the State Budget including Mr. Yanamala Rama Krishnudu, when I was first elected, Mr. Rama Krishnudu saheb was there as the Finance Minister when the TDP was ruling, then Rosaiah saheb, he has a record of presenting the Budget. He has the longest record Sir. Then Anam Ramnarayana Reddy saheb during the Congress regime in the united Andhra Pradesh and then again Eatala Rajendar saheb and Janab Harish Rao saheb during the TRS/BRS rule after the formation of Telangana State. So, when I first got elected to this House in 1999, the State Budget of Andhra Pradesh for the year 2000-01 presented in March, 2000 had projected the total expenditure of Rs.32,667 crores Sir. Sir, now we can imagine that at that time the Budget was of Rs.32,667 crores and now we have crossed the Budget of Rs. 3 lakh crores only in the State of Telangana. Sir, I am talking about the then Andhra Pradesh. Today if we have to take into consideration the Budgets of both Andhra Pradesh and Telangana, it is costing Rs.6 lakhs crores. Sir, we are standing here, we are criticizing and we are saying about the Budget, but at the same time, if today Telangana State Budget has crossed Rs.3 lakh crore and Andhra Pradesh again Rs.3,22,359 crores, I think and feel that at least it is my moral responsibility to remember all the Leaders who have served the State, let it be anybody because they have served the State, they have been part of the growth of the State and their decisions have brought the State to this level where I would say and we proudly say that Rs.3 lakh crores is our Budget Sir and Rs.6 lakh crores is the total Budget of Andhra Pradesh and Telangana. So, everybody has done the work, whether it may be Dr.Marri Chenna Reddy saheb, Sri Kasu Brahmananda Reddy saheb, Sri Neelam Sanjeeviah saheb, Sri NTR saheb, Sri Kotla Vijaya Bhaskara Reddy saheb, Sri Janardhan Reddy saheb, Dr.Y.S.Rajasekhara Reddy saheb, Sri N.Chandrababu Naidu or Sri KCR saheb after the formation of Telangana and today's Sri Revanth Reddy saheb of the Congress Government, everyone has done the work including the Leaders of the Opposition and the Floor Leaders of those days. So, I would like to remember all of them for contributing with their criticism, and with their progressive approach. We should proudly stand here and say that 'Yes, our State is growing'. And in fact, the State is

growing Sir. Sir, we had great Leaders and after bifurcation, the Telangana Budget for the year 2014-15 projected an expenditure of Rs.1,00,638 crores and the residuary Andhra Pradesh Budget for the year 2014-15 was Rs.1,11,824 then Sir. Now for the next financial year 2025-26, the Andhra Pradesh Government has presented the State Budget with projected expenditure of Rs.3,22,359 crores and Telangana Government has presented the Budget with projected expenditure of Rs.3,04,965 crores. The Budget size of two States of Andhra Pradesh and Telangana is Rs. 6,27,324 crores Sir.

2.10 మ. The reason why I am saying this is that when we go out to attend some functions, it may be that the people show us their respect since we are in power, but we also listen to the words of some people who say: "No, we don't want to invite the politicians". I do not know why those people do not have so much of regard or respect for the politicians. And if the politicians are respected, it is only because of the power which they are holding. I would like to say to the people who say: "What are the politicians doing?" This is what the politicians are doing. Like I am standing here for the last 26 years Sir. Right from Rs. 32,000 Budget at that time, we have grown to Rs. 6,27,324 crores for Andhra Pradesh and Telangana today. This is the wonderful work what all the politicians, all the ruling parties, all the Leaders of the Opposition and all the Floor Leaders have contributed to the progress and the development of the State, and that is why we are standing here. This is what the politicians do, and with this I would also like to appeal to all the youngsters to kindly join the politics. We need educated and learned people so that the State can go forward and progress more. More learned people can come into the politics. I mean if one feels that we the Leaders are not good enough and not doing the good enough work, I would say that yes, please come, take our Chairs and take our place and lead the State towards progress.

Sir, going further ahead, the Central Government has been quite sympathetic to the fiscal needs of Andhra Pradesh by liberally releasing the higher quantum of Central funds by way of share in Central Taxes and Grants-in-Aid right from 2014-15 onwards. When it comes to Telangana the Central Government has been tight fisted denying due share to the State in the release of the Central Funds consisting of shares, Central Taxes and Grants-in-Aid. To cite the latest instance, the Andhra Pradesh Budget for the year 2025-26 projected share of Central Taxes at Rs. 57,566 Crores and the Central Grants-in-Aid at Rs. 32,284 Crores making a total Central Resource Transfer of Rs. 89,850 Crores. My learned friend is asking me about this.

గంటలలోపు డబ్బులిస్తే , ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్నడూ లేని విధంగా 5కేజీలు, 10కేజీలు, 15 కేజీలు, 20 కేజీలు రైతుల వడ్లకు కటింగ్ పెట్టించి ముంచిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిది. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రేవంత్‌రెడ్డిగారి నాయకత్వంలో ఉత్తమ్ కుమార్ రెడ్డిగారి పర్యవేక్షణలో పారదర్శకంగా ఇటు వడ్ల కటింగ్ లేకుండా అటు బోనస్‌ను ఇచ్చి సౌకర్యవంతమైన పరిపాలనను అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని చెప్పవచ్చు. వారికి కండ్లు ఉండి చూడలేక, చెవులుండి వినలేక ఒక్క నిజాన్ని వంద అబద్ధాలుగా, అనేక రకాలుగా చెప్పి, చెప్పి , చెప్పి అబద్ధం అనేటట్లుగా మీరు ప్రయత్నం చేస్తున్నారు. మీ గ్రామాలలో, మీ నియోజక వర్గాలలో ఎంతమందికి రైతు రుణ మాఫీ జరిగిందని భట్టి విక్రమార్కగారు మొన్న ఇదే వేదికమీద నుండి మిమ్మల్ని మైకులో అడిగినప్పటికీ మీకు ఇంక కూడా నిజమనిపించడం లేదంటే మీరు ఇంకా అబద్ధాలను, సత్యదూరాలను చెప్పడమే అలవాటైంది.

ఇవేకాకుండా విద్యుత్తు విషయానికి వస్తే, మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కరెంట్ పోయిందనే విధంగా ప్రయత్నం చేసినప్పటికీ మిమ్మల్ని, మీ మాటలను రైతులెవ్వరు నమ్మే పరిస్థితిలో లేరు. గత ఉద్యమ సమయంలో అబద్ధాలు చెప్పి ప్రజలను చెప్పే ప్రయత్నం చేసారో నేడు అబద్ధాలు, సత్యదూరమైన మాటలు, ఒక నిజాన్ని చెప్పి, వందసార్లు చెప్పే చెప్పే మాట్లాడిందే మాట్లాడి చెప్పిందే చెప్పి, అదే ప్రయత్నాన్ని నేడు కూడా కొనసాగిస్తున్నారు. ఉచిత కరెంట్‌ను ఇచ్చారు అంటే అది కాంగ్రెస్ పార్టీనే. వారు తీసుకొచ్చిన పథకమది, మీకు సంబంధించినది కాదు. మా పథకాన్ని మీరు కాపీ కొట్టి మేము ఉచితంగా ఇచ్చామంటే నమ్మడానికి ఇక్కడ రైతులు లేరు. మీకన్నా ముందే ఈ దేశంలో 28 రాష్ట్రాలు ఉన్నప్పుడు తెలంగాణ రాకమునుపు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారి ఈ దేశంలోనే రైతులకు ఉచిత కరెంట్‌ను ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, ఆనాటి రాజశేఖర్ రెడ్డిగారి కాంగ్రెస్ ప్రభుత్వం. అదే విధంగా రైతులకు ఉచిత విద్యుత్తును ఇవ్వడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ. 11,500 కోట్లను వీరి కోసం ఖర్చు పెడుతుంది. అదే విధంగా పేదల విషయానికి వస్తే, ఆనాడు మీరు గ్రామాలలో ఒక్క బుగ్గ, ఒక్క ఫ్యాన్ ఉంటే సుమారుగా రూ. 350 కరెంట్ బిల్లు, రెండు ఫ్యాన్లు, ఒక బుగ్గ, ఒక ట్యూబ్‌లైట్ రూ. 450 కరెంటు బిల్లులు, ప్రతి సంవత్సరం ఏసీడీ ఛార్జీలని దాదాపు రూ. 5000 వరకు ఇంటింటికీ వసూలు చేసేవారు కట్టని పక్షంలో సర్వీసు కట్ చేసేవారు.

ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు ఏ దళితుల మీద కేసులు కాలేదు, దళితుల సర్వీసు వైర్లు కట్ చేయలేదు, దళితులను జైళ్లల్లో పెట్టలేదు. మీ ప్రభుత్వం పాలనలో దళితుల ఇండ్లమీద దాడులు, సర్వీసు వైర్లు కట్ చేశారు. ఎస్సీ కాలనీలను బకాయిలు కట్టడం లేదని 4,5,6 రోజులు ఇకట్లో ఉంచారు. అటువంటి పేదల కష్టాలను, ఇబ్బందులను చూసి ఆనాడు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు 200 యూనిట్ల కరెంట్‌ను ఉచితంగా ఇస్తామన్న మాట ప్రకారం 50 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్తును ప్రభుత్వం ఇవ్వడం జరుగుతోంది.

3.20 సా. ఈ రాష్ట్రంలో 50 లక్షల మందికి ఉచిత కరెంటు సఫరా అవుతోంది. దీనితోపాటు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వసూలు చేసన డిపాజిట్ ఏసీడీ ఛార్జీలను మాఫీ చేయడం జరిగింది. 500 వందల యూనిట్ల లోపు ఉన్న ఏసీడీ ఛార్జీలను ఈ ప్రభుత్వం నిలిపివేయడం జరిగింది. దీనితో ఈ ప్రభుత్వం కొంతవరకు పేదవర్గాలకు, ఉన్నత వర్గాలకు చేయూతనివ్వడమే కాకుండా పెద్ద ఎత్తున అనేక కార్యక్రమాలు చేస్తోంది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తుకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. వీటితోపాటు పౌరసరఫరాలకు సంబంధించి గత ప్రభుత్వాల పదేళ్ళ ప్రభుత్వ పాలనలో ఏ గ్రామంలో గానీ, పట్టణాల్లో గానీ పేదలకు ఎక్కడా కూడా రేషన్ కార్డులివ్వలేదు.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి (మైక్ లేకుండా) మేము రేషన్ కార్డులు ఇచ్చాము. అబద్ధాలు చెప్పకండి.

శ్రీ చింతకుంట విజయరమణారావు:- అబద్ధాలు ఆడడంలో మీ పార్టీ పుట్టడమే అబద్ధాలతో పుట్టింది.

అబద్ధాలడడంలో మిమ్మిల్ని మించి ఈ దేశంలో, రాష్ట్రంలో ఇంకెవరూ లేరు. అబద్ధాలకు కేర్ ఆఫ్ అడ్రస్ బీఆర్ఎస్ పార్టీ అని తెలుపుతున్నాను. అది మీకు పేటెంట్ హక్కు. ఈ రాష్ట్రంలో మీరు అబద్ధాలాడినట్లు ఇంకెవరూ ఆడరు. ఏ గ్రామానికి వెళ్ళి అడిగినా ప్రజలు చెబుతారు. అబద్ధం ఎంత బ్రహ్మాండంగా ఎంత మంచిగా అరటిపండు తోలు ఒలిచి చెప్పినట్లుగా మీకు చెప్పే శక్తి ఉండాలి.

(ఈసందర్భంగా గౌరవ సభ్యులు శ్రీ టి. హరీష్ రావు గారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ గురించి చెప్పాలని మైక్ ఇవ్వాలని కోరడం జరిగింది.)

అదేవిధంగా అధ్యక్షా, నేను మాట్లాడిన తరువాత మైకు ఇవ్వండి అభ్యంతరం లేదు. గత పదేళ్ళ కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా అందించకుండా రాక్షస పాలనను బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించింది. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ప్రజాపాలన కార్యక్రమం పెట్టి..,

(మైక్ కట్ చేయడం జరిగింది.)

మిస్టర్ స్పీకర్:- ఒక్క నిమిషం.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, నేను ఏమి ఆరోపణలు చేయట్లేదు. హౌజ్ రికార్డు సెట్‌రైట్ చేసే ప్రయత్నమే.., బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని గౌరవ సభ్యులు విజయ రమణారావు గారు మాట్లాడారు. నేను వారికి తెలవక చెప్పలేదని అనుకుంటున్నాను. వారికి తెలిసి తప్పు చెప్పారని అనుకోవడం లేదు. I want to set the record. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొత్తం 6 లక్షల 47 వేల 479 రేషన్ కార్డులివ్వడం జరిగింది. ఈ రేషన్ కార్డుల క్రింద 20 లక్షల 69 వేల 33 మంది కొత్త సభ్యులను చేర్చడం జరిగింది. ఒక్కటి కూడా ఇవ్వలేదని వారు మాట్లాడటం కరెక్టు కాదు. ఈయర్ వైజ్‌గా నా దగ్గర వివరాలున్నాయి. నేను అందులోకి పోవట్లేదు.

ఇందాక గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక రూపాయి ఖర్చు పెట్టలేదు, పట్టించుకోలేదని అన్నారు. ఇది పూర్తిగా సత్యదూరమైనది. మహబూబ్‌నగర్ జిల్లాలో నేను నీటిపారుదల శాఖా మంత్రిగా ప్రాజెక్టుల దగ్గరికి వెళ్ళి, నిద్ర చేసి రూ. 4 వేల కోట్లు కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ మీద ఖర్చు పెట్టి పది లక్షల ఎకరాల కొత్త ఆయాకట్టును పాలమూరు జిల్లాలో బీఆర్ఎస్ హయాంలో తేవడం జరిగింది.

వారు చెప్పిన మూడవ పాయింట్ అధ్యక్షా. సుందిళ్ళ, అన్నారం ఉంచాలా, కూల్చాలా? అనేది ఎన్‌డీఎస్‌ఏ వారు చెప్పాలన్నారు. నిన్న గాకమొన్న అసెంబ్లీలో, కౌన్సిల్‌లో గౌరవ ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ, సుందిళ్ళ, అన్నారం బ్యారేజ్ సేఫ్‌గా ఉందని, అక్కడ ఎటువంటి ఇబ్బంది లేదని గౌరవ మంత్రి గారే సమాధానమిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందనే తప్పుడు ప్రచారం చేయకూడదు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే 3 బ్యారేజీలు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంప్‌హౌజ్‌లు, 16 రిజర్వాయర్లు, 203 కి.మీ. టన్నెల్, 1,531 కి.మీ., గ్రావిటీ కెనాల్స్ వంటివన్నీ బాగున్నాయి. మేడిగడ్డ బ్యారేజీలో 7 బ్లాకుల్లో ఒక బ్లాక్‌లో ఒక పిల్లర్ మాత్రమే కుంగింది. ఇంత మాత్రాన కాళేశ్వరం కూలిందని దుష్ప్రచారం చేయడం, మా మీద కోపంతో చేయడం కాదు, ఇది రాష్ట్రానికినష్టం జరుగుతుంది. ఇటువంటి దుష్ప్రచారం మానుకోవాలని, సభ రికార్డును సెట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు కాళేశ్వరం ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ, ఒక పిల్లర్ కుంగిపోయిందని అన్నారు. ఒక కోటి రూపాయలు ఖర్చు పెట్టి పెద్ద ఇల్లు కట్టిన తర్వాత ఒక పిల్లర్ కూలిపోతే ఆ ఇల్లు పనికిరాదు. మిరు కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ దగ్గర ఒకటో, రెండో పిల్లర్లు కూలిపోయాయని వారే ఒప్పుకుంటున్నారు. ప్రత్యక్షంగా చూసిన పరిస్థితుల్లో అక్కడ నీళ్ళు నిలవచేసే పరిస్థితి లేదు. అక్కడ ఇన్ని బ్యారేజీలున్నాయి కాబట్టి, ఎటువంటి ప్రమాదం లేదని, దానికి సంబంధించిన అమౌంట్ గురించి చెబితే బాగుండేది. సభ ద్వారా తప్పుడు సమాచారం వెళ్ళకూడదు కాబట్టి చెబుతున్నాను. కాళేశ్వరం ప్రాజెక్టు సంబంధించి సాంకేతిక నిపుణులు ఇచ్చిన సమాచారం ప్రకారమే మొత్తం ఆనకట్టల వంటి సమస్యల్లో వాటర్ ఎక్కడ నిలవ కావాలో

దాని దగ్గరే జరిగింది. దానిని కడితే ఎటువంటి ఇబ్బంది ఏర్పడుతుందో సంబంధిత మంత్రి గారు చెప్తారు కాని, ఒక పెద్ద భవంతిలో పిల్లర్ కూలిపోతే ఆ భవంతి ఉంటుందా అధ్యక్షా? తమరికి తెలియనిది ఏముంది. దానిని కరెక్ట్ చేసుకుంటే బాగుంటుందని ఈ సందర్భంగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ చింతకుంట విజయరమణారావు:- అధ్యక్షా, హరీష్ రావు గారు చెప్పినట్లు కాళేశ్వరం ప్రాజెక్టుకు నబ్‌స్టేషన్లు, 3 చెక్‌డ్యాంలు, రిజర్వాయరు వంటివన్నీ చేసి టూరిస్ట్ ప్లేస్‌లాగా పెట్టి ఆసియా ఖండంలోనే అంతపెద్ద టూరిజం ప్లేస్ లేదని బస్సులుపెట్టి, భోజనాలు పెట్టి వేలాది మంది రైతులను తీసుకెళ్ళి వారిని భ్రమలో ఉంచి ఇదొక అద్భుతమని.., నాకు ఛానల్ పేరు గుర్తుకురావడం లేదు. ఆ ఛానల్‌లో కూడా చూపించారు. మీరు కట్టింది నిజమే, అది కూలింది కూడా నిజమే. దానికంటే ముందు శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్‌ను కట్టించింది కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం. 5 లక్షల 40 వేల ఎకరాల ఆయాకట్టుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నీళ్ళు ఇచ్చింది. ఇప్పుడు కూడా అవే నీళ్ళతో మా రైతులు బ్రతుకుతున్నారు. లోయర్‌మానేరు డ్యాంకు నీళ్ళు ఎక్కడి నుండి తీసుకెళ్ళారు. అక్కడి నుండి వరంగల్‌కు పోతున్నాయి. కొత్తగా ఎక్కడి నుండో పోలేదు కదా. మేము అన్నది ఏమిటి? మా పార్టీలో ఇంజనీర్లు లేరు, మా ముఖ్యమంత్రి ఇంజనీర్ కాదు, మా మంత్రులు ఇంజనీర్లు కాదు. సెంట్రల్ నేషనల్ స్టేట్ డ్యాం అథారిటీ వాళ్ళు ఇస్తే, ఆ రిపోర్టు ప్రకారం చేస్తామని చెప్పి మా ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చెప్పారు. వారు మండలిలో చెప్పారని మీరు మాట్లాడుతున్నారు. మేము చెప్పిన విషయాలే ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చెప్పారు. మా జిల్లా రివ్యూ మీటింగ్‌లో కాళేశ్వరం సంగతి ఏంటి అని అడిగితే, మనం ఇంజనీర్లు కాదు విజయ రమణా రావు గారు డ్యాం సేఫ్టీ అథారిటీ వాళ్ళు రిపోర్టు ప్రకారం చేస్తామన్నారు. మేము ముఖ్యమంత్రి గారిని స్వయంగా కలిశాము. వారు రిపోర్టు ఇవ్వగానే దానిని తీసేసి కట్టాలా? లేకపోతే దాని నిర్మించాలా అనేది వారిచ్చే రిపోర్టు మీద ఆధారపడి ఉంటుంది. ఒకటే పిల్లర్ కుంగిందని, అది తీసి కడితే అయిపోతుందని మాజీ మంత్రి గారు చెబుతున్నారు. మేము మీ లెక్క తప్పు చేయడం కోసం లక్షల కోట్లను తీసి గోదావరిలో పారేయడం వంటివి ఈ ప్రభుత్వం చేయదు. రైతుల సొమ్మును రాళ్ళపాలు, నీళ్ళపాలు చేయడం కోసమో ఈ ప్రభుత్వం లేదు. ఈ ప్రభుత్వం రైతుల కోసమే ఉంది. ఆనాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మీ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పుడు దాదాపు రూ.60 వేల కోట్ల అప్పు ఉంది. ఈనాడు మీరు మాకు అధికారం ఇచ్చినప్పుడు ఏడున్నర లక్షల కోట్ల రూపాయల అప్పు ఉంది. అంటే, పదేళ్ళ ప్రభుత్వ హయంలో మీరు చేసిన అప్పుల కథ ఈ విధంగా ఉంది. మీరు చేసిన విధ్వంసానికి ఈరోజు మేము అప్పు చేసే పరిస్థితిని తీసుకొచ్చారు. మీరు దాదాపు రూ.80 నుండి 90 వేల కోట్లు బకాయిలు పెట్టిపోతే, అప్పు తీసుకొచ్చి అసలు, దానికి వడ్డీ ఈ ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇంతమంచి కార్యక్రమాలు చేస్తూంటే, అభినందించాల్సింది పోయి, ప్రతిపక్ష నాయకులు అసెంబ్లీకి రారు, మీరు మంచి సూచన ఇవ్వరు. మాట్లాడితే ప్రభుత్వంపై బురదజల్లె ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వాన్ని బద్నాం చేయడం, ముఖ్యమంత్రి గారు అట్లా, భట్టి విక్రమార్క గారు ఇట్లా, మంత్రి వర్గం ఇట్లా అని చెప్పి మీ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. గడిచిన పదేళ్ళ కాలంలో నాకు తెలిసి ఎక్కడ బై ఎలక్షన్ అయితే, అక్కడ రేషన్ కార్డులిచ్చారు. ఎక్కడ బై ఎలక్షన్ అయితే, అక్కడ కొత్త పింఛన్లు ఇవ్వడం, ఎక్కడ బై ఎలక్షన్ అయితే, అక్కడ కొత్త కొత్త శాంక్షన్లు, కొత్త కొత్త పథకాలు, మీ ఆలోచన, ధ్యాస, మీ చూపు మొత్తం బై ఎలక్షన్ మీదనే ఉంది. బై ఎలక్షన్‌లో గెలవాలి, ఆ ఎలక్షన్‌లో గెలిచామని అనిపించుకోవాలి. అదే తప్ప, మీరు పది సంవత్సరాల్లో వేరే కథే చేయలేదు. ఎక్కడైనా ఒక నాయకుడు ఉంటే, వారిని ఏ విధంగా నిర్వీర్యం చేయాలి. ప్రతిపక్ష పార్టీనీ ఎట్లా ఖతం చేయాలే అనే ఆలోచన తప్ప, ఫోన్ ట్యాంపరింగ్, ఆ నాయకుడు ఎటు పోతున్నారు, ఎక్కడున్నారు ఇదే ప్రయత్నం చేశారు తప్ప, ఈ రాష్ట్రానికి మంచి చేద్దాము, ప్రజలకు మేలు చేద్దామని, రైతులకు న్యాయం చేద్దామనే దాఖలాలు లేవు.

3.30 సా. అదేవిధంగా, రేషన్ కార్డులకు సంబంధించి వారి లెక్క అది, నా లెక్క నేను కూడా 24 గంటలు గ్రామాల్లోనే ఉంటాను. నేను హైదరాబాద్‌లో ఒక్కరోజు ఉంటే ఆరు రోజులు మా నియోజకవర్గంలో ఉంటాను. మా నియోజకవర్గంలో ఉప

ఎన్నికలు రాలేదు కాబట్టి మా దగ్గర ఇవ్వనట్టు ఉన్నారు. మా దగ్గరనైతే ఎక్కడా ఇచ్చిన ఆనవాళ్ళు లేవు, దాఖలాలు లేవు. మొన్న రేషన్ కార్డులకు ప్రజాపాలన ద్వారా దరఖాస్తులు తీసుకొని, దానికన్నా ముందు మీ-సేవా సెంటర్ ద్వారా, దాని కన్నా ముందు కలెక్టర్ల ద్వారా వచ్చినటువంటి దరఖాస్తులు క్రోడీకరించి మరి రాష్ట్రంలో ప్రతి గ్రామంలో, ప్రతి ప్రాంతంలో, ఎంత మంది అర్హులుంటే అంత మందికి రేషన్ కార్డు ఇవ్వాలని మరి ప్రభుత్వం నిర్ణయించుకోవడం జరిగింది.

అంత బ్రహ్మాండంగా రేషన్ కార్డులిచ్చి, రాబోయే ఉగాది నుండి లేకపోతే నేను డేట్ చెప్పను కానీ, మరేదో ఒక డేట్ నుండి సన్న బియ్యం ఇచ్చే ఆలోచన కూడా ఇవాళ ప్రభుత్వం చేస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కానీ, ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు కానీ చేసేటటువంటి కార్యక్రమం చేస్తున్నారు. పక్కన నున్న మావాళ్ళు డేట్ చెప్తున్నారు కానీ నేను డేట్ చెప్పను. అది నా బాధ్యత కాదు. అది ముఖ్యమంత్రి గారు చెప్తారు, సంబంధిత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు చెప్తారు. అది వాళ్ళ ఆలోచన. నాది కాదు డేట్ చెప్పే ఆలోచన. అదేవిధంగా, రేషన్ కార్డులతోబాటు ప్రజలకు సంబంధించి గత ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం ఇస్తామని చెప్పి మేనిఫెస్టోలో పెట్టుకుంది. కానీ ఇవ్వలేదు, మోసం చేసింది. సన్న బియ్యం ఇవ్వలేదు. మరి గతంలో కూడా మనం రేషన్‌లో దొడ్డు బియ్యం ఇచ్చిన నాడు, ఆనాడు కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పలేదు. రేషన్ బియ్యం ఇస్తాము, దొడ్డు బియ్యం ఇస్తామని చెప్పలేదు. కానీ ఎక్కడా కూడా మనం ఆనాడు దొడ్డి దారిన బియ్యం అమ్ముకున్న చరిత్ర లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత గత పది సంవత్సరాల్లో మొత్తం రేషన్ షాపుల నుంచి, పక్క రాష్ట్రాలకు మన దొడ్డు బియ్యం రీసైక్లింగ్ అయింది. దాన్ని అరికట్టేటటువంటి ప్రయత్నం చేయలేదు. ఇవాళ మొత్తం రేషన్ వ్యవస్థనే పూర్తిగా నిర్వీర్యం చేయడం జరిగింది.

అంతే కాకుండా, ఆరోగ్య శాఖకు సంబంధించి ఈరోజు పెద్దఎత్తున నిధులు కేటాయించడం జరిగింది.

(బీఆర్ఎస్ సభ్యులు.. మా మీద ఎన్ని రోజులు ఏడుస్తారు ..అని అన్నారు.)

కరెక్టే గానీ, మరి పది సంవత్సరాల్లో అసెంబ్లీలో లేను కానీ, నేను చూసినప్పుడు మాత్రం అసెంబ్లీలో ఎవరిని మాట్లాడనివ్వలేదు. మొత్తం ప్రతిపక్ష పాత్ర మీరే, అధికారపక్ష పాత్ర మీరే. ఇవాళ అందరికీ ఈ ప్రభుత్వంలో మాట్లాడే స్వేచ్ఛ వచ్చింది. ఇవాళ అందరూ మాట్లాడగలుగుతున్నారు. ప్రతిపక్ష శాసనసభ్యునికి కూడా పది నిమిషాలు టైం తీసుకొని మాట్లాడే వరిస్థితి ప్రతిపక్ష పార్టీలకు వచ్చిందంటే అది కాంగ్రెస్ పార్టీ గొప్పతనం. అది మీరు గుర్తు పెట్టుకోవాలి.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఇవాళ ప్రతిపక్షమే ఉండవద్దు, ప్రతిపక్ష పార్టీనే ఉండవద్దు, ఈ ఇరవై సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని ఏలాలి, మొత్తం ఏకఛత్రాధిపత్యంగా మేము, కుటుంబమే ఉండాలని చెప్పి ఏదైతే ప్రయత్నం చేశారో దానికి ఈ రాష్ట్ర ప్రజానీకం ఇవాళ చరమగీతం పాడింది. అది మీరు ఫస్ట్ గుర్తు పెట్టుకోవాలి.

అదేవిధంగా, మరి ఈరోజు బడ్జెట్‌లో వైద్య రంగానికి కూడా పెద్దఎత్తున నిధులు కేటాయించడం జరిగింది. ప్రతిపక్ష నాయకులు ఈ అంశం మీద మాట్లాడుతూ, వైద్య రంగం నిర్వీర్యం చేశారు, అసలు వైద్య రంగానికి నిధులే లేవు, మరి ఏవి లేవని చెప్పి పెద్ద పెద్ద మాటలు మాట్లాడారు. కానీ అలా ఏమి లేదు. ఆరోగ్యశ్రీని కూడా చాలా తక్కువ చేసి మాట్లాడారు. ఈ రోజు మీరు మాట్లాడినప్పుడు చెప్పారు, ప్రభుత్వంలో ఉండి మీరు మేము చేసిన దాన్ని తక్కువ చేసి మాట్లాడుతున్నారు కాబట్టి, మనకు ఇబ్బంది వస్తుంది. మరి చెప్పుకుంటూనే మీరు ఏమన్నారు, ఐదు లక్షలున్న ఆరోగ్యశ్రీని ప్రభుత్వం వచ్చిన తరువాత రాజీవ్ ఆరోగ్యశ్రీ గా పది లక్షలు చేసి ఈ రాష్ట్ర పేదలకు, వైద్య సౌకర్యాన్ని, సదుపాయాన్ని అందిస్తుంటే అది ఎవరికి అందలేదు, అసలు పది లక్షలతో అసలు వైద్యమే అందలేదు, అరకొర వైద్యం అందిందని చెబుతున్నారు. కానీ అటువంటిది ఏమి లేదు. నేను నిత్యం కరీంగనర్‌లో, పెద్దపల్లిలో, హైదరాబాద్‌లో మా నియోజకవర్గ ప్రజల కోసం తిరుగుతుంటాము. దీనితోబాటు ఆరోగ్యశ్రీకి పది లక్షలివ్వడం గానీ, ఆరోగ్యశ్రీ రాని వాళ్ళను నిమ్స్‌కు తీసుకుపోయి గానీ, మేము ఈ రోజు వైద్యం అందిస్తున్నాము. కానీ మీరు వైద్యమే అందడంలేదని అనడం కరెక్ట్ కాదు. ఇవాళ

చాలా ఏరియాల్లో కూడా కొత్త కొత్త ఆసుపత్రులను ఇవ్వడం జరిగింది.

ఆనాడు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్దపల్లి జిల్లా కేంద్రం ఏర్పడిన తరువాత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పెద్దపల్లికి వచ్చినప్పుడు అక్కడ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తామని చెప్పారు. ఇది జిల్లా కేంద్రం అయింది. ఇక్కడ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తామని చెప్పిన తరువాత నాలుగు సంవత్సరాలు గడిచింది కానీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం జరగలేదు. ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి గారి హోదాలో ఒక రెండు రోజుల ముందు యాభై పడకలున్నటువంటి పెద్దపల్లి జిల్లా కేంద్ర ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసుకుంటూ, 51కోట్లతో నూతన బిల్డింగ్ నిర్మాణానికి జి.ఓ ఇవ్వడం జరిగింది. టెండర్లు పూర్తై, రేపోమాపో నిర్మాణాం కూడా ప్రారంభంకాబోతుంది. మరి ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తుంటే ఇవాళ ఏమి జరగడం లేదు, ఈ ప్రభుత్వం ఏమి చేయలేదనే విధంగా మీరు ఏదైతే మాట్లాడుతున్నారో అది కరెక్ట్ కాదు.

అదేవిధంగా, ఇవాళ విద్యా శాఖకు సంబంధించి మా పెద్దలు చాలా మంది మాట్లాడడం జరిగింది. ఈ బడ్జెట్‌లో దాదాపు 23 వేల 108 కోట్ల రూపాయలను విద్యా రంగానికి కేటాయించడం జరిగింది. మరి గత ప్రభుత్వంలో విద్యారంగాన్ని మొత్తం నీరుకార్చారు. ఆనాడు ఉన్న పాఠశాలలను మొత్తం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టీచర్ల నియామకం గానీ, తరవాత వచ్చి కిరణ్‌కుమార్ రెడ్డి గారు కానీ, మరి మీరు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత, పది సంవత్సరాలు ఈ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న తరువాత మీరు ఉపాధ్యాయ నియామకాలను మరిచి, ప్రభుత్వ పాఠశాలలను మరిచి, చాలా పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పడిపోయాయి. ప్రభుత్వ పాఠశాలలకు చాలా మంది పేద పిల్లలు వెళ్తుంటారు. ఆ పిల్లలందరిని కూడా ఆ పాఠశాలలకు వెళ్ళకుండా చేసి కార్పోరేట్ విద్యా సంస్థలకు ఆనాటి మీ ప్రభుత్వం కొమ్ము కాసింది. అనేక విధాలుగా మీరు ముంచారు.

(బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం)

అదేవిధంగా, అటువంటి పరిస్థితి ఉండవద్దని చెప్పి ఈ రాష్ట్రంలో ఒకేసారి ఎన్నడూ లేని విధంగా గత పది సంవత్సరాల నుంచి ప్రైవేట్ ఇళ్ళను కిరాయికి తీసుకొని నడుస్తున్న బీసీ, ఎస్టీ పాఠశాలలకు ఒక పర్మనెంట్ సోర్స్ ఉండాలని చెప్పి రాష్ట్రంలో 58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లకు 11 వేల 600 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. ఏప్రిల్ చివరి నుండి ఆ 58 స్కూళ్ళ నిర్మాణం ప్రారంభించి రాబోయే ఆరు నెలల నుండి సంవత్సరం లోపు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ల నిర్మాణం మొదటి దశలో పూర్తి చేసి, మరలా రెండో దశలో మిగిలిన స్కూల్స్‌ను రాబోయే రెండు సంవత్సరాల్లో ఈ స్కూల్స్‌ను నిర్మాణం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వం ముందుకు పోతుంది. మా పెద్దపల్లి నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌లను మంజూరు చేసినందుకు మా పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాను.

గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు 40% డైట్ ఛార్జీలను, 200% కాస్మోటిక్ ఛార్జీలను ప్రభుత్వం పెంచడం ద్వారా చిన్నారుల ముఖాల్లో, వారి కుటుంబ సభ్యుల ముఖాల్లో చిరునవ్వు కనబడుతుంది. ఇందుకు ప్రభుత్వాన్ని స్వాగతించేది పోయి, ప్రభుత్వాన్ని అభినందించేది పోయి మీరు దాన్ని కూడా అవహేళన చేసే విధంగా మాట్లాడారు. అంటే మీకు బీసీ, ఎస్సీ, మైనారిటీ విద్యార్థుల పట్ల, వారి కుటుంబాల పట్ల, ఏ రకమైన ఆలోచన ఉందో అనడానికి నిదర్శనమే మొన్న మీరు మాట్లాడిన మాటలు.

3.40 సా. అదే విధంగా మాచర్లలో 150 ఎకరాలలో యంగ్ ఇండియా యూనివర్సిటీ నిర్మిస్తున్నాము. దీని ద్వారా 30 వేల మందికి ఉద్యోగాలు కల్పించడం కోసం కానీ మీరు ఏం చేశారు 2014 ఎన్నికల ముందు లక్ష ఉద్యోగాలన్నారు

కనీసం పదివేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు ఉన్న ఉద్యోగాలు ఊడగొట్టారు. మా ఆలోచన అంతా 150 ఎకరాలలో ముఖ్యమంత్రి గారి ఆలోచనతో యంగ్ ఇండియా యూనివర్సిటీ ఎందుకు నిర్మిస్తున్నామంటే దీని ద్వారా వేలాది మంది చదువుకున్న విద్యార్థులకు శిక్షణ ఇచ్చి స్టూడెంట్ ఇంజనీరింగ్ చేసినా, పీజి చేసినా వారు ప్రిపేరు కావడానికి ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలలో వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. దానికోసం 150ఎకరాలలో యంగ్ ఇండియా స్కూల్ కట్టి వారికి అక్కడ కోచింగ్ ఇచ్చి సంవత్సరానికి నేరుగా 30 వేల ఉద్యోగావకాశాలు వచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నది. అదేవిధంగా అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 57,946 ఉద్యోగాలను నేడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్‌రెడ్డిగారి నాయకత్వంలో నియామకపత్రాలు ఇచ్చి వాళ్లకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. వాళ్లు ఏమి చేశారంటే, గ్రూప్ పరీక్షలలో..పది సంవత్సరాలు ఎంత ఆలస్యం చేశారో మనం చూశాము. పది సంవత్సరాలు నానబెట్టి, నానబెట్టి ఏడాది ముందు గ్రూప్ పరీక్షలు అని పెట్టి మళ్లీ వాళ్లే పేపర్ లీకేజీ చేసి మళ్లీ దాన్ని నిర్వీర్యం చేశారు. వాళ్లు తక్కువేమి కాదు, ఈ రాష్ట్ర విద్యార్థులకు , ఈ రాష్ట్ర నిరుద్యోగులకు వాళ్లు చేసిన మోసం అంతా ఇంత కాదు, నియామకాల కోసం నోటిఫికేషన్ ఇచ్చి, పరీక్షలు నిర్వహించడం మళ్లీ కోర్టులో స్టే తేవడం, వాళ్లే నియామకాలు వేయడం, వాళ్లే కోర్టులో స్టే తేవడం మళ్లీ ఏడాది, రెండేళ్లు, మూడేళ్లు, నాలుగేళ్లు ఆ ఉద్యోగ నియామకాలను ఆపడం లాంటివి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 15నెలలు అవుతున్నది. 15 నెలలలో 57,946 ఉద్యోగాల నియామకాలు చేస్తే నేడు కోర్టు నుంచి స్టే ఎందుకు రావడం లేదని నేను అడుగుతున్నాను. కోర్టు నుంచి స్టే ఎందుకు రావడం లేదో అని ఈ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువకులు కానీ, విద్యార్థులు కానీ, యువత కానీ , విద్యార్థుల తల్లిదండ్రులు కానీ దయచేసి మీరు ఆలోచించాలి. ఆనాటి ప్రభుత్వం పది సంవత్సరాలు ఈ రాష్ట్ర యువతను, విద్యార్థులను మోసం చేసింది. ఎందుకంటే కోర్టుకు పంపించి వారే, స్టే పట్టుకొని వచ్చింది కూడా వారే.నియామకాలను ఆపింది కూడా వారే అనే విషయాన్ని నేను ఈ సందర్భంగా ఈ రాష్ట్రప్రజానీకానికి గుర్తు చేస్తున్నాను.

అదే విధంగా నేడు అమ్మ ఆదర్శ పాఠశాలకు రూ.634కోట్లను ఈ ప్రభుత్వం ఖర్చు చేసింది. అదేవిధంగా రాష్ట్రంలో 119నియోజకవర్గాలలో అంబేద్కర్ నాలెజ్డ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తూ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని ప్రకటించడం జరిగింది. రాష్ట్రంలో మొన్ననే మా సీతక్కగారు ప్రకటించారు. ఏదైతే 14,236 అంగన్‌వాడీలలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేయబోతున్నది. గృహనిర్మాణ శాఖ గురించి ఇంతకు ముందు మాట్లాడినప్పుడు చాలా పెద్దవిషయాలు మాట్లాడారు. వారు పది సంవత్సరాలు బ్రహ్మాండంగా చెప్పారు. ఏమి ఇండ్లు ఇవి ఇండ్లేనా అగ్గిపెట్టంత ఉన్నాయి, డబ్బాలంత ఉన్నాయి. పడుకుంటే కాళ్లు అవతల తలకాయి ఇవతల , అల్లుడు వస్తే ఎక్కడ, బిడ్డవస్తే ఎక్కడ, కొడుకు ఎక్కడ, ముసలోడు, ముసలామె ఎక్కడ పడుకుంటారు. బట్టలు ఎక్కడ ఆరేస్తారు, టీవి ఎక్కడ చూస్తారు అని చెప్పి, గొర్రెలు ఎక్కడ, మేకలు ఎక్కడ అని చెప్పి 2014 ఎన్నికల అయిపోయాయి. అలాగే 2018 ఎన్నికలు కూడా అలాగే ఎన్నికలు అయ్యాయి. 2018 ఎన్నికలప్పుడు మీరంతా చూసుంటారు. అహనా పెళ్లంట సినిమా ఉంటుంది. అది 30 ఏండ్ల నాటి సినిమా. అందులో కోటా శ్రీనివాస్‌రావుగారు ఏమి చేస్తాడంటే, కోడిని ఎదురుగా కట్టుకొని అన్నం తింటుంటాడు. వచ్చిపోయేవాళ్లు ఆయనను చూసి ఏందయ్యా నువ్వు ఏమి కలుపుకొని తింటున్నావంటే ఆయన ఏమి చెబుతాడంటే, నేను ఈ కోడిని చూసుకొని తింటుంటే, నాకు కోడి కూర తిన్నట్లు అవుతుంది, నాకు కడుపునిండుతుంది అని చెబుతాడు. ఆ కోడి అలాగే ఉంటుంది, గత బిఆర్ఎస్ పాలకుల పరిస్థితి అలాగే ఉన్నది. పదేళ్లు వారి ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు రాలేదు, అల్లుడు, బిడ్డ రాలేదు, కొడుకు, కోడలు లేరు, అగ్గిపెట్టంత ఇళ్లు లేవు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు రాలేదు, ఏదీ చేయలేదు. నేడు మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నది. ప్రతి

నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తున్నది. వాళ్లకు చూడడానికి కండ్లు ఉంటే, వినడానికి చెవులు ఉంటే వాళ్లని నా నియోజకవర్గానికి రమ్మని చెప్పండి, మొన్ననే మండలానికి ఒకటి పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఊరికి 20,30,40 ఎంత మంది ముగ్గు పోసుకుంటామంటే అంతమందికి ముగ్గుపోశాము. రాబోయే వారం పది రోజుల్లో.. మా ఇంచార్జ్‌మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు మీటింగ్ పెట్టి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మీ ఇండ్లు లిస్ట్ తీసుకొని వస్తే మేము ఇండ్లు శాంక్షన్ చేస్తామని చెప్పారు. గతంలో వాళ్లు పదేళ్లు అధికారంలో ఉండి.. మేము ముగ్గు పోస్తే దాన్ని కూడా అవహేళన చేస్తున్నారు, వారు మొదట ఆత్మవిమర్శ చేసుకోవాలి. నేడు ఇండ్లు అంటేనే కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదలకు ఇండ్లు ఇచ్చే పార్టీ. అది ఈ రాష్ట్రంలోని పేద ప్రజానీకానికి అందరికి విశ్వాసం ఉన్నది. విశ్వాసం లేని వాళ్లు ఒక్క బిఆర్ఎస్ పార్టీ వాళ్లు మాత్రమే. వారు అలాగే చూస్తూ ఉండాలి, నియోజకవర్గానికి 14వేల ఇందిరమ్మ ఇండ్లు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు ఇస్తారు. వాళ్లు అదే రకంగా ఉండాలి. మేము ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకుంటూ పోతాము. ఎవరైతే ఇండ్లు లేని పేదలు ఎవరైతే ఉన్నారో , ఇండ్ల స్థలం లేని పేదలు ఎవరైతే ఉన్నారో వాళ్లందరికి ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది. ఆనాడే క్లియర్‌గా చెప్పడం జరిగింది. మేము అధికారంలోకి వచ్చాక ఇండ్లులేని పేదలకు, భూమి లేని పేదలందరికి ఇండ్లు ఇస్తామని మేనిఫేస్టోలో పెట్టాము. వాళ్లలాగా మేనిఫేస్టోలో పెట్టి తప్పించుకొనిపోయే పార్టీ కాంగ్రెస్ పార్టీ కాదు. మాట ఇస్తే మాట మీద నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ. నేడు ఆ మాటతోనే కదా, తెలంగాణ రాష్ట్రం ఇస్తే పదేళ్లు వాళ్లు అధికారంలో ఉన్నది. మాట ఇచ్చి మోసం చేసే పార్టీ మాది కాదు. నేడు అది ఏమయింది, ఇది ఏమయింది అంటే ఏమయింది అని అంటున్నారు. అన్నీ కార్యక్రమాలు అవుతున్నాయి. మీ ఎజెండా అవన్నీ కావద్దు అనే కదా. మీకెందుకు అంత కడుపుమంట ..

(కొంతమంది బిఆర్ఎస్‌పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఈ ప్రభుత్వం రైతులకు బోనస్ ఇస్తున్నది. నేడు మహిళలకు ఉచిత ఆర్‌టిసి బస్సు ప్రయాణాన్ని కలిపించింది. ఈ రాష్ట్రంలో ఆర్‌టిసిలో 149కోట్ల 63లక్షల మహిళా సోదరీమణులకు అమ్మలకు, అక్కలకు, చెల్లెలకు ఉచితబస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి దాదాపు రూ.5005.95కోట్లు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చుపెట్టడం జరిగింది. అదే విధంగా రూ.500లకే .. ఆనాడు గ్యాస్ సిలిండర్‌ను మొదలుపెట్టింది కాంగ్రెస్‌పార్టీ, శ్రీమతి సోనియాగాంధీ గారు, యుపిఏ ఛైర్‌పర్సన్, మన మన్మోహన్‌సింగ్ ప్రధానమంత్రిగారు. ఈ దేశంలో ఎంతమంది పేదలు ఉంటే అంత మందికి గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని చెబితే.. ఆనాడు ఇప్పుడున్న నరేంద్రమోడీ గారు, మహేశ్వర్‌రెడ్డిగారు సభలో లేరు, ఆయన పెద్దపెద్ద మాటలు మాట్లాడారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం చేయడం లేదు, మేము కేంద్రం నుంచి తెచ్చి మొత్తం ఇక్కడ పెడుతున్నాము, మా అంత గొప్పవాళ్లు లేరు అనట్లు మాట్లాడారు. మహేశ్వర్‌రెడ్డిగారు స్క్రిప్ట్ చదివి అవతలకి వెళ్లిపోయారు. నేడు వారు రాష్ట్రానికి ఏమి తెచ్చారని అడుగుతున్నాను. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డిగారి బాధ్యత.. ప్రధానమంత్రి గారైన నరేంద్రమోడీగారిని కలిసి ఈ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల గురించి అడగాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిగారిపై ఉందని, ముఖ్యమంత్రిగారే స్వయంగా సభలో చెప్పారు. నేను ఈ దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను... ప్రధానమంత్రి అంటే పెద్ద అన్నలాగా, అడగాల్సిన బాధ్యత మాది, ఇచ్చే బాధ్యత నరేంద్రమోడీగారిది.

3.50 సా. ఈ దేశంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఆ లెక్కన దగ్గర, దగ్గరగా తెలంగాణ రాష్ట్రానికి 80లక్షల ఉద్యోగాలు రావాలి బిజెపి పార్టీ ద్వారా. మీకు మొన్న కూడా 8 పార్లమెంట్ సీట్లు వచ్చాయి. మీరు రాష్ట్రానికి ఏమి ఒరగబెట్టరో ఈ రాష్ట్ర ప్రజలకు బిజెపి నాయకులుగా మొదట మీరు సమాధానం చెప్పాలి. మీ 8 మంది ఎం.పి.లు ఏమి చేశారో చెప్పాలి. ఇద్దరు కేంద్ర మంత్రులున్నారు. ఈ రాష్ట్రానికి ఇద్దరు కేంద్ర మంత్రులు ఏమి చేశారో చెప్పాలి. ఏం చేసేది లేదు, వట్టిగనే వచ్చుడు, మైకు ముంగట మాట్లాడుడు. నప్పుడుజేక ఏమన్నంటే, ఎన్నికలు

రాంగనే రేషన్ బియ్యం కలుపుడు, గింజలు నెత్తిమీద పెట్టుకొనుడు. ఊర్లల్లో బాజా పట్టుకొని తిరుగుడు. ఎవ్వలు కూడా గుర్తు పెట్టుకోండి, ఎవరైనా గుర్తు పెట్టుకోవాలి బిజెపి నాయకులారా నేను చెబుతున్నాను. సెంటిమెంటుతోని ఎవ్వరు ఎన్ని కాలాలు బ్రతకరు. ఇవాళ్ల ప్రజలకు పని చేసి, ప్రజలతో మమేకమైనటువంటి రాజకీయ పార్టీ గానీ, ప్రజల మనసు గెలిచినటువంటి రాజకీయ నాయకుడు గానీ, వాళ్లే ఉంటారు తప్ప, ఇవాళ్లమీరు ఎన్నో రోజులు ఉండలేరు. ఇవాళ్ల మీరు ఒకసారేమో ఎలక్షన్స్ రాంగనే మీకు పాకిస్థాన్ యుద్ధం యాదికి వస్తది, అప్పటిదాగా ఏమి ఉండదు. సర్జికల్ స్ట్రైక్ గుర్తుకు వస్తుంది. ఎలక్షన్స్ అయిపోగానే సర్జికల్ స్ట్రైక్ బంద్ అయితది. మొన్న ఎలక్షన్స్ రాగానే రెండు, మూడు నెలల ముందే ఇయాళ్ల అక్షింతలు అయోధ్యకేల్లి పంపారట, ఇక్కడ గ్రామాలల్లో డి.జె. పెట్టి వీళ్లు తిరుగుడు. ఎలక్షన్ అయిపోతది.. అంటే, నేను ఏమంటున్నానంటే. తెలంగాణ సెంటిమెంట్ పెట్టుకొని కెసిఆర్ గారు కూడా ఇరవై ఏండ్లు ఓట్లు వేయించుకున్నారు. ఏమన్నా అంటే పేరు చెప్పి. ఈరోజు ఆ కెసిఆర్ గారే తెలంగాణ సెంటిమెంట్ పోయినాక సాక్షాత్తు కెసిఆర్ గారిని కామారెడ్డిలో జనాలు తుక్కు, తుక్కు ఓడగొట్టారు. ఆ గతి కూడా బిజెపి పార్టీకి పడుతుంది గుర్తు పెట్టుకోండి. నేను ఎందుకు చెబుతున్నానంటే. ప్రాంతీయ వాదంతోని, మత తత్వంతోని, కుల తత్వంతోని ఏ పార్టీ కూడా మనుగడ సాధించదు. ఏ పార్టీ కూడా బ్రతికి బట్టకట్టదు. ఎవరైతే అభివృద్ధిని నమ్ముకొని, ఎవరైతే ప్రజలకు సేవ చేస్తారో, ఏ పార్టీ అయితే ప్రజలకు సేవ చేస్తుందో అదే మనుగడలో ఉంటుంది. బిజెపి నాయకులారా 8 మంది ఎం.పి.లు, 8 మంది ఎమ్మెల్యేలు, అక్కడ ఎనిమిదే, ఇక్కడ ఎనిమిదే, మీ గుండెమీద చేయి వేసుకొని చెప్పండి. ఈ రాష్ట్రానికి, ఈ 11 సంవత్సరాల్లో మీరు తెచ్చిన ప్రాజెక్టు ఏదీ? మీరు చేసిన అభివృద్ధి ఏందీ? మీరు ఏమి చేశారో ఒక్కసారి ఈ రాష్ట్ర ప్రజానీకానికి చెప్పవలసిన బాధ్యత మీకు ఉంది. మొన్నటి లెక్కనే ఎప్పటికి నడుస్తదంటే, మొన్న అసెంబ్లీ ఎన్నికలప్పుడు 8 సీట్లు ఇచ్చారు. ప్రభుత్వం మాదే, మేమే వస్తున్నాము అయిపోయింది, అయిపోయిందని ఊదరగొట్టారు. ఎక్కడున్నారు, 8 సీట్లకాడ ఉన్నారు. మీ ఓటింగ్ ఎంత? 10శాతం, 8శాతానికి పడిపోయింది. మొన్న పార్లమెంట్ అప్పుడు మళ్లా బియ్యం పెట్టారు అక్షింతలని. రేషన్ బియ్యం కలుపుడు అక్షింతలని చెప్పి మళ్లా 8 సీట్లకు వచ్చారు. రేపు ఏడికి వత్తదో లెక్కబెట్టుకోండి. మీరు, మీ పరిస్థితి ఏమిటో ఆలోచించుకోండి.

అదేవిధంగా యుపిఏ ప్రభుత్వంలో ఆనాడు ఛైర్ పర్సన్‌గా ఉన్నటువంటి శ్రీమతి సోనియా గాంధీ గారి హయాంలో, మన్మోహన్ సింగ్ గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు గ్యాస్ సిలిండర్ ధర రూ.400/- ఉంటే, రూ.280/- సబ్సిడీ ప్రతి మహిళా అకౌంట్‌లో పడేది. ఆవిధంగా రూ.120/-కే గ్యాస్ సిలిండర్ ఇచ్చిన చరిత్ర ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వానిది. అదేవిధంగా బిజెపి ప్రభుత్వం వచ్చినాకా సిలిండర్ ధర రూ.1260/-కి చేస్తే, ఇవాళ్ల కాంగ్రెస్ పార్టీ బాధపడి మహిళల కష్టాలు చూడలేక, పేద కుటుంబాల కష్టాలు చూడలేక రూ.500/-లకే సిలిండర్ ఇస్తామని చెప్పి, ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి రూ.500/-లకు సిలిండర్‌ను ప్రతి గ్రామంలో, ప్రతి పేద ఆడబిడ్డకు ఇవాళ్ల ఇస్తున్నాము.

ఈ 15 నెలల కాలంలో ఇప్పటివరకు రూ.433కోట్లు ప్రభుత్వం ఖర్చు పెట్టింది. అదేవిధంగా ఇట్లా చెప్పుకొంటూ పోతే చాలా కార్యక్రమాలు ఉన్నాయి. ఎందుకంటే, వాళ్లు మాట్లాడినట్లు అబద్దాలు చెబితే రెండు గంటలు మాట్లాడవచ్చు. మీయన్నీ అబద్దాలు మాకు రావు. మీయన్ని అబద్దాలు మేము చెప్పము. ఈరోజు రెండు పార్టీలు పోటీ పడుతున్నాయి అబద్దాలు చెప్పడానికి. ఈరోజు నువ్వు ఎక్కువ చెప్పినవా? నేను ఎక్కువ చెప్పినాన? ఈ ప్రతిపక్ష నాయకుడు ఎక్కువ అబద్దాలు మాట్లాడిండా? ఈ ప్రతిపక్ష నాయకుడు ఎక్కువ అబద్దాలు మాట్లాడిండా అని పోటీపడి మాట్లాడుతున్నారు.

ఏది ఉన్నా కూడా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాము. ఈ 15 నెలల్లో 10 కార్యక్రమాలు అమలు చేశాం. మీరు గట్లనే మాట్లాడుకొంటు ఉండాలే, మేము గిట్లనే చేసుకొంటా ఉండాలే, మళ్లీ మీరు గాన్నే

కూసుంటరు, మేం గీన్నే కూసుంటం. ఎందుకంటే ఎప్పటికీ అబద్దాలు చెబితే నమ్మరు. వాళ్లు కూడా గమనిస్తూ ఉంటారు. గ్రామాలల్లో ఏం జరుగుతోంది, గ్రామాలల్లో ఏం అభివృద్ధి జరుగుతోంది. ప్రజలకు ఈ ప్రభుత్వం పారదర్శకంగా ఉందా? లేదా. ఏముందీ, ఏం లేదూ అనేది ప్రజలు గమనిస్తూ ఉంటారు. నాకు మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ముగిస్తున్నాను.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- ధన్యవాదాలు అధ్యక్షా. గత పది సంవత్సరాల్లో పది లక్షల కోట్లు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చినట్లుగా గతంలో చాలాసార్లు మేము చెప్పాం. వాటితో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ సహాయం గురించి మొన్న ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్‌లో స్వయంగా ఉప ముఖ్యమంత్రి గారే చెప్పారు. మళ్లీ వారు ఈ రకంగా భారతీయ జనతా పార్టీ గురించి, కేంద్ర ప్రభుత్వం గురించి మాట్లాడటం చాలా బాధాకరం. ఎందుకంటే, ఒక వైపు శాసనసభ వ్యవహారాల మంత్రి గారు సభలో ఉన్నారు. వారి సమక్షంలో ఈ రకంగా అబద్దాలు మాట్లాడి భారతీయ జనతా పార్టీని, కేంద్ర ప్రభుత్వాన్ని నిందించడం. ఎందుకంటే, మమ్మల్ని అడిగి వారు హామీలు ఇవ్వలేదు. అధికారంలోకి రావాలని చెప్పి, ఇష్టానుసారంగా నోటికి వచ్చిన హామీలు ఇచ్చేసి ఈరోజు అమలు చేయలేక, చేతులెత్తేసి ఈరకంగా నిస్సాయంగా మాట్లాడితే మాకు అర్థం అవుతుంది. మాకు బాధాకరం, ఇది మంచిది కాదు.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- అధ్యక్షా, మహేశ్వర్ రెడ్డి గారు తప్పుగా అర్థం చేసుకున్నారు. మహేశ్వర్ రెడ్డి గారు బిజెపి లీడర్‌గా వారు మాట్లాడిన ప్రతి వాక్యం సత్య దూరమైందని ఆ ప్రస్తావన చేశారు మా సభ్యులు విజయరమణారావు గారు. అంతే తప్ప, మాకు రావాల్సిన వాటా, తెలంగాణకు రావాల్సిన వాటా. కేంద్ర ప్రభుత్వం బాధ్యతగా ఇవ్వాల్సిన వాటా పూర్తిస్థాయిలో ఈరోజు రాకపోవడం జరిగిందని వారి ఆలోచన విధానాన్ని చెప్పారు. మీరు 8 మంది పార్లమెంట్ సభ్యులున్నారు. ఇక్కడ మీ శాసనసభ్యులున్నారు. మేము వెళ్తాం, మీరు కూడా రండి ప్రధాన మంత్రి గారితో మాట్లాడుదాం. రాష్ట్రానికి రావాల్సిన నిధులను పెద్దఎత్తున తీసుకువచ్చే కార్యక్రమం చేద్దామని అంటున్నాము. మీరు పారిపోతున్నారా? మేమా. మీరు పారిపోతూ ఉండీ, మమ్మల్ని అంటే ఎలా అధ్యక్షా. మా విజయ రమణా రావు గారు స్పష్టంగా చెప్పారు. ఈ తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన విషయంలో ఎన్ని సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుంది. సవతి తల్లి ప్రేమను చూపెడుతున్న తరుణం స్పష్టంగా కనబడుతున్నప్పుడు ఆయన మాట్లాడితే ఎలా అధ్యక్షా.

శ్రీ చింతకుంట విజయరమణారావు:- అధ్యక్షా, నేను తప్పేమి చెప్పలేదు. ఈ దేశంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి 2014 పార్లమెంట్ ఎన్నికల ముందు నరేంద్ర మోదీ గారు వారి బహిరంగ సభలో చెప్పారు, మేనిఫెస్టోలో పెట్టారు. అంటే, 11 సంవత్సరాల్లో 22కోట్ల ఉద్యోగాలివ్వాలి. ఆ రేషియో ప్రకారంగా మనకు 70లక్షలో, 80లక్షలో ఉద్యోగాలు వస్తాయి కదా మన రాష్ట్రానికి. గవ్వే ఏమైనవని అడుగుతున్నాను నేను. తరువాత నల్ల ధనాన్ని వెలికి తీస్తామని చెప్పి నోట్ల రద్దు కార్యక్రమం పెట్టారు. అలాగే జన్‌ధన్ ఖాతా తెరవమని చెప్పారు. జన్‌ధన్ ఖాతా అంటే జీరో అకౌంట్. ఆ జీరో అకౌంట్‌లో 15 లక్షల రూపాయలు వేస్తామని చెప్పారు. కానీ, కనీసం కొండను తవ్వి ఎలుకను కాదు కదా, చివరికీ చీమను కూడా పట్టలేదు. గదే మాట్లాడాను అధ్యక్షా, నేను వేరే ఏమి మాట్లాడలేదు. గదే విషయం అడిగాను. మరి మీరు పెద్ద, పెద్ద ముచ్చట్లు చెబుతున్నారు కదా, మరి మన సంగతి ఏందీ అని అడిగాను వారిని. అడిగినందుకు అంత ఎతపడుడు ఎందుకు? మీరు చేసింది చేశామని చెప్పండి. ఈ రాష్ట్రానికి ఏమి తీసుకువచ్చారో చెప్పండి. మీరు తీసుకువచ్చిన గొప్ప పని ఏమైనా ఉంటే మేము తప్పకుండా స్వాగతిస్తాం.

నేను నిన్ననే పేపర్లో చూశాను. అది నిజమా? అబద్దమా మా శ్రీధరన్నకు గానీ, మా కోమటిరెడ్డి అన్నకన్నా ఐడియా ఉంటుంది. ఇయాళ్ల ఉత్తర భాగంలోని రీజనల్ రింగు రోడ్డుకి టెండర్ పిలుస్తామన్నారు, మళ్లీ టెండర్ రద్దు అని అన్నారు. ఈరోజు నాకు అది పేపర్లో కనబడ్డది. ఎనిమిది మంది ఎం.పి.లు ఉన్నప్పుడు ఎందుకు పోతందీ? ఎందుకు ఆగుతుందీ? అట్లా రాష్ట్రం మొత్తంలో కూడా మీరు ఏదైనా గొప్ప ప్రాజెక్టు

తీసుకువచ్చింది ఏదైనా ఉందా? ఏదైనా ప్రాజెక్టుకు నిధులు తీసుకువచ్చింది ఉందా? మూసీ నదీ విషయంలో మూసీ సుందరీకరణ చేద్దామని చెప్పి ముఖ్యమంత్రి గారు పదే, పదే అడుగుతున్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని అడిగారు, ప్రధానమంత్రి గారిని కూడా కోరారు.

4.00 సా. ఈ రాష్ట్రంలో మీకు ఎనిమిది మంది ఎంపీలున్నారు. హైదరాబాదు నగరానికి మూసీ ఒక ఆయువుపట్టు. మూసీ సుందరీకరణకు, మూసీ ప్రక్షాళన కొరకు..., మూసీ సుందరీకరణ చేస్తే, ఒక పర్యాటకకేంద్రంగా హైదరాబాదుకు ఇంకా వునం పర్యాటకులను ఆకర్షించేందుకు అవకాశముంటుంది. దాన్ని చేద్దాం, కేంద్రం సహకరించాలని మన ముఖ్యమంత్రి గారు పదే పదే అడుగుతున్నారు. దాన్ని మీరెందుకు అడ్డుకుంటారు? దాన్ని దేనికోసం అడ్డుకుంటున్నారు? ఇది నేననలేదు, ఈ రాష్ట్రంలో ఉండే అందరూ అంటున్నారు.

ఇవాళ ఈ హైదరాబాదుకు ప్రాతినిధ్యం వహిస్తున్నటు వంటి కిషన్ రెడ్డి గారున్నారు. కేంద్ర కేబినెట్ మంత్రిగా ఉన్నారు. ఈ రాష్ట్ర బీజేపీ పార్టీ చీఫ్‌గా ఉన్నారు. మరి వాళ్ళ నాయకత్వమే. మరి ప్రధానమంత్రి గారి దగ్గరికి వారు అందరినీ తీసుకెళ్తే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి పేరొస్తదేమోనని వారు భావిస్తున్నారు కావచ్చు. వారి లోపల ఈర్ష్యతత్వం ఉంది కావచ్చు. నాకన్నా వయస్సులో చిన్నవాడు, రేవంత్ రెడ్డి గనుక మూసీ ప్రక్షాళన చేసి, సుందరీకరణ చేస్తే, మా ముఖ్యమంత్రికి ఎక్కడ పేరొస్తదేమోనని వారు అసూయ పడుతున్నారు కావచ్చు.

మరి మీరంతా కలిసి, కిషన్‌రెడ్డిగారి నాయకత్వంలో, మీతోపాటు మా పార్టీ ఎంపీలు అందరూ వస్తారు. చిన్నవాడినైనా నేను చెప్తున్నాను. మీరు తీసుకుపొండి. మేమందరం వస్తాం. ఎమ్మెల్యేలమందరం వస్తాం. మీరు ప్రధానమంత్రిని ఒప్పించండి. ప్రధానమంత్రితో క్లియరెన్స్ ఇప్పియ్యండి. మరి మీరు ఆ పని ఎందుకు చేస్తలేదు? ఏదన్నా అంటే, ఇది అమలు కాలే, అది అమలు కాలే, ఇది చేయలే, అది చేయలే అంటే..., మీరు కూడా అధికారంలో ఉన్నారు కదా! ఈ రాష్ట్రప్రజానీకానికి మీరు ఏమి చేశారో చెప్పుకోండి.

ఇవాళ మాకు ఎనిమిది పార్లమెంటు సీట్లొస్తే, మీకు ఎనిమిది సీట్లు వచ్చాయి. ఇక్కడి నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులున్నారు. అన్ని రాష్ట్రాలకు వస్తున్నట్లు, మన రాష్ట్రానికి కూడా నిధులు వస్తున్నాయి. కొత్తగా మీరు సాధించింది ఏమిటో చెప్పండి. ఇవాళ మన దగ్గరి నుండి అక్కడికెళ్ళిన పైసల్లో అక్కడి నుంచి ముప్పై పైసలో, నలభై పైసలో తిరిగి మనకు వస్తున్నాయి. 60 పైసలో, 50 పైసలో నాకు లెక్క కరెక్టుగా తెల్వదు గానీ, మిగతావి వాళ్ళ రాష్ట్రాలకు, వాళ్ళ ప్రభుత్వాలకు వాడుకుంటున్నారు. ఉత్తర్‌ప్రదేశ్, బీహార్ అంతటికీ పోతున్నాయి. ఎక్కడ అవసరముంటే అక్కడికి పోతున్నాయి. మరి మావే మీరు వాడుకుంటున్నారు కదా! మరి కొత్తగా మీరు రాష్ట్రానికి ఏమి తెచ్చారు? బీజేపీ నాయకులకు మీరు చెప్పండి. మరి అది చెప్పి, చేస్తే మేమందరం కూడా సంతోషిస్తాం. బల్లలు చరుస్తాం. మిమ్మల్ని ఎత్తుకొని తిరుగుతాం. మీకు పాలాభిషేకం చేస్తాం. మేము పట్టు పాలతో చేస్తాం. బీఆర్ఎస్ వాళ్ళు మిమ్మల్ని మోసం చేశారు. పదేళ్ళు... కుండెడు పాలలో ఐదు రూపాయల పాలపాకెట్టు, నీళ్ళు పోసి, నీళ్ళపాలాభిషేకం చేసి రాష్ట్రప్రజలను అట్లకూడా మోసం చేశారు గానీ, మేము మంచి ఆవుపాలు, పట్టు పాలు తెచ్చి మీకు పాలాభిషేకం చేస్తాం.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

(బీజేపీ సభ్యులు శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి తనకు స్పందించేందుకు మైకివ్వవలసిందిగా గౌరవ సభాపతి గారిని కోరారు)

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- థ్యాంక్యూ, అధ్యక్షా. గౌరవ సభ్యులు విజయరమణారావు గారు సభను మిస్‌లీడ్ చేస్తూ అనేకమైన అంశాలను చెప్పడం జరిగింది.

ఏరోజూ కూడా భారతీయ జనతా పార్టీ మీలాగా మ్యానిఫెస్టోలో పెట్టి, ప్రతీ అకౌంట్‌లో రూ. 15 లక్షలు వేస్తామని చెప్పలేదు. ఏమైనా ఉంటే చూపియ్యండి. అదేమైనా ఉంటే చూపియ్యండి. నేను దేనికైనా సిద్ధం అధ్యక్షా. వారందుకు సిద్ధమా అనడుగుతున్నాను అధ్యక్షా. ఏరోజూ కూడా భారతీయ జనతా పార్టీ ప్రతీ అకౌంట్‌లో రూ. 15 లక్షలు వేస్తామని ఎక్కడా మ్యానిఫెస్టోలో పెట్టలేదు. మీలాగా అబద్ధాల మ్యానిఫెస్టోని మేము రచించలేదు. ఉంటే చూపియ్యండి.

మీరే అన్నారు, టీఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల కుంభకోణం చేసింది. నేను రాగానే మూడు నెలల్లోపల లక్షల కోట్ల రూపాయల కుంభకోణాన్ని కక్కిస్తాను. ఆ డబ్బుతో 6 గ్యారెంటీలు చేస్తామని మీరు చెప్పారు. మరి ఎటుబోయె పైసలు? ఎన్ని కక్కిస్తిరి? ఎన్ని కక్కిస్తిరి? మరి కాళేశ్వరంలో లక్షకోట్లంటిరి, ధరణిలో రెండు లక్షల కోట్లంటిరి, ఫలానా దగ్గర అని అంటిరి కదా! మరి అవన్నీ ఎక్కడికి పోయినయి? ఈరోజు ఈరకంగా సత్యదూరమైనటువంటి మాటలు మాట్లాడుతున్నారు అధ్యక్షా.

అధ్యక్షా, రెండో ముఖ్యమైన అంశం చెప్తాను. ఆరోజు యు.పి.ఎ.. ప్రభుత్వం అధికారంలో ఉన్నది అధ్యక్షా. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ దేశంలో దాదాపు 50 సంవత్సరాలపాటు అధికారంలో ఉన్నది. 50 సంవత్సరాలపైన అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ, మరి ఈ రాష్ట్రానికి ఏమిచ్చింది? గతంలో డెవల్యూషన్ ఫండ్స్‌లో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి 32 శాతం ఉండేది, 32 శాతం ఉండేది, 32 శాతం ఉండేది. ఆ 32 శాతాన్ని రెండు శాతం పెంచమని అప్పటి మన్మోహన్‌సింగ్ ప్రభుత్వాన్ని, అప్పుడు సోనియాగాంధీ గారు యు.పి.ఏ. ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు. రెండు, మూడు శాతం పెంచమన్నా కూడా ఆరోజు పెంచకుండా, కేవలం 32 శాతమే ఇస్తే, ఆరోజు ముఖ్యమంత్రిగా పనిచేసినటువంటి, ఈరోజు ప్రధానమంత్రిగా ఉన్నటువంటి నరేంద్రమోదీ గారు రాష్ట్రాల బాధలు తెలిసి 42 శాతానికి పెంచి, డెవల్యూషన్ ఫండ్స్‌లో 42 శాతం ఇచ్చిన మాట వాస్తవం కాదా! ఈరోజు దానివల్ల కొన్ని వేల కోట్ల రూపాయలు రాష్ట్రాలకు లబ్ధి కలుగుతున్న మాట వాస్తవం కాదా!

ఈరోజు మీరు మీ ఊరికెళ్ళేటువంటి నేషనల్ హైవేస్ ఎవరు కట్టారు? ఈరోజు రైల్వే స్టేషన్లు ఎవరు కడుతున్నారు? కొత్త రైల్వే లైన్లు ఎవరు మంజూరు చేస్తున్నారు? ఈ రాష్ట్రంలో రూ.10 లక్షల కోట్ల రూపాయల అభివృద్ధి జరుగుతోందంటే, అది భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధి కాదా! ఇవేవీ కూడా మాట్లాడరెందుకు? ఈరోజు యూరియా దగ్గరి నుండి ప్రతీదానిలో సబ్సిడీ ఇచ్చి రైతులను ఆటుకుంటున్నది ఎవరు? ఈరోజు ప్రతీ విషయంలో, మేమివ్వాలనుకున్న ప్రతీ సంక్షేమ కార్యక్రమం ప్రజలకు చేరుతుంది. మేము చేసే ప్రతీ అభివృద్ధి, అది నేషనల్ హైవేస్ కానివ్వండి, రైల్వేస్ కానివ్వండి, ఎయిర్‌పోర్టులు కానివ్వండి..., మేము చేసే లక్షల కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు అనేకం జరుగుతున్నా, ఈరోజు ఎవ్వరినీ అడగకుండా, అధికారం రావాలనే ఒకే ఒక్క ఉద్దేశంతోటి మీరు తప్పుడు హామీలిచ్చి, మీకు చేతగాక ఈరోజు ఈరకంగా మాట్లాడడం అన్యాయం. మీకు చేతగాకపోతే, చేతకాదని చెప్పండి. తప్పైందని ఒప్పుకోండి. ముక్కు నేలకు రాయండి. అంతేగానీ, ఈరకంగా పిచ్చిపిచ్చిగా మా మీద నిందలు వేయడమనేది మంచి పద్ధతి కాదు. ఏదైనా ఉంటే చర్చలు పెట్టండి. మీరు షార్ట్ డిస్కషన్ పెడతారా? లేకుంటే, నిధుల మీద, లేదా అన్నింటి మీదా షార్ట్ డిస్కషన్ పెట్టండి. దానిపైన ప్రత్యేకంగా మనం మాట్లాడదాం తప్ప, ఈరకంగా ప్రజలను తప్పుత్రోవ పట్టించడం మంచిది కాదు.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, మా మహేశ్వర్ రెడ్డి గారి ఆవేశం, ఆందోళన... తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంబంధించిన అభివృద్ధి విషయంలో, అదేవిధంగా వారి పార్టీ పట్ల ఉన్న ఆ అభిమానం, మా తెలంగాణ ప్రజలపైన ఉంటే, నిజంగానే అన్ని నిధులు వారి అనుకున్నట్టు వచ్చేదుండె.

ఇంతకుముందు మా విజయరమణారావు గారు చెప్పినట్లు, కేంద్రం బాధ్యత, మన రాష్ట్ర ప్రభుత్వానికి ఇయ్యాల్సిన నిధులు ఇయ్యాల్సిందే. మనకేమీ ఫేవర్ చేయడం లేదు. మేము, మన ప్రజలందరూ కడుతున్న ట్యాక్స్ నిష్పత్తి భాగంలో సింహభాగం ఇవ్వాలని కోరుతున్నాం. డెవల్యూషన్ ఆఫ్ ఫండ్స్‌లో రేషనాలిటీ లేదు. మన డెప్యూటీ సీఎం గారు ఫైనాన్స్ మినిస్టర్‌గా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు కేంద్ర ఫైనాన్స్ మినిస్టర్ గారిని అనేక సందర్భాలలో కోరడం జరిగింది, డిమాండ్ చేయడం జరిగింది. ఆ విధంగా ఒక కార్యాచరణకు తీసుకుపోవడం లేదనేదే మా బాధ, మా ఆందోళన.

మేమేమి చెప్తున్నాం? ఫెడరల్ సిస్టమ్‌లో మన ప్రజలు కూడా ఈ దేశానికి సంబంధించిన ప్రజలు. మేమిచ్చినము, మేము రైల్వే స్టేషన్లు కట్టినం, రైల్వే స్టేషన్లను అధునాతనమైన

పద్ధతుల్లో కడుతున్నావు, వేవు ఈరోజు రింగురోడ్డులిచ్చినము, లేకపోతే నేషనల్ హైవేస్ ఇచ్చినాం అంటే, అది మీ బాధ్యతండీ. మీ బాధ్యతలో భాగంగా మీరు నిధులిస్తూ ఉంటే, గొప్పగా ఏమి చేశారని మా గౌరవ సభ్యులు అడిగారు. స్పెషల్‌గా ఏమి చేశారు? అని అడిగారు. ఈరోజు డివల్యూషన్ ఆఫ్ ఫండ్స్‌లో కేటాయింపుల్లో ఎక్కువ స్థాయి నిధులు తీసుకొచ్చిన కార్యక్రమం, కార్యాచరణ గత పది సంవత్సరాల నుంచి జరిగిందా? అనడుగుతున్నాను. అది జరగడం లేదని మా బాధ. మీ బాధ ఉన్నప్పటికీ, ఈ రాష్ట్ర ప్రజలందరికీ సంబంధించిన బాధ ఉన్నప్పటికీ ఇంకా కూడా దాన్ని డిఫెండ్ చేసుకోకుండా, నేను గౌరవ సభ్యులని కోరుతున్నాను. ఆయన మోడీ గారితో కూడా దగ్గర ఆయన. మోడీ గారు అనేక మీటింగులలో చెప్పారు. రూ.15 లక్షల రూపాయలకు సంబంధించి చెప్పారు. ఎలక్షన్ ముందు మాట్లాడిన ప్రతీ మాట, ఈరోజు హామీ ఇచ్చినట్లే. ఏదో మీరు మ్యానిఫెస్టోలో పెట్టలేదని టెక్నికల్‌గా మాట్లాడితే మాత్రం, మీరు తప్పించుకోలేరు. జన్‌ధన్‌కు సంబంధించి గానీ, రెండు కోట్లమంది నిరుద్యోగ యువతకి ప్రతీ సంవత్సరం కూడా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన మాట కాదంటారా? అధ్యక్షా. మోసం చేసింది వారు. నల్లధనం విషయంలో మాట్లాడింది వారు. ఈరోజు తెలంగాణ రాష్ట్ర సమితికి సంబంధించిన ఆనాటి ప్రభుత్వం చేసిన పొరపాట్ల విషయంలో, మేము మ్యానిఫెస్టోలో కూడా పెట్టాం, మేము న్యాయపరంగా జుడీషియల్ కమిషన్ వేస్తామని చెప్పాం. రిటైర్డ్ హైకోర్టు జడ్జ్‌తో వేసిన జుడీషియల్ కమిషన్ రిపోర్టు వచ్చిన తరువాత యాక్షన్ తీసుకోబడుతుంది.

ఈరోజు రాష్ట్రప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో వెనకకు పోము. స్పష్టంగా రాసి పెట్టుకోండి. మేము 16 నెలలయ్యింది. కానీ, మేమిచ్చిన ప్రతీ హామీనీ ఒకటి తరువాత ఒకటి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ, ఒకటి తరువాత ఒకటి, ప్రతి ఒక్క హామీని నిలబెట్టుకునే కార్యాచరణను ప్రజలందరి ఆశీస్సులతో ముందుకు తీసుకెళ్తున్నాం. నేను మరొక్కసారి మహేశ్వర్ రెడ్డి గారిని కోరుతున్నాను. మేము వస్తాం మీతో. మేము ప్రభుత్వంలో ఉన్నామనే భేషజాలు మాకు లేవు. మీరు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రధానమంత్రి గారి దగ్గరకు తీసుకెళ్ళండి. రాష్ట్రప్రయోజనాల గురించి, భేషజాలు వదిలిపెట్టి మేము వస్తాము. రాష్ట్రప్రజలకు సంబంధించిన ఏ అంశాన్నైనా మనందరి సహకారంతో సాధించే కార్యక్రమం చేయాలని కోరుతున్నాం. ఎందుకంటే, మహేశ్వర్ రెడ్డి గారికి అంత ఆలోచన ఉంది, తెలివుంది, మోడీ గారి దగ్గర వారికి ప్రత్యేక ప్రస్తావన ఉంది, కాబట్టి, మమ్మల్ని తీసుకెళ్ళాలని కోరుతున్నాను.

4.10 సా. శ్రీ గవినోళ్ళ మధుసూదన్ రెడ్డి (దేవరకద్ర):- ధన్యవాదాలు అధ్యక్షా. ఇప్పటిదాకా బీజేపీ ఫ్లోర్ లీడర్ గౌరవనీయులు మహేశ్వర్‌రెడ్డిగారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన అవినీతిపై మీరెందుకు ఎన్‌క్వైరీ చేస్తలేరని మాట్లాడుతా ఉన్నారు. వాళ్ళు చేసిన అవినీతిపై మేము కేసు రిజిస్టర్ చేస్తే, మేము ఉదయం కేసు రిజిస్టర్ చేస్తే, సాయంత్రానికి ED ఎంటర్ అవుతోంది. ED ఎంటర్ అయి.. ఇప్పుడు... కేటీఆర్‌గారు చేసిన e- formula race ఏదైతే ఉందో, అందులో కేసు రిజిస్టర్ చేస్తే సాయంత్రానికల్లా ED ఎంటర్ అయి, ED వాళ్ళు కేసు రిజిస్టర్ చేసుకున్నారు. మీ పరిధిలో ఉండి మీరెందుకు ఎన్‌క్వైరీ చేయట్లేదు? మీరు ప్రాపర్ యాక్షన్ ఎందుకు తీసుకోవట్లేదని ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డిగారు అడుగుతున్నారు. ప్రతిదానిలో కూడా..మీకందరికీ తెలిసిన విషయం ఏమిటంటే, ఏదైనా అఫెన్స్ పది లక్షల రూపాయలు దాటితే తప్పనిసరిగా ED పరిధిలోకి వస్తుంది. Income Tax, CBI, ED వాళ్ళ పరిధిలో ఉన్నటువంటి అంశాలు. ఈరోజు ED ఎంటరైనాక కేసు నీరుకార్చే ప్రయత్నం చేస్తున్నారు, బీఆర్ఎస్ పార్టీ నాయకులను కాపాడే ప్రయత్నం బీజేపీవాళ్ళు చేస్తా ఉన్నారు. అది అందరికీ తెలిసిన విషయమే. ఇద్దరూ కూడా collude అయి, బీఆర్ఎస్ చేసిన అవినీతినంతా కూడా వాళ్ళు కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారు. మీరు కేంద్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉండి బీఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలుగా చేసిన అవినీతిని మీరు కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. వారిని కాపాడే ప్రయత్నం చేశారు. హోంమినిస్టర్ అమిత్‌షా గారు, అదే విధంగా మోడిగారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చినప్పుడు

బీఆర్ఎస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, ఎన్నోసార్లు వారు మాట్లాడారు, కాళేశ్వరం టీఆర్ఎస్ వాళ్ళకు ఎ.టి.ఎం. లాగా ఉపయోగపడుతా ఉంది, కాళేశ్వరాన్ని అడ్డం పెట్టుకొని అవినీతికి పాల్పడ్డారు, అడ్డగోలుగా దోచుకున్నారని చెప్పి పెద్దయెత్తున మోడీగారు, అమిత్‌షాగారు మాట్లాడారు, మరెందుకు యాక్షన్ తీసుకోలేదు? ఒక రోజైనా, కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలతోటి దర్యాప్తు చేయించిందా? ఈరోజు బీజేపీవాళ్ళు బీఆర్ఎస్ వాళ్ళని కాపాడుతున్నారన్నది వాస్తవం. అది అందరికీ తెలిసిన విషయం. కాబట్టి మళ్ళీ బీఆర్ఎస్ వాళ్ళను కాపాడే ప్రయత్నంలో భాగంగానే ఇవాళ మా మీద ఆరోపణలు చేస్తా ఉన్నారు.

ఈరోజు మా పాలన ప్రజాపాలన, చాలా transparent గా ఎక్కడా అవినీతికి ఆస్కారం లేకుండా, మా గౌరవ ముఖ్యమంత్రి పరిపాలిస్తున్నారు. అది అందరికీ తెలిసిన విషయం.అది తట్టుకోలేక, మా ముఖ్యమంత్రిగారికి, మా మంత్రులకు వస్తున్న పేరును తట్టుకోలేక బీఆర్ఎస్, బీజేపీ ఇద్దరూ ఒకటై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తా ఉన్నారు. మేమెక్కడ కూడా బీఆర్ఎస్ వాళ్ళు చేసిన అవినీతి పట్ల ఎక్కడా కూడా వెనుకడుగు వేస్తలేము, దానికి సంబంధించిన దర్యాప్తు సంస్థలన్నీ కూడా ప్రాపర్‌గా examine చేస్తా ఉన్నాయి, ఖచ్చితంగా రేపో, మాపో కాళేశ్వరం మీద కూడా రిపోర్టు వస్తా ఉంది. తప్పకుండా దానికి బాధ్యులెవరున్నారో వాళ్ళ మీద చర్యలు తీసుకుంటామని మా ముఖ్యమంత్రిగారు సంబంధిత శాఖామంత్రిగారు ఇదివరకే చెబుతా ఉన్నారు. దానిలో ఎవరినీ వదిలిపెట్టం. బీజేపీ వాళ్ళు ఆలోచన చేస్తూ ఉండొచ్చు, మీరేదో వచ్చి అడ్డువడ్తామని.. ED ఎంటర్ అయిపోయి వాళ్ళను కాపాడే ప్రయత్నం చేస్తున్న విషయం ప్రజలందరికీ తెలుసు. కాబట్టి, ఇప్పటికైనా బీఆర్ఎస్ వాళ్ళను కాపాడే ప్రయత్నం మానుకోవాలని చెప్పి ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడే గౌరవమంత్రివర్యులు శ్రీధర్ బాబుగారు కానీవ్వండి, రమణరావుగారు, జి.ఎం.ఆర్.గారు కానివ్వండి అనేకమైన ఆరోపణలు, సత్యదూరమైనటువంటి అంశాలను వారు తీసుకున్నారు. నేనొక విషయం తెలియజేస్తున్నాను, ఇప్పటి వరకూ మేమడిగినట్లుగా ఏ ఒక్క అంశం మీదైనా సి.బి.ఐ. ఎన్‌క్వైరీ కోసం ఈ ప్రభుత్వం సిఫార్సు చేసిందా? ఎందుకంటే, సి.బి.ఐ. ఎన్‌క్వైరీ చేయాలంటే, రాష్ట్రప్రభుత్వం ముందు దానికి సి.బి.ఐ. ఎంక్వైరీ కోసం రెకమెండ్ చేయాలి. అదే రమణారావుగారు మూసీ నది గురించి మాట్లాడారు. గతంలో రూ.50 వేల కోట్లతోని మూసీ ప్రక్షాళణ చేస్తామని చెప్పి ముఖ్యమంత్రిగారు చెప్పారు. తరువాత జూపల్లి కృష్ణారావుగారు మూసీ ప్రక్షాళణకు రూ.71 వేల కోట్లు అవుతాయని వారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. దాని తరువాత మొన్న కుత్బుల్లాపూర్ మండలంలో ఒక మీటింగ్‌లో ముఖ్యమంత్రిగారు రూ.1,50,000 కోట్లు అవుతాయన్నారు. అసలు రూ.50 వేల కోట్లు ఏక్కడా, రూ.1,50,000 కోట్లు ఎక్కడా? అసలు మూసీ ప్రక్షాళనకు ఏ ప్రోగ్రామ్ ఉన్నది? దాని DPR ఏమైనా తయారైందా? DPR తయారవుతే దాని కోసం స్పెసిఫిక్‌గా ఏమైనా చేస్తున్నారా? కేవలం గత ప్రభుత్వం ఒక కాళేశ్వరం చేసుకుంది, ఒక ATM చేసుకుంది. మేము కూడా ఒక ప్రాజెక్టు చేసుకొని, ఏదోక రకంగా రూ.1,50,000 కోట్లతో మేము కూడా ఒక ATM చేసుకోవాలి, హస్తం గుత్తెదార్లకు కాంట్రాక్ట్ ఇవ్వాల, జేబులు నింపుకోవాలనే ప్రయత్నం తప్ప, ఈ మూసీ ప్రక్షాళన ఏం చేస్తారు? దాని మీద ఒక చర్చపెడుదాం. అసెంబ్లీలో ఒక చర్చ పెట్టండి, DPR ఉందా, DPR మీద మాట్లాడుదాం. ఏ అంశం లేకుండా మీరు ఇష్టానుసారంగా మూసీ ప్రక్షాళన చేపడ్తాము, కేంద్ర ప్రభుత్వం డబ్బులివ్వాలంటే ఎలా అధ్యక్షా? రెండవ ముఖ్యమైన అంశం..

శ్రీ పొన్నం ప్రభాకర్:- మూసీకి సంబంధించి వేరే దేశాల్లో కూడా సౌత్ కొరియాతో సహ పరిశీలించడానికి పోయినటువంటి వాళ్ళంగా, మూసీకి సంబంధించి చర్చ చేస్తామంటే తప్పకుండా చేద్దాం. మీరెట్లయితే గుజరాత్‌లో సబర్మతి చేసుకున్నారో, లేదా, వివిధ గంగాకు సంబంధించి మీరు చెప్పినారో, తెలంగాణలో జరిగేటటువంటి మూసీ పునరుజ్జీవనానికి కూడా కేంద్రం నుంచి నిధులు తెస్తాం చర్చ చేద్దామంటే చెప్పండి, తప్పకుండా చర్చ చేద్దాం, నిధులు ఇవ్వండి. మూసీ పునరుజ్జీవనానికి సంబంధించి హైదరాబాదు జంట నగరాలలో కూడా ప్రాజెక్టుతోటి ప్రాంతాలు అభివృద్ధి

కావడానికి అవకాశముంటుంది తప్ప, అందులో ముందే గాంధీగారి పేరు మీద ఎక్కడైతే బాపూఘాట్ ఉందో ఈసా, మూసీ రెండు నదులు అక్కడ కలుస్తాయి. ఆ 16 కి.మీ.లకు సంబంధించి ఫేజ్–1 కింద తీసుకునే కార్యక్రమానికి ఎక్కడా కూడా rehabilitation issues ఎక్కడా రావు. ఇన్‌చార్జ్ మంత్రిగా దీనికి సంబంధించి గతంలో ఈ ప్రాజెక్టుకు సంబంధించి సౌత్ కొరియాకు పోయినటువంటి వ్యక్తిగా చెబుతున్నాను, ఇటువంటి అవకాశం కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే ఉంది, కొన్ని దేశాలకు మాత్రమే నగరాలకు మధ్య నుంచి నదులు ప్రవహించి, కాలువల ద్వారా naturalగా వచ్చే అవకాశముంది. కాబట్టి, ఆ మురికి కూపంగా మారిపోయినదానికి కొంత పునరుజ్జీవనం తెచ్చే విధంగా rehabilitation చేయాలన్న ఆలోచనతో చేసినాం. పిల్లికాలువ గుడిసెలు మలక్‌పేట్ నియోజకవర్గంలో, గౌరవ శాసన సభ్యులు బలాలగారు ఇక్కడ లేరు... ఆ నియోజకవర్గంలో దాదాపు 300 చిల్లర ఇండ్లకు rehabilitation క్రింద డబుల్ బెడ్ రూం ఇచ్చి, రూ.2 లక్షల రూపాయలు ఉపాధి అవకాశాలకు, పిల్లల విద్యకు ఇచ్చి, షిఫ్టింగ్ ఛార్జెస్ 25 వేల రూపాయలిచ్చి, రకరకాలుగా అడ్జెస్ట్ చేస్తా ఉన్నాం. మీరు మూసీ మీద చర్చ చేద్దామంటే తప్పకుండా మా ప్రభుత్వం వెనుకకుపోయే ప్రశ్నే లేదు. ఒక్క assurance మాత్రం మీ ద్వారా వారిని కోరుతున్నాం, కేంద్రం భాగస్వామ్యం తీసుకొని మీరు కేంద్రం ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసి దానికి సంబంధించి చేస్తామంటే చాలా సంతోషం, చేయమని చెప్పి ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు(గౌరవ మద్యనిషేధ మరియు ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖామాత్యులు):- మహేశ్వర్ రెడ్డిగారు మాట్లాడుతూ మూసీకి సంబంధించి పలు ప్రస్తావనలు చేయడం జరిగింది. అసలు మూసీ రివర్ డెవలప్‌మెంట్ కోసం, ఎంత ఖర్చవుతుందనేది, it is in the process, in the beginning stage No.1. ఎందుకు చేయాల్సి వస్తా ఉంది? అంటే పెట్టుబడులను ఆకర్షించడం కోసం, నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగం కల్పించడం కోసం, రాష్ట్ర ఆదాయం పెంచడం కోసం చేసినదానిలో భాగంగా అది చేయడం జరుగుతోంది. At the same time, it also helps for the promotion of Tourism. అయితే సమైక్య రాష్ట్రాల స్ఫూర్తితోటి తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర ప్రభుత్వానికి ఆదాయం పెద్దయెత్తున అందుతా ఉన్న సందర్భంలో, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన ఆదాయాలల్లో తెలంగాణ రాష్ట్రానికి రూ.50,000 కోట్లయితే, ఏ.పి. రాష్ట్రానికి రూ. 90,000 కోట్లు ఇవ్వడం జరిగింది. అక్కడ గుజరాత్, వెస్ట్ బెంగాల్, యూ.పి.కో, బీహార్‌కో అధికమొత్తంలో ఇవ్వడం జరిగింది. అప్పుడు వాళ్ళ కర్తవ్యం, బాధ్యత సమాఖ్య స్ఫూర్తి పాటించాలి. అభివృద్ధి కార్యక్రమాంశాల్లో అది మూసీ అయినా, కాళేశ్వరం జాతీయ హోదా అయినా, పాలమూరు జాతీయ హోదా అయినా అది వాళ్ళ బాధ్యత, వాళ్ళ బాధ్యత మరచిపోతున్నారు కాబట్టి గుర్తు చేస్తూ దానికి చేయాల్సిన బాధ్యత అవసరముంది. ఎంతా అన్నది ఎంతైనా కూడా ఎట్లైతే ఇప్పుడు కొన్ని స్కీమ్స్‌కు సంబంధించిన రేషియోస్ ఉన్నాయి. గతంలో 20 : 80 ఉండే, ఇప్పుడు 60 : 40 ఇక్కడ ఉన్నది. అదే ప్రకారం మూసీని ప్రక్షాళన చేయాల్సిన అవసరమున్నది. నేను కూడా మూసీ బాధితుడినే, చాలామంది ఇక్కడున్నటువంటి నాయకులు మాట్లాడుతున్నారు. మేము మూసి దగ్గరకు పోయి రెండు రోజులు, వారం రోజులు పడుకుంటాం అని చాలామంది ఇక్కడున్న సభ్యులు అంటారు. అన్ని హంగులుండీ, ఒక మంత్రిగా ఉండి కూడా నిత్యం మున్సిపల్ కమిషనర్‌తోటి మాట్లాడి చేస్తున్నా కూడా ఇంట్లో ఉండలేని పరిస్థితి ఉంది. కంపు వాసన కావచ్చు, దోమలు కావచ్చు. ఇటువంటి పరిస్థితి ఎక్కడి నుంచి starting point నుంచి మొదలు పెట్టుకుంటే ending దాకా కిలోమీటర్ల పొడువున, అంటే, ప్రభుత్వం నైతిక బాధ్యత.. గాలికి వదిలేసి రాజకీయాలు మాట్లాడుతున్నామన్నప్పుడు definite గా రూ.50 లక్షల కోట్ల బడ్జెటు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రం నుంచి.. మిగతా రాష్ట్రంలో కూడా.. గతంలోకంటే ఎక్కువ ఆదాయం తెలంగాణలో వస్తా ఉంది. అలాంటప్పుడు అడగడంలో తప్పేముంది. రూ.70 వేల కోట్లు కావచ్చు, లక్ష కోట్లు కావచ్చు, ఎంతైనా కావచ్చు it depends on the final DPR. DPRని బట్టి అది ఉంటుంది. మనం చేసేది ఎన్ని చేయాలి, ఏం

చేయాలనే దాని బట్టి ఉంటుంది. ఇదమిద్దంగా ఇప్పుడే మొత్తం చెప్పనీకి రాదు. దానికేదో ప్రభుత్వమే investment చేస్తున్నట్లుగా, దీనిలో PPP Model ఉంటుంది. Private investors ఇందులో భాగస్వాములవుతారు. మొత్తం రాష్ట్ర ప్రభుత్వానిది కాదు, మొత్తం కేంద్ర ప్రభుత్వానిది కాదు. అల్టిమేట్‌గా ఒక కోటి, సుమారుగా 20 లక్షల జనాభా ఉన్న హైదరాబాదులో, అంటే, 40 percent of the entire State అన్నప్పుడు వారి బాగోగులు చూసుకోవాలన్నప్పుడు, ఇవన్నీ కూడా ముందుకు తీసుకెళ్ళాల. దానికి ఈ చర్చనే అక్కర్లేదు. Definite గా రాష్ట్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతున్నదన్నది వాస్తవం. ఇది నేను చెప్పడం కాదు ఫిగర్స్, స్టాటిస్టిక్స్ ఉన్నాయి.

కాబట్టి, కేంద్ర ప్రభుత్వం ఇదొక్కటే కాదు అన్ని ప్రాజెక్టుల్లో కూడా పెద్ద మనసుతో ఇవన్నీ కూడా కొత్త రాష్ట్రం, రాష్ట్రం అప్పుల పాలైంది, ఉన్న వాస్తవం. నెలకు ఇవాళ రూ.6 వేల కోట్లు వడ్డీ కట్టాల్సి వస్తుంది.

4.20 సా. గడచిన పది సంవత్సరాల పరిపాలన పుణ్యమా అని, ఆదుకోవాల్సిన బాధ్యత ఎవరిది అధ్యక్షా? కాబట్టి అన్ని విషయాలలో కూడా ఆర్థికంగా బయటపడేయాల్సిన బాధ్యత బిజెపి ప్రభుత్వం పైన ఉన్నది.

శ్రీ ఏలేటి మహేశ్వర రెడ్డి:- అధ్యక్షా, నేనేమి అన్నాను. వారు 71 వేల కోట్ల రూపాయలు అవుతాయి అన్నారు అని అన్నాను. మూసీ ప్రక్షాళన అంశం మేనిఫెస్టోలో ఎక్కడా లేదు. మీ మేనిఫెస్టోలో ఉన్న అనేక అంశాలను ముందు పూర్తి చేయండి. ఒక్కటి కూడా పూర్తి చేయకుండా, మీరు మూసీని ముందర వేసుకుని దానికి కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం లేదు అంటే, డిపిఎ రడీ అయిందా? డిపిఎ రడీ కాలేదు. ఇప్పుడేమో రాష్ట్రం అప్పుల పాలు అయింది అంటున్నారు. రాష్ట్రం అప్పులపాలు అయ్యాక 1 లక్షా 50 వేల కోట్లు ఎక్కడ నుంచి తెస్తారు అధ్యక్షా? అంటే మీరేదో చేస్తావుంటే కేంద్ర నిధులు ఇవ్వడం లేదు అన్నట్టు కాదు. కనీసం షేర్ అమౌంట్ ఇవ్వడానికి కూడా డబ్బులు లేకుండా రాష్ట్రం పూర్తిగా అప్పుల పాలు అయ్యాక, దేనికోసం ఈరోజు ఈ సబ్జెక్టును ముందర వేసుకున్నారు? కేవలం ఈ రాష్ట్రంలో ఉన్న గుత్తేదారుల జేబులు నింపడం కోసమేనా మూసీ? మూసీ దేనికోసమో చెప్పాలి కదా అధ్యక్షా. ఒకవైపేమో రాష్ట్రం అప్పుల పాలై 8 లక్షల కోట్ల అప్పు అంటారు. మరోవైపు 1 లక్షా 50 వేల కోట్లతోని మూసీ ప్రక్షాళన చేస్తామంటారు. దానికి కేంద్ర ప్రభుత్వం సాయం కావాలి అంటారు. అసలు ఇది మీ మేనిఫెస్టోలోనే లేదు. ఇలాంటి అంశాలు తీసుకుని ప్రజలకు ఏమి చెప్పాలి అనుకుంటారు. ముందు ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేరుస్తారో, అది చెప్పమనండి అధ్యక్షా.

శ్రీ కూనంనేని సాంబశివరావు(కొత్తగూడెం):- ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు ఈ బడ్జెట్ సమావేశం చాలా ప్రాధాన్యతతో కూడినటువంటి సమావేశం. ఈ సమావేశంలో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. ముఖ్యంగా ఈనాడు మన తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించి, రాష్ట్ర పరిస్థితికి సంబంధించి, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ఈ బడ్జెట్ అనేది ఒక కీలకమైనటువంటి, ప్రాధాన్యతతో కూడినటువంటి అంశంగా భావించాలి.

అప్పులకు సంబంధించి చాలా సేపు చర్చ నడిచింది. ఈ అప్పులకు సంబంధించి బడ్జెట్ ఇన్ బ్రీఫ్‌లోనే ఇచ్చిన విధంగా రూ. 4 లక్షల 51 వేల కోట్లు అంటే ఎఫ్.ఆర్.బి.ఎం పరిధిలోనే 4 లక్షల 51 వేల కోట్లు ఉన్నాయి. ఈ 2025-26వ సంవత్సరం ఈ ఆన్ గోయింగ్ సంవత్సరానికి సంబంధించి మళ్ళీ రాబోయే ఐదు సంవత్సరాలకి 5 లక్షల 4 వేల కోట్లు అంచనా. ఇప్పుడైతే 4 లక్షల 51 వేల కోట్లు అన్నట్లు.

అదేవిధంగా ఈ బడ్జెటేతర డెట్స్‌కి సంబంధించి Government guaranteed loans, Government guaranteed loans raised by SPVs and serviced by them, అంటే గవర్నమెంటు తీర్చేవి కొన్ని, కార్పోరేషన్లు తీర్చుకునేవి కొన్ని, కొన్ని గవర్నమెంటు గ్యారెంటీతో ఇచ్చేవి. ఇవన్నీ కలిపి మూడు లక్షల ఒక్కవేయి రూపాయలు. మొత్తం ఈ సంవత్సరం చివరి నాటికి 8 లక్షల కోట్లకి మన అప్పు చేరుతుంది అధ్యక్షా.

మన రాష్ట్రం విడిపోయినపుడు, అంటే మన రాష్ట్రం ఏర్పడినపుడు 70 వేల కోట్లు, ఇప్పుడు 8 లక్షల కోట్లు. బహుశా ఆంధ్రప్రదేశ్ అప్పు కూడా మనకన్నా కొంచెం ఎక్కువ ఉన్నట్లుంది. మొత్తంగా చూస్తే ఈ రెండు రాష్ట్రాలు కలిపి 16

నుంచి 17 లక్షల కోట్ల రూపాయల అప్పుకి ఈ పదేళ్ళ కాలంలో చేరడం జరిగింది. బడ్జెట్‌కి సంబంధించి కూడా మూడు లక్షల కోట్లు., అప్పుట్లో ఉమ్మడి రాష్ట్రం అప్పుడు లక్ష కోట్లు అంటే నేను ఆశ్చర్యపోయేవాడిని అమ్మో లక్ష కోట్లా అని. అది ఇప్పుడు మూడు లక్షలు. రెండు రాష్ట్రాలకి కలిపితే ఆరు లక్షల కోట్లు. మన రాష్ట్రం వరకు తీసుకుంటే, బడ్జెట్ మూడులక్షలు అయితే, అప్పు ఎనిమిది లక్షల కోట్లు. ఇది ఏ అభివృద్ధికి సంకేతమో నాకు తెలియదు. అలాగని అప్పు చేయొద్దని నేను అనట్లేదు. అప్పు చేయాల్సిందే. అప్పు చేయకపోతే ఈ ఉన్న అప్పు తీర్చలేరు. అప్పు చేయకుండా ఇప్పుడు ఈ రాష్ట్రాన్ని నడిపే పరిస్థితి లేదు. ఎఫ్.ఆర్.బి.ఎం లిమిట్ అయిపోయింది. ఆఫ్ ద బడ్జెట్ లోన్లు తీసుకునే అవకాశం కూడా లేదు. మరి ఎట్లా దీని నుంచి బయటపడాలి? ఇంకా దీనికి తోడు మళ్ళీ 60 వేల కోట్ల రూపాయలు బకాయిల పేరుతోని, ఆ పేరుతోనీ ఉన్నాయి. సుమారు 8 లక్షల 60 వేల కోట్లు ప్రభుత్వం మీద ఈ సంవత్సరం భారం ఉంది. ఇది ఎలా? ఎలా బయట పడాలి? ఇది పెద్ద చర్చనీయాంశం అధ్యక్షా. దీనినుంచి సహజంగా చాలా మంది అప్పు చేయొద్దు అని అంటారు. లేకపోతే ఈ అప్పులు చేసి లేకపోతే ఉచితాలు ఇచ్చి లేకపోతే సబ్సిడీల పేరుతో రాష్ట్రాన్ని ముంచొద్దు అని చెప్తావుంటారు. కానీ తెచ్చిన ఈ అప్పు, ఈ డబ్బులు దేనికి ఖర్చు అయ్యాయి? ఎటు పోయాయి? అనేది మనం సీరియస్‌గా ఆలోచన చేయాలి. ఏ పేదవాని జీవితమైనా సరే పూర్తి స్థాయిలో, ఆ పేదవాడు ఆర్థికంగా స్థిరపడే అవకాశం ఆ అప్పు వలన కలిగిందా? అది లేదు అధ్యక్షా. అసలు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది? అంటే వాగ్దానాలు. ఈ వాగ్దానాలకు సంబంధించి.. అంతకు ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంది. వారు చాలా చేశారు. వాటిని తట్టుకుని గెలవాలి కాబట్టి కాంగ్రెస్ పార్టీ కూడా వారికంటే ఒకటి రెండు ఎక్కువే వాగ్దానాలు చేశారు. కానీ ఆచరణలోకి వచ్చే సరికి ఊహించలేనటువంటి సంక్షోభంలో తెలంగాణ ఉంది. ఊహించలేనటువంటి అప్పుల్లో తెలంగాణ ఉంది. ఈరోజు అధికారంలో ఉన్న ప్రభుత్వానికి ఈ అప్పుల బారి నుంచి బయట పడే మార్గం తెలియక కొట్టుమిట్టాడే పరిస్థితి వచ్చింది అధ్యక్షా. దీనికి ఎవరిది తప్పు, ఎవరిది ఒప్పు? ఇది మనం ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఎవరిది తప్పైనా, ఎవరిది ఒప్పైనా రానున్న మూడు తరాల భవిష్యత్తును మనం లాగేసుకున్నాం. పుట్టబోయేవాడి పేరుతో కూడా అప్పుని మనం చేసి పెట్టాము. కానీ ఆ అప్పు ఫలితం వనకేవైనా అందిందా అంటే, అది ఎక్కడుందో, ఎటుపోయిందో తెలియని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాము. ఈ పరిస్థితి నుంచి ఎవరు బయట వేయగలుగుతారు? ధైర్యంగా చెప్పమనండి. నేను బిఆర్ఎస్ మిత్రులను అడుగుతున్నాను. మన్మోహన్ సింగ్‌గారు వచ్చినా కూడా ఇన్ని అప్పులు ఉన్న ఈ పరిస్థితుల్లో, ఈ రాష్ట్ర బడ్జెట్‌ని.. కొత్త అప్పు చేసే పరిస్థితి లేదు? కొత్త ఉత్పత్తి లేదు? ఈ బడ్జెట్‌లో వచ్చే క్యాపిటల్ ఖర్చు ఎంత అంటే రూ. 36 వేల 504 కోట్లు.

4.30 సా. అధ్యక్షా, ఏ బడ్జెట్‌లో అయినా అంతే. జీతాలు, భత్యాలు, సబ్సిడీలు ఇవే ఉంటాయి. Capital Expenditure అంటే పునరుత్పత్తి కలిగించేది. దీనిలో కూడా అసలు ఎంత ఖర్చు అవుతుందో తెలవదు. మొత్తం చూస్తే, గతంలో ఒకసారి రాజీవ్ గాంధీగారు చెప్పారు దాదాపు రూపాయి ఖర్చు అని పెడితే, రియల్‌గా పావలా కూడా ఖర్చు కాదు, మిగతాదంతా మధ్యలో వాళ్లు, తినేస్తారని. అది అప్పట్లో. ఇప్పుడు ఎంత తింటారో, ఎంత ఖర్చు పెడతారో తెలవదు. అందుకని నేను అనేది ఏమిటంటే ఇటువంటి పరిస్థితి నుండి ఎలా బయటపడతారో నాకు తెలవదు. ఆర్థిక మేధావులతో చర్చించాలి. ఈ క్రమంలోనే ఆనాటి ప్రధాన మంత్రి శ్రీ చంద్రశేఖర్ గారికి ఇదే పరిస్థితి వచ్చింది అధ్యక్షా. అప్పుడు బంగారాన్ని తాకట్టుపెట్టి, దేశాన్ని నడపవలసిన పరిస్థితి వచ్చింది. ఆ పరిస్థితుల్లో పి.వి.నరసింహారావు గారు, మన్మోహన్ సింగ్ గారు ఆ ద్వయం ఈ దేశాన్ని కాపాడటం కోసం అనేక సంస్కరణలను తీసుకొచ్చారు. వాటితో పాటు మాలాంటి కమ్యూనిస్టులకు కూడా ఇష్టం లేని సంస్కరణలు కొన్ని వచ్చాయి. మొత్తంగా ఆ నాడు ఈ దేశం బయటపడింది. ఇప్పుడు ఎలా అనేది ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. అందులో భాగంగా ఈ ప్రభుత్వం బయటపడాలంటే మంచి సలహాలు ఇవ్వవలసిన బాధ్యత ఉంది. వాళ్లు చేసిన తప్పులేవైనా ఉంటే, వాటి గురించి కూడా మాట్లాడుకుందాం. కాని ఇప్పుడు ఈ బడ్జెట్ సమావేశంలో, టోటల్‌గా రాష్ట్ర భవిష్యత్తు కాబట్టి

దీని నుండి బయట పడాలంటే ఏం చెయ్యాలి, ఎలా చెయ్యాలి, నిర్మాణపరమైనటువంటి సలహాలు ఇవ్వవలసిన బాధ్యత అందరి పైన ఉంటుంది. ముఖ్యంగా ఇప్పుడు మీరు బడ్జెట్‌లో భూముల అమ్మకం ద్వారా ఒక రూ. 6,500 కోట్లు, ప్లాట్లు, ఫ్లాట్ల అమ్మకం ద్వారా మరొక రూ. 7,500 కోట్లు, రెండూ కలిపి రూ. 15 వేల కోట్లు, ఇతర వనరుల ద్వారా ఆదాయం మరో పదివేల కోట్లు అని ప్రకటించారు. అందులో భాగంగా హైదరాబాద్ కేంద్ర విద్యాలయానికి సంబంధించి ఒక నాలుగు వందల ఎకరాలు అన్నారు. In principle we oppose the selling of the lands. ఇది కాకుండా మరే మార్గం ఉంది? అది మనం ఆలోచన చేయాలి. అంతే కాకుండా ఇతర వనరులు రూ.10 వేల కోట్లు అన్నారు. అది ఎలా? అనేది కూడా ఆలోచన చేయాలి. ఇలా ఉన్నవి అమ్మే కంటే, మీకు మంచి పేరు రావాలంటే ఆల్‌రెడీ పేదవాళ్లు వేసుకున్న గుడిసెలు చాలా ఉన్నాయి. మీరు ఎలాగూ చాలా ఇళ్లు కట్టివ్వాలి కదా. ఇళ్లు కట్టించే క్రమంలోనే, పేదవాళ్లు, కమ్యూనిస్టు పార్టీలు లేక ఇతర వర్గాల వాళ్లు వేసిన ఇళ్లు ఉన్నాయి. అందులో కుంట్లూరు, అబ్దుల్లాపూర్‌మెట్, వరంగల్, చేవెళ్ల, హన్మకొండ, మేడ్చల్ ఇలా అనేక చోట్ల వేశారు. వీటికి గత ప్రభుత్వంలో జీ.ఓ.లు 58,59 ఉన్నాయి. అటువంటి వాటికి 59 జీ.ఓ. కొద్దిగా రీజనబుల్‌గా అప్లై అవుతుంది. పేదవాళ్లకి 58 ప్రకారం ఫ్రీగా ఇచ్చి, జీ.ఓ. 59 ప్రకారంగా వాళ్ల నుండి కొద్దిగా డబ్బులు వసూలు చేయండి. వాళ్లకి పట్టాలు ఇచ్చినట్లయితే వాళ్లే సొంతంగా ఇళ్లు కట్టుకుంటారు, దాని ప్రకారంగా కొంత సమస్య పరిష్కారం అవుతుంది. అసలు మొత్తంగా ల్యాండ్ మాఫియా చేతుల్లో ఎంత భూములున్నాయి, అంటే పేదవాళ్లు వేసుకున్నవి కాకుండా, ల్యాండ్ మాఫియా ఆధీనంలో ఎన్ని ఎకరాలున్నాయో ప్రభుత్వం విశ్లేషణ చేయాలి, లెక్కలు తీయాలి. విచారణ చేయాలని చెప్పి నేను మీ ద్వారా కోరుతున్నాను. అదే విధంగా దేవాదాయ, వక్ఫ్ భూములు దాదాపు ఆరు,ఏడు వేల ఎకరాలు అన్యాక్రాంతం అయినట్లు చెబుతున్నారు. ఇటువంటి వాటిమీద శ్రద్ధ పెట్టాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంటే ప్రభుత్వానికి ఆదాయం వచ్చే మార్గాల గురించి చెబుతున్నాను. ఏదో పద్ధతిలో మీకు ఆదాయం రావాలి. ఇప్పుడు అరవై వేల కోట్లు, తక్షణమే మీకు బరువు అది. ఇదే స్కీంలు అయితే, spill over క్రింద పోతుంది. కాని ఆల్‌రెడీ బాకీలున్నాయి కదా. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌గాని, సర్పంచ్‌ల తాలూకు బకాయిలు గాని, చిన్న చిన్న కాంట్రాక్టర్లకు చెల్లించవలసినవి కాని ఇటువంటి వాటిగురించి నేను సానుభూతితో చెబుతున్నాను. నిజానికి నేను కూడా అనుకోలేదు, ఈ స్థితి వస్తుందని. అయినా కూడా మీరు ధైర్యంగా చేస్తున్నారు. I appreciate the Government, but at the same time how to resolve this crisis. How to come out from this crisis. It is to be seriously thought over by the Government. అందుకే నేను ఏమంటున్నానంటే అక్రమంగా ఆక్రమించుకున్న భూములు ఏవైతే ఉన్నాయో వాటిని వెలికితీయమని చెబుతున్నాను. అలాగే ఇంతకుముందు ప్రభుత్వానికి సంబంధించి లెక్కలు వేశారు. కేంద్ర ప్రభుత్వంలో మన వాటా 41 శాతం అంటే, ఆ 41 మొత్తం మనకు రాదు. సెంట్రల్ పూల్,అంటే ఇన్‌కం ట్యాక్సు, కమర్షియల్ ట్యాక్సులు, అంటే కేంద్రప్రభుత్వం పేరుతో వెళ్లే డబ్బుల నుండి మొత్తం రాష్ట్రాలన్నిటికి 41 శాతం ఇస్తారు. ఆ 41 శాతంలో రాష్ట్రాల వాటా ఒక్క రూపాయి అనుకుంటే దానిలో మన వాటా ఎంత, ఇతర రాష్ట్రాలకు ఎంత వాటా పోతుందో తెలిస్తే, అప్పుడు మనకు ఎంత వస్తుందనేది అర్థం అవుతుంది అధ్యక్షా. ఆ ప్రకారంగా సెంట్రల్ పూల్ నుండి 41 శాతం వాటా అన్ని రాష్ట్రాలకు పంచుతుంటే, అన్నిటికీ కలిపి ఆ 41 శాతం. అందులో తెలంగాణాకు 14వ ఆర్థిక సంఘం ద్వారా 2.43 శాతం పంపిణీ జరిగింది. 15వ ఆర్థిక సంఘం ద్వారా 2.10 శాతానికి అది తగ్గింది. అదే విధంగా ఉత్తర ప్రదేశ్‌కి 17.93 శాతం ఇస్తున్నారు. బీహార్‌కి 10.57 శాతం ఇస్తున్నారు. ఈ విధంగా ఇస్తున్నప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వానికి కూడా పెంచమని కేంద్రాన్ని డిమాండ్ చెయ్యాలి. 41 శాతం కాకుండా, డివల్యూషన్‌లో 51 శాతం అన్ని రాష్ట్రాలకు ఇవ్వండి, దాని ప్రకారం మాకు కొద్దిగా పెరుగుతుందనే ఆశతో ఉందాం. అందువల్ల మనందరం కలిసి, అది బీజేపినా, బీఆర్ఎస్సా, అందరం కలిసి ఫైట్ చెయ్యాలి. మన వాటా అది కాదు. కేంద్రం ఏమంటుందంటే వాళ్లకు జనాభా ఎక్కువ ఉందని చెబుతారు. డెవల్యూషన్ ఎలా చేయాలి అనే దానికి performance base కూడా ఉండాలి. అది కూడా ఒక పాయింట్ ఉంది. అది

చూడటం లేదు. ఈ పరిస్థితి రావడం వల్లనే ఇవ్వాళ దక్షిణాది రాష్ట్రాల్లో ఒకలాంటి అలజడి, అసంతృప్తి వచ్చింది. భారతదేశం అంటే, it is not a center as NTR said, it is just like a myth. అంటేమిథ్య. There is no such center. కేంద్రం అనేది మిథ్య. రాజ్యాంగంలో రాయలేదు ఈ సెంటర్ గురించి. రాజ్యాంగంలో ఏమని రాసి ఉందంటే భారతదేశం అనేది రాష్ట్రాల సమాఖ్య. అంటే ఇది ఫెడరల్ సిస్టం. దీనిలో నుండి అన్ని రాష్ట్రాలను సమానంగా చూసే బాధ్యత లేకపోవడం వలన, ఓటు రాజకీయాలు చేయడం వలన ఇటువంటి అసమానతలకు అవకాశం వచ్చింది. దీని నుండి ఇప్పుడు బయటపడడానికి అందరం కలిసి, కృషి చేయకపోతే మన రాష్ట్రం తక్షణం బయటపడే పరిస్థితులైతే నాకు కనబడడం లేదు అధ్యక్షా. అదే విధంగా ఈ ఆరు గ్యారెంటీలకు సంబంధించి అనేక అప్పులు చేయాల్సిందే. అయినా కూడా కొంత మేరకు ఈ గ్యారెంటీలను అమలుచేస్తున్నారు, అందుకు I must appreciate the Government. అసలేం చేయడం లేదని కొంతమంది అంటున్నారు అధ్యక్షా. అది కరెక్టు కాదు. దానిలో భాగంగా ఆరు గ్యారెంటీలకు సంబంధించి మహాలక్ష్మి పథకం. ఈ బడ్జెట్‌లో అందుకు రూ.56,084 కోట్లు కేటాయించారు. ఈ మహాలక్ష్మి పథకానికి సంబంధించి మూడు అంశాలున్నాయి. అందులో రెండు అమలు అవుతున్నాయి. రూ.500కి గ్యాస్ సిలెండర్ అమలవుతున్నది, ఉచిత బస్సు సౌకర్యం కూడా అమలు చేస్తున్నారు. అమలు కానిదేమిటి, మహిళలకు రూ.2500 పెన్షన్. ఇప్పుడు ప్రభుత్వానికి నేనిచ్చే సలహా ఏమిటంటే అది అమలు చేయవలసిందే. కాని సమయం తీసుకోండి. ఇప్పుడు దానిలో వేలు పెట్టి, ఫెయిలయి, విమర్శలకు గురయ్యే కంటే, చెప్పండి, ఆర్థిక పరిస్థితి బాగాలేదు, మిగిలినవి అమలు చేస్తాం, ఇది తప్పనిసరిగా చెప్పాల్సిన అవసరం ఉంది అధ్యక్షా. ట్రాన్స్‌పరెన్సీ ఉండాల్సిందే. లేకపోతే అలజడి మొదలవుతుంది. చాలామంది అర్థం చేసుకుంటారని నాకు విశ్వాసం ఉంది. ఒక దశలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయినప్పుడు, రామారావు గారి అనంతరం, ఆర్థికపరిస్థితి బాగాలేదు అని చెప్పి, next time ఓడిపోయాడు గాని, కొన్ని సంస్కరణలు తీసుకొచ్చాడు,జనం విశ్వసించారు. అంటే ఇందాక చెప్పాను, ఒకరు వాగ్దానాలు చేస్తుంటే, ఇంకొకరు కూడా చెయ్యక తప్పదు. ఎన్నికలు వచ్చినప్పుడు మేము ఏమీ చెయ్యం అని అనరు కదా. మేము కూడా చేస్తాం అంటారు. మాకు ఓట్లు వేయండని అడుగుతారు. అన్నప్పుడు సాధ్యమయిన మేరకు చెయ్యాలని చూస్తారు. కాని వారు చెయ్యలేని పరిస్థితి. ఊబిలో దిగిపోయారు. ఊబి ఎవరు క్రియేట్ చేశారు? ఆ ఊబిలోంచి ఎవరూ బయటపడలేరు.

4.40 సా. అందుకని కష్టాల కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి రాకుండా బీఆర్ఎస్ అదృష్టవంతమైన పార్టీ అయ్యి కేసీఆర్‌గారు ఈరోజు సంతోషంగా ఉండి, రేవంత్‌రెడ్డిగారు స్ట్రగుల్ పడుతున్నారని ఒక సామెతలాగా సరదాగా అంటూ ఉంటాము. అంటే ఈ స్ట్రగుల్స్ నుండి నక్సెస్ అయ్యి బయట పడాలి. He will be a Hero. బయట పడడం కోసం ఇక్కడ తిట్టడం, తిట్టించుకోవడం అలాంటి సంగతుల జోలికి నేను వెళ్లకుండా రాష్ట్రానికి సంబంధించే మాట్లాడుతున్నాను.

అదేవిధంగా మహాలక్ష్మి పథకంలో ఇంకొక హామీ మిగిలి ఉంది. You take your own time.. Ultimately whatever promise you made, you have to stick on to that promise and you have to fulfill that promise. Sir, I suggest the government through you..గృహజ్యోతి పథకానికి వస్తే, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అన్నట్లుగా జరుగుతుంది. it is fulfilled కాకపోతే దీనిలో ఏమన్నా లోటుపాట్లు ఉంటే సరిచేసుకోవాలి.

ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి వీటిని ఇంకా మొదలు పెట్టలేదు కావున మొదలుపెట్టాలి. ఇంతకు ముందు నేను చెప్పినట్లుగా పేదవారు తీసుకున్న ఇండ్ల స్థలాలను ముందుగా గుర్తించి వారికి ముందుగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. ఇందులోనే ఇందిరమ్మ ఇండ్లలో తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి వారికి 250 గజాల స్థలం కేటాయించి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తామని చెప్పారు. ఈ విషయం చిన్నదే. It does not cost much, it is a very small scheme. So, I advise the Government through you to go further scheme so that way, కాబట్టి, ఈ పథకం కూడా విజయం సాధిస్తుంది. రైతు భరోసా

కార్యక్రమం రూ. 20 వేల నుండి రూ.12 వేలకు తగ్గించారు ఓకే. దీనిని అమలు చేయడంలో సిన్సియర్‌గా ప్రయత్నం చేయవచ్చు. the government will succeed. అందుకని దీనిని కూడా అమలు చేయమని అడుగుతున్నాను.

అదేవిధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం విషయానికివస్తే, దీనిని కూడా ఖచ్చితంగా అమలు చేయవచ్చు కానీ కొంత గందరగోళ పరిస్థితి ఉంది. వ్యవసాయ కార్మికులు ఇందాక ఎవరో కోటి మందన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం దాదాపు 40 లక్షల మంది ఉన్నవారు. నెలకు 20 రోజులు పని చేయవలసి ఉంది. ఇచ్చిన ప్రకారమే మీరు చేస్తారనే విశ్వాసం నాకు ఉంది. వికలాంగులకు రూ. 6000, వితంతువులకు, చేనేత, గీత కార్మికులకు రూ.4000 పెంచి ఇస్తామన్న చేయూత పథకం అమలుకు డబ్బు లేనందున దీనికి ఒక అప్పీలు పెట్టవలసిన అవసరం ఉందని చెబుతూ, దీనిని వెంటనే చేస్తారనే విశ్వాసం నాకు లేదు.

యువ వికాసానికి సంబంధించిన పథకాన్ని మొన్న ప్రారంభించారు. నిజానికి ఇది మంచి పథకమని, 5 లక్షల మందికి ప్రయోజనం చేకూర్చుతుందని చెప్పవచ్చు. ఎందుకంటే ప్రభుత్వానికి దీని వల్ల భారం పడదని, the Government has taken the support of the Banks, taken the approval of the Banks because this scheme is being sponsored by the Banks. So, there is no such burden on the Government.

అదే విధంగా విద్యకు సంబంధించి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అన్న అంశం మంచిదని దీనిని ఖచ్చితంగా అమలు చేయగల్గితే సంతోషం. దీనిలో ఉన్న కొన్ని ఇబ్బందుల గురించి, చాలా చోట్ల బిల్డింగ్స్ ఉన్న చోట ఆక్యుపేషన్ లేదు, ఆక్యుపేషన్ ఉన్న చోట బిల్డింగ్స్ లేవు, స్కూల్స్‌కు సంబంధించిన భవనాలు లేవు కాబట్టి, వీటిని రేషనలైజేషన్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. కేరళ వంటి రాష్ట్రాలలో ఉన్నంతగా మన రాష్ట్రం విద్యారంగంలో దాదాపు తక్కువ స్థాయిలోనే ఉన్నామని చెప్పవచ్చు. ఈ స్థాయిని పెంచడానికి దళితులు, పేదవారు ఉండే హాస్టల్స్‌ను, ఎలిమెంటరీ స్కూల్స్‌ను నిజాయితీగా అద్భుతంగా మలచడానికి కృషిచేయాలి. పిల్లల్లో ఒక కుతుహలం వచ్చే విధంగా చూస్తే సాధికారిత సాధించేవిధంగా రావాలి. ఇవన్నీ రావాలంటే నా సిన్సియర్ సలహా ఏమిటంటే ఒక ఐఏఎస్ అధికారుని విద్యాశాఖకు ఏర్పాటు చేస్తే అతని వల్ల ఫలితాలు సాధించి, చాలా మార్పులు వస్తాయనేది నా నమ్మకం. విద్యా రంగానికి ప్రభుత్వం చాలా డబ్బును ఖర్చు పెడుతుంది. చాలా గురుకుల పాఠశాలలు, టీచర్లకు ఎక్కువ జీతాలిస్తున్నప్పటికీ ఫలితాలు మాత్రం రావడం లేదు. ఉదాహరణకు 10వ తరగతి విద్యార్థి స్పెల్లింగ్ మిస్టేక్ లేకుండా రాసేవారు 10 శాతం కూడా లేరు. తెలుగు రాయడం ఇంకా కానాకష్టంగా ఉంది. పునాదిలోనే చదువు పై శ్రద్ధ పెడితే ప్రభుత్వం విజయాన్ని సాధిస్తుందని దానిని అమలు చేయాలని కోరుతున్నాను. స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీ, యంగ్ఇండియా పోలీస్ స్కూల్స్, AI వంటివన్ని మంచి పథకాలు. వీటిపై బాగా ఫోకస్ పెట్టినందుకు ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఆరోగ్య రంగానికివస్తే, దీనికికేటాయింపులు సరిగా చేయలేదని, కేవలం 4 శాతం మాత్రమే కేటాయించారు. వైద్య ఖర్చులు ప్రతి ఒక్కరి మీద భారం పడకుండా ప్రభుత్వానికి ఒక సొల్యూషన్ ఉంది. 10 శాతం ఆరోగ్యశ్రీకి పెంచినప్పటికీ కూడా ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రజల ఆరోగ్య బిల్లుల మొత్తాన్ని ఇన్సూరెన్స్ పేరుతో ప్రభుత్వమే కట్టడం వల్ల ప్రభుత్వం మీద కొద్ది భారం మాత్రమే పడుతుంది. ఈ సదుపాయం వల్ల ప్రజలందరికీ వైద్య సదుపాయం కల్గుతుంది. నిమ్స్, ఉస్మానియా, గాంధీ మొదలైన హాస్పిటల్స్‌ను చాలా ఖర్చుతో వందల ఎకరాల విస్తీర్ణంతో నిర్మించిన పెద్ద హాస్పిటల్స్ వాటిలో ఉన్న మౌలిక సదుపాయాలు ఇంక ఎక్కడా లేని విధంగా ఉన్న వీటి మీద శ్రద్ధ పెట్టడం లేదు. వీటిని ఒక ఐఏఎస్ అధికారి పరిధిలోకి తీసుకొచ్చే విధంగా చూడాలని కోరుతున్నాను. విద్యా, ఆరోగ్య రంగాల మీద పూర్తి స్థాయిలో శ్రద్ధ పెడితే ప్రభుత్వం విజయాన్ని సాధించినట్లే అని నేను భావిస్తున్నాను.

అదే విధంగా ఇరిగేషన్ శాఖ విషయానికి వస్తే, తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు ప్రారంభిస్తున్నట్లుగా మెన్షన్ కాలేదు. అది మీడియం స్కీమ్. ప్లాన్ అయితే చేవెళ్ల, దానిపైన కూడా శ్రద్ధ పెట్టి టేకప్ చేస్తే బాగుంటుంది. మైనర్ ఇరిగేషన్లను అన్నింటిని మొదలుపెడుతున్నారు కానీ వేటిని పూర్తి చేయడం

లేదు. మొన్న జూరాల ప్రాజెక్టు, నెట్టెంపాడు, కల్వకుర్తి వంటి వాటి మీద శ్రద్ధ పెట్టాలని ఇవి తక్కువ ఖర్చుతోనే పూర్తి చేసుకోవచ్చు. కావున వీటిని తక్షణమే పూర్తి చేయాలని, గౌరవ తుమ్మల గారికి వీటి మీద చాలా అనుభవం ఉందని, వీరు మొదటి నుండి కూడా చెబుతుండేవారు. మొదట కాలువలు త్రవ్వేవారు. ఇక్కడ హెడ్ వర్క్స్ ఉండక పోవడం వల్ల కాలువలు కాంట్రాక్టర్లకు ఉపయోగపడేవి. నీళ్లు అలానే ఉండేవి. ఈ విధంగా కాకుండా మొదట హెడ్‌వర్క్స్‌ను పూర్తి చేసి ఎంత మేరకు అయితే అంతవరకు కలుపుకుంటూ పోవాలి. మొదట చెరువులు, మైనర్, మీడియం వంటి వాటిని దశల వారీగా పూర్తి చేసుకుంటూ రావాలని తెలియజేస్తున్నాను.

4.50 సా. వ్యవసాయ రంగానికి సంబంధించి చాలా డిమాండ్లు ఉన్నాయి. సరైన పద్ధతిలో కేటాయింపులు చేయలేదని అంటున్నారు. అందులో రుణమాఫీకి సంబంధించి ఇదివరకే కొన్ని విమర్శలున్నప్పటికీ, ఒకేసారి రూ.25వేల కోట్లు రుణమాఫీ చేయడమనేది చిన్న విషయం కాదు. చేయని వాళ్ళు అనడానికి చాలా ఉంటాయి. ఇంకా ఎక్కడెక్కడ లోపాలున్నాయో, తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. తుమ్మల గారికి ఒక ఉదాహరణ చెబుతాను. జనగాం జిల్లా, రఘునాథపల్లి మండలం, నీలిబండ గ్రామంలో 554 మందిలో 552 మందికి రుణమాఫీ జరగలేదు. కేవలం ఇద్దరికే రుణమాఫీ జరిగింది. కారణం ఏమిటంటే, ఒకరి ఆధార్ కార్డుపైన మరొకరి పేరు నమోదు అయ్యింది. ఛేంజ్ లింకులో అందరి పేర్లు తప్పులు పడిపోయాయి. శ్రీధర్ బాబు గారు వినండి. అంటే ఆధార్ కార్డు ఒకరి పేరుతో ఒకరికి పడిపోయిందనుకోండి అకౌంట్లు మారిపోయాయి. ఆ విధంగా 552 మందికి రుణమాఫీ జరగలేదు. అందువల్ల రాష్ట్రంలో చాలా చోట్ల ఈ విధంగా జరిగిందని తుమ్మల గారు కూడా చెప్పారు. ఆ తప్పులను సరిచేసి త్వరితగతిన వారికి ఇవ్వండి. రూ.2 లక్షల పైబడి లోన్ తీసుకున్న వారికి చేయమని నేను మిమ్మల్ని అడిగినా కూడా అది సాధ్యం కాదు.

శ్రీ టి. హరీష్ రావు:- (మైక్ లేకుండా) ఎందుకు కాదు? మీరెందుకు కాదని అంటున్నారు. మీ నియోజకవర్గంలో రుణమాఫీ చేయకూడదా?

శ్రీ కూనంనేని సాంబశివరావు:- చేస్తే సంతోషమే. నేనేమి కాదనడం లేదు. ఇస్తే నాకు అన్ని కావాలి. ప్రాక్టికల్‌గా మాట్లాడుతున్నాను. సాధ్యం కానిది ఎందుకు మాట్లాడాలి?

శ్రీ టి. హరీష్ రావు:- (మైక్ లేకుండా) వారు ఇస్తామని అంటుంటే మీరెందుకు కాదని అంటున్నారు.

శ్రీ కూనంనేని సాంబశివరావు:- వారు ఇవ్వలేమని అన్నారు కదా. రూ.2 లక్షల పైబడి లోన్ తీసుకున్న వారికి ఇవ్వలేమని అన్నారు.

శ్రీ టి. హరీష్ రావు:- (మైక్ లేకుండా) ముఖ్యమంత్రి గారు ఇస్తామని అంటుంటే మీరెందుకు వద్దని అంటున్నారు.

శ్రీ కూనంనేని సాంబశివ రావు:- అది అయిపోయింది కదా.

మిస్టర్ స్పీకర్:- సాంబశివ రావు గారూ, ఇక్కడ..,

శ్రీ కూనంనేని సాంబశివరావు:- సార్, అదేవిధంగా పంటలకు సంబంధించి మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్ కావాలని రైతులు కోరుతున్నారు. అంటే రేట్లలో తేడా వచ్చినప్పుడు రూ.5 వేల కోట్లు కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తే ధరలను నియంత్రించడానికి మంచి స్కీమ్ అని చెప్పి రైతులు కోరుతున్నారు. అదే విధంగా రాష్ట్రప్రభుత్వం పంటల ధరల నిర్ణయక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా అన్ని పంటలకు మద్దతు ధరలు ఇచ్చి మార్క్‌ఫెడ్ సివిల్ సప్లైస్ ద్వారా కొనుగోలు చేయాలని అడుగుతున్నారు. రైతు బీమాకు సంబంధించి రూ.11వేల కోట్లు ఇచ్చారు. పంట బీమాకు సంబంధించి ఇంకా ఎటువంటి క్లారిటీ రాలేదు. కేవలం 15వ ఆర్థిక సంఘం రూ.650 కోట్లు నామ మాత్రంగా ఆర్థిక సహాయం ఉంది. పంట బీమాకు కూడా సరైన పాలసీ తీసుకొస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలుపుతున్నాను.

అదేవిధంగా గ్రామాలు, పట్టణాల అభివృద్ధి నాకు తెలిసి బాగానే చేస్తున్నారు. ప్రతి ఊరిలో, పట్టణాల్లో మిగతా అన్నిచోట్ల రోడ్లు పడుతున్నాయి. నిధులు లేకుండా ఎట్లా వేస్తున్నారో నాకు తెలియదు కానీ, అన్నిచోట్ల రోడ్లు మాత్రం పడుతున్నాయి. అందులో భాగంగా సంతోషకరమైన విషయం ఏమిటంటే, ముఖ్యమంత్రి గారు, తుమ్మల గారు, మా జిల్లా

మంత్రి భట్టిగారు, శ్రీనివాస్ రెడ్డి గారు మా వాళ్ళందరూ కొత్తగూడెంలో కార్పొరేషన్ అడగమని నాతో ఒక డిమాండ్ పెట్టించారు. ముఖ్యమంత్రి గారు పాజిటీవ్‌గా రెస్పాండ్ అయినందుకు వారికి కృతజ్ఞతలు. అదేవిధంగా ప్రిస్టేజీగా ఫోర్త్ సిటీ పేరుతో హైదరాబాద్‌పై బాగా ఫోకస్ పెడుతున్నందుకు సంతోషం. మిగిలిన పట్టణాలకు అంతకాకపోయినా అవకాశం ఉంటే అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ స్కీమ్స్ వంటివి జాగ్రత్త తీసుకొని చేస్తే నక్సెస్ అవుతారు.

అలాగే, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ సంక్షేమం కోసం గతంలో కట్టని రూ.13 వేల కోట్లను క్యారీఫార్వర్డ్ చేసి, రూ.58 వేల కోట్లు కట్టడం జరిగింది. పథకాలు అమలు చేసి డబ్బులు ఖర్చు పెట్టాలి. అదేవిధంగా మైనారిటీలకు సంబంధించి వక్ఫ్ బోర్డు భూములు స్వాధీనం చేసుకోవాలసిన అవసరం ఉంది.

ఎస్సీలకు సంబంధించి NIDCAP తిరిగి పునరుద్ధరించాలనే డిమాండ్‌ను చూడాలి. అదేవిధంగా చాకలి, మంగలి, వడ్డెర, వంటి వారందరికీ బోర్డు ఏర్పాటు చేయడమా లేకపోతే బీసీ సబ్‌ప్లాన్ తీసుకురావడమా అనేది చూడాల్సిన అవసరం ఉందని తెలుపుతున్నాను.

సింగరేణి బొగ్గు వెలికితీతను కాంట్రాక్టులకు ఇస్తున్నారు. దీనిని అది ఎవరెస్ట్ అగ్రిమెంట్, ఎవరెస్ట్ సింగరేణి బీమ్స్. అది ఓవర్‌బర్డెన్ చేయవచ్చు, అంటే మట్టి తీయవచ్చు కాని, బొగ్గు పని వారికి అప్పజెప్పుతున్నారు. అది చాలా అన్యాయం జరుగుతుంది. అంటే లక్షల కోట్ల విలువ కలిగిన మన సంపదను కాంట్రాక్టర్లకు ఇచ్చేసినట్లే కదా. అదేవిధంగా సత్తుపల్లిలో అవంతిక కాంట్రాక్టర్‌కు వద్దని మనం అనుకున్నాము. ఇప్పుడు ఆయనకి ఓవర్ బర్డెన్ dumping landలో ఇస్తామంటున్నా దానిని ఆపాలి. ఆ విధంగా చేయిస్తే మనకు ఇబ్బంది అవుతుంది.

అదేవిధంగా, ఆర్టీసీకి సంబంధించి ప్రైవేటైజేషన్ వైపు వెళ్ళే మార్గం కనపడుతోంది. దీనిపై మంత్రి ప్రభాకర్ గారితో చర్చించాము. వారు ఆలోచించాలి. ఎందుకంటే లక్షల కోట్ల రూపాయల విలువ కలిగిన బస్టాండ్ స్థలాలున్నాయి. చిన్న చిన్నగా చొరబడతారు అధ్యక్షా. జాగ్రత్తగా చూసి ప్రభుత్వ రంగాన్ని కాపాడవలసిన అవసరం ఉంటుందని తెలుపుతున్నాను. మీరు సమయం ఇస్తే ఇంకొ రెండు నిమిషాల్లో చదివేస్తాను.

చివరగా బడ్జెట్ పాయింట్‌కి ఇప్పుడు వస్తున్నాను. నేను చెప్పేది ఈ పద్ధతుల్లో బడ్జెట్ అనేది ఎంత కాలం ఉన్నా న్యాయం జరగదు. అందుకని మనం చేసే ప్రతి బడ్జెట్‌ను పర్సన్ సెంట్రిక్ బడ్జెట్ అని అంటాము. ప్రతి మనిషిని ఆ బడ్జెట్‌లోకి ఇన్వాల్వ్ చేసే సిస్టమ్ రావాలి. ఆ సిస్టమ్ రావాలంటే మనకు రెండు కోట్ల మంది ఎంత సేపు మన బడ్జెట్ చర్చలన్నీ కూడా గ్రామాలు, గ్రామాభివృద్ధి లేకపోతే రైతుల చుట్టూ తిరుగుతూ ఉంటుంది. దానిలో రెండు కోట్ల మంది రాష్ట్రంలో సగం మంది ఇతర రంగాల్లో అసంఘటితంగ కాంట్రాక్ట్ కార్మికులుగానో, పలు రూపాల్లో ప్రభుత్వం గురించినవే ఉన్నాయి. వారికి ఏం బెనిఫిట్ అవుతుంది. ఇప్పుడు చర్చలు జరిపి ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నామని అనుకుంటున్నాము. వడ్డెర వాళ్ళు రాళ్ళు కొట్టుకుంటూ, చాకలి వారు బట్టలు ఊతుక్కుంటూ, కుమ్మరి వారు కుండలు చేసుకుంటూ ఎవరిపనులు వారు చేసుకుంటూ ఉంటారు. అసలు ఏం జరుగుతుందో వారికి తెలియదు. వారి శ్రమ, కష్టంతో ఈ డబ్బులు పోగవుతున్నాయి. ఆ డబ్బులు తిరిగి వారికి వెళ్ళడం లేదు. వారి కోసం బడ్జెట్ ఏ పద్ధతుల్లో ఎలా చేస్తారనేది చూడాలి. Making of the Budget itself must be changed Sir. ఇప్పుడు అవుతుందని నేను అనను. కాని, ఒక ఐడియా లాస్ట్ టైం కూడా చెప్పాను.

ఇంకో 5 నిమిషాలు సమయమిస్తే చదివేస్తాను. శ్రీధర్ బాబు గారు ఆరు గ్యారంటీల వలన ఒక్కొక్కరి చేతుల్లో ఆరేడు వేలు డబ్బులు పడతాయి. 200 ఉచిత విద్యుత్తు గాని, రూ.500/- గ్యాస్ సిలిండర్ గాని, తిరిగి పర్చేసింగ్ కెపాసిటీ పెరుగుతుంది. అట్లా ప్రతి రంగంలో ప్రతి వృత్తిదారులకు బడ్జెట్‌లో డైరెక్ట్‌గా ఇన్వాల్ చేసింది సెల్ఫ్ సెంట్రిక్. దానిలో భాగంగా .... ఒక శాతం ప్రజల చేతుల్లో 40% సంపద ఉంది. 50% ప్రజల చేతుల్లో కేవలం 3% మాత్రమే సంపద ఉంది. అంటే సంపద ఆ విధంగా కొద్ది మంది చేతుల్లో కేంద్రీకరించబడుతుంది. దీనికి సంబంధించి థామస్ పికెల్

బ్రిటీష్‌కు చెందిన ఒక ఆర్థిక శాస్త్రవేత్త - 'British Raj to Billionaire Raj' అనే పేరు నివేదిక విడుదల చేశారు. 1930లో ఒక శాతం ప్రజల చేతుల్లో 21% సంపద ఉండేది. 1980 నాటికి 6% శాతం అయ్యింది. నేడు ఒక్కరి చేతుల్లో 40 నుండి 50% ప్రజల చేతుల్లో చేరుతుంది. అది accumulation of the property, accumulation of the assets in particular individuals.

5.00 సా. అది ఎందువల్ల జరుగుతుంది? ఇటువంటి అసమానతలు దీని వల్లనే, బడ్జెట్ ఫ్రేమింగ్‌లోనే జరుగుతుంది. కానీ మనకు అంతా మంచి జరిగిందా. మనం భారతదేశంలో ఆకలి బాధల్లో 107వ స్థానంలో ఉన్నాము. అంతా బాగుందనే అనుకుంటున్నాము. ఎకానమీలో 5వ స్థానం అంటున్నాము. కానీ ఇది వాస్తవంగా లేదు అనేది తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, ఇక్కడ అనాథలు, బాలకార్మికులకు సంబంధించి బాగా ఫోక్స్డ్‌గా ఉండాలని కోరుతున్నాను. అలాగే బెట్టింగ్ పైన కొంత మంది సినిమా ప్రముఖుల పేర్లు వచ్చాయి. వాళ్ళకు తెలిసి చేశారో, లేదో కానీ ప్రకాశ్‌రాజ్ అనే ఆయన అందులో ఉన్నానని నాకు ఐడియా లేదని చెప్పారు. దాని పైన అల్లు అర్జున్ సినిమాకి సంబంధించి బాగా టైట్‌గా ఎలా ఉన్నారో, బెట్టింగ్‌పై కూడా జాగ్రత్తగా ఉండమని, డ్రగ్స్‌కు సంబంధించి కూడా సీరియస్‌గా ఉండమని ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

జాబ్ క్యాలెండర్‌కు సంబంధించి.. ఇంకా నా దగ్గర చదవడానికి ఉన్నాయి కానీ, చాలా వరకు జాబ్ క్యాలెండర్ చేశారు. ఇంకా సగం ఉన్నాయి. సగమైతే చేశారు. నా దగ్గర లిస్టు కూడా ఉంది. ఆ ప్రకారంగా చేయమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆర్టీసీలో.., ఒక్కొక్క అంశం.., రైల్వేలో డీజిల్ పై 4% పన్ను ఉంటే, మనకి 17% పన్ను ఉంది. దాని గురించి ఫైట్ చేసి డీజిల్‌పై పన్ను తగ్గిస్తే బ్రతుకుతుంది. టోల్ ట్యాక్స్ నుంచి ఆర్టీసిని మినహాయించాలి. వంద కోట్ల భారం తగ్గుతుంది. ఎలక్ట్రికల్ బస్సులను ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించకుండా, ఆర్టీసీకే ఇవ్వాలి.

ఆటో డ్రైవర్లకు ప్రతి సంవత్సరం రూ.12,000 ఇచ్చే విధంగా చూడాలి. హమాలి కార్మికులకు సంబంధించిన సంక్షేమం చట్టం, భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమం చట్టం, సిపిఎస్ విధానం రద్దు చేయాలి, పాత పెన్షన్ విధానం తేవాలి. ఇది ఉమ్మడి రాష్ట్రం నుంచి ఉన్న పరిస్థితుల్లో దాన్ని చేయాలి. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్లు, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌కి వాళ్ళ బేసిక్‌లో నుంచి 1% కడ్తామని అంటున్నారు. మిగిలినది ఇంతకు ముందు నేను చెప్పినట్లుగా మన ఇన్సూరెన్స్‌కు సంబంధించి ప్రభుత్వ సంధానం ఉంటే వాళ్ళకు సంబంధించి మనకు భారం పడదు, అందరికీ ఆరోగ్యం కూడా అందుతుంది.

అదే విధంగా, ఉపాధ్యాయులకు యూనిఫైడ్ సర్వీస్ రూల్స్, పీఆర్వో సమస్యల పరిష్కారం, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, గ్రామ దీపికలు, నగర దీపికలు, గ్రామ పంచాయితీ సిబ్బందికైతే ఐదు నెలల నుంచి జీతాలు లేవు. దాన్ని ఎలా చేస్తారో, వాళ్ళు పేద వాళ్ళు, వాళ్ళకు ఇవ్వాల్సిన అవసరం ఉందని నేను కోరుతున్నాను.

విద్యా రంగానికి సంబంధించి, గురుకులాల్లో, వసతి గృహాల్లో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రభుత్వ పాఠశాల స్వీపర్స్ 6000 మంది ఉన్నారు. వాళ్ళకు రూ.5,200 మాత్రమే ఇస్తున్నారు. వాళ్ళకు కనీస వేతనం పెంచాలి. గోపాల మిత్రకు సంబంధించి 1500 మంది ఉన్నారు. వాళ్ళకు కూడా పెంచాలి. సిసిఎల్ఏలో ఉన్న టైపిస్ట్ మరియు కంప్యూటర్ ఆపరేటర్స్ కూడా జీతభత్యాలు పెంచాలి. మున్సిపాలిటీల్లో పర్మనెంట్‌గా పని చేస్తున్న కార్మికులకు డి.ఏలు ఇవ్వాలంట. అందులో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు మినిమం వేజ్ ఉండే విధంగా చూడాలి. ఉస్మానియా యూనివర్శిటీ 2018 పరిశోధన బ్యాచ్‌కి పరిశోధన గడువు ఒక సంవత్సరం పొడిగించమని అడుగుతున్నారు. ఇవన్నీ ఖర్చు లేనివి అధ్యక్షా.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యూనివర్శిటీల్లో 14,041 మంది కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ పని చేస్తున్నారు. వాళ్ళందరికి యూజిసి పే స్కేల్ అమలు చేస్తే వాళ్ళ సమస్య పరిష్కారం అవుతుంది. అదే విధంగా యూనివర్శిటీలకు సరిపడా నిధులు మంజూరు చేయాలి. యూనివర్శిటీల పైన కేంద్రం పెత్తనం

చేయడానికి ప్రయత్నం చేస్తుంది. దాని పైన మనం జాగ్రత్తగా కేంద్రంతో మాట్లాడి యూనివర్శిటీలకు స్వయంప్రతిపత్తి ఉండే విధంగా చేయాలి. వీఆర్ఏల వారసులు, అంటే ఇంతకు ముందు మన గ్రామాల్లో పని చేసే వాళ్ళు ఉండేవాళ్ళు. వాళ్ళు ఊరిలో ఏ సమస్య వచ్చినా.., అనేక సంవత్సరాలు పైబడ్డ వాళ్ళ పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వడం లేదు. ఇప్పుడు కూడా వాళ్ళే పని చేస్తున్నారు. గ్రామాల్లో దఫేదార్ అని ఏదో అంటారు కదా అధ్యక్షా. వాళ్ళు 3,797 మంది ఉన్నారు. వాళ్ళు పని చేస్తున్నారు, మిగిలిన వాళ్ళకి ప్రభుత్వం ఫిక్స్ చేసి సెటిల్ చేసింది. వీళ్ళకి కూడా సెటిల్ చేయమని అడుగుతున్నారు. జన్కోకు సంబంధించిన అసిస్టెంట్ ఇంజనీర్స్‌కు ప్రమోషన్ వచ్చినా కూడా చేయలేదు. అలాగే 20,000 మంది ఆర్టిజన్స్ ఉన్నారు. మన రాష్ట్రంలో పెద్దవి మూడు ఉన్నాయి. ఒకటి జెన్‌కో, రెండవది సింగరేణి మరియు మూడవది ఆర్టీసీ. ఈ మూడ కార్పోరేషన్లను మనం కాపాడుకోవాలి. ఇక్కడ 20,000 మంది ఆర్టిజన్స్ ఉన్నారు. వాళ్ళు ఏమి లేదు, పేరు మార్చమని, కొద్దిగా మినిమమ్ బెనిఫిట్స్ వస్తాయి. ఇదంతా ఖర్చు లేకుండా అంతా కలిసి వచ్చేదే అధ్యక్షా.

అదేవిధంగా, జాబ్ క్యాలెండర్ గురించి చెప్పాను. హౌసింగ్ కార్పోరేషన్ ఉద్యోగులు ఉన్నారు. వీళ్ళను అప్పుడు తొలగించారు. ఇప్పుడు వీళ్ళను తీసుకోవాలి. ఇప్పుడు ఏమంటున్నారంటే మీరు వద్దు, కొత్తగా పెడ్తామని అంటున్నారని చెబుతున్నారు. పాతగా చేసి తొలగించిన వాళ్ళని తీసుకోవాలి. ఇంకా ఏమైనా నీడ్ ఉంటే శ్రీనివాస్ రెడ్డి గారు హౌసింగ్‌కు సంబంధించి ఆ డిపార్టుమెంట్‌క్లోజ్ అవ్వడం వలన అల్‌రెడి ఇంతకు ముందు చేసిన వాళ్ళని తొలగించారు. వాళ్ళకి అవకాశమిచ్చి ఇంకా ఏమైనా అవసరముంటే కొత్తగా తీసుకొవచ్చని మీ ద్వారా కోరుతున్నాను.

అదే విధంగా ఆయుష్ హోమ్ గార్డులకు కొంచెం పెంచారు, సంతోషం. సింగరేణిలో 30,000 మంది కాంట్రాక్ట్ కార్మికులు పని చేస్తున్నారు. వాళ్ళకి జి.ఓ నెం. 22, మన ప్రభుత్వానికి ఏమి భారం పడదు. సింగరేణి భరిస్తే చాలు. ఆ విధంగా వారికి న్యాయం జరుగుతుంది.

అదేవిధంగా, గిరిజనులకు సంబంధించిన అంశాలు, ఎస్సీలకు సంబంధించిన అంశాలున్నాయి. ఇటువంటివి అన్ని ఉన్నాయి. వృత్తిదారులకు సంబంధించినవి అన్నీ కూడా ఉన్నాయి. ఆటో వాళ్ళకు సంక్షేమ బోర్డు, హమాలి సంక్షేమ బోర్డు, గిగ్గ్ వర్కర్స్ సంక్షేమ బోర్డు, భవన నిర్మాణ సంక్షేమ బోర్డు, అగ్రీ గోల్డ్ బాధితులున్నారు, వారికి రూ.500 ఎగ్గొట్టారు. అది ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పించారు. ఇక్కడ మనకు కూడా చేయాల్సిన అవసరమున్నదని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, ఇంకా ఎక్కువ చదవను గానీ, మొత్తంగా ఎంత మంది ఉన్నారనేది చదువుతాను. నెక్స్ట్ ఏదైనా వచ్చినప్పుడు చెబుతాను. ప్రభుత్వ సెక్టార్‌లో 4,68,000 మంది ఉన్నారు. అందులో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఫుల్ టైం, మల్టీ పర్పస్, హోమ్ గార్డ్సు, అంగన్‌వాడి, మిడ్‌డే మీల్స్ వీళ్ళందరూ గవర్నమెంట్ క్రింద రికగ్నైజ్డ్‌గా నాలుగు లక్షలపై చిలుకు మంది ఉన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి 'ఈ-శ్రమ్' అని ఉంటుంది. దాని క్రింద 42,21,000 మంది ఉన్నారు. అదేవిధంగా, బిల్డింగ్స్ అండ్ అథర్ కన్‌స్ట్రక్షన్స్ 15,00,000 మంది ఉన్నారు. అదేవిధంగా, లేబర్ డిపార్టుమెంట్‌లో మినిమమ్ వేజ్ క్రింద వచ్చే వాళ్ళు కోటి 20లక్షల మంది ఉన్నారు. ఆటో, క్యాబ్, హమాలీలు వంటి వాళ్ళందరూ ఉన్నారు. టోటల్‌గా రెండు కోట్ల మంది పైన ఉన్నారు. మరి బడ్జెట్‌లో రెండు కోట్ల మంది పైన ఉన్న వాళ్ళని నిర్లక్ష్యం చేసి కేవలం కొన్ని అంశాలకే ప్రాధాన్యత ఇవ్వడం వలన అందరిని ఇన్‌వాల్వ్ చేయడం లేదు. నా కోరిక మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసేది ఏంటంటే వాళ్ళకు రావాల్సిన బెనిఫిట్స్ కానీ, మినిమం వేజ్ గానీ మీరిచ్చే పని లేదు. ఆయా కాంట్రాక్టర్ల ద్వారానే ఎవరైతే పని చేయించుకుంటున్నారో వాళ్ళ ద్వారా ఇస్తే మీకు శ్రమ తగ్గుతుంది, మంచి పేరు వస్తుంది, తద్వారా ఇన్ని కోట్ల మంది అభివానం పొందితే ఆ ప్రభుత్వానికి పర్మనెంట్‌గా మంచి పేరు వస్తుందని, అప్పుడు రాజశేఖర రెడ్డి గారికి వచ్చినట్లుగా వస్తుందని నేను మీ ద్వారా తెలియజేస్తున్నాను.

ఫైనల్‌గా, ఒక్క మాట చెప్పి నేను సెలవు తీసుకుంటాను. ఇవాళ మావోయిస్టులని మరలా చంపేశారు. అంటే వాళ్ళు ఛాలెంజ్‌గా తీసుకొని ఏదో శత్రు దేశం మీద జనాన్ని చంపి సగర్వంగా, ఘనకార్యం చేసినట్లుగా చెప్పుకుంటున్నారు. మనకు సంబంధించి మాత్రం అటువంటి.., మన ప్రక్క రాష్ట్రాలే

కాబట్టి కొద్దిగా జాగ్రత్తగా ఉండాలని కోరుతున్నాను. ఎందుకు చెబుతున్నానంటే, మనం ఎప్పుడైతే హక్కులు కోల్పోతామో అప్పుడు ఇవన్నీ మొదలవుతాయి. అక్కడి నుంచి ప్రశ్న. ప్రశ్నించే వాడి పైన దాడులు. ఇక్కడ నేను అనేది ఏంటంటే ఉస్మానియా యూనివర్శిటీలో జారీ అయిన ఆదేశాల గురించి నాకు తెలిసి మన ముఖ్యమంత్రి గారికి, మీ ప్రభుత్వానికి తెలిసినట్టుగా లేదు. ఎందుకంటే పేపర్‌లో చూశాను. తెలిసి చేస్తే మాత్రం అది అప్రజాస్వామికం. తెలియకుండా చేస్తే నోటీస్ ఎందుకిచ్చారు, వారి మీద చర్యలు తీసుకోండి. ఇది ఉస్మానియాకి సంబంధించినది.

అదేవిధంగా, ఇందిరా పార్కుకు సంబంధించి నేను మొన్న కూడా చెప్పాను. ధర్నాలకు అవకాశమివ్వండి. ఫ్రీగా ఉంటుంది. ఏమి ఇబ్బంది ఉండదు. ఈరోజు అంగన్‌వాడి వాళ్ళు మాకు పర్మిషన్ ఇప్పించమని అంటున్నారు. అక్కడ చేసుకుంటే తప్పేమి ఉంది. ప్రభుత్వం తరుపు నుంచి మీరు ఒక మంత్రి కూడా వెళ్ళి మేమున్నామని ధైర్యం కూడా చెప్పవచ్చు. వాళ్ళకి సమాధానం చెబుతారు. అప్పుడు తెలుగు దేశం ఉన్నప్పుడు మా తుమ్మల గారు ఒకసారి వచ్చారు. అందుకని ఈ విధంగా ఇటువంటివి అన్నీ కూడా మీరు తీసుకొని మనది ప్రజాపాలనతో కూడినటువంటి, స్వేచ్ఛతో కూడినటువంటి, ఎవరైనా సరే వారి హక్కుల కోసం ఊరేగింపులు చేయవచ్చు, ధర్నాలు చేయవచ్చు, ఉద్యమాలు చేయవచ్చు, కానీ లైన్ తప్పకుండా సోషల్ మీడియా లాంటి అడ్డగోలివి పెట్టుకోకుండా ప్రజాస్వామ్య పద్ధతుల్లో చేసే అవకాశం తెలంగాణలో ఉంటుందని రుజువు చేసే విధంగా, మంచి పేరు సంపాదించుకుంటూ నేను చెప్పిన ఆ రెండు కోట్ల మందికి కూడా ఏదో పద్ధతులో పర్సన్ సెంట్రిక్‌గా, బెనిఫిట్స్ అందే విధంగా ప్లాన్ చేసుకుంటే మీది ఉత్తమమైన ప్రభుత్వం అవుతుంది, ఉత్తమ బడ్జెట్ అవుతుంది. తద్వారా భారతదేశంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రంగా ఉంటుందని చెప్పి మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ, మీకు ధన్యవాదాలు అధ్యక్షా.

5.10 సా.

MR.SPEAKER:- Now, we will take up Government Bills.

GOVERNMENT BILLS

THE TELANGANA ADVOCATES' WELFARE FUND (AMENDMENT) BILL, 2025.

MR.SPEAKER:- I request the Minister for Legislative Affairs, on behalf of the Chief Minister to move the Motion for taking into consideration the Telangana Advocates' Welfare Fund (Amendment) Bill, 2025.

SRI D.SRIDHAR BABU: (MINISTER FOR INORMATIONI TECHNOLOGY, ELECTRONIC & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move :

"That the Telangana Advocates' Welfare Fund (Amendment) Bill, 2025 be taken into consideration."

MR.SPEAKER:- Motion moved.

THE TELANGANA ADVOCATES' CLERKS' WELFARE FUND (AMENDMENT) BILL, 2025.

Now, I request the Minister for Legislative Affairs, on behalf of the Chief Minister to move the Motion for taking into consideration the Telangana Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2025.

SRI D.SRIDHAR BABU: (MINISTER FOR INFORMATIONI TECHNOLOGY, ELECTRONIC & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move :

"That the Telangana Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2025 be taken into consideration

MR.SPEAKER:- Motion moved.

I request the Minister garu to please explain about the objects and reasons of both the Bills.

శ్రీ.డి. శ్రీధర్ బాబు (గౌరవ సాంకేతిక సమాచార, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు & వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల

శాఖామాత్యులు):- అధ్యక్షా ఇది L.A.Bill No.6, L.A.Bill No.7 లకు సంబంధించి ఈ రెండు కూడా.. ప్రధానంగా ఈ అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్, అడ్వకేట్ క్లర్క్స్ వెల్ఫేర్ ఫండ్ కు సంబంధించి ఆనాడు రెండూ సెపరేట్ ప్రొవిజన్స్‌లో తీసుకోవడం జరిగింది. కానీ సార్, రెండూ కూడా ఈయొక్క ఫీజు పెంచడానికి, టికెట్ పెంచడానికి చెందిన అంశం కనుక మీద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను. ప్రధానంగా ఈ బిల్స్‌కు సంబంధించి న్యాయవాదుల సంక్షేమం కోసం ఒక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయుటకు న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టం 1987లో చేయబడింది. ఇది రాష్ట్రంలో సంక్షేమ నిధి సభ్యులకు వారి జీవిత భాగస్వాములకు వైద్య సౌకర్యాలను, వృత్తి నుండి విరమించిన తరువాత మరలా ప్రయోజనాలను చెల్లించుటకు ఏర్పాటు చేయడమైనది. ఇంతకుముందు ఈ టికెట్ చార్జీలకు సంబంధించి 100 రూపాయలు నిర్ణయం చేయడం జరిగింది. ఇప్పుడు దాన్ని 250 రూపాయలకు పెంచడానికి తదనుగుణంగా వచ్చిన మార్పులతో ఆ చట్టాన్ని తగిన విధంగా సవరించడానికి, అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ అండ్, క్లర్క్ వేల్ఫేర్ ఫండ్ బిల్లులు ఉద్దేశించబడ్డాయి. దాంట్లో భాగంగానే బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఈవిధంగా పెంచాలని వారు తీర్మానం పాస్ చేసి ప్రభుత్వానికి పంపించడం జరిగింది. 100 రూపాయల నుండి 250 రూపాయల వరకు పెంచడానికి సంబంధిత నిబంధనల సవరణ తీసుకువచ్చి ముందుకు తీసుకువెళ్లే విధంగా చేయాలని న్యాయవాదులు మరియు గుమస్తాల నిధి నుండి 100 రూపాయల నుండి 250 రూపాయల వరకు పెంచాము. ఈ సేల్స్ ప్రొసీడ్స్ కూడా ఏవిధంగా ఉంటాయంటే ఇప్పటివరకు ఉన్నది వంద రూపాయలు, ఈరోజు మనం చేస్తున్నది. రెండు వందల యాభై రూపాయలు. దీంట్లో 215 రూపాయలు అడ్వకేట్ వెల్ఫేర్‌కు పోగా, 35 రూపాయలు క్లర్క్ వెల్ఫేర్ ఫండ్‌కు పోవడం జరుగుతుంది. రెండు వెల్ఫేర్ బిల్లులు, రెండు 250 రూపాయలు కాదు. కాబట్టి ఒక్కటే 250 రూపాయలుగా వేర్వేరుగా యాక్ట్ ద్వారా చేస్తున్నాము. కాబట్టి ఇది చాలా సింపుల్ బిల్ దీన్ని ఆమోదించాల్సిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి (బాల్కొండ):- అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి అడ్వకేట్‌ల సంక్షేమానికి సంబంధించిన రెండు బిల్లులను తప్పకుండా మేము సమర్థిస్తున్నాము ఎందుకంటే ఈ బిల్లు బార్ కౌన్సిల్ వారే ప్రపోజ్ చేశారు కాబట్టి ప్రతి కేసుకు వంద రూపాయలు టికెట్ అంటే , వంద రూపాయలు ఒక్క కేసు మీద వారి సంక్షేమ నిధికి పోతుందని చెప్పారు. దాన్ని ఇప్పుడు 250 రూపాయలకు పెంచుతున్నారు. దాంట్లో నుండి 215 అడ్వకేట్ సంక్షేమనిధి, 35 రూపాయలు క్లర్క్ సంక్షేమ నిధికి పోతుందని చెప్పారు. ఇది బార్ కౌన్సిల్ వారే రిప్రజెంట్ చేశారు. వారే ఈ తీర్మానం పాస్ చేశారు కాబట్టి మాపార్టీకి ఎటువంటి అభ్యంతరం లేదు. కానీ మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఈ అడ్వకేట్‌ల సంక్షేమ నిధికి 100కోట్ల రూపాయలను ప్రభుత్వ పక్షాన సంక్షేమ నిధికి ఇవ్వడం జరిగింది . నా సూచన ఏందంటే ఈ టికెట్ పెంచడంతో బాటు మీరు కూడా ఒక వంద కోట్ల రూపాయలు సంక్షేమ నిధికి యాడ్ చేస్తే అది ఇంకా అడ్వకేట్‌లకు బాగా ఉపయోగపడుతుందని మా అభిప్రాయం ఎందుకంటే ఇంతకముందు ఎల్ఏ మినిస్టరు గారు చెప్పినట్లు ఈ అడ్వకేట్‌ల రిటైర్‌మెంట్ తరువాత వారి యొక్క ఆరోగ్యం కోసం, వారి కుటుంబ పరిస్థితులను ఆదుకోవడానికి ఈ డబ్బు ఉపయోగపడుతుంది కాబట్టి నేను ఈ ప్రభుత్వానికి సూచిస్తున్నాను. మీరు కూడ ఇంకొక వందకోట్ల రూపాయలను సంక్షేమ నిధికి యాడ్ చేయాల్సిందిగా కోరుతూ ఈ బిల్లుకు మద్ధతు ఇస్తున్నాము.

శ్రీ గవినోళ్ల మధుసూదన్‌రెడ్డి (దేవరకద్ర):- ధన్యవాదాలు అధ్యక్షా, అడ్వకేట్ జనరల్ వెల్ఫేర్ ఫండ్‌కు సంబంధించిన బిల్లు ఈ రోజు ప్రవేశపెట్టినందుకు చాలా సంతోషంగా ఉంది. వకాలత్ మీద టికెట్ 100 రూపాయల నుండి 250 రూపాయలకు చేస్తున్నందుకు అడ్వకేట్‌లందరి తరపున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈరోజు అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ నుండే బార్ అసోసియేషన్ గానీ , బార్ కౌన్సిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా , బార్‌కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఈ అడ్వకేట్‌కు సంబంధించి ఇన్సూరెన్స్ విషయంలో గానీ, అడ్వకేట్‌కు సంబంధించిన హాస్పిటల్ బిల్స్ విషయంలో గానీ సహాయ సహకారాలు అందిస్తున్నారు.

ఇంతకుముందు ప్రశాంత్‌రెడ్డిగారు మాట్లాడుతూ, గత ప్రభుత్వం 100కోట్లు గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా ఇచ్చిందని చెప్పడం జరిగింది. దానికి ఆ వందకోట్లను బ్యాంక్‌లో డిపాజిట్ చేసి వచ్చిన ఇంట్రెస్ట్‌తో ప్రభుత్వమే అడ్వకేట్స్‌కు, అడ్వకేట్‌ల ఫ్యామిలీకి మొత్తం దాదాపు మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 19,830 మంది అడ్వకేట్‌లకు రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ అందిస్తున్నాము. ఒకవేళ అడ్వకేట్ చనిపోతే వచ్చిన ఇంట్రెస్ట్‌తోనే పదిలక్షల రూపాయలు కూడా ఇస్తున్నాము. మన రాష్ట్రంలో దాదాపు యాభైవేల మంది అడ్వకేట్‌లు ఇంకా ఇవ్వాల్సిన వారు చాలా మంది ఉన్నారు. అదేకాకుండా చాలా మంది జూనియర్ అడ్వకేట్‌లు ప్రాక్టీస్ చేస్తూ చాలీ చాలని జీతాలతో వారి జీవనం కొనసాగిస్తున్నారు. స్టైపెండ్ రూపేణా, స్కాలర్‌షిప్ రూపేణా వారిని మనం ఆదుకోవాల్సిన ఆవశ్యకత ప్రభుత్వ పరంగా ఉంది. దాన్ని కూడా గౌరవ పెద్దలు సంబంధిత శాఖా మంత్రి, గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచన చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా గత ప్రభుత్వంలో 100కోట్ల గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా ఏవిధంగా ఇచ్చారో దానికి అదనంగా మరో 200 కోట్ల రూపాయలు ఇస్తే ఈ 200కోట్ల రూపాయల ఇంట్రెస్ట్ ద్వారా కొత్తగా వచ్చే అడ్వకేట్‌లకు స్టైపెండ్, స్కాలర్‌షిప్ ఇచ్చే అవకాశం ఉంటుంది.

5.20 సా. ఎందుకంటే, ఇప్పుడు ఇస్తున్న రెండు లక్షలు ఏ మాత్రం కూడా సరిపోవడం లేదని అడ్వకేట్స్ మాతో చెబుతున్నారు. అదేవిధంగా ఏవైతే పది లక్షలు డెత్ బెనిఫిట్స్ ఉన్నాయో అవి సరిపోవు. కాబట్టి, ఒకవేళ ఈ వంద కోట్లకి ఇంకో రెండు కోట్లు యాడ్ చేస్తే 20 లక్షలు ఇచ్చే అవకాశం ఉంటుందని మీద్వారా ప్రభుత్వానికి రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ సందర్భంగా ఒక అంశాన్ని ప్రస్తావించదలచుకున్నాను.

Advocates Protection Act.. మనందరికీ కూడా తెలుసు. గతంలో ఈ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇద్దరు అడ్వకేట్స్ మర్డర్ చేయబడ్డారు, brutal Murders. వారు భార్యాభర్తలు. రోడ్డు మీద పట్టపగలు అందరు చూస్తూ ఉండగా ఇద్దరు అడ్వకేట్స్‌ని మర్డర్ చేసిన విషయం ఇక్కడున్న సభ్యులందరికీ తెలుసు. బయట ప్రపంచానికి కూడా తెలుసు. ముఖ్యంగా ఆ రోజు ఆ మర్డర్‌లో పాల్గొన్న వ్యక్తులు ఎవరో కూడా.. ఆ మర్డర్‌లో పాల్గొన్న వ్యక్తిని [1] *** ఏవిధంగా కాపాడారో కూడంగా మనందరికీ తెలుసు. కనీసం ఆ మర్డర్‌లో పాల్గొన్న వ్యక్తి పేరు FIR లో కూడా లేదు. కేసు కూడా రిజిస్టర్ కాలేదు. [2] *** అది అందరికీ తెలిసిన విషయమే. అంటే normal people పరిస్థితి మనందరికీ కూడా తెలుసు అప్పుడు ఏవిధంగా ఉండెనో. అడ్వకేట్స్‌ను మర్డర్ చేస్తే, ఆవ్యక్తుల మీద ఎలాంటి చర్యలు తీసుకోకపోగా, వాళ్లను కాపాడే ప్రయత్నం [3] *** చేశారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అడ్వకేట్స్ మర్డర్ జరిగినప్పుడు చాలామంది అడ్వకేట్స్ బయటకు వచ్చి పెద్దఎత్తున ధర్నాలు చేశారు. అడ్వకేట్స్ అందరూ కూడా పెద్దఎత్తున ధర్నాలు చేసిన విషయం మాకు అందరికీ కూడా తెలుసు. అప్పుడు నేను practising advocate గా ఉన్నాను.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి.. సార్, సార్.... సార్ అంటూ మాట్లాడేందుకు మైకు ఇవ్వాలని సభాపతి గారిని కోరడం జరిగింది)

ఈ రోజు ముఖ్యమంత్రిగా ఉన్న పెద్దలు ఆరోజు పి.సి.సి అధ్యక్షులుగా ఉన్నారు. ఏదో ప్రోగ్రాం విషయంలో నారాయణపేట్‌కు వచ్చారు పి.సి.సి అధ్యక్షుడిగా గౌరవనీయులు రేవంత్ రెడ్డిగారు. ఆరోజు నేను కూడా పి.సి.సి అధ్యక్షుల వారి వెంబడి ఉన్నాను. ధర్నా చేస్తుంటే అడ్వకేట్స్ దగ్గరకు పోయి ఈరోజు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్‌రెడ్డి గారు ఆరోజు పిసిసి అధ్యక్షునిగా వాళ్లకు అస్యూరెన్స్ ఇచ్చారు. తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అధికారంలోకి వస్తది. వచ్చిన తరువాత మేము అడ్వకేట్స్‌ను ఆదుకుంటాం. Advocates Protection Act కూడా తీసుకువచ్చి మీకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పి గౌరవనీయులు రేవంత్ రెడ్డి గారు వాళ్లకు మాట ఇచ్చిన విషయం ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. ఆరోజు నారాయణపేట్‌లో అడ్వకేట్స్ ధర్నా చేస్తా ఉంటే నేను కూడా ముఖ్యమంత్రిగారితో పాల్గొన్న విషయం గుర్తు చేస్తున్నాను.

1*** Expunged as ordered by the Chair
2*** Expunged as ordered by the Chair
3*** Expunged as ordered by the Chair

అడ్వకేట్స్ అనేవాళ్లు ఈ రాష్ట్రంలో న్యాయాన్ని కాపాడే వాళ్లు. కాబట్టి, వాళ్లను ఏవిధంగా ప్రొటెక్ట్ చేయాలనే విషయంలో ప్రభుత్వం పెద్దగా ఆలోచన చేయాలని రెక్వెస్ట్ చేస్తున్నాను. తప్పకుండా ఈ అడ్వకేట్స్ యాక్ట్‌ను తీసుకువచ్చి, అడ్వకేట్స్ యాక్ట్‌లో advocates welfare కూడా introduce చేయాలి. దాంట్లో అడ్వకేట్స్‌కి పెద్దపీట వేయాలని చెప్పి మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఎందుకంటే, అడ్వకేట్స్‌కి సంబంధించి నేను కొన్ని విషయాలు ఈ సందర్భంగా ప్రస్తావించదలచుకున్నాను. ముఖ్యంగా "To carry out the welfare activities and to provide health insurance and accidental insurance to all the eligible Advocates as per the scheme of the Trust, the existing corpus amount is not sufficient, and an additional corpus fund of at least Rs. 200 crores may be provided as grant-in-aid to the Advocates' Welfare Trust and it is the also the promise of the Congress Party. They are instrumental in protecting the fundamental rights, personal rights and liberties of the Citizens and it is the duty of the State to take up the welfare activities. Therefore, it a request and demand from the Advocates and Bar Association using schemes at all places in the State by providing house sites and also arranging some sort of concessional rates of interest".

మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని ఇంకొక రెక్వెస్ట్ కూడా కోరుతున్నాను. అడ్వకేట్స్‌కి House sites తోపాటు, వారికి low interest తో కూడిన loans కూడా ఇవ్వాలని చెప్పి అడ్వకేట్స్‌ని ఆదుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా Junior Advocates చాలా ఇబ్బందులు పడుతున్నారు. నేను కూడా ఒకప్పుడు Junior Advocate గా ప్రాక్టీస్ చేసినప్పుడు చాలా సమస్యలను ఎదుర్కొన్న వ్యక్తిగా ఈ సందర్భంగా నేను ప్రస్తావించదలచుకున్నాను. కొత్తగా ప్రాక్టీసింగ్‌లోకి వచ్చే జూనియర్ అడ్వకేట్స్‌కు stipend and scholorships ఇచ్చి ఆదుకోవాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతూ, తప్పకుండా రాబోయే రోజుల్లో ఈ Advocates Protection Act ను తీసుకువచ్చి, అడ్వకేట్స్‌ను కాపాడే విధంగా మనం చేయాలని చెప్పి మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

(ఈ సందర్భంగా .. ఒక నిమిషము మాట్లాడడానికి తనకు అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ సభ్యులు శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి కోరారు)

శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు :- చిన్నదండి ఇదీ. మళ్లీ మీరు డిస్‌కషన్ ఓపెన్ చేసేస్తే, డిస్‌కషన్ మొదలు పెట్టేస్తం. అది నా సబ్జెక్ట్.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- సార్, ఇప్పుడు ఈ బిల్లుకు చిన్న సూచన చేస్తూ మా పార్టీ పక్షాన సంపూర్ణ మద్దతు తెలిపాము. దీంట్లో ఇంతకు ముందు ఒక గౌరవ సభ్యుడు మాట్లాడుతూ, దీనికి సంబంధం లేని అంశాన్ని ఒకటి జోడించారు. సార్, అక్కడ జరిగిన incidentని మేము కూడా ఖండించాము. బాధ పడుతున్నాం. ఆ కుటుంబం మీద సానుభూతి కూడా ఉన్నది. అయితే సార్, డైరెక్ట్‌గా ఈ సభలో ఒక హత్యమీద మాట్లాడుతూ, [4] *** support చేసిందని accuse చేయడం భావ్యం కాదు సార్. ఇది subjudice అవుతుంది. ఇది మంచిది కాదు. ఒక ప్రభుత్వం సపోర్ట్ చేసిందని సభలో ఒక సభ్యుడు అనడం మంచిది కాదు సార్ ఇది. దయచేసి నేను ఆ సభ్యుడిని కోరుతున్నాను. ఆ ఒక్క మాటని వెనక్కి తీసుకోమనండి, రికార్డులోంచి తీసెయ్యాలి. ఎందుకంటే విషయం కోర్టులో ఉంది. కేసు నడుస్తున్నది. హంతకుడిని [5] *** సపోర్ట్ చేసిందన్న మాట కరెక్ట్ కాదు సార్, ఏ ప్రభుత్వమైనా సరే. ఇప్పుడు మీ ప్రభుత్వం ఉన్నది. కేసులు పెట్టుకోండి, మంచిగ నడిపీయండి, హంతకునికి శిక్ష వేయించండి, ఏం అభ్యంతరం లేదు సార్. కానీ [6] *** మీద ఆ మాట అనడం భావ్యం కాదు సార్. దయచేసి ఆ మాటల్ని రికార్డుల్లోంచి తొలగించండి సార్ ప్లీజ్.

మిస్టర్ స్పీకర్ :- పరిశీలించి తొలగించబడుతుంది.

శ్రీ కాలేరు వెంకటేష్ (అంబర్‌పేట్):- అధ్యక్షా, Advocates Welfare Fund Act లో ఒక అమెండ్‌మెంట్

4*** Expunged as ordered by the Chair
5*** Expunged as ordered by the Chair
6*** Expunged as ordered by the Chair

చేస్తున్నామని అన్నారు. వెల్ఫేర్ ఫండ్ టికెట్ వంద రూపాయల నుండి రెండువందల యాభై రూపాయలు చేస్తామన్నారు. అయితే, ఈ బిల్లును మూడు, నాలుగు రోజుల క్రితమే ఇంట్రడ్యూస్ చేశారు. ఈమధ్యలో నేను చాలామంది అడ్వకేట్స్‌తో సంప్రదించడం జరిగింది. ఎక్కువమటుకు వెల్ఫేర్ ఫండ్ టికెట్ పెట్టేది జూనియర్ అడ్వకేట్స్. అయితే, చాలా వేల మంది జూనియర్ అడ్వకేట్స్ తెలంగాణలో ఉన్నారు. వారికి అందరికీ సీనియర్స్ రూ.250/-లు ఇచ్చి టికెట్ కొనమని డబ్బులు ఇవ్వరు. జూనియర్సే వాళ్ల జేబుల్లోంచి పెట్టుకొని ఆ టికెట్ కొనుక్కోవాలి. అయితే, రూ.250/- చాలా ఎక్కువ. శ్రీధర్‌బాబు గారు కూడా మా కమ్యూనిటే, ఆయన కూడా ఎల్.ఎల్.బి. చేశారు. హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న సందర్భంలో ఆయనకు opportunity వచ్చి ఎమ్మెల్యేగా కాంటెస్ట్ చేశారు. అయితే, రూ.250/- ఎక్కువ. కాబట్టి, రూ100/- నుండి రూ.200/-లు చేస్తే బాగుంటుంది. రూ.250/- ఎక్కువ అవుతుంది. కాబట్టి, ఆ ఒక్క సవరణ చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మా కొలీగ్ అడ్వకేట్ Advocate Protection Act గురించి మాట్లాడారు. మేము కూడా మా పార్టీ తరపున మద్దతు తెలియజేస్తున్నాము. Advocate Protection Act ఎంత తొందర తెస్తే అంత బాగుంటుంది. అడ్వకేట్స్‌ను కూడా మర్డర్స్ చేస్తున్నారు. ప్రాపర్టీ కేసులలో అడ్వకేట్స్ involve అయినప్పుడు వాళ్లను చంపడం కూడా జరుగుతోంది. కాబట్టి, తొందరలో Advocate Protection Act చేస్తే బాగుంటుందని నేను చెబుతూ ఈ రూ.250/-ను శ్రీధరన్నా కొద్దిగా కన్సిడర్ చేయి. రూ.200/- చేస్తే Junior Advocates అందరు కూడా చాలా సంతోషంగా ఫీల్ అవుతారు. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ పాయల్ శంకర్(ఆదిలాబాద్) :- ధన్యవాదాలు అధ్యక్షా. ఈ యొక్క బిల్లుకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నది. గతంలో ఈ న్యాయవాద వృత్తి అనేది పెద్ద, పెద్ద వాళ్లకే అవకాశం ఉంటుండేది. ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఈ న్యాయవాద వృత్తిలో చాలామందికి అవకాశాలు వచ్చినాయి. కానీ, ఆ వృత్తిపట్ల ఆసక్తితో న్యాయవాద వృత్తిలో ఉన్నప్పటికీ, ఈ రోజుల్లల్లో కోర్టులల్లో ఉన్నటువంటి విషయం మనందరికీ తెలిసిందే. Face value అని, influence చేయగల వ్యక్తులని రకరకాల విషయాలతో కొత్తగా న్యాయవాద వృత్తిలో చేరినటువంటి వాళ్లకు ప్రాక్టీస్ లేక, చాలామందిలో వాళ్లకు ఉండడానికి నివాసం లేక ఇండ్లు లేనటువంటి న్యాయవాదులు కూడా దాంట్లో ఉన్నారు.

5.30 సా. అదేవిధంగా, ప్రత్యేకంగా ఎందరికో న్యాయం ఇప్పించేందుకు వాళ్ళు కోర్టులో వాదనలు చేసి, క్రిమినల్స్‌కు శిక్ష ఖరారు అయిన తరువాత, న్యాయవాదుల మీదనే కాకుండా, వారి కుటుంబాల మీద కూడా దాడులు జరిగిన సంగతి మనందరికీ తెలిసిందే. కాబట్టి, ఆ విషయంలో కూడా ప్రభుత్వం వాళ్ళకు భద్రత కల్పించే విధంగా ఆలోచన చేయాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కూనంనేని సాంబశివరావు:- అధ్యక్షా, ఈ చట్టం చాలా మంచి చట్టం. ప్రతీ వ్యక్తికీ ఏదో ఒక పద్ధతిలో బెనిఫిట్స్ కలిగే ప్రాయోజిత కార్యక్రమంలో భాగంగానే కీలకమైనటువంటి ఈ చట్టానికి నేను పూర్తిగా సపోర్టు చేస్తున్నాను. మనందరం లా మేకర్స్. వాళ్ళు మనకు అనుసంధానం. వాళ్ళకు మ్యాగ్జిమమ్ బెనిఫిట్ కలిగే విధంగా ఇన్సూరెన్స్ లింక్‌తో హెల్త్‌కార్డులు ఇప్పించాలని కోరుతున్నాను. అలాగే వారికి ఏదో ఒక పద్ధతిలో ఒకస్వంత ఇల్లు, పి.ఎఫ్. సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను. వారికి రిటైర్మెంట్ ఉండదు కాబట్టి, రిటైర్మెంట్ వయస్సు వచ్చేనాటికి వచ్చేవిధంగా పెన్షన్ సౌకర్యం కూడా ఉండే విధంగా చేయాలనీ కోరుతూ, సమగ్రంగా వారికి ఒక ఇల్లు, వైద్యం, వాళ్ళ పిల్లల చదువులు, చివర్లో రిటైర్మెంట్ పెన్షన్ వచ్చేవిధంగా చేస్తే బాగుంటుందని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రశాంత్‌రెడ్డి గారు, మధుసూదన్‌రెడ్డి గారు, కాలేరు వెంకటేష్ గారు, పాయల్ శంకర్ గారు, సాంబశివరావు గారు... ఈ రెండు బిల్లులకు సంబంధించి వాళ్ళు పూర్తిస్థాయిలో సపోర్టు చేస్తూ, కొన్ని అంశాలను వారు మా దృష్టికి తీసుకొచ్చారు.

గౌరవ సభ్యులు ప్రశాంత్‌రెడ్డి గారు మాట్లాడుతూ, అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్‌కు సంబంధించి మా ప్రభుత్వం కూడా నిధులు ఏర్పాటు చేయాలని తెలియజేయడం జరిగింది. వారు

గానీ, గౌరవ సభ్యులు మధుసూదన్‌రెడ్డిగారుగానీ ప్రస్తావించిన అడిషనల్ కార్పస్ ఫండ్‌కి సంబంధించిన విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. దానికితోడు గౌరవ సభ్యులు కాలేరు వెంకటేష్‌గారు ప్రస్తావించిన అంశాన్ని బార్ కౌన్సిల్‌కు చెందిన వారు రికమెండ్ చేయడం జరిగింది. వారు ఒక తీర్మానం చేసి, ప్రభుత్వానికి ఒక నివేదికను పంపించడం జరిగింది. దాని తదుపరే, ఈ బిల్లుని తీసుకోవడం జరిగింది.

రెండవ టెక్నికల్ అంశం ఏమి వచ్చిందంటే, నాక్కూడా ఉంది. because he is my brethren. పొద్దున్నే గౌరవ స్పీకర్ గారు అనౌన్స్‌మెంట్ చేసినప్పుడు, The Amendments to the Bill should be received by 11.30 AM today. This has already come into the picture. రెండవది, బార్ కౌన్సిల్ స్వయంగా రికమెండ్ చేసింది. సభ్యులు కాలేరు వెంకటేష్‌గారు వృత్తిపరంగా గొప్ప న్యాయవాది. వారు చెప్పిన ప్రతి అంశం కూడా దృష్టిలో ఉంచుకొని... ఎందుకంటే, జూనియర్ అడ్వకేట్స్‌పైన పడుతున్న భారం మాకు కూడా తెలుసు. మొదటి రెండు, మూడు సంవత్సరాలపాటు ఆ ప్రొఫెషన్‌పరంగా ఉన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారు మాట్లాడడం జరిగింది. ఈరోజు రూ.250/-కి పెంచడం వారి సంక్షేమానికి సంబంధించిన అంశం గనుక, దయచేసి మరలా ఆలోచన చేయమని వారిని కోరుతున్నాం. అదేవిధంగా గౌరవ సభ్యులు పాయల్ శంకర్ గారు హౌస్ సైట్స్ గురించి, ఇంట్రెస్ట్ ఫ్రీ లోన్స్ గురించి ప్రస్తావించారు. మధుసూదన్‌రెడ్డి గారు కూడా అదే విషయం చెప్పారు. పెద్దలు సాంబశివరావు గారు కూడా వారి సంక్షేమానికి సంబంధించి పెద్ద పీట వేయాలని కోరారు.

అధ్యక్షా, మా ప్రభుత్వం ఏర్పడిన తరువాత, తెలంగాణ వచ్చిన తరువాత, మొత్తం హైకోర్టు భవన నిర్మాణ కార్యక్రమం చేయాలని ఒక ప్రక్కన అడ్వకేట్ సోదరులు, మరొక ప్రక్కన హైకోర్టుకు సంబంధించిన ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులందరిపరంగా ఒక అభ్యర్థన ఉంది. దానిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర రాజధాని నడిబొడ్డులో వంద ఎకరాల స్థలం కేటాయింపు చేశాం. ఈ వంద ఎకరాల్లో భవన నిర్మాణ కార్యక్రమం, న్యాయాధీశులకు చెందిన గృహసముదాయంతో పాటు, అన్ని కోర్టులను కూడా ఒక్కటే దగ్గర ఏర్పాటు చేయడానికి, భారతదేశంలోనే ఒక ఆదర్శంగా, ఒక మోడల్ హైకోర్టుగా చేయాలనే ఉద్దేశంతో నిధులు కూడా కేటాయింపు చేసి, పనులు ప్రారంభోత్సవం చేయబోతున్నాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణకు సంబంధించి మనకు రావలసింది హైకోర్టు. ఆ హైకోర్టుకు సంబంధించిన అంశం ఇది.

అధ్యక్షా, అలాగే, అడ్వకేట్స్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ యాక్ట్. మధుసూదన్‌రెడ్డి గారు, కాలేరు వెంకటేష్ గారు, అడ్వకేట్స్ సేఫ్టీకి సంబంధించి చెప్పిన దాన్ని ప్రకారం, మధుసూదన్‌రెడ్డి గారు చేసిన ప్రస్థావన లో భాగంగానే ఆనాడు జరిగిన ఒక సంఘటన, ఆ సంఘటనకు సంబంధించి యావత్తు తెలంగాణ సమాజం సిగ్గు పడే విధంగా జరిగిన సంఘటనను మొత్తం న్యాయవాద సోదరులు, వారి కుటుంబ సభ్యులతోపాటు, మొత్తం సమసమాజం ఖండించింది. అలాంటి తరుణంలో సరియైన విధంలో స్పందన రాలేదనే ఆవేదనలో వారు మాట్లాడారు. ఆ ఆవేదనను దృష్టిలో పెట్టుకునే ఈరోజు కూడా మాట్లాడారు. దాని గురించే ఈరోజు మేము కూడా ఆలోచన చేస్తే, అడ్వకేట్స్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లుని తీసుకురావాలని మేమిచ్చిన హామీ ప్రిపరేషన్‌లో ఉంది. సర్క్యులేషన్‌లో ఉంది. హోమ్ డిపార్ట్‌మెంట్, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ పరిశీలన తీసుకొని ముందుకెళ్తున్నాం, అధ్యక్షా.

ఎందుకంటే, మాకు తెలుసు, అడ్వకేట్ అనే ప్రొఫెషన్‌కు సంబంధించి ప్రాక్టీసు చేస్తున్నవారు, వాళ్ళ క్లైంట్స్‌కి సంబంధించి క్లైంట్స్‌కి ఆపోజిట్‌గా పోరాటం చేస్తున్న సందర్భంలో అడ్వకేట్సే టార్గెట్ అవుతున్నారు. స్వయానా అడ్వకేట్సే టార్గెట్ అవుతున్న సందర్భంలో వారికి ప్రొటెక్షన్ ఇంపార్టెంట్. ఆ ప్రొటెక్షన్‌కు సంబంధించి, ఆ రోజు మిట్టమధ్యాహ్నం నడిబొడ్డున జరిగిన సంఘటనను ఈరోజు వారు ప్రస్తావనకు తీసుకొచ్చారు తప్ప, ఈ సంఘటన ఆ విధంగా జరగొద్దు, ఆ కుటుంబాలలో ఆవిధమైన వేదన ఉండవద్దు, ఇంకో అడ్వకేట్‌కు అనుక్షణం ప్రొటెక్షన్ ఉండాలి, ఆ ప్రభుత్వం జాగ్రత్తగా ఉంటే ఆరోజు అలా కాకపోతుండెనేమో అని వారు చెప్పడం జరిగింది. ఈరోజు మేము కూడా చెప్తున్నాం. చట్టం తన పనిని తాను చేసుకొని పోయే ప్రయత్నంలో ఎక్కడో విఘాతం జరిగింది కనుక, బాహాటంగా బయట

తిరుగుతున్నారనే అభిప్రాయం యావత్తు రాష్ట్రంలోనే కనబడుతున్న తరుణంలో వారు స్పష్టంగా చెప్పడం జరిగింది. చాలా బాధాతప్త హృదయంతో చెప్తున్నాను. నా నియోజకవర్గంలో జరిగిన సంఘటన. చాలా ఇబ్బందికరమైన పరిస్థితులలో ఆరోజు భయభ్రాంతులకు గురై, ఆనాడు రాయలసీమలో ఉన్నటువంటి పరిస్థితి, వాతావరణం ఏర్పడిన కోణం, మరొక్కసారి ఈరోజు గుర్తు తెచ్చుకోవలసిన అవసరం ఏర్పడింది. దయచేసి, దాన్ని మీరు ఎంకరేజ్ చేయకండి. అటువంటి పరిస్థితులు, అట్లాంటి వాతావరణం సృష్టించడానికి మీరు ఎంకరేజ్ చేయవద్దని మా సభ్యుడి మనోవేదన. ఈరోజు నేను కూడా చెప్తున్నాను.

సోదరులు కాలేరు వెంకటేష్ గారు స్టైఫండ్ ఇస్తే బాగుంటుందని చెప్పారు. మీ అందరికీ కూడా తెలుసు. ట్రస్ట్‌లో కూడా స్టైఫండ్ తీసుకోవడానికి ఒక ప్రొవిజన్ ఉంది. దానికి సంబంధించి చేయడం జరుగుతుంది. హెల్త్‌కార్డులకు సంబంధించి 19 వేలమంది అడ్వకేట్స్, అదేవిధంగా రూ.2 లక్షల మెడికల్ ఇన్సూరెన్స్, రూ.10 లక్షల యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ ఈ ట్రస్టుపరంగా వచ్చే ఇంట్రెస్ట్‌పైన ఇవన్నీ ఇవ్వడం జరుగుతున్న సందర్భం. వీటన్నింటినీ కూడా దృష్టిలో పెట్టుకొని, అడ్వకేట్స్ క్లర్క్స్ వెల్ఫేర్ ఫండ్‌కు సంబంధించి, అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్‌కు సంబంధించిన చిన్న సవరణలకు సంబంధించిన అమెండ్‌మెంట్స్ తీసుకొస్తున్న తరుణంలో, గౌరవ సభ్యులందరూ కూడా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, నేను గౌరవ స్పీకర్‌గారిని బిల్ పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

5.40 సా. **శ్రీ కాలేరు వెంకటేష్ :-** అధ్యక్షా, తమరి ద్వారా చెప్పడమేమిటంటే, మన దగ్గరుండే తెలుగు రాష్ట్రాలు.. తెలంగాణలో ప్రత్యేకంగా ఏదైనా కేసు వివాదంలో సుప్రీం కోర్టు అడ్వకేట్‌ను ఎంగేజ్ చేస్తే, 50 లక్షల నుంచి 75 లక్షల రూపాయలు ఒక్క రోజు అప్పియరెన్స్‌కు చార్జ్ చేస్తున్నారు. అఫీషియల్‌గా చెక్ ద్వారా...అదీ మన తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదు నుంచి ఏ ఒక్క అడ్వకేట్ కూడా సుప్రీం కోర్టులో అంత ప్రామాణికంగా ఆర్గ్యూ చేసే అడ్వకేట్ లేరు. ఇది నిజంగా చాలా బాధాకరమైన విషయం. నేనేమంటున్నానంటే మీరు వంద ఎకరాలు హైకోర్టు కోసం కడ్తామంటున్నారు, అక్కడ గృహ సముదాయాలు కూడా కడ్తామంటున్నారు, చాలా సంతోషం, మేమందరం కూడా హ్యాపీగా ఫీలవుతున్నాం. అదే ప్రెమిసెస్‌లో ఒక పది ఎకరాల్లో ఒక బ్రహ్మాండమైన లా యూనివర్శిటీగానీ, లా కాలేజ్‌గానీ అందులో కట్టి, ప్రపంచ ప్రామాణికాలతో విద్యార్థులను లా గ్రాడ్యుయేట్స్‌గా తయారు చేసి, ఫ్యూచర్‌లో ఇంకో 20 సంవత్సరాలకు గానీ, పది సంవత్సరాలకు గానీ, వాళ్ళందరూపోయి సుప్రీం కోర్టులో ప్రాక్టీస్ చేస్తే, మన తెలంగాణ రాష్ట్రంలో అడ్వకేట్ల ప్రమాణాలు చాలా పెరుగుతాయి. నేనొక్కటే ఒక్క ఉదాహరణ చెబుతాను. Out of the way. చంద్రబాబు నాయుడు గారు విజన్‌తో ఒక అడ్వకేట్‌ను హైకోర్టు జడ్జిగా చేశారు. ఆ హైకోర్టు జడ్జి మా అందరికీ తెలుసు, సుప్రీం కోర్టు వరకు పోయారు. అటువంటి మీ ప్రభుత్వమైనా, మా ప్రభుత్వమైనా కూడా మనం criticismకు పోకుండా అటువంటి ప్రమాణాలుండే అడ్వకేట్లను తయారుచేస్తే తెలంగాణలో భవిష్యత్తు బాగుంటుందని నేను తమరి ద్వారా మంత్రిగారిని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- మా సోదరులు వెంకటేష్‌గారిది మంచి ఆలోచన, వారిది definitely మంచి ప్రతిపాదన. రాష్ట్రంలో ఒకnational character ఉన్న ఒకLaw Institute ఉండాలని, ఒకnational character ఉన్న ఒకInstitution ఏర్పాటు చేయాలనే ఒక కాంక్షతో, ఆనాడు UPA ప్రభుత్వ హయాంలో NALSAR Universityని ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగింది.

(అంతరాయం)

NALSAR University ని పెట్టుకున్నాం. ఉస్మానియాకు సంబంధించి వారికితెలుసు, మంచి లా కాలేజ్ ఉంది.. కానీ వారు చేసిన ప్రతిపాదన, క్యాంపస్‌లోనే మంచి లా స్కూల్ ఉంటే బాగుంటుందని చెప్పారు. తప్పకుండా, హైకోర్టుకు సంబంధించిన ప్రధాన న్యాయమూర్తిగారు, అదే విధంగా న్యాయమూర్తులందరితోనూ సంప్రదించి, మా ప్రభుత్వం ముఖ్యమంత్రిగారితోని కూడా సంప్రదించి తప్పకుండా దానిని పరిశీలిస్తాం, మంచి ఆలోచన అది.

దానికి.. ఎందుకంటే.. we need eminent lawyers. ఈరోజు for appearance యే మన హైకోర్టులో కూడా ఎక్కువ చార్జ్ చేయడం జరుగుతోంది. ఈరోజు నేను కానీ, వెంకటేష్‌గారు కానీ, మా మధుసూదన్ రెడ్డిగారు కానీ, ప్రాక్టీస్ చేస్తే బాగుండని అప్పుడప్పుడు అనిపిస్తుంది. ఆ సందర్భంలో వారు చెప్పిన ప్రతిపాదనలను పరిశీలిస్తాం. అదే విధంగా, నేను చెప్పేది ఒక్కటే. న్యాయవ్యవస్థను పటిష్ఠం చేయాలి. న్యాయవ్యవస్థ పటిష్ఠతలో ప్రధాన భాగస్వాములైన న్యాయవాదులకు సంబంధించిన సంక్షేమం విషయంలో మా ప్రభుత్వం కట్టుబడి ఉందని వారందరికీ తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను. Let the Bill be passed అధ్యక్షా.

THE TELANGANA ADVOCATES' WELFARE FUND (AMENDMENT) BILL, 2025.

MR. SPEAKER:- The question is:

"That the Telangana Advocates' Welfare Fund (Amendment) Bill, 2025," be taken into consideration.

Those who are for the motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The motion is carried and the Bill is considered.

CLAUSES 2 TO 5, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER:- I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

Those who are for Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

"Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

MR. SPEAKER:- I shall now request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move the motion for passing the Bill.

SRI D.SRIDHAR BABU:- (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONIC & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker on behalf of the Hon'ble Chief Minister Sir, I beg to move:

"That the Telangana Advocates' Welfare Fund (Amendment) Bill, 2025" be passed.

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Advocates' Welfare Fund (Amendment) Bill, 2025" be passed.

Those who are for the motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The motion is carried and the Bill is passed.

THE TELANGANA ADVOCATES' CLERKS' WELFARE FUND (AMENDMENT) BILL, 2025.

MR. SPEAKER:- The question is:

"That the Telangana Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2025," be taken into consideration.

Those who are for the motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The motion is carried and the Bill is considered.

CLAUSES 2 AND 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER:- I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

Those who are for Clauses 2 and 3 , Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

MR. SPEAKER:- I shall now request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move the motion for passing the Bill.

SRI D.SRIDHAR BABU: (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONIC & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, on behalf of the Hon'ble Chief Minister I beg to move:

"That the Telangana Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2025" be passed.

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2025" be passed.

Those who are for the motion, Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The motion is carried and the Bill is passed.

మిస్టర్ స్పీకర్:- బడ్జెట్‌పై సాధారణ చర్చలో ఇంకొక సభ్యురాలు పాల్గొనవలసి ఉంది. తరువాత ఉప ముఖ్యమంత్రిగారు సమాధానమిస్తారు.

The House is adjourned for Tea Break.

(The House then adjourned at 5.47 PM for Tea Break)

***

7.00 రా. (విరామం అనంతరం సభ తిరిగి రాత్రి 7.00 గంటలకు ప్రారంభమైంది)

మిస్టర్ స్పీకర్:- వాయిదా ప్రతిపాదనలు...

శ్రీ కూనంనేని సాంబశివరావు గారు – రాష్ట్రంలో సిపిఎస్‌లో కొనసాగుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీమతి ఎన్. పద్మావతి రెడ్డి:- అధ్యక్షా, మొన్న కాంగ్రెస్ పార్టీ తరపున చాలా మంది ఎం.ఎల్.ఎలు కలిసి భట్టి గారికి ఒక లెటరు ఇవ్వడం జరిగింది. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఈ.డబ్యు.ఎస్ కేటగిరీని చేర్చినందుకు వారికి మరియు ముఖ్యమంత్రిగారికి మా అందరి తరపున నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. థాంక్యు.

శ్రీమతి (డాక్టర్) చిట్టెం పర్ణికారెడ్డి (నారాయణ్‌పేట్):- అధ్యక్షా. 2025-26 సంవత్సరం బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఈ బడ్జెట్ కేటాయింపులు తెలంగాణ అభివృద్ధికి మరింత గట్టిగా పునాదులు వేసేలా, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు పెద్దపీట వేసేలా ఉంది. రాష్ట్రప్రజల ఆకాంక్షలకు అనుకూలంగా పేదలను, రైతులను, మహిళలను, దళితులను, బడుగుబలహీన వర్గాలను, మైనారిటీలను, యువతను సంతృప్తి పరిచేలా ఈ బడ్జెట్ ఉంది. మన ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు మరియు డెప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు వాస్తవాలకి దగ్గరగా ఈ బడ్జెట్‌ని రూపొందించారు అధ్యక్షా.

అధ్యక్షా, మాది ప్రజాప్రభుత్వం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఉన్నది ఉన్నట్టుగా ప్రజలకు తెలియజేయడానికి వాస్తవిక బడ్జెట్‌ని ప్రవేశపెట్టాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బంగారు తెలంగాణ అన్నారు. కానీ పదేళ్ళుగా జరిగిన ఆర్థిక విధ్వంసంతో తెలంగాణాని అప్పులతో కూడిన రాష్ట్రంగా మార్చడం జరిగింది. ఈసారి బడ్జెట్ మీద నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా మీకు మళ్ళీకసారి తెలుపుకుంటున్నాను.

ఈసారి బడ్జెట్‌లో రూ.3 లక్షల 4 వేల 965 కోట్లను ప్రవేశ పెట్టడం జరిగింది. ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలకు మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుంది. ఒకటి తరువాత ఒకటి నెరవేర్చుకుంటూ ఈ బడ్జెట్‌లో ఆ పథకాలకి రూ.56 వేల కోట్లు కేటాయించడం జరిగింది.

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు, రూ.500 లకే గ్యాస్ సిలిండరు, ఇందిరమ్మ ఇళ్ళు దానితోపాటూ సన్నవడ్లకు బోనస్ లాంటి పథకాలకు ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించడం జరిగింది. అధ్యక్షా, I would make a point here under the Leadership of our Hon'ble CM Revanth Reddy garu.. తెలంగాణ రైజింగ్ 2020 ప్రణాళిక విజయవంతం అయ్యేందుకు మా ప్రజాప్రభుత్వం, మా కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగులు వేస్తుంది. We are shaping our policies and programmes to drive a sustainable progress in this coming future, వచ్చే పదేళ్ళ కాలంలో మన తెలంగాణ రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చి దిద్దేందుకు మన ముఖ్యమంత్రిగారు కంకణం కట్టుకున్నారు.

అధ్యక్షా, డైరెక్టుగా బడ్జెట్‌లోకి వస్తాను. ఎందుకంటే పొద్దున్నుంచీ పెద్దలు చాలా సుదీర్ఘంగా మాట్లాడటం జరిగింది. కొన్ని టాపిక్స్ మీద కొంచెం డెప్త్‌గా మాట్లాడుతూ, మిగతావన్నీ కొంచెం టచ్ చేసుకుంటూ వెళ్తాను.

దీనిలో మొదటిగా ఎడ్యుకేషన్ గురించి మాట్లాడతాను. Investing in the education is crucial for a nation's progress and development. Very rightly said Sir because education is something which will create a foundation for a better future and also education is one thing that no one take away from us, ఆస్తులు ఉంటాయి, పైసలు ఉంటాయి. ఎవరైనా తీసుకోవచ్చు. కానీ ఎడ్యుకేషన్ అనేది మనతోనే ఉంటది. ప్రతీరోజూ ఆ ఎడ్యుకేషన్‌తోనే మనం ముందడుగులు వేసుకుంటూ వెళ్తాము. మా యుపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీగారు, అదేవిధంగా అప్పుడు ప్రధానమంత్రి లేట్ డా. మన్మోహన్ సింగ్ enacted a law of Free Education in 2009 కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో social development is possible only through education అనేది మనం చాలా గట్టిగా నమ్ముతాము. ఇందులో ప్రత్యేకంగా మన ముఖ్యమంత్రిగారు చేపట్టిన Young India Integrated Residential Schools అనేది 20-25 ఎకరాల extent తోని various students ని from various communities తోటి ఒక రూఫ్ క్రిందకు తేవడానికి ప్రయత్నిస్తున్నాము అధ్యక్షా. దీంట్లో ఇప్పటికే 58 స్కూళ్ళకి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షను ఇవ్వడం జరిగింది. అందుకు ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా నా తరఫున, నారాయణ్‌పేట్ నియోజకవర్గం ప్రజలందరి తరఫున థాంక్యు చెప్పుకుంటున్నాను. ఎందుకంటే నాకు ఈ Young India Integrated Residential Schools శాంక్షను అవ్వడం, ముఖ్యమంత్రిగారు ది.21.02.2025న దానికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ స్కూళ్ళలో మీరు చూసినట్లయితే on par with Private Schools చేద్దామనే ఉద్దేశ్యంతోని మనం ముందుకు వెళ్తున్నాము. దీంట్లో ఎమినిటీస్ ఏవైతే ఉంటాయో.. ప్రైవేటు స్కూళ్ళల్లో మనం చూస్తూనే ఉంటాము. ఆడిటోరియంలు, డైనింగ్ హాల్స్ ఉంటాయి. అదే విధంగా ఇక్కడ Young India Residential Schools, స్కూళ్ళలో కూడా ఆడిటోరియంలు, డైనింగ్ హాల్స్, డిజిటల్ క్లాస్ రూమ్స్, స్పోర్ట్స్ దానితోపాటూ స్పెసిఫిక్ మెన్షన్లు ఏంటంటే residential quarters for the teaching staff కూడా దీంట్లో ఇన్‌క్లూడ్ చేయబడింది అధ్యక్షా. it is a very good initiative ఎందుకంటే టీచర్లకు కూడా రెసిడెన్షియల్ అకామిడేషన్ ఇస్తే చాలా బాగుంటుంది. దానితోపాటూ special training in IIT, JEE, NEET and other entrance examinations అనేవి కూడా దీంట్లో ఇవ్వబోతున్నాము. ఇప్పటికే అన్ని గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో డైట్ చార్జీలను 40 శాతం, కాస్మాటిక్ చార్జీలను 200 శాతం పెంచడం జరిగింది. ఇవన్నీ కాకుండా కామన్ డైట్ స్కీం తీసుకొచ్చి యూనిఫాం, మీల్స్, పదవ తరగతి పిల్లలకు సాయంత్రం పూట స్నాక్స్ ఇవ్వడం జరుగుతుంది. దీనితోపాటూ స్కూళ్ళకి ఫ్రీ ఎలక్ట్రిసిటీ, distribution of textbooks and uniforms on the same day of the reopening అనేది కూడా చేపట్టడం జరిగింది అధ్యక్షా. It is

a milestone for Education Department this time ఎందుకంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత this is the only budget which has given maximum budget allocation for Education Rs. 23,108 Crores పదేళ్ళలోనే కాకుండా ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లో ఇదే హైయ్యస్ట్ అధ్యక్షా.

మహిళల గురించి మాట్లాడేటప్పుడు – ఎన్నికల సమయంలో నవంబరు, 2023వ సంవత్సరం మా నారాయణ్‌పేట్‌లో సభ జరిగినపుడు ఒక మహిళగా నేను మహిళలందరినీ కలవడం జరిగింది, ప్రచారం చేయడం జరిగింది. మహిళలందరూ కూడా వడ్డీలేని రుణాలు మాకు లేవమ్మా అని నన్ను అడగడం జరిగింది. మాకు వడ్డీలేని రుణాలు ఎప్పుడిస్తారు? మీరు తప్పకుండా ఈ విషయాన్ని లేవనెత్తాలి అని మహిళలు నన్ను కోరడం జరిగింది అధ్యక్షా. వారి కోరికమేరకు ఆరోజు సభలో నేను మాట్లాడడం జరిగింది. వడ్డీలేని రుణాలు., గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలుగా ఇది పెండింగులో ఉంది. దాదాపు 3005 కోట్ల రూపాయలను పెండింగులో పెట్టడం జరిగింది. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దాన్ని క్లియరు చేసుకుంటూ, ఇప్పుడు కూడా వడ్డీలేని రుణాలు మహిళలకు ఇచ్చుకుంటూ ముందుకు వెళ్తున్నాము అధ్యక్షా. ఏదైతే 20 వేల కోట్ల రూపాయల టార్గెట్‌ను మనం పెట్టుకున్నామో, ఆ టార్గెట్‌ని కూడా దాటుకుంటూ 21,630 కోట్ల రూపాయలకు చేరుకుని, బడ్జెట్‌ని కూడా రిలీజ్ చేయడం జరిగింది.

మన ముఖ్యమంత్రిగారు కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేద్దామనే నినాదంతోని ముందుకు అడుగులు వేస్తున్నారు. దీంట్లో ప్రత్యేకంగా ఇప్పటి వరకు అందరు మాట్లాడటం జరిగింది. నారాయణ్ పేట్ నియోజకవర్గ శాసనసభ్యురాలిగా నాకు గర్వకారణం ఏమిటంటే, మా దగ్గర ఎస్.హెచ్.జిల ద్వారా మొదటి మహిళా పెట్రోల్ బంక్‌ని నారాయణ్‌పేట్ నియోజకవర్గంలో మొన్న ప్రారంభించాము అధ్యక్షా.

7.10 రా. దీనితోపాటు the Government is also looking forward in promoting these petrol stations to various district Headquarters also. దీంతోపాటు ఇప్పటికే వెయ్యి మెగావాట్లతో సోలార్ ప్లాంట్స్ మనం మహిళా సంఘాల ద్వారా చేయబోతున్నాము. మా నియోజకవర్గానికి ఒక సోలార్ ప్లాంట్ అలాట్ చేయడం జరిగింది. అది కూడా ధన్వాడ మండలంకి అలాట్ చేయడం జరిగింది. దానికికూడా ప్రత్యేక ధన్యవాదాలు అధ్యక్షా. దీనితో పాటు 32 Mobile fish Retail Outlets అనేవి కూడా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కి ఇవ్వడం జరిగింది. మా నియోజకవర్గం కోరుకొండ మండలానికి ఇది రావడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లా క్రిందికి వస్తుంది కోరుకొండ మండలం. దానికి ఒక Mobile Fish Retail Outlet కూడా మాకు రావడం జరిగింది. ఇవే కాకుండా, ఇంకా చెప్పుకుంటూ పోతే, almost 2.25 lakh Micro Enterprises and 214 Indira Mahila Sakthi Canteens, దానితోపాటు 22 ఇందిరా మహిళా శక్తి భవనాలు, Stitching of uniforms, అమ్మ ఆదర్శ పాఠశాలల ప్రోగ్రాంని, దీనితో పాటు ప్రతి ఒక్క ప్రోగ్రాంని ఏదైతే చేపడుతున్నామో, మహిళలని ముందంజలో ఉంచే విధంగా మన ముఖ్యమంత్రి గారు, మన ప్రభుత్వం చేపడుతుంది. Women Empowerment అని చాలా మంది మాట్లాడుతారు, ప్రతిసారీ. Our Government is doing that Women Empowerment అని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. ఇప్పటికే almost మన ముఖ్యమంత్రిగారు ప్రకటించినట్లు 64.57 లక్షల Self-Help Groups కి రెండు ఝుతీరెలను అందివ్వబోవడం జరుగుతుంది. దానికి మహిళలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే మహిళా ఎమ్మెల్యేగా నేను నియోజక వర్గంలో పర్యటించే సమయంలో మహిళలతోనే ఎక్కువగా ఇంటరాక్షన్ ఉంటుంది నాకు. సో మహిళలు నాతో చెప్పడం వలన నేనింత గట్టిగా ఈరోజు ఈ విషయం మీ ముందు మాట్లాడగలుగుతున్నాను. ఎందుకంటే ఇది జరుగుతుంది, మా ప్రభుత్వం తప్పకుండా ఇది చెయ్యబోతుంది అని ఈ సభ ద్వారా నేను తెలియజేసుకుంటున్నాను.

ఈ చీరెలు కూడా చేనేత రంగం, నారాయణ్‌పేట ఎప్పుడూ చేనేతకి ప్రసిద్ధి అని చెబుతుంటారు. చేనేత రంగాన్ని బలోపేతం చేస్తూ మా ప్రభుత్వం ముందుకి వెళుతుంది. దానిలో చేనేత అభయ హస్తం కానివ్వండి, తెలంగాణ నేతల పొదుపు, తెలంగాణ నేతల భద్రత, తెలంగాణ నేతల భరోసా అని execute చేస్తున్నారు అధ్యక్షా. బడ్జెట్‌లో దీని కొరకు రూ. 371 కోట్లని కేటాయించడం జరిగింది. అందుకు మేము సంతోషం వ్యక్తం చేస్తున్నాము. అలాగే డాక్టర్‌గా మాట్లాడుతూ, Health, Medical and Family Welfare గురించి మాట్లాడుతాను. నేను ఆ ఫీల్డ్ నుండే డైరెక్ట్‌గా శాసన సభకు రావడం జరిగింది. ఈ సారి మన ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగానికి మంచి నిధులు కేటాయించడం జరిగింది. రూ. 1,215 కోట్ల కేటాయింపు ఆరోగ్య శ్రీ మరియు various Government hospitals కి రిలీజ్ చేయడం జరిగింది. దానితో పాటు free dialysis services అనేది across the State with 102 centres and 95 new centres have also been sanctioned. So this is a big step Sir. దానితో పాటు అంబులెన్సులు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, మా నారాయణపేట నియోజక వర్గానికి వెళ్లినప్పుడు దామరగిద్ద మండలం ఉంటుంది. అది ఆల్‌మోస్ట్ చివరి మండలం మాకు. వాళ్లు మా మండలానికి అంబులెన్సు కావాలని. ఎన్నో సంవత్సరాల నుండి అడుగుతున్నాము కాని, కేటాయించడం లేదని వారు విన్నవించుకున్నారు. ఈ సారి మన ప్రభుత్వం రాగానే 136 new ambulances were sanctioned in Mandals where ambulances were not available. అందులో మా దామరగిద్ద మండలానికి ఒకటి అలాట్ అయింది. అందుకొరకు తమరి ద్వారా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని మన రాష్ట్రంలో 16 నర్సింగ్ కాలేజీలు, 28 పారా మెడికల్ కాలేజీలు ఏర్పాటుకి మా ప్రభుత్వం నడుం బిగించింది. ప్రతి మెడికల్ కాలేజీకి ఒక attached Nursing College ఉండడం. ఎందుకంటే మనకు తెలుసు, the requirement has increased with the further days has been progressed. ఒక్క నర్సింగ్ కాలేజీలో 60 సీట్లతో మొత్తం 960 సీట్లు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయి. దాంతోపాటు ఒక పారా మెడికల్ కాలేజీలో 60 సీట్లతో మొత్తం 1680 సీట్లు విద్యార్థులకు పారా మెడికల్ కోర్సులను అభ్యసించబోతున్నారు. The historic or always spoken about the Osmania Medical college Sir మన ముఖ్యమంత్రిగారు అధికారంలోకి రాగానే తప్పకుండా దీనికి ఫౌండేషన్ వేస్తామని చెప్పడం జరిగింది, అదే విధంగా ఫౌండేషన్ వేయడం జరిగింది. రెండువేల పడకలు, రూ.2,700 కోట్ల వ్యయంతో ఈ ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు సాగుతున్నది. ఇదే కాకుండా small things make a lot of difference అంటారు. Especially by opening non-communicable disease clinics in every district, మా జిల్లా ఆసుపత్రిలో కూడా చేయడం జరిగింది. నేనే స్వయంగా వెళ్లాను. BP, Sugar and Cancer ని screen చేసే విధంగా ఈ క్లినిక్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది.

అలాగే ట్రాన్స్‌జెండర్స్ కోసం మైత్రి క్లినిక్స్ ఏర్పాటుచేయడం జరిగింది. ఆసుపత్రి అనగానే మనం ఏమి ఆలోచిస్తామంటే ఏమన్నా యాక్సిడెంట్ అయితే, ఫస్ట్ పోయేది హాస్పిటల్‌కే. మా రూరల్ ప్రాంతంలో చూస్తే, ఈ ప్రమాదాలు తరచుగా జరుగుతుంటాయి. ఆసుపత్రులు చాలా దూరంలో ఉంటాయి. By the time the patient reaches the hospital, we might lose them also. నేను గెలిచినప్పటి నుండి ఈ సంవత్సర కాలంలో ఇటువంటివి చాలా చూశాను. దీనిని దృష్టిలో పెట్టుకుని మన ప్రభుత్వం ట్రామా కేర్ సెంటర్స్‌ని కూడా అందుబాటులోకి తేవడం కొరకు ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. అలాగే Youth and Employment గురించి మాట్లాడతాను అధ్యక్షా. I always believe Sir that "Youth are the future" and also "Youth of today are the leaders of tomorrow" also and the foundation of every State is the education of its youth and our Government is determinant to follow this and we will be doing this in the near future అని మీ అందరికీ ఈ సభాముఖంగా తెలియజేసుకుంటున్నాను. మా ముఖ్యమంత్రిగారు మరియు మా కేబినెట్ మంత్రులందరూ కూడా దీనిని ముందుకు తీసుకువెళుతున్నారు. దీనితోపాటు

enhancing scientific and technical skills Sir. Our Government has also took an initiative in establishing the Young India Skills University under the public private partnership in 150 acres at Mutcherla aims to create about 30,000 jobs annually. This is not a small amount of jobs. It's a huge amount. Rs. 5 crores have already been introduced and the rest will also be come into force. Our Government has also planned to develop this AICT on 200 acres in the Future city to provide students with advanced skills. Within 14 months, we have also given about 58,000 jobs recruited this year 14 to 15 months. And sanctioned about 30,288 new posts across various departments also and 14,236 Anganwadi posts to be filled soon. In the Group 1, Group 2, Group 3 examinations, we have seen in the history and I am not going to repeat the history again and again but yes Sir, this exams were conducted and we have given results and soon we are going to recruit whoever have cleared the exams also Speaker Sir.

మొన్న అసెంబ్లీ ప్రాంగణంలో Rajiv Yuva Vikasam scheme for SCs, STs, BCs, Minority youth with self-employment opportunities అనేది మనం ప్రారంభించుకోవడం జరిగింది. This is the opening doors for self-employment and encouraging newer generation to become new entrepreneurs. The scheme was launched on 17th March with the initial funding about Rs. 6,000 crores. ఇంతకుముందు పద్మావతిగారు చెప్పినట్లు మేము అడిగినట్లు EWSని కూడా ఇంక్లూడ్ చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. Every eligible unemployed youth will be provided with the financial assistance up to 4 lakh rupees for about 5 lakh youth. And Rajiv Gandhi Civil Services Abhaya Hastam Sir, సివిల్ సర్వీసెస్ కోసం చాలా కష్టపడతారు అధ్యక్షా, I know it personally. Because I have seen my own friends who struggled to prepare this Civil Service examinations. At the time of their journey in preparing Civil Services, they may or may not clear in an attempt so that our Government has aimed to support them in this journey which providing them the financial assistance about 2 lakhs to the aspiring Civil servants.

7.20 రా. ITIs has advanced technology centres, banking financial services, Insurance training courses for degree students have already been coming into force and across 18 engineering colleges and 20 degree colleges in the State. Dr. B.R. Ambedkar knowledge centres will go into about all 119 Assembly constituencies providing free coaching for Group 1, Group 2, and other competitive examinations.

దీని కోసం ఈ శాఖకు almost 9 వందల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. యువత ముందడుగు వేయాలంటే ప్రభుత్వం సహాయం లేకుండా మనం వేయలేము. And our Government determined to work for the youth of our State. And lastly, talking about Sports, స్పోర్ట్స్‌ను చిన్నచూపు చూసి దాని గురించి పట్టించుకోవడం లేదని గత సంవత్సరం అసెంబ్లీలో నేను మాట్లాడడం జరిగింది. గత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కన్నా ఈసారి ఎక్కువగా దాదాపు రూ.465కోట్లు కేటాయించడం జరిగింది, with Rs.465 crores Sir. This Budget is very encouraging for the sportsmen of our State Sir. The Government has already launched the Sports policy and also is establishing the Young India Sports University Sir. The CM Cup Tournament which took place with about 3 lakh athletes Sir, it was a great event and also I am very proud to be saying this on this stage that నారాయణపేట్ నియోజక వర్గంలో ధన్వాడ అమ్మాయిలు రెజ్లింగ్‌లో చాలా అద్భుతంగా రాణిస్తున్నారని గత సమావేశాలప్పుడు ఈ సభలో చెప్పడం జరిగింది. దీనికి ఉదాహరణగా కేవలం ధన్వాడ మండలం, ధన్వాడ గ్రామం నుండి రెజ్లింగ్‌లో 5గురు అమ్మాయిలు 5 గోల్డ్ మెడల్స్ సాధించడం జరిగింది. And also Sir, for SC welfare Rs.40,232 crores, for ST welfare Rs.17,169 crores, for BC welfare Rs.11,405 crores, for Minorities welfare Rs.351 crores, for R&D Rs.5,907 crores, and for Tourism Rs.775 crores allocated.

Our Government has also taken up Tourism policy. వ్యవసాయ రంగం గురించి ఇంతకుముందే చాలా మంది మాట్లాడారు. రుణమాఫీ విషయానికి వస్తే కేవలం తెలంగాణలోనే For the first time Sir, Rs.20,616 crores waived off for about 25 lakhs farmers. దీనిలో మా నారాయణపేట్ నియోజకవర్గానికి రూ.195 కోట్లు రావడం జరిగినందున వారందరి తరఫున ప్రభుత్వానికి మళ్లీ ఒక్కసారి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా The Government is also determinant with the processing the Rythu Bharosa and also Indiramma Atmiya Bharosa and 500 bonus for fine rice also Sir. దీనిలో సన్నబియ్యం కోసం రూ.500 అంశాన్ని మళ్లీ మళ్లీ చెప్పినట్లు ఉంటుంది కానీ, ఈసారి our cultivation for fine rice varieties has increased from 25 lakh acres to 40 lakh acres Sir. It is huge and obviously all the farmers are coming forward in cultivating this fine rice Sir. And also the focus on oil palm cultivation, our Agriculture Minister Sir is here, he has always wanted to focus on that oil palm. He has taken it very strongly and always convinces all our MLAs here to promote oil palm cultivation Sir and our Government is also being provided with the incentives, subsidies to these farmers who want to cultivate oil palm Sir.

అదే విధంగా ఇరిగేషన్ విషయానికి వచ్చినట్లైతే, దీనికి ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.23 వేల 373కోట్లతోపాటు పాలమూరు రంగారెడ్డికి కూడా కేటాయించడం జరిగింది. మక్తల్, నారాయణపేట, కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ రావాలని మా నారాయణపేట ప్రజలు కలలు కని దాని కోసం ఎన్నో సంవత్సరాల నుండి రైతుల కొట్లాటలు జరిగాయి. ఎందుకంటే పాలమూరు-రంగారెడ్డి ద్వారా మేము టెయిలెండ్ అయిపోతే నీళ్లు రావడం ఎంత కష్టమో మీకందరికీ తెలుసు. గతంలో దీని విషయంలో మా ప్రాంత రైతులను కూడా బస్సుల్లో కర్వేనకి తీసుకువెళ్లి మీకు నీళ్లు వస్తాయని చెప్పారు. ముఖ్యమంత్రిగారు ఆరోజే దీని గురించి ఒక నిర్ణయానికి వచ్చి, వారు కూడా ఆ రైతులతోపాటు మక్తల్ నారాయణపేట కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం పోరాడి మనం సాధించుకున్నందుకు మక్తల్ నారాయణపేట మరియు కొడంగల్ ప్రజల తరఫున మళ్లీ ఒక్కసారి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

And last I would conclude here basically our Government is dedicated to advancing progress through a comprehensive approach that integrated social justice development and welfare of the people of Telangana. Speaker Sir, I would like to congratulate our Hon'ble Deputy Chief Minister Bhatti Vikramarka garu on presenting a wholesome Budget for the development and welfare for the poorer sections.

అధ్యక్షా, నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు, ఎల్.ఏ మినిస్టర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను ఎందుకంటే ఇంత పెద్ద సబ్జెక్ట్ మీద మాట్లాడడం మొదటిసారి కాబట్టి, నేను భయపడ్డాను కానీ, అందరూ నాకు సపోర్టు చేసిన గౌరవ ఎమ్మెల్యేలందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటూ, ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- బడ్జెట్ పై సాధారణ చర్చ ముగిసింది. గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారిని 2025-26 ఆర్థిక సంవత్సర వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక(బడ్జెట్) పై జరిగిన సాధారణ చర్చకు జవాబు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క (గౌరవ ఉప ముఖ్యమంత్రి - ఆర్థిక మరియు ప్రణాళిక, ఇంధన శాఖామాత్యులు):- అధ్యక్షా, 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తరువాత సాధారణ చర్చలో భాగంగా పాల్గొన్న వారందరినీ ముందుగా అభినందిస్తున్నాను. చాలామంది గౌరవ సభ్యులు మరియు కొత్త సభ్యులు మొదటిసారి మాట్లాడినటువంటి వారు కూడా చాలా విశ్లేషణాత్మకంగా చాలా చక్కగా మాట్లాడినందుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ సభలో పెద్దలైన హరీష్‌రావుగారు, బాలునాయక్‌గారు, మహేశ్వర్ రెడ్డిగారు, అక్బరుద్దీన్‌గారు, చింతకుంట విజయ రమణారావుగారు, కూనంనేని సాంబశివరావు గారు, పర్ణికా రెడ్డిగార్లు మాట్లాడారు. పద్మావతి రెడ్డిగారు ఒకట్రెండు సూచనలు కూడా చేశారు.

కొన్ని విషయాలు హరీష్‌రావుగారు మాట్లాడుతూ.. ఈ బడ్జెట్‌ను అభినందిస్తూనే ఇది వాస్తవానికి కొంత దూరంగా ఉందని, గతంలో చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నానని 2024-25, 2025-26 బడ్జెట్‌ల గురించి కూడా చెప్పారు. ఏదేమైనప్పటికీ ఈ రాష్ట్రంలో బడ్జెట్ వాస్తవానికి కొంత దూరంగా ఉంటుందని వారు ఒప్పుకున్నందుకు ధన్యవాదాలు. ఈమాటను మేము ఒక దశాబ్దకాలంగా చెప్పుకుంటూ వస్తున్నాము. బడ్జెట్ అంచనాలకు, వాస్తవాలకు పెద్దగా గ్యాప్ లేకుండా మనం కరెక్ట్‌గా పెట్టుకొని ముందుకు పోగల్గితే ప్రకటించిన పథకాలు, చేద్దామనుకున్న పనులు ఆగకుండా ముందుకు పోవడానికి అవకాశం ఉంటుంది.

7.30 రా. కానీ, ఈ రాష్ట్రంలో గత 10 సంవత్సరాలుగా టీఆర్ఎస్ పార్టీకి ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎప్పుడు వాస్తవానికి దగ్గరగా లేకపోవడంతో ఈ రాష్ట్రంలో ఉన్న కొన్ని వర్గాలు పెద్దఎత్తున నష్టపోయాయి. అలా నష్టపోకుండా ఉండాలనే ఆలోచనతో మా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో క్యాబినెట్ మంత్రులంతా సమావేశమై బడ్జెట్ ఊహల్లోనో, భ్రమల్లోనో ప్రజలను ఆశల పల్లకిలో తీసుకెళ్ళే కార్యక్రమం ఉండకూడదని, మనం అత్యంత జాగ్రత్తగా వాస్తవాలకు దగ్గరగా తీసుకొని వెళ్ళాలని, ఎవరు ఏమనుకున్నప్పటికీ ప్రజలకు వాస్తవాలు చెప్పాలని, ఆ వాస్తవాలను దగ్గర నుండి ఈ తెలంగాణ అభివృద్ధికి పునాదులు వేసుకుంటూ పోవాలనే ఉద్దేశంతో క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం మేరకే కేటాయించడం జరిగింది. అధ్యక్షా, మేము ప్రవేశపెట్టిన బడ్జెట్ చూసినట్లైతే, 10 సంవత్సరాల నుండి ఇప్పటివరకు ఆ గ్యాప్ ఎంత ఉందనేది మీకు, ఈ రాష్ట్ర ప్రజలందరికీ అర్థం కావాలని ఈ సభకి ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియచెప్పాలనే ఆలోచనతో, కొంత రాజకీయ పరమైనటువంటి విమర్శలకు వెళ్ళకుండా హరీష్ రావు గారు లేవనెత్తిన బడ్జెట్‌కు సంబంధించిన అంశాల గురించే నేను మాట్లాడదలచుకున్నాను. హరీష్ రావు గారు 10 సంవత్సరాలు ఆర్థిక మంత్రిగా, శాసనసభ వ్యవహారాల మంత్రిగా, కొద్ది రోజులు కాంగ్రెస్ పార్టీలో కూడా మంత్రిగా చేశారు. వారికి అన్ని విషయాలు తెలిసి కూడా కావాలని 10 సంవత్సరాలు ఈ రాష్ట్రప్రజలందరినీ భ్రమల్లో ఉంచి ఆశల పల్లకిలో లేపి ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు చూపించి అందరి దగ్గర ఒక రకమైన ఓటు బ్యాంకు రాజకీయాలు చేశారు తప్ప, తెలంగాణ అభివృద్ధి కోసం ఈసం అంత కూడా ఆలోచన చేయలేదు. ఒకవేళ చేసి ఉండి ఉంటే, ఈ లెక్కలు ఈ రకంగా ఉండి ఉండేవి కాదు. ఉదాహరణకి మీ ద్వారా చాలా విషయాలు చెప్పదలచుకున్నాను. 2014 నుండి ఇప్పుడు నేను ప్రవేశపెట్టిన బడ్జెట్ 2025-26 వరకు కూడా ఈ బడ్జెట్ చాలా దూరంగా గ్యాప్ ఉందని వారు చెప్పారు.

2014-15లో వారు ప్రవేశపెట్టిన బడ్జెట్ రూ.1 లక్ష 638 కోట్లు, అందులో రూ.62 వేల 306 కోట్లు ఖర్చు పెడితే, రూ.38 వేల 332 కోట్లు ఖర్చు పెట్టకుండా వదిలివేయడం జరిగింది.

(ఈ సందర్భంగా అధికార పార్టీ వారు షేమ్ షేమ్ అంటూ నినదించారు.)

అంటే 38.09% బడ్జెట్‌లో ఖర్చు పెట్టలేదు. రూ. 1 లక్ష 638 కోట్లలో రూ. 38 వేల 332 కోట్లు ఖర్చు పెట్టకుంటే, ఈ నిధులు ఎవరికి కేటాయించారు? ఆ కేటాయించిన వారందరికీ ఏమి చేయనట్టే కదా అధ్యక్షా? వారు ఆశలను గాల్లో చూపించి పంపించినట్టే కదా. సరే, అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం కాబట్టి, అంచనాలు లేక అలా జరిగిందేమో, తర్వాత అయినా సరి చేసుకుంటారని అనుకున్నాము.

2015-16లో వారు ప్రవేశపెట్టిన బడ్జెట్ రూ.1 లక్ష 15 వేల 689 కోట్లు, అందులో రూ.97 వేల 811 కోట్లు ఖర్చు పెడితే, రూ.17 వేల 878 కోట్లు ఖర్చు పెట్టకుండా వదిలివేయడం జరిగింది. ఆ సంవత్సరం కూడా 15.45% బడ్జెట్‌లో నిధులు ఖర్చు పెట్టలేదు.

2016-17లో 6.66% ఖర్చు పెట్టకుండానే రూ.8,642 కోట్లు వదిలేశారు. 2017-18లో 19.67% అంటే, రూ.29 వేల 435 కోట్లు ఖర్చు పెట్టలేదు.

2018-19లో వారు ప్రవేశపెట్టిన బడ్జెట్ రూ.1 లక్ష 35 వేల 328 కోట్లు, అందులో రూ.39 వేల 126 కోట్లు ఖర్చు పెట్టింది. రూ.40 వేల కోట్లు మీరు ఎవరి కోసం

కేటాయించారో, వారికి రూపాయి కూడా చెందలేదు. అట్లాగే, 22.43% ఖర్చు పెట్టలేదు.

2019-20లో రూ. 1 లక్షా 46 వేల 492 కోట్లు ప్రవేశపెడితే, ఈ ఒక్కసంవత్సరం మాత్రం ఎందుకో బహుశా 22.48% గ్యాప్‌తో ఆగింది. 2020-21లో మళ్ళీ మొదటికి వచ్చేసింది.

శ్రీ టి. హరీష్ రావు:- (మైక్ లేకుండా) కరోనా కరోనా..,

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- కరోనా కరోనా అంటే, కరోనా అయిపోయిన తరువాత కూడా చెప్తాను. 2021-22లో రూ.2లక్షల 30వేల 726 కోట్లు ప్రవేశపెడితే, రూ.1 లక్షా 82 వేల 998 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. రూ.47 వేల 728 కోట్లు ఖర్చు పెట్టలేదు. అంటే, రూ.50 వేల కోట్లు కేటాయించిన టార్గెట్ గ్రూప్స్.., ఎవరికీ కేటాయిస్తారో కూడా నేను చెబుతాను. 79.31% లో 20.69% ఖర్చు పెట్టకుండా వదిలేశారు.

2022-23లో రూ.2 లక్షల 56 వేల 859 కోట్లు బడ్జెట్ ప్రవేశపెడితే, రూ.2 లక్షల 485 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. రూ.52 వేల 774 కోట్లు ఖర్చు పెట్టలేదు. అంటే 79.45% ఖర్చు పెట్టి, 20.55% దాదాపు 21% వదిలేశారు.

2023-24లో రూ.2 లక్షల 90 వేల 396 కోట్లు ప్రవేశపెడితే, కేవలం రూ.2 లక్షల 31 వేల 825 కోట్లు ఖర్చు పెట్టారు. గ్యాప్ వచ్చి బడ్జెట్‌లో చూపించింది రూ.58 వేల 571 కోట్లు అంటే, 20% గ్యాప్ వచ్చింది. 2023-24లో బడ్జెట్ ద్వారా చూపించిన ఆదాయంలో ఈ గ్యాప్ అధ్యక్షా. ఇందులో ఇంకో మతలబ్ కూడా ఉంది. 2023-24లో కేటాయించిన బడ్జెట్‌లో మనకు అన్‌స్పెంట్ రూ.58 వేల 571 కోట్లు కనిపిస్తుంది. కానీ, ఓఆర్ఆర్ రూ.7వేల 238 కోట్లు లీజుకు ఇచ్చారో, ఏంచేశారో దానిని 30 సంవత్సరాలకు ఈ రాష్ట్రానికున్న ఆస్తిని ఇచ్చేశారు దేనికి ఇచ్చారు ఎందుకిచ్చారు, లోతుల్లోకి నేను పోదలచుకోలేదు. అట్లాగే ఎక్సైజ్ శాఖకు సంబంధించి 2024-25 సంవత్సరానికి రావలసినది...,

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :-(మైక్ లేకుండా) అధ్యక్షా రిపీట్ చేస్తున్నారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, నేను రిపీట్ చేయడం లేదు. పది సంవత్సరాల ఖర్చు గురించి చెబుతున్నాను. ఇంకా చెప్పాల్సింది చాలా ఉంది. 2024-25 సంవత్సరానికి రావలసిన రూ.2 వేల 649 కోట్లు. అది కాకుండా రూ.3 వేల 754 కోట్లు.

7.40 రా. ఈ డబ్బులు కూడా లేకుండా ఉంటే మీ గ్యాప్ వచ్చి 72 వేల 206 కోట్ల రూపాయలు ఉండేది. ఒక్క సంవత్సరం బడ్జెట్‌లో 72 వేల కోట్ల రూపాయలు గ్యాప్ ఉండే బడ్జెట్ పైన...,

(మీరొచ్చి ఏమి చేశారు.. అని బీఆర్ఎస్ సభ్యులు అన్నారు.)

మేమొచ్చి ఏమి చేశామో చెబుతాను ఉండండి అధ్యక్షా. 2023-24 అయిపోయిన తరువాత, 2024-25 ..,

(బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం)

అధ్యక్షా, వాళ్లు మాట్లాడినంత సేపు నేను రాసుకున్నాను. మీరు వినాలి. హరీష్ రావు గారు 2023-24 మీ బడ్జెట్ అయిన తరువాత మేము ఆలోచన చేశాము. మా మంత్రి మండలి అంతా కూర్చొంది. వాస్తవానికి ఇది చాలా దూరం ఉంది. 70వేల కోట్ల రూపాయల గ్యాప్‌లో ప్రజలకిచ్చిన ఏ హామీలు, ఏ హామీలు ఈ పది సంవత్సరాల్లో చేయకుండా గాలికి వదిలేశారు. ఈ హామీలు కూడా చెబుతాను అధ్యక్షా. ఎటువంటి హామీలు అధ్యక్షా ఇవి. డబుల్ బెడ్రూం ఇళ్ళు, మూడెకరాల భూమి, ఇటువంటివి చెబుతూ పోతే.., ప్రతి శాసనసభ నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు తగ్గకుండా నీటి వసతి, ఇరిగేషన్ ప్రాజెక్టు, ప్రతి మండలంలో మూడింటికి తగ్గకుండా ఎల్‌కేజీ టూ పీజీ వరకు, యూనివర్శిటీ లాంటి విద్యావ్యవస్థలు, ఇలా చెప్పి, చెప్పి, చెప్పి అధ్యక్షా, పది సంవత్సరాలు మోసం చేసి వారు ఎవరికి ఏమి చేయకుండా గాలికి వదిలేశారు. మనం అట్లా చేయవద్దు, ఆదాయం ఎంత వస్తుందో చూద్దాం, ఎంత చేయడానికి అవకాశముందో అంతే చెబుదాం, అని లెక్కలేసి మీరు 2లక్షల 90వేలంటే.., నేను ఈ

పర్సెంటేజ్ అంతా ఎందుకు చెప్పుకుంటూ వచ్చానంటే అన్ యాన్ యావరేజ్ మీ బడ్జెట్ గ్యాప్ 2014 నుంచి 2023-24 వరకు 18% ఉంటే, మీరు పెంచుకుంటూ పోయింది కూడా దాదాపు అదే స్థాయిలో ఉండేది. మేము అన్ యాన్ యావరేజ్ 18% పెంచలేదు. మీరు ఒక్కొక్క సందర్భంలో 20 నుంచి 25 శాతం పెంచితే కూడా మేము 18% గ్యాప్ పెట్టి బడ్జెట్ టూ బడ్జెట్ చేయదలచుకోలేదు. కేవలం మనం పెంచింది ఎంత, మీరు 2023-24లో 2లక్షల 90వేల కోట్ల రూపాయలు బడ్జెట్ ఇస్తే, మేము 2024-25కి కేవలం వెయ్యి కోట్లు మాత్రమే పెంచి 2లక్షల 91వేల 159 కోట్లు అంటే 0.3% మాత్రమే బడ్జెట్ టూ బడ్జెట్ పెంచి మేము బడ్జెట్ ప్రెజంట్ చేశాము అధ్యక్షా. ఇది వాస్తవ బడ్జెట్.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

మీరు బడ్జెట్ టు బడ్జెట్ 15 నుంచి 20% ప్రతి సంవత్సరం మీకు యాక్చువల్స్ వస్తున్నా రాక పోయినా ఫర్వాలేదు, గత సంవత్సరం ఇంత ఉంది కాబట్టి ఈ సంవత్సరం ఇంత పెంచాల్సిందే, ఆదాయం వస్తుందా లేదా మనకు అనవసరం అని 20, 25 శాతం పెంచుకుంటూ పోయారు.

అధ్యక్షా, నేను ఏమి చెబుతున్నానంటే.., అంతే కాదు, ఈ సంవత్సరం 2025-26 కూడా మేము బడ్జెట్ టూ బడ్జెట్ పెంచింది ఎంత అధ్యక్షా, 2024-25లో 2లక్షల 91వేల 159కోట్ల బడ్జెట్ ఉంటే, ఈ సంవత్సరం 2025-26 కేవలం 3లక్షల 4వేల 965 కోట్లు మాత్రమే. అంటే కేవలం 4.7% మాత్రమే మేము పెంచి, బడ్జెట్ టు బడ్జెట్ చేశాము.

(ఈ సందర్భంలో ఒకసారి మైకు ఇవ్వవలసిందిగా బీఆర్ఎస్ సభ్యులు హరీష్ రావు గారు కోరారు.)

మొత్తం వినండి, మొత్తం అయిన తరువాత చెప్పండి, మీరు వినాలి. మేము చాలా జాగ్రత్తగా ఇలా బడ్జెట్‌ను మీలా పెంచకుండా పోతే ఇక్కడ 3లక్షల 4వేల దగ్గర ఆగాము. మీ లాగానే 2014 నుంచి 2023-24 వరకు 18%, 20% పెంచుకుంటూ పోతే ఈ బడ్జెట్ ఎంత ఉంటుందో అది కూడా చెబుతాను.

అధ్యక్షా, మీలాగానే మేము కనీసం 20% పెంచుంటే 2023-24లో ఉన్న దాన్ని బడ్జెట్ ఎస్టిమేషన్ మేము పెంచి ఉన్నట్లైతే దాని పరిస్థితి ఊహించుకుంటే కూడా ఆందోళన చెందే అంత పెద్దగా ఉంది. మేము మీలాగా ఈ రెండు సంవత్సరాలు 2024-2025, 2025-26 చేస్తే మొదటి దానిలో 3లక్షల 33వేల 955 కోట్లు పెంచాల్సి వచ్చేది. మేము కేవలం 2లక్షల 91వేల దగ్గరే ఆగాము. మీలాగా 15%, నేను 15 శాతానిదే చెబుతున్నాను, 20% పెంచుంటే 3లక్షల 48వేల 475 కోట్లు అయ్యేది. కేవలం 15% పెంచితే 3లక్షల 33వేల 955 కోట్లు అయ్యేది, అట్లాగే ఇప్పుడు ప్రవేశపెట్టిన బడ్జెట్ కూడా అదే స్థాయిలో 20 శాతం పెంచుంటే ఇప్పుడు మేము ప్రవేశపెట్టిన 2025-26 4 లక్షల 18 వేల 170 కోట్లు అయ్యేది. మేము అలా చేయలేదు.

(బీఆర్ఎస్ సభ్యులు డా. పల్లా రాజేశ్వర రెడ్డి గారు ..ఊహాగానాలు కదా సార్ అని అన్నారు.)

అలా చేయకుండా మీలాగా పది సంవత్సరాలు.., మీరు యావరేజ్ తీసుకున్నారు, ఇవన్నీ ఊహాగానాలు కాదు యాక్చువల్స్. These are all actuals. వున్నకంలో ఉన్న దాన్నే as it is గా చెబుతున్నా, ఊహించి చెప్పడం లేదు. మీరు ఆదాయం ఉన్నా లేకున్నా ప్రతి సంవత్సరం ఎట్లా పెంచుకుంటూ వచ్చారో, మేము కూడా అట్లాగే చేసి ఉంటే ఇవాళ ఈ పరిస్థితి ఇట్లా ఉండేది. ఒక వేళ అలా ఉండి ఉంటే మరి ఈ రోజు రాష్ట్రంలో ప్రజలందరిని మరొకసారి మేమూ మీలాగానే డబుల్ బెడ్రూం ఇళ్ళిస్తామని, మూడెకరాల భూమినిస్తామని, కేజీ టూ పీజీ చేస్తామని, ఇంకేదో చేస్తామని వాళ్ళందరిని ఆశల పల్లకీలో పెట్టి, భ్రమలో ఉంచిన వాళ్ళమవుతాము కాబట్టి, మనం అట్లాంటివి ఏమి చేయవద్దు. ఉన్నది ఉన్నట్టు చెబుదాం. రిఫామ్స్ తీసుకొద్దామని, భ్రమల్లో పెట్టవద్దు, పాపం మనం ఎవరిని భ్రమల్లో పెడదాం అధ్యక్షా. పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు సంబంధించిన వారంతా కూడా ప్రభుత్వం పథకాలు పెట్టి ఇళ్ళిస్తాం, డబుల్ బెడ్రూం ఇస్తాం, మూడెకరాలు ఇస్తాం, అది ఇస్తాం, ఇది ఇస్తాం, అంటే ఆశపడతారు. పెడ్తామంటే వస్తారు, పెడ్తామన్నారు కదా అని మీ దగ్గరకు వచ్చి అడిగితే కొడతాం అంటే పారిపోతారు.

అలా పది సంవత్సరాలు జరుగుతానే ఉంది. అలా పెడ్తామంటే ఆశపడి ఏదో జీవితాల్లో మార్పు వస్తుందని ఆశపడి,

తరతరాలుగా ప్రభుత్వాల నుంచి ఎదురు చూస్తున్న వర్గాల నుంచి వచ్చిన అనేక మంది వ్యక్తులు ఇక్కడున్నారు, నేను కూడా దాని నుంచి వచ్చిన వాడినే. మా ముఖ్యమంత్రి గారు కూడా అదే చెప్పారు, మనం ప్రజలను భ్రమలో పెట్టవద్దు, చేసేదే చెబుదాం, చెప్పితే మాత్రం నూటికి నూరు పాళ్ళు అమలుపరుచుదాం. అన్నారు.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అందుకే ఈ రోజు మేము బడ్జెట్‌ను కుదించి సహజంగా 4లక్షల 18వేల కోట్లకు పోవాల్సిన దాన్ని కేవలం ఈ రోజు 3లక్షల 4వేల వరకే పరిమితం చేసి, మాకు వచ్చే ఆదాయాన్ని, మేము చేయగలిగినవి ఈ బడ్జెట్‌లో పొందుపరిచి ఇవి చేద్దామని అనుకుంటున్నాము, బరాబర్ వంద శాతం చేసి చూపిస్తాము.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఇది మాకున్న నిబద్ధత, నైతికత. అందుకోసం మేము ఆలోచన చేసి ఇవన్నీ చేస్తుంటే ఇంతకు ముందు హరీష్ రావు గారు, ఇవన్నీ మాట్లాడుతుంటే, నేను ఈ లెక్కలన్నీ చెప్పాలని అనుకోలేదు కానీ, వారు చెప్పిన తరువాత గ్యాప్ ఎలా ఉందో చెప్పాలని చెబుతున్నాను.

ఈ గ్యాప్‌ను బయట రాష్ట్రాల్లో కూడా అలాగే చేసారని అనుకుంటారేమో, అవి కూడా చెబుతాను. రాజస్థాన్‌లో పెట్టిన బడ్జెట్ కంటే 116% అంటే 100 శాతాన్ని దాటి ఇంకొక 16%ని ఎక్కువగా ఖర్చు పెట్టారు. కర్ణాటకలో ఎక్కువగా 113%ని ఖర్చు పెట్టారు. మధ్యప్రదేశ్ 110%, కేరళా 110% చేసింది. మహారాష్ట్ర 99% చేసింది. ఇలా చెప్పుకుంటూ పోతుంటే చివరికి తెలంగాణ ఎక్కడుంది అధ్యక్షా, 17వ స్థానంలోకి తీసుకువెళ్ళారు. 17వ స్థానంలోకి అధ్యక్షా. అవన్నీ ఎవరికి పోతాయో కూడా చెబుతాను. ఇది మనం పెట్టిన బడ్జెట్‌లో వచ్చే ఆదాయం ఖర్చు మనందరికీ తెలుసు. ఆ ఖర్చు, ఆదాయం కూడా చెబుతాను. వీటితో పాటు నేను ఇంకొకటి కూడా చెబుతాను. ఫిస్కల్ మేనేజ్‌మెంట్ లేదు. ఫిస్కల్ మేనేజ్‌మెంట్ లేనిది ఎవరికి అధ్యక్షా. నీకు లేదు, నీకు లేదు కాబట్టే, కాగ్ రిపోర్టులో ఏమి చెప్పారు అధ్యక్షా, 2లక్షల 89వేల 115 కోట్ల రూపాయలని చెప్పారు. శాసనసభ ఆమోదం లేకుండా, మీరు ఖర్చు పెట్టుకున్నారే, ఇంకా ఆమోదం తీసుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వానికి కాగ్ ఒక లెటర్ కూడా రాసింది. అధ్యక్షా, here I am showing the book Sir. At page No.108 the State Government was yet to get the excess expenditure of Rs.2,89,115 Crore over and above the allocation pertaining to the years of 2014-15, 2021-22 regularized by the Legislature. వారి సమ్మరీ కూడా దీంట్లో ఉంది.

7.50 రా. ఫిస్కల్ డిసిప్లిన్ మీకు లేదు కాబట్టి అడ్డగోలుగా ఎక్కడ పడితే అక్కడ, దేనికి పడితే దానిని తీసుకొనివచ్చి ఖర్చు పెట్టారు. చివరికి ఇక్కడ ఏదీ కనపడకుండా చేశారు. నేను ఇంకొక విషయం చెప్పదల్చుకున్నాను. వారు ఆర్థికమాంద్యం అన్నారు. GST గ్రోత్ దేశంలో కంటే తక్కువ మన దగ్గర ఉందని అన్నారు. దేశం కంటే తక్కువ ఉండడం ఏంటి? బీఆర్ఎస్ ప్రభుత్వం చివరి సంవత్సరం 2023-24లో GST వృద్ధి రేటు 8.4 శాతం. ఈ సంవత్సరం 2024-25 జనవరి వరకు పదినెలల కాలంలో 12.3శాతం GST వృద్ధి రేటు ఉంది. గత సంవత్సరంతో పోలిస్తే 3.8శాతం పెరిగింది. పెరగలేదు, మీ వల్ల కావడం లేదంటే ఎట్లా? ఇది దేశాభివృద్ధి అంటే.. దేశ వృద్ధి రేటు ఇదే కాలానికి 11.3శాతం అంటే దేశంలో ఉన్న యావరేజ్ కన్నా మన రాష్ట్ర వృద్ధి రేటు ఒక శాతం అధికంగా ఉంది . దేశంలోని ఇతర రాష్ట్రాల కన్నా మన రాష్ట్రం మెరుగుగా ఉంది. కేరళ 8.2శాతం, ఆంధ్రప్రదేశ్ 9.2శాతం, రాజస్థాన్ 10.8శాతం, పంజాబ్ 11.9శాతం, తెలంగాణ12.3శాతం. ఇది లేదు, ఆర్థికమాంద్యం అట్లా ఉంది ఇట్లా ఉందని అని అంటున్నారు. ఆర్థికమాంద్యమా లేక వారికి బుద్ధి మాంద్యమా అని వారు మాట్లాడుతున్నారు.

హరీష్‌రావు గారు బాగా చదువుకున్న వ్యక్తి . వారి వెనుక ఉన్న వారు కూడా బాగా చదువుకున్న వ్యక్తులే. బుద్ధిమాంద్యం అంటే ఏంటి? సభానాయకుడిని అజ్ఞానంతో బడ్జెటు పెట్టారని అన్నారు, మా అందరిని కలిపి ప్రభుత్వానికి బుద్ధి మాంద్యం ఉందా అని అంటున్నారు. నేను వారికి చెబుతున్నాను. మనమందరం భాష పట్ల కొంత ఆలోచన చేసి మాట్లాడుకోవాల్సిన అవసరం ఉందని భావిస్తున్నాను. "Educating the mind, without educating the heart,

is no education at all." మేమందరం బాగా గొప్పగా చదువుకున్నామని ఎవరైనా అనుకుంటే .. ఆర్థికమాంద్యం ఉంది, వారికి బుద్ధి మాంద్యం ఉంది, మాకు బాగా జ్ఞానం ఉంది, వాళ్లంతా అజ్ఞానులు, అవతలి వారంతా బుద్ధిమాంద్యంతో ఉన్నారు అంటే అది కరెక్ట్ కాదు. హరీష్‌రావుగారు ఇటువంటి మాటలు మాట్లాడుతారని నేను అనుకోలేదు. దయచేసి ఇటువంటి విషయాలకు పోకుండా భవిష్యత్తులోనైనా మనం ఈ సభను విజ్ఞానవంతంగా, ఆలోచనపరంగా నడుపుకుందాం అని చెబుతూ నేను ఇంకో విషయం చెప్పదల్చుకున్నాను.

(ప్యానల్ స్పీకర్ అధ్యక్ష స్థానం వహించారు)

వారు దాదాపు పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించారు. మేము వచ్చి కేవలం పదిహేను నెలలు అవుతుంది. ఏం చేశారు మీరు, మీరు ఏమి చేయలేదని పదే పదే చెబుతున్నారు. ఏమి చేశామో నేను చెబుతాను. కానీ పదేండ్లు మీరేం చేశారు , ఏం చేయలేదో కూడా నేను చెబుతాను. పదేండ్లు ఈ రాష్ట్రానికి వచ్చిన ఆదాయం ఖర్చు పెట్టినటువంటి బడ్జెట్ ద్వారా 2014 -2015 నుండి 2023 -24.. నవంబర్,23, 2023 స్టేట్ బడ్జెట్ నుండి వాళ్లు మొత్తం ఈ రాష్ట్రం మీద ఖర్చు పెట్టింది 13,80,243 కోట్ల రూపాయలు. ఇవి కాకుండా హాఫ్ బడ్జెట్ బారోయింగ్స్ అంటే బయట అప్పులు తీసుకొని 1,40,574 కోట్ల రూపాయలు. ఈ మొత్తం కలిపితే 15,20,817 కోట్ల రూపాయలు, మొత్తం బడ్జెట్ నుండి వచ్చిన డబ్బు, అప్పుల ద్వారా తీసుకొచ్చిన డబ్బు , ఈ పది సంవత్సరాలలో వీరు ఖర్చు పెట్టిన డబ్బు.. వీటితోబాటు పనులు చేపించి బిల్లులు ఇవ్వకుండా పెండింగ్ పెట్టిన డబ్బులు అవి 40,154 కోట్ల రూపాయలు, అవి కాకుండా పని చేయించి అప్పులు కట్టకుండా ఖర్చు పెట్టి డిస్కమ్స్‌కి , ఎనర్జీ వారికి, సింగరేణి వారికి అప్పు పెట్టి పోయింది ఒక లక్షా తొమ్మిది వేల ఏడు వందల నలభై కోట్ల రూపాయలు. ఇంతేకాకుండా ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్‌కి సంబంధించిన డబ్బులు అక్కడ ఖర్చు పెట్టకుండా వేరే దగ్గర ఖర్చు పెట్టినవి 1,49,894 కోట్ల రూపాయలు .. మొత్తంగా 16,70.711 కోట్ల రూపాయలను పది సంవత్సరాల కాలంలో ఖర్చు పెట్టారు. 16,70,711 కోట్ల రూపాయలను ఖర్చు చేసి ఈ పది సంవత్సరాల కాలంలో ఈ రాష్ట్రానికి ఏం సాధించి పెట్టారు? ఒక నాగార్జున సాగర్ కట్టారా? ఒక శ్రీశైలం కట్టారా, ఒక ఎస్ఆర్ఎస్పి కట్టారా? ఒక కడెం ప్రాజెక్టు కట్టారా? శ్రీపాద ఎల్లంపల్లి కట్టారా? ఏం కట్టారు? లేక హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కట్టారా? లేక ఔటర్ రింగ్‌రోడ్ కట్టారా, లేకపోతే ఒక హైటెక్‌సిటీ కట్టారా? లేక ఈసిఎల్, బీహెచ్ఈఎల్, బీడిఎల్ పెట్టారా? లేదా ఏమైనా పరిశ్రమలు తెచ్చారా అంటే ఏమీ లేదు. ఎక్కడ పోయినా కనపడేది ఒక్కటే కాళేశ్వర కాళేశ్వరం. ఏమైంది కాళేశ్వరం?. 16,70,711 కోట్ల రూపాయలతో మీరు పదేండ్లలో చూపించేది ఒక్కటే కాళేశ్వరం. ఏం కనపడుతుంది కాళేశ్వరంలో? రాష్ట్రప్రజలందరూ చూశారు. ఇదా మీరు చేసింది? సరే, మీరేంచేశారని అంటున్నారు.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అవి కూడా చెబుతాను. కొంచెం ఆగండి. పదేండ్లు పరిపాలన చేసి ఈ రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థలన్నింటిని విధ్వంసం చేసి ఆర్థిక అరాచకత్వం చేసి, మళ్లీ ఇంకా తగుదునమ్మా అని చెప్పి ఈ ప్రభుత్వానికి ఫిస్కకల్ డిసిప్లిన్ లేదు, బడ్జెట్ సత్యదూరంగా ఉంది, వీరికి ఏం తెలీదు, బుద్ధిమాంద్యంతో ఉన్నారు, అజ్ఞానులు అని మాట్లాడుతుంటే.. నిజంగా నవ్వాలా, ఏడువాలా అనిపిస్తుంది అజ్ఞానంతో వీరు చెప్పే మాటలు, వీరు చేసిన పనులు, పెట్టిన డబ్బు, ఖర్చు చూస్తుంటే.. మీరు కూడా ఆలోచన చేయండి. మీరు వచ్చి ఏం చేశారు అని అడిగారు. మేము వచ్చిన తరువాత మాకు వచ్చిన ఆదాయం ఏంటి, మేము పెట్టిన ఖర్చు ఏంటి ఈ సభ ముందు పెట్టడానికి మాకు చాలా ధైర్యం ఉంది. మేము చాలా ట్రాన్స్‌పరెంట్‌గా కూడా ఉండదల్చుకున్నాము. మా ప్రభుత్వమే చాలా స్పష్టంగా.. ముఖ్యమంత్రి గారు గానీ, మా కేబినేట్ గానీ అనేకసందర్భాలలో రూపాయి, రూపాయి మనం పోగేద్దాం , పోగు వేసిన ప్రతి రూపాయిని ప్రజలకు ఖర్చు చేద్దాం. ఒక్క రూపాయి కూడా దుబారా కావడానికి వీలు లేదు. అవసరమైతే నేను, మా కేబినెట్ మంత్రులు కూడా ప్యాసింజర్ ఫ్లైట్‌లలో తిరుగుదాం. ప్రతి రూపాయి జాగ్రత్తగా కాపాడుదామనే ఆలోచనతో మాకు వచ్చిన ఆదాయాన్ని ఎంతో జాగ్రత్తగా ఖర్చు పెట్టుకుంటున్నాము. డిసెంబర్ 7 2023 నుండి మేము అధికారంలోకి వచ్చాము. డిసెంబర్

23, 2025 వరకు మాకు వచ్చిన స్టేట్ ఓన్డ్ రెవెన్యూ, రూ.1 లక్ష 57 వేల 302 కోట్లు,, సెంట్రల్ ట్యాక్సెస్ నుండి వచ్చింది రూ. 50 వేల 32 కోట్లు, బారోయింగ్స్ నుండి వచ్చింది రూ. 73 వేల 299 కోట్లు.. టోటల్‌గా 2 లక్షల 80 వేల 603 కోట్ల రూపాయలు వచ్చింది. అందరూ వినాలి. రెండు లక్షల 80 వేల 603 కోట్ల రూపాయల నుండి 77 వేల 342 కోట్ల రూపాయలు జీతాలకు ఇచ్చాము. ఇంట్రస్ట్ అండ్ రీపేమెంట్స్.. మీరు చేసి మా మీద పడేసి పోయారే ఏడు లక్షల పైబడి, డిస్కమ్స్, డ్యూస్, వాటన్నింటి అప్పులు, అసలు కట్టడానికి అన్ని కలిపి 88 వేల 9 కోట్ల రూపాయలు ఈ సంవత్సరం కట్టాము. 77 వేల 342 కోట్ల రూపాయలు ఎనర్జీ శాఖకు కట్టాము. సింగరేణికి ఎంత డ్యూ పెట్టి పోయారో అది కూడా చెబుతాను. అదర్స్ స్కీమ్స్ అన్ని మొత్తంగా ఒక లక్ష 34 వేల 63 కోట్ల రూపాయలు. మొత్తంగా మాకు వచ్చింది 2 లక్షల 80 వేల 603 కోట్ల రూపాయలు .

8.00 రా. ఎనర్జీ శాఖకు రూ.77 ,342 అధ్యక్షా. సింగరేణికి కట్టాలి కదా. సింగరేణికి ఎంత డ్యూ పెట్టిపోయారో అది కూడా నేను చెబుతాను. Interest on Repayment Rs. 88,009 crore. Other Schemes అన్నీ కలిపి రూ. 1,34,063 కోట్లు. మొత్తంగా మాకు వచ్చింది రూ. 2,80,603 కోట్లు. ఇక ఈ హెడ్స్‌మీద మేము ఖర్చు పెట్టింది రూ. 2,99,414 కోట్లు. అధ్యక్షా, ఇది ట్రాన్సపరెంటే కదా. జీతాల విషయం అందరికీ తెలిసిందే, వడ్డీ మరియు అసలు ఆర్‌బిఐ ద్వారా వారు తీసుకొనిపోయేదే. మిగతా other schemes expenditure అన్నారు కదా. ఏ, ఏ పథకానికి ఎంతెంత ఖర్చు పెడుతున్నామో కూడా తెలియజేస్తాను.

రైతు భరోసా, ఋణమాఫీ, చేయూత, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఎల్‌పిజి సిలిండర్, గృహజ్యోతి, సన్న బియ్యానికి బోనస్, ఆత్మీయ భరోసా, పవర్ సబ్సిడీ, insurance to farmers, rice subsidy, scholorships, diet, RTC, Maha Lakshmi, Indiramma Houses, Kalyana Lakshmi, Centrally Sponsored Schemes, Capital Works అట్లాగే other small schemes.. ఇవన్నీ కలిపితే రూ.299కోట్లు. అధ్యక్షా, ఇందులో నేను దాచింది ఏముందీ? పక్కాగా రూపాయి, రూపాయితో సహా లెక్కగట్టి, జీతాలు, అప్పులు కడుతూనే, ప్రజలకు మేము ఇచ్చినటువంటి హామీలు నెరవేరుస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు అన్నాం. అవును మహిళలను బస్సుల్లో తిప్పుతూనే ఉన్నాం. పది లక్షల వరకు ఆరోగ్యశ్రీ చేస్తామన్నాం, ఇస్తా ఉన్నాం. 200 యూనిట్ల కరెంట్ ఇస్తామన్నాం, ఇస్తా ఉన్నాం. ఎల్‌పిజి సిలిండర్ రూ. 500–కే ఇస్తామన్నాం, ఇస్తా ఉన్నాం. ఇందిరమ్మ ఇల్లు కడతామని చెప్పాం. ఒక్క ఇల్లైనా కట్టారా అని వారు అన్నారు. ఇండ్లు ఇప్పుడు మొదలు పెడుతున్నాం, ఈ సంవత్సరం ఇస్తామని బడ్జెట్‌లో అంత స్పష్టంగా చెప్పిన తరువాత, 3500 ఇండ్లు ప్రతి నియోజకవర్గానికి రాష్ట్రం మొత్తం మీద 4,50,000 ఇండ్లు ఇస్తున్నామని అంత స్పష్టంగా బడ్జెట్‌లో పెట్టి డబ్బులతో సహా చెప్పాను. పదేండ్లు మీరు కట్టనటువంటి వారు. వారు రెండు వడక గదుల ఇండ్లను మూడు లక్షలకే ఇస్తామని చెప్పారు. మేము ఐదు లక్షలు అని చెబుతున్నాం. మూడు లక్షలతో ఇస్తామని చెప్పినటువంటి వారు పదేండ్లు.... మేము మొదటి సంవత్సరమే 4,50,000 ఇండ్లు ఇస్తామన్నాం. వారు పదేండ్లల్లో లక్షా ఇరవై వేలు, లక్షా ముప్పై వేల ఇండ్లు కూడా కట్టకపోతిరి. ఇంకా మీరు తగుదునమ్మా అని ఇండ్ల గురించి మాట్లాడితే ఎట్లా అండి? ఇండ్ల గురించి మీరు మాట్లాడితే ఎట్లా? గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు కట్టినట్లు మేము కూడా కట్టాం, ఇండ్లు లేని ప్రతివాడికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తాం. అందరికీ చేస్తామని చెప్పినట్లు చేసి ఉంటే ఈరోజు మమ్మల్ని అడిగినా అర్థం ఉంటుంది.

(బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

లెక్కలు నా దగ్గరనే ఉన్నాయి. నేను చెబుతూనే ఉంటిని.

(సభ్యులు శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి గారు తనకు మైక్ ఇవ్వాలని కోరారు)

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- డెప్యూటీ సిఎం గారిది అయిపోయినాక ఇస్తాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- మీరు రాసుకోండి. నేను చెప్పిన తరువాత కావాలంటే క్లారిఫికేషన్స్‌లో అడగండి. అధ్యక్షా, ఈ సంవత్సరం కూడా మేము పెట్టిన బడ్జెట్‌లో రైతు భరోసాకి రూ. 18,000 కోట్లు. చేయూతకు రూ. 14,024 కోట్లు. ఇందిరమ్మ ఇండ్లకి రూ. 12,571 కోట్లు, మహాలక్ష్మికి

రూ. 4,305 కోట్లు, గృహ జ్యోతికి రూ. 2,080 కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకి రూ. 600 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీకి రూ. 1,143 కోట్లు, మహాలక్ష్మి ఎల్పీజి సిలిండర్‌కి రూ. 723 కోట్లు, సన్నరకం వరి రైతులకి బోనస్ రూ. 1,800 కోట్లు మొత్తం రూ. 56,084 కోట్లు కేవలం ఈ ఆరు గ్యారంటీలకే కాకుండా ఇంకా ఈ రాష్ట్రంలో దశాబ్దాలుగా పోరాటం చేసి తెలంగాణ తెచ్చుకొని తపించిపోయిన నిరుద్యోగ యువతీ,యువకుల గురించి కూడా ఆలోచన చేశాం.

ఎన్నికల వాగ్దానం కాదు అధ్యక్షా, కాకపోతే వారు మా బిడ్డలు. ఈ రాష్ట్రం రావాలని ఉస్మానియా యూనివర్సిటీ నుండి పెద్దఎత్తున ఉద్యమం చేసి రాష్ట్రం వస్తే ఉద్యోగాల వస్తాయని ఆశపడి పెద్దఎత్తున పోరాటం చేసి వారు పదేళ్లుగా చూసీ, చూసీ అలసిపోయి, చివరకు వయసు కూడా అయిపోయి గ్రూప్-1 పరీక్షలు వ్రాద్దామంటే అది నోటిఫికేషన్ రాక, వస్తే కూడా పేపర్ లీక్ చేసి పరీక్షలు జరగకుండా వదిలేస్తే పాపం మేము ఆలోచన చేశాం. జాబ్ క్యాలండర్ ప్రకటిస్తాం, సర్వీస్ కమీషన్‌ని ప్రక్షాళన చేస్తామని చెప్పాం చేశాం. జాబ్ క్యాలెండర్ ప్రకటించాం. గ్రూప్-1 ప్రరీక్షలు నిర్వహిస్తామని చెప్పాం. నోటిఫికేషన్ ఇవ్వడమే కాదు చేసి ఫలితాలను కూడా ప్రకటించాం. That is what is the commitment of this Government. మీరు చేయలేదే, చేయలేదే మీరు. 57వేల పైబడి ఉద్యోగాలు ఇచ్చాం. వాటితోపాటు ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాల్లో మిగిలిపోయినటువంటి నిరుద్యోగ యువతీ, యువకులకి కనీసం సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ స్కీమ్‌నైనా మనం అందించి వారి కాళ్లమీద వారు నిలబడేట్లుగా ఒక కార్యక్రమం చేపట్టి, ఇది మన బాధ్యత అని చెప్పి ఈ ఇందిరమ్మ ప్రభుత్వం ఆలోచన చేసి రాజీవ్ యువ వికాసం అని రూ. 6,000 కోట్లతో మొట్టమొదటిసారీ ఈరాష్ట్రంలో మొదలుపెట్టాం.

అధ్యక్షా, ఈడబ్ల్యూఎస్ వధకం. మా శాసనసభ్యులందరూ, మంత్రులందరూ కూడా ఆలోచన చేసి ముఖ్యమంత్రి గారితో, నాతో మాట్లాడి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యూత్‌కు మనం అందిస్తున్నాం. ఈడబ్ల్యూఎస్ కింద కూడా చాలామంది పేదవాళ్లు ఉన్నారు. వాళ్ల గురించి కూడా మనం unemployment schemeలో డబ్బులు పెట్టాలని చెప్పి అందరు రిప్రజెంట్ చేస్తే ఆలోచన చేసి వాళ్లని కూడా దీంట్లో చేర్చి రూ.600కోట్లు మొట్టమొదటగా ముందు వాళ్లకు అలాట్ చేసి దీంట్లో పెట్టి తీసుకొనిపోతున్నాము.

వారితోపాటు ఇంకోటి కూడా ఆలోచన చేశాం. మేమందరం కూడా కూర్చోని ఆలోచన చేసి బ్రాహ్మణ పరిషత్తును తీసుకురావడం జరిగింది. బ్రాహ్మణ పరిషత్తుకు రూ. 50 కోట్లు ఉంటే, వారిలో కూడా ఎవరైనా నిరుద్యోగ యువకులు ఉంటే చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకోవడానికి పనికి వస్తుందని చెప్పి ఇంకొక రూ.50కోట్లు అదనంగా కేటాయించడం జరిగింది. ఎన్నో సంవత్సరాల నుండి వ్యాపారంలో ఉన్నటువంటి వైశ్యులు వైశ్య కార్పొరేషన్ కావాలని అడిగీ, అడిగీ అలసిపోయారు దశాబ్దకాలంలో. నేను కూడా అక్కడినుండి అడిగాను. మా ప్రభుత్వం వచ్చిన తరువాత వైశ్య కార్పొరేషన్ పెట్టడమే కాదు, అందులో ఉన్నటువంటి చిన్న, చిన్న వారు గుమాస్థాలుగా పనిచేసుకొంటూ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ కోసం బయటకు వచ్చి పెట్టుకుంటామంటే వారికి కూడా ప్రోత్సాహం ఇవ్వాలనే ఆలోచనతో వాళ్ల కోసం రూ.25కోట్లు ఈ సంవత్సరం ఈ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. This is what is our commitment towards unemployed youth. అన్ని వర్గాల కోసం, సమాజంలో ఉన్నటువంటి ఏ ఒక్క వర్గాన్ని కూడా వదిలిపెట్టలేదు. అందరికోసం ఆలోచన చేసి పెద్దఎత్తున ముందుకు తీసుకుపోవాలనే ఆలోచనతో మేము ముందుకుపోతా ఉంటే, ఇది బాగా లేదు. అది బాగా లేదు అని మాట్లాడుతున్నటువంటి వీరి మాటలు నిజంగా బాధ అనిపిస్తున్నాయి.

అప్పుల గురించి కూడా ఏదో కొద్దిగా చెప్పబోయారు. అప్పుల గురించి చెప్పడానికి ఎలాగూ అప్రాప్రియేషన్ బిల్లు ఉంది అందులో మాట్లాడుతాను. ఇప్పుడు నేను ఆ చిట్టా అంతా తీస్తే ఇంకొక గంట చెప్పాల్సి వస్తుంది. తప్పనిసరిగా దానిగురించి కూడా నేను చెబుతాను. మీరు తీసుకువచ్చిన అప్పుల గురించి చెప్పమంటే చెబుతాను. అదొక్కటి చెప్పమంటే చెబుతాను. లేదంటే, అప్రాప్రియేషన్ సమయంలో మీకు చెబుతాను. అధ్యక్షా, ఒక చిన్న ఉదాహరణ చెప్పి ముగిస్తాను. Outstanding Debt, వారు మూడు నెలలది

మాదాంట్లో కలిపారు, మూడు నెలలది మాదాంట్లో కలిపారని మాట్లాడుతున్నారు. అది తగ్గించి రూ.6,69,257కోట్లు అవుట్ స్టాండింగ్ డెట్ తేదిః1-12-2023. Amount raised from 1.12.2023 to 28.2.2025 is Rs.1,58,041 crore.. రెండూ కలిపితే మేము చెప్పిన లెక్క ప్రకారం రూ.8,27,298కోట్లు ఉండాలి.

8.10 రా. కానీ, మేము ప్రిన్సిపల్ అమౌంట్ పెయిడ్ రూ. 88,591 కోట్లు, అలాగే ఇంట్రెస్ట్ కింద పే చేసినటువంటి అమౌంట్ రూ. 64,768 కోట్లు. అదీ, ఇదీ కలిపితే, ప్రిన్సిపల్ అమౌంట్ రీపేమెంట్ అండ్ ఇంట్రెస్ట్ అమౌంట్ రీపేమెంట్ కలిపితే రూ.1,53,359 కోట్లు, మేము కట్టింది.

ఇక అప్పు రూపేణా ఈ రాష్ట్రం మీద సంవత్సరానికి...

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు శ్రీ హరీష్‌రావు గారి నుండి సభకు అంతరాయం)

అప్పు తీసుకొచ్చి మీ అప్పులే కడుతున్నాం స్వామీ.. పదేళ్ళు మీరు అప్పులు తీసుకొచ్చి, తీసుకొచ్చి ఈ రాష్ట్రం మీద పడేస్తే, ఆ అప్పులు మీ తప్పులు సరిచేయలేక, నిద్రలేక ఛస్తావున్నాను. ఆ అప్పులూ తప్పులూ సరిచేయడానికే, మేము లక్షకోట్లు అప్పు తీసుకొచ్చి మేమేమీ వృధా చేయలేదు. మేము తీసుకొచ్చిన అప్పు మీ అప్పులు కట్టడానికే రూ. 1,53,359 కోట్లు కడితే, చివరికి బ్యాలెన్స్ రూ .4,682 కోట్లు, ఈ సంవత్సరానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం, ఈ ప్రభుత్వ అవసరాల కోసం వాడుకుంది చివరికి కేవలం రూ.4,682 కోట్లు మాత్రమే. మిగతాదంతా మీ అప్పులు, మీ వడ్డీలు కట్టేటందుకే సరిపోయింది.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు శ్రీ హరీష్‌రావు గారి నుండి సభకు అంతరాయం)

అధ్యక్షా, బ్యాలెన్స్‌లో ఉంటుంది. ఎక్కడికీ పోదిది. ఈ లెక్కలన్నీ సిస్టమ్ ఉన్నవే.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు శ్రీ హరీష్‌రావు గారి నుండి సభకు అంతరాయం)

ఈరోజు మీరు చెప్పినట్టు మేము అప్పులు తీసుకొచ్చి, మా రాష్ట్రప్రభుత్వం ఖర్చు పెట్టుకొని ఉంటే, రూ. 7,19,150 కోట్లు ఉండిన అప్పు ఇవాళ కేవలం దానికే పరిమితమై ఉందంటే, మేము ఎంత జాగ్రత్తగా ఈ రాష్ట్రాన్ని కాపాడుతున్నామో అర్థం చేసుకోండి.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు, శ్రీ హరీష్‌రావు గారి నుండి సభకు అంతరాయం కొనసాగింపు)

These are all accounts, అన్నీ అందుబాటులో ఉన్నాయి. మీకు కావాలంటే నేను పంపిస్తాను.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే సభకు అంతరాయం)

ఏవీ దాచుకోవడం లేదు. Total Transparent.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు మరియు ట్రెజరీ బెంచెస్ పరస్పర వాదోపవాదాలచే సభకు తీవ్ర అంతరాయం)

ఎవ్రీథింగ్ మీకు పంపిస్తాను. టోటల్ ట్రాన్స్‌పరెంట్. మీలాగా నాలుగు గోడల మధ్య బంధించుకొని ఎవ్వరికీ ఏమీ చెప్పకుండా, ఎవ్వరినీ కలువకుండా... మూసేసి, ఈ పాలన చేయదలచుకోలేదు. Total doors are open and everything is transparent. మా సెక్రటేరియట్ గానీ, మా కార్యాలయం గానీ.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

నేనిప్పుడు మీ సభ్యులందరికీ ఓపెన్‌గా చెప్తున్నాను. గౌరవ సభ్యులందరికీ చెప్తున్నాను. ఈ ప్రభుత్వం all the time, 24 /7 మీకు డోర్లు ఎప్పుడూ ఓపెన్ చేసి ఉంటాయి. మీకు ఎప్పుడు, ఎవరు ఏ మంత్రులను వచ్చి కలవాలన్నా కలవచ్చు, ఏ సమస్యకు పరిష్కారం కావాలన్నా మీరు రిప్రజెంట్ చేయవచ్చు. మీలాగా మేము తలుపులు బంధించుకుని కూర్చోం. లేకపోతే దాచి ఉంచం. It is an open offer. మా ముఖ్యమంత్రి గారు కూడా చెప్పమన్నారు.

అధ్యక్షా, మీరు సంపద ఏరకంగా పెంచుతున్నారు? ఏమి ఆదాయ మార్గాలు చూపిస్తున్నారు? అని వాళ్ళడిగారు. చాలా మార్గాలు చూశాను. శాంపిల్‌గా ఒక చిన్నది చెప్పదలచుకున్నాను. ఎందుకంటే, ఇప్పటికే ఎనిమిదింబావు అవుతోంది. ఒక్కటే అధ్యక్షా, మనందరికీ తెలిసిందే. స్యాండ్. ఇసుక. ఇసుక...రాష్ట్రవ్యాప్తంగా పది సంవత్సరాలు...

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే సభకు అంతరాయం)

ఒక్క నిమిషం. రాష్ట్రవ్యాప్తంగా పది సంవత్సరాలు...

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు డా. పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారిచే అంతరాయం)

ఎస్, సర్. ఇస్తాను. పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారూ మీకు కూడా నేను సమాచారం ఇస్తాను. లెక్కలున్నాయి కదా! కరెక్టుగా వచ్చే ఆదాయం. ఇదంతా అకౌంట్‌లోకి వచ్చేది. దాస్తే దాగేది కూడా కాదు.

అధ్యక్షా, గత ప్రభుత్వ హయాములో ఇసుక రోజుకి సగటున 30 వేల టన్నులు విక్రయం జరుగుతూ ఉండేది. ఇవాళ, ఆరేడు నెలలు చూశాం. పాత పద్ధతుల ప్రకారం నడుస్తోంది, నడుస్తోంది, నడుస్తోంది. ఏంది? ఇదంతా ఎటో... అని సీరియస్‌గా దృష్టిపెట్టి, ఆదాయమార్గాలని, అసలు ఇది ఎవరి చేతుల్లోకి వెళ్తుంది? వీటన్నింటినీ కంట్రోల్ చేయాలనిచెప్పి, సీరియస్‌గా మీటింగ్‌పెట్టి కంట్రోల్ చేస్తే, ఒక్క ఇసుకలోనే... ఒక్కరోజులోనే 30 వేల టన్నుల ఇసుక ఈరోజు 70 వేల టన్నులకు పెరిగింది అధ్యక్షా.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

అంటే, గతంలో రోజుకి కోటిన్నర ఆదాయం వచ్చేది అధ్యక్షా.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు డా. పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారిచే అంతరాయం)

ఒక్క నిమిషం సార్, గతంలో రోజుకి కోటిన్నర వచ్చే ఆదాయం, ఇవాళ మూడు కోట్ల దాకా పెరిగింది అధ్యక్షా.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు డా. పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారిచే అంతరాయం)

Can you imagine? గతంలో రోజుకి కోటిన్నర వచ్చే ఆదాయం, ఇవాళ రోజుకి మూడు, మూడున్నర కోట్లు దాకా పెరిగింది. అంటే అధ్యక్షా, గతంలో సంవత్సరానికి రూ. 600 కోట్ల ఆదాయాన్ని గత ప్రభుత్వం కోల్పోయింది. సంవత్సరానికి రూ. 600 కోట్ల ఆదాయం. మేము జాగ్రత్తలు తీసుకుంటే వచ్చిన ఆదాయం. నిర్మాణాలపరంగా అప్పటికీ ఇప్పటికీ పెద్ద తేడా వచ్చి, ఓ... 200ల శాతం, 300ల శాతం ఏమీ లేదు. అప్పటికీ ఇప్పటికీ సేమ్ కదా, ఈక్వల్. అప్పుడూ అదే ఇసుక, ఇప్పుడూ అదే ఇసుక. ఒక సంవత్సరంలోనే రూ.600 కోట్లు తేడా వస్తే, ఈ పది సంవత్సరాలలో ఈ రూ.600 కోట్ల చొప్పున లెక్కవేస్తే, రూ.6000 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు రావలసింది వేరేవారి చేతుల్లోకి వెళ్ళి, ఎక్కడికి పోయిందో వారే చెప్పాలి.

(కొందరు అధికారపక్ష సభ్యులు ఫామ్‌హౌస్‌కి పోయింది అన్నారు)

వాళ్ళే చెప్పాలి అధ్యక్షా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారూ, మీరు ప్రభుత్వాన్ని నడిపుంటే నేను మిమ్మల్నే అడిగేవాడిని.

అధ్యక్షా, ఇసుక మాఫియాని పూర్తిగా కట్టడి చేశాం. రేపొద్దున్న ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని మాఫియాలనీ కట్టడి చేస్తాం. ఆదాయన్ని పెంచుతాం. ఎట్లా పెరక్కుండాపోతుందో చూస్తాం.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

ఇక్కడ కేవలం ఇసుక ఒక్కదానినే చూపించాం. రేపొద్దున్న మైన్స్, మినరల్స్... మిగతావి కూడా ఉన్నాయి. క్రషర్స్ దగ్గర నుంచి అన్ని రీసోర్సెస్, నేచరల్ రీసోర్స్ నుండి వచ్చే ప్రతీదీ ఈ రాష్ట్ర ఆదాయానికి జమ కావలసిందే. ఎక్కడా కూడా పక్కదారి పోనీయకుండా, ఆ అవకాశం లేకుండా చేసే కార్యక్రమాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. తీసుకోవడమే కాదు, మేము చేసినటువంటి మిగతా పనులతోపాటు ఇందాక నేను చెప్పిన లెక్కల్లో..., వాటితోపాటు అదనంగా ఈరాష్ట్రంలో ఈ సంవత్సరం మనం చేసింది, రుణమాఫీ పేరు మీద ఇంకొక రూ.20 వేల కోట్ల రూపాయలు అదనంగా ఖర్చుపెట్టాము. గత పది సంవత్సరాలలో ఎప్పుడూ లేదు అధ్యక్షా. మేము చేశాం.

(గౌరవ సభాపతి అధ్యక్ష్య స్థానం వహించారు)

ఇక మీరు ఉద్యోగాల గురించి చెప్పారు. ఉద్యోగాలు, ఉద్యోగాలు... అంటే, దాని లెక్క కూడా నా దగ్గర ఉంది. భర్తీ చేసిన ఉద్యోగాల సంఖ్య, అధికారికంగా నేను చెప్పే లెక్క 57,946 ఉద్యోగాలు. పది సంవత్సరాలలో ఎప్పుడైనా మీరు ఆలోచన చేశారా? పది సంవత్సరాలు అధ్యక్షా. ఒక యువకుడి జీవితంలో ఒక దశాబ్దకాలం అంటే, పది సంవత్సరాలు అనేది

చాలా విలువైన సమయం అధ్యక్షా. అత్యంత విలువైన సమయం అది. ఆ పది సంవత్సరాల యుక్తవయస్సుని కోల్పోతే,

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు డా. పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారిచే అంతరాయం)

అటు ఉద్యోగానికి పనికిరాడు, ఉద్యోగం రాకపోతే కుటుంబ వ్యవస్థలో పడలేడు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు డా. పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారిచే అంతరాయం)

అటూ, ఇటూ పడలేక, ఏ రాబడీ లేక, సమాజంలో ఉన్నటువంటి అనేక రకాలైనటువంటి...

మిస్టర్ స్పీకర్:- పల్లా రాజేశ్వర్ రెడ్డి గారూ..., పల్లా రాజేశ్వర్ రెడ్డి గారూ...

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అందుకే కదా, రాష్ట్రంలో ఈ ఉద్యోగాలూ, సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ మీరు క్రియేట్ చేసుంటే,

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు డా. పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారిచే అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్:- పల్లా రాజేశ్వర్ రెడ్డి గారూ..., పల్లా రాజేశ్వర్ రెడ్డి గారూ...

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- ఈ రాష్ట్రంలో ఈరోజు మిగతా మాదకద్రవ్యాల లాంటివన్నీ ఈరోజు ఈ రాష్ట్రంలో వచ్చి ఉండేవి కాదు. అధ్యక్షా, యువత గురించి ఆలోచన చేయాలి.

ఉద్యోగాల గురించి మీరేమి చేశారన్నారు. చెప్తాను. మీరు ఎప్పుడైనా పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ని బాగు చేద్దామనే ఆలోచన ఎప్పుడైనా చేశారా? మేము, ఈ దేశంలోనే యు.పి.ఎస్.సి. స్థాయిలో, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ స్థాయిలో ఈ రాష్ట్రంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి, సభ్యులని నియమించి, ఆ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 14,388 ఉద్యోగాలు మేమిచ్చాం.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 16,067 ఉద్యోగాలిచ్చాం.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

చెప్పుకోవడానికి ఎన్నైనా చెప్పుకోవచ్చు. మీరు చేస్తే కదా! మీరు చేస్తే అప్పుడే మీరు అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చేవాళ్ళు కదా!

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 7,378 ఉద్యోగాలు. తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 8,400 ఉద్యోగాలు, టి.ఎస్.సి. స్కూల్ ఎడ్యుకేషన్ 10,006 ఉద్యోగాలు, టి.ఎస్.సి. ఎస్.సి.ఎల్. (సింగరేణి కాలరీస్ లిమిటెడ్) 441 ఉద్యోగాలు, టి.ఎస్.సి. టి.జి. జెన్‌కో 317 ఉద్యోగాలు, టి.ఎస్.సి. టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. 92 ఉద్యోగాలు, అదర్ ఇన్‌స్టిట్యూషన్స్ 862 ఉద్యోగాలు అధ్యక్షా. మొత్తంగా 57,946 ఉద్యోగాలు ఈ రాష్ట్రంలో ఇచ్చారు. డిపార్ట్‌మెంట్ వైజ్ కూడా మీకు కావాలంటే లెక్క చెప్తాను. అధ్యక్షా,

శ్రీ టి. హరీష్‌రావు:- (మైకులేకుండా) రాహుల్ గాంధీ గారికి ట్వీట్ పంపిస్తా. రెండు లక్షల ఉద్యోగాల గురించి రాహుల్‌గాంధీ గారు చెప్పారు కదా!

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అది కూడా చెప్తాం. అదిగాకుండా...

(బీఆర్ఎస్ సభ్యులు మరియు ట్రెజరీ బెంచెస్ పరస్పర వాదోపవాదాలచే సభకు అంతరాయం కలుగసాగింది)

8.20 రా.

(అంతరాయం)

ఇంటికొక ఉద్యోగం అంటున్నారు మీరు. ఇంటికొక ఉద్యోగం అంటున్నారు అధ్యక్షా.. ఇంటికొక ఉద్యోగం అధ్యక్షా.. ఎప్పుడైనా పదేండ్లలో ఇంటికొక ఉద్యోగం... ఎంత అన్యాయంగా మాట్లాడుతున్నారు అధ్యక్షా...

(అంతరాయం)

రాహుల్‌గాంధీగారు చెప్పినట్లు చాలా కార్యక్రమాలు ఇక్కడ జరుగుతున్నాయి, అవి కూడా చెబుతా మీకు.

(అంతరాయం)

మీలాగా మాత్రం మేము ఈ రాష్ట్రయువతను గాలికి వదిలేయదలచుకోలేదు. చదివిస్తాం, చదువుకున్నవాళ్ళకి ఉద్యోగాలిస్తాం, ఉద్యోగావకాశాలు లేనటువంటి వారికి Self Employment Scheme క్రింద వాళ్ళకు కావలసిన ఋణాలిస్తాం, వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళను నిలబెడ్తాం. అంతిమంగా ఈ దేశంలో ఈ రాష్ట్రయువతను ఎవరినీ ఖాళీగా ఉండనివ్వకుండా ఈ రాష్ట్ర GDPలో పెద్దయెత్తున వాళ్ళను భాగస్వాములను చేస్తాం. This is our commitment అధ్యక్షా.

పొద్దున హరీష్‌రావుగారు మాట్లాడుతూ loan waiver... వారు కేవలం మాట్లాడితే పర్లేదు, మాటలతోబాటు వెనుక నుంచి స్లోగన్స్, రన్నింగ్ కామంట్రీ, ఇంకొకటి అన్నారు, అది నేను చెప్పదలచుకోలేదు. పది సంవత్సరాలలో మీరు చేసినటువంటి loan waiver రూ.28,053 కోట్లు. మేము నాలుగు నెలల్లో రూ.20,617 కోట్లు ఋణ మాఫీ చేశాం.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

మీరు ఈ loan waiver ఆలస్యం చేయడం వల్ల 2014 నుంచి 2018వరకు, 2018 నుంచి 2023 వరకు ఇన్‌స్టాల్‌మెంట్, ఇన్‌స్టాల్‌మెంట్ అని చేసుకుంటూ పోతే అసలు కట్టిన మీ ఋణమాఫీ కంటే వడ్డీ కోసం కట్టినదే రూ.13,000 కోట్లు దాకా అయిపోయింది. మీ లాగా వదేండ్లు నానబెట్టి, నానబెట్టి, ఏదో పుచ్చిపురుగులైపోయాదేనికీ పనికిరాకుండా పెనలు పారబోసినట్లు మేము చేయలేదు. మేము కేవలం నాలుగు నెలల్లో రెండు లక్షలలోపు ఉన్నటువంటి వారందరికీ ఋణ మాఫీ చేస్తామని చెప్పాం, బ్యాంకు నుంచి నేరుగా వారి అకౌంట్‌లో రెండు లక్షల లోపు ఋణ మాఫీకి సంబంధించిన నగదును రూ.20,617 కోట్లు కేవలం నాలుగు నెలల్లో వాళ్ళ అకౌంట్‌లో వేసి చూపించాం. This is what our commitment is అధ్యక్షా.

(అంతరాయం)

ఇంకా ఉన్నాయి అధ్యక్షా..నిర్బంధాలు, నిరంకుశత్వం, అసలు మాకు స్వేచ్ఛనే లేదు, ఫ్రీడమే లేదని అంటున్నారు. వీళ్ళు స్వేచ్ఛ గురించి మాట్లాడితే ఎట్లా? వదేండ్లు...నేను కూడా వదేండ్లు శాసన సభ్యునిగా అటు కూర్చున్నాను. కొన్ని రోజులు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, కొన్ని రోజులు LoP గా కూర్చున్నాను, కొన్ని రోజులు LoP సగంలో/సర్వీస్‌లో ఉండంగా గుంజేసుకున్నారు.. ఆ తరువాత CLP లీడర్‌గా కూడా కూర్చున్నాను. ఏ ఒక్క రోజైనా మీరు డెమోక్రెటిక్‌గా ఈ సభలో వ్యవహరించారా? ఏ ఒక్కరోజైనా? మమల్ని మీరు పెట్టిన అనేక ఇబ్బందులు కూడా ప్రజాస్వామ్య దృష్ట్యా, ప్రజల అవసరాల దృష్ట్యా తలవంచుకొని పరిస్థితులకు మీకు సహకరించాం తప్పా, మేమెప్పుడు అడ్డగోలుగా భాషను వక్రీకరించిగానీ, సభా నాయకుల గురించి గానీ, సభాపతి గురించిగానీ, రాష్ట్ర ప్రభుత్వం గురించి కానీ ఎప్పుడూ ఒక్క మాట కూడా నోరు జరలేదు. మేము పడ్డ అవమానాలు బహుశా ఈ సభలో ఎవరూ పడి ఉండరు. అన్ని అవమానాలు పడితే కూడా మాకు మేము సమాధానపరుచుకుంటూ ఈ సభ ఔన్నత్యాన్ని కాపాడాలనే ఆలోచనతో ముందుకు వెళ్ళాం. ఈరోజు మీరు.. పోనీ బయట ఎక్కడికైనా పోయి ఈ నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా నిరసన తెలుపుదామంటే, House Arrestలు, ఇంట్లో నుంచి బయటకు రాకముందే పోలీసోల్లు అరెస్టులు చేసేవారు. అంతెందుకు, ఎక్కడైనా బయటకు పోదామంటే రోడ్డు మీదనే అరెస్టు చేసేవారు. CLP బృందంగా మేము శాసన సభ్యులందరం కలిసి భద్రాచలంలో బయల్దేరితే మమ్మల్ని ఆ భద్రాచలంలో అడవుల్లో arrest చేసి అర్ధరాత్రి అడవుల్లో వదిలిపెట్టి పోయారు వీళ్ళు.

(అంతరాయం)

అడవుల్లో అర్ధరాత్రి శాసన సభ్యులందరినీ వదిలిపెట్టి పోయి, వీళ్ళు నిర్బంధం గురించి మాట్లాడుతా ఉన్నారు.

(అంతరాయం)

ఇందాక హరీష్‌రావుగారు కృష్ణా జలాల గురించి మాట్లాడారు.. కృష్ణా జలాల గురించి మాట్లాడారు..

(అంతరాయం)

వదేండ్లు అక్కడ కూర్చొని చెప్పారు. కృష్ణా జలాల గురించి..శ్రీశైలం పైన జూరాలకు మధ్యలో సంగమేశ్వరం దగ్గర రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ అనేది కడ్తా ఉన్నారు. రాయలసీమ లిఫ్ట్ సంగమేశ్వరం దగ్గర కడ్తా ఉన్నారు. అది చాలా అత్యంత

దిగువ భాగాన ఉంది. అది కనుక ఓపెన్ అవితే నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్‌కు దాదాపు 1 టి.ఎం.సి. నీళ్ళు ప్రవహిస్తా ఉంటాయి రోజుకి. 11,000 Cusecs ..అటువంటిది లెఫ్ట్ కెనాల్‌కి తెలంగాణకి సాగర్ నుంచి పారే నీళ్ళకు సంబంధించి పర్ డే ఒక కెనాల్‌లో 11 టైమ్స్ అటు పోతాయి, 11 టైమ్స్ అటు పోతే తెలంగాణ మొత్తం అయిపోతది. ముఖ్యంగా ఖమ్మం అయిపోద్ది, నల్లగొండ అయిపోతది, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నీళ్ళు రావు, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు నీళ్ళు ఉండవు, చివరికి హైదరాబాదులో త్రాగడానికి కూడా నీళ్ళుండవు. మీరేమీ మాట్లాడట్లేదు కనీసం వేమైనా అక్కడికిపోయి చూద్దామనుకుంటే ఆ రోడ్డు మీదనీ అరెస్టు చేశారు, మమ్మల్ని అక్కడిదాక కూడా పోకుండా. ఏం అధ్యక్షా? అవతల ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి నీళ్ళు తీసుకొనిపోతా ఉంటే, ఆపటానికి మేము ప్రయత్నం చేస్తే మమల్ని అరెస్టు చేసి, లోపలేసి మీరు ఎవరికిసహకరించారు? ఈరోజు మళ్ళీ మాట్లాడుతున్నారు. రాష్ట్రంలోని నీళ్ళన్నీ ఎండిపోతున్నాయని మాట్లాడుతారు. మీరు ఆరోజు పూర్తిగా వదిలివేయడం వల్లనే ఈరోజు ఈ పరిస్థితి వచ్చింది. సాగర్‌కు..సెకండ్ జోన్‌లో ఉన్నటువంటి వ్యక్తిగా నేను చెబుతా ఉన్నాను. శ్రీశైలంలో నీళ్ళు నిండకపోతే ఫస్ట్ ఎఫెక్ట్ ఖమ్మం జిల్లాకే. సెకెండ్ జోన్‌లో tail endలో ఉన్నటువంటి భూములకు నీళ్ళు రావు. ఆ తరువాత నల్లగొండకు నీళ్ళు రావు. ఆ తరువాత మనం ఎంతో ఆశగా నిర్మించుకున్న కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు నీళ్ళు రావు. అదే విధంగా పాలమూరు, రంగారెడ్డికి నీళ్ళు అందవు. 11టి.ఎం.సిలు అటు పోతే చివరికి హైదరాబాదులో తాగటానికి కూడా నీళ్ళుండవు. దానికి కారణం ఎవరు అధ్యక్షా? మీరు కాదా? పదేండ్లు.. ఇవాళ మా ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు ఇరిగేషన్ మంత్రిగా ఉండి, ఢిల్లీ వెళ్ళీ సుప్రీం కోర్టులో లాయర్లందరినీ తీసుకొనిపోయి, అక్కడ కూర్చొని ఆ నీళ్ళ వాటా కోసం ఈరోజు తనకలాడుతా ఉన్నారు. పదేండ్లు పూర్తి గాలికి వదిలేసి ఇవాళ కృష్ణా జలాలు ఎండిపోతున్నాయని మాట్లాడుతా ఉంటే నిజంగా నవ్వొస్తోంది. గోదావరినేమో అలా అన్యాయం చేశారు.

ప్రాణహిత–చేవెళ్ళ నీళ్ళు రాకుండా దానిని ఖతం చేస్తిరి. కిందికొచ్చి కాళేశ్వరం కట్టించి దానిని ఏమీ కాకుండా చేస్తిరి. అసలు మీరు గోదావరి నీళ్ళు రానీయరైతిరి, కృష్ణా నది నీళ్ళు రానీయరైతిరి..రాష్ట్రం తెచ్చుకున్నది నీళ్ళ కోసం. పదేండ్లల్లో ఒక్క ప్రాజెక్టు ద్వారా అయినా, ఒక్క ఎకరానికైనా అటు గోదావరి నుంచి, ఇటు కృష్ణా నది నుంచి నీళ్ళను పారనించారా నీళ్ళు? లేదే..ఏం కోటి ఎకరాలు?

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- కోటి ఎకరాలు పండుతుంది. (మైక్ లేకుండా)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- ఎక్కడ పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు? ఏ ప్రాజెక్టుకు..కనీసం distribution canals తీయలేదు దానికికోటి ఎకరాలు పండుతుందంటే ఎట్లాగండి? మేడిగడ్డ అన్నారు, సుందిళ్ళ వచ్చి... రావట్లేదు ఆ నీళ్ళు. పైన నుంచి వస్తునటువంటి SRSP నీళ్ళు శ్రీపాద, ఎల్లంపల్లిలో పడి, ఎల్లంపల్లి నుంచి మిడ్‌మానేరుకొచ్చి, మిడ్‌మానేరు నుంచి కాకతీయ కెనాల్‌కు వచ్చి, కాకతీయ కెనాల్ నుంచి నీళ్ళు వస్తా ఉన్నాయి. మీరవి మరచిపోయారు. అవన్నీ ఆనాడు కాంగ్రెస్ వాళ్ళు కట్టించినదే. మీరు అందులో కట్టించిందేమీ లేదు. మీరు కట్టించిన ఆ ముడింటిలో ఏమైందో మీరు చూశారు.

ఇటు గోదావరి నీళ్ళని ఈ పని చేశారు. కృష్ణా నది నీళ్ళకు ఈ పని చేశారు. ఇన్నీ చేసి బడ్జెట్ ప్రజంటేషన్ చేస్తా ఉంటే, గోవిందా, గోవిందా గోవిందా అంటున్నారు. మీరు కాదా ఈ రాష్ట్రానికి ఆ నీళ్ళు, ఈ నీళ్ళు రాకుండా గోవిందా గోవిందా అని నీళ్ళు వదిలేసి వచ్చింది? ఎట్లా అధ్యక్షా?

డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి:- పోతిరెడ్డిపాడు బొందపెట్టలేదా మీరు? (మైక్ లేకుండా)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- పల్లారాజేశ్వర్ రెడ్డిగారు, అది బాగుందని అందరు అనుకుంటే, తెలంగాణ కోసం మేమందరం కొట్లాడేటోల్లం కాదు, బిల్లు ప్రవేశపెట్టేవాళ్ళం కాదు. పద్దాకు దానినెందుకు తీసుకుంటారు, అది బాగులేదనే కదా తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నది. తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో మీరేం చేశారో చెప్పండి. అదేంది పాతది చెబుతారు.. పాతది బాగుంటే ప్రత్యేక రాష్ట్రం ఎందుకు?

(అంతరాయం)

వాళ్లు వెల్ఫేర్ గురించి చెప్పారు..

(అంతరాయం)

8.30 రా. అధ్యక్షా, ఈ పదేళ్ళలో వీళ్ళు చేసిన సంక్షేమం.. సోషల్ వెల్ఫేర్‌కి పెట్టలేదు, ట్రైబల్ వెల్ఫేర్‌కి పెట్టలేదు, ఆ వర్గాల నుంచి వచ్చిన దళిత వర్గం నుంచి వచ్చిన భట్టి విక్రమార్క గారు గట్టిగా ఆలోచన చేయాలి అన్నారు. తప్పకుండా ఆలోచన చేస్తాము. నేనే కాదు ఈ యావత్ ఇందిరమ్మ ప్రభుత్వం అదే ఆలోచన చేస్తావుంది. అందుకే ఈరోజు రాజీవ్ యువ వికాసం కానీ, ఇందిరా గిరి వికాసం కార్యక్రమం కానీ. రూ. 12,500 కోట్లతో గిరిజనుల కోసం ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు తీసుకునివస్తే, పదేళ్ళు అధికారంలో ఉండి అడవిలో ఉన్నటువంటి అమాయక గిరిజనులను, ఆడవాళ్ళని కూడా చెట్టుకు కట్టేసి కొట్టిపించారు అధ్యక్షా వీళ్ళు.

ఈరోజు మా ప్రభుత్వం వాళ్ళ కోసం ఆలోచన చేశాము. ఆలోచన చేసి ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాల క్రింద వచ్చిన రైతులందరికీ, గిరిజన కుటుంబాలందరికీ పెద్దఎత్తున రాష్ట్ర ప్రభుత్వం మూడు నాలుగు శాఖలను ఏకం చేసి హార్టీకల్చర్, ఎనర్జీ, ట్రైబల్ వెల్ఫేర్ ఈ మూడు శాఖలని కలగలిపి అక్కడ వాళ్ళకి సోలార్ పంపులు పెట్టి, మోటర్లు ఇచ్చి, డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చి, హార్టీ కల్చర్ శాఖ నుంచి ఏపుగా పెరిగే పామాయిల్ చెట్లు ఇచ్చి, లేకపోతే గుబురుగా పెరిగే పండ్లతోటలు పెంపకానికి ఇచ్చి వారు వ్యవసాయం చేసుకోడానికి, సర్వ స్వతంత్రంగా బ్రతకడానికి రూ. 12,500 కోట్ల రూపాయలతో గిరి వికాసం అనే కార్యక్రమాన్ని పెట్టాము. ఇది మా కమిట్మెంట్.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ రన్నింగ్ కామెంట్రీ చేయకండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, పంట పండించుకోవడమే కాదు అక్కడ వాళ్ళు పనిచేసుకునే క్రమంలో మహాత్మాగాంధీ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీంని వాళ్ళకి అందుబాటులోకి తెచ్చి, వారి తోటల్లోనే వాళ్ళు పనిచేసుకుంటుంటే ఆ కూలీ పైసలు కూడా వారికే వచ్చేట్టు చేసేవిధంగా హార్టీ కల్చర్ శాఖ నుంచి ఒక పెద్ద కార్యక్రమాన్ని ఈరోజు ఈ రాష్ట్రంలో తీసుకుని రాబోతున్నాము. It is going to be a revolution అధ్యక్షా. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి గిరిజన కుటుంబాలన్నిటిలో పెద్దఎత్తున మార్పు తీసుకురావడానికి పనికొచ్చే పథకం ఇది అధ్యక్షా. అది చేస్తాం. మిమ్మల్ని కూడా పిలుస్తాం. మీరు కావాలంటే భూమి పూజకు పిలుస్తాం, ప్రారంభోత్సవాలకు పిలుస్తాం, అవసరమైతే మీతోనే రిబ్బన్ కటింగ్ కూడా చేపిస్తాం.

అధ్యక్షా, 2014వ సంవత్సరం నుంచి 2023-24వ సంవత్సరం వరకు రూ. 1 లక్ష 81 వేల 877 కోట్లు సంక్షేమానికి కేటాయించారు. ఇందులో రూ. 70 వేల 475 కోట్లు ఖర్చు పెట్టకుండా వదిలేశారు. ఒక లక్షా రెండు లక్షలు కాదు. రూ. 70 వేల 475 కోట్లు. అంటే దాదాపు 38.75 శాతం వదిలేసి వెళ్ళిపోయారు. ఈరోజు వారందరి గురించి ఆలోచన చేసి ఈ బడ్జెట్‌లో పెద్దఎత్తున ఎస్.సి సబ్‌ప్లాన్ క్రింద రూ. 40 వేల కోట్ల రూపాయల పైబడి, అలాగే ట్రైబల్ సబ్ ప్లాన్ క్రింద క్యారీఫార్వర్డ్ చేసి ఆ పథకాలను అమలు చేసే కార్యక్రమాలను చేస్తున్నాం.

(ప్రతి ఒక్క ఇంటికీ దళితబంధు ఇస్తామని ఎందుకియ్యలేదు అని తమ సీట్లోనుంచి గౌరవ సభ్యులు శ్రీ పల్లా రాజేశ్వర రెడ్డి అన్నారు)

దళిత బంధు గురించి మీరు మాట్లాడుతున్నారా? మీరు మాట్లాడతారా దళితబంధు గురించి. రూ. 17,700 కోట్లు బడ్జెట్‌లో పెట్టి, ఒక్కరూపాయన్నా రిలీజ్ చేశారా మీరు? Not even one rupee. మళ్ళీ మాట్లాడతారు మీరు. కూర్చోండి రాజేశ్వర్ రెడ్డి గారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- పొద్దున్న కూడా ఇదే నడిచింది. ప్లీజ్ కూర్చోండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సార్ దళిత బంధు ఎందుకు పెట్టారో కూడా నేను చెప్తాను. ఈ రాష్ట్రంలో అధ్యక్ష నేను మొదటినుంచీ చెప్పాను. వీళ్ళు ఈ రాష్ట్రంలో ప్రజలను ఆశల పల్లకిలో ఎట్లా తీసుకుని పోతారో అని. ముందుగా ఈ రాష్ట్రానికి దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామన్నారు. వాళ్ళందరినీ ఆకర్షించి ఓట్లు తీసుకున్నారు. అది అయిపోయింది. అది చేయలేకపోయారు. అది చేయలేకపోయారని జనం అడిగేటట్లు ఉన్నారని, దాన్ని మర్చిపోవడానికి దళిత వర్గాల నుంచి ఇంకొక ఆయన్ని ఉపముఖ్యమంత్రిని చేశారు. పోనీ ఆయన్నైనా కంటిన్యూ చేశారా? రాత్రికి రాత్రే బర్తరఫ్ చేశారు. కనీసం సమాచారం

కూడా ఇవ్వలేదు. ఆయన్ని ఎందుకు తీస్తున్నామనే సమాచారం కూడా ఇవ్వలేదు, ఈనాటికీ కూడా చెప్పలేదు. బహుశా భారతదేశ చరిత్రలో ఒక ఉప ముఖ్యమంత్రిని బర్త్‌రఫ్ చేసినటువంటి సంఘటన ఇంతవరకు ఈ దేశ చరిత్రలోనే లేదు. జనమంతా అడుగుతున్నారు, ప్రశ్నిస్తున్నారు, బాగోదేమో అని అందరు అంటుంటే దళితబంధుని తీసుకువచ్చారు. అది కూడా అక్కడేదో ఎలక్షన్లు వస్తావున్నాయి, సరే ఆ ఎలక్షన్ల కోసం తీసుకొచ్చినట్టు తీసుకొచ్చి.. పోనీ నిజంగానే చేస్తారేమో బడ్జెట్‌లో 17,700 కోట్ల రూపాయలు పెట్టారు అని నేను కూడా అనుకున్నాను. పోనీ ఒక్క రూపాయన్నా దాంట్లో రిలీజ్ చేశారా? లేదే. Not even one rupee అధ్యక్షా. ఒకదాని తర్వాత ఒకటి, ఒకదాని తర్వాత ఒకటి చెప్పడం, ఆశలు పెట్టడం, ఆచరణలోకి తీసుకురాకపోవడం, దాని గురించి అందరూ అడుగుతుంటే మళ్ళీ ఇంకొక పథకం తీసుకురావడం, లేకపోతే ఇంకొకటి తీసుకోవడం ఇలా చివరికి పదేళ్ళు పాపం వాళ్ళని ఆశల్లో ఉంచి వదిలేశారు తప్ప వాళ్ళకేమీ చేయలేదు అధ్యక్షా. ఇది వాస్తవం. రాష్ట్రప్రజలందరికీ తెలుసు. ఈరోజు మేము చేస్తాం. ఈరోజు మేము చేస్తాము అధ్యక్షా. వంద శాతం మేము చేస్తాం. ఈ రాష్ట్రంలో ఉన్న సబ్‌ప్లాన్‌కి సంబంధించిన నిధులని తు.చ.తప్పకుండా అమలు చేసి వాళ్ళందరికీ మేలుచేస్తాం. This is what our commitment, my Chief Ministers commitment—, అధ్యక్షా. వంద శాతం చేస్తాం.

అధ్యక్షా, నేను మాట్లాడిన తర్వాత పల్లా రాజేశ్వర రెడ్డి గారికి మైకు ఇస్తే వారేం మాట్లాడతారో నేను వారికి సమాధానం చెప్పడానికి కూడా సిద్ధంగా ఉన్నాను. ఎందుకంటే.. మీరు రెండు గంటలు మాట్లాడితే కూడా నేను రాసుకున్నాను. హరీష్‌రావు గారు చెప్పినవన్నీ నేను రాసుకున్నాను. ఇంకా చాలా ఉన్నాయి.

(ఆ సమయంలో హరీష్ రావు గారు, ఇతర బిఆర్ఎస్ సభ్యులు నవ్వసాగారు)

వెకిలి నవ్వులు నవ్వినా, ఏమి నవ్వినా మేమేమీ బాధపడేవాళ్ళం కాదు, ఇబ్బంది పడేవాళ్ళం కాదు. ఎందుకంటే అవన్నీ చూసీ చూసే ఈడదాకా వచ్చాము. కాబట్టి నేను దేనికీ స్పందించను, బాధపడను కూడా. దయచేసి మీరు చెప్పేది వినండి.

అధ్యక్షా, మహిళా సంఘాలకి క్షమాపణ చెప్పాలి, వడ్డీలేని రుణాలు ఇవ్వడం లేదు, మీరు వారి గురించి పట్టించుకోవడం లేదు అన్నారు. ఈ రాష్ట్రంలో ఐకెపి గురించి.. ఐకెపి ఎవరు పెట్టారు అధ్యక్షా? ఈ రాష్ట్రంలో మహిళల గురించి మట్లాడే అర్హత ఎవరికైనా ఉంది అనంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉంది. ఐకెపి అని పెట్టి, ఇందిరా క్రాంతి పథకం ద్వారా పెద్దఎత్తున వడ్డీలేని రుణాలను ఇచ్చి మహిళలను ముందుకు తీసుకువెళ్ళాలనే ఆలోచనతో.. అధ్యక్షా ఈరోజు మేము కేవలం టార్గెట్ పెట్టుకోవడమే కాదు. 20 వేల కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకున్నాము. కానీ అది రూ.21 వేల కోట్లు దాటింది. రాబోయే సంవత్సరాలు కలుపుకుని ఐదు సంవత్సరాలలో లక్ష కోట్లు ఈ రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ వడ్డీలేని రుణాలు ఇస్తాం అధ్యక్షా. బరాబర్ చేస్తాము. అధ్యక్షా, ఇచ్చి వదిలేయం. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి మహిళలందరూ కూడా ఆర్థికంగా నిలదొక్కుకుని, ఆత్మగౌరవంతో బ్రతికేటట్టు, తలెత్తుకుని నిలబడేట్టు మేమిచ్చేటువంటి వడ్డీలేని రుణాలతో వ్యాపారాలు చేసి, ఆ వ్యాపారాల ద్వారా ఆదాయం సంపాదించి, ఆ ఆదాయంతో కుటుంబానికి, ఈ సమాజానికీ కూడా ఉపయోగపడే స్థాయిలో ఈ రాష్ట్ర మహిళలను తయారు చేయాలన్నదే మా అందరి ఆలోచన. మా ముఖ్యమంత్రి ఆలోచన కూడా. తప్పనిసరిగా కోటిమందిని కోటీశ్వరులను చేయడమే ఈ రాష్ట్రం యొక్క ఆలోచన, ఆశ. దాంట్లో భాగంగా చేసుకుంటూ పోతాము. అధ్యక్షా, మనం చాలా సార్లు వినే ఉంటాము సోలార్ పవర్‌కు సంబంధించి.

8.40 రా. వెయ్యి మెగావాట్లకి సంబంధించి MOU చేసుకున్నాము. ఎనర్జీ డిపార్ట్‌మెంట్, సెర్ప్ వాళ్లందరితో కూర్చుని, MOU చేసి వెయ్యి మెగావాట్లు వాళ్లకే ఇచ్చి, వారు పవర్ ప్లాంటు పెట్టుకోవడానికి వీలుగా బ్యాంకు రుణాల కొరకు బ్యాంకర్స్‌తో మాట్లాడి, ఇప్పించి, వాళ్లు పవర్ ప్లాంటు పెట్టుకున్న తరువాత, ఉత్పత్తి అయ్యే కరెంటుని కూడా మళ్లీ ప్రభుత్వమే కొని, ఆ డబ్బులు వాళ్లకి ఇచ్చి, దాంట్లోంచి లాభాలు వచ్చేటట్లుగా ఒక Action Plan తయారుచేసి, ఈరోజు

రాష్ట్రంలో వెయ్యి మెగావాట్ల పవర్‌ని మహిళలతో MOU చేశాము అధ్యక్షా. టెండర్లు పిలిచాం, కొద్ది రోజుల్లోనే వాటన్నిటికి భూమి పూజలు కూడా జరగబోతా ఉన్నాయి. వాటికి కూడా గౌరవ పెద్దలందరినీ కూడ ఆహ్వానిస్తాము, మా మంత్రిగారికి కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. సీతక్క గారికి. మహిళలకి సంబంధించి ఎక్కడ, ఏ ప్రోగ్రాం జరిగితే, మన మంత్రులతో పాటు, ఆ శాసన సభ్యులకు కూడా ఆహ్వానాలు పంపించండి, సాధ్యమయినంత వరకు రండి, చూడండి, ఇంకా ఏమైనా చేయాలంటే చెబితే, అది కూడా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం.

అధ్యక్షా, మహిళా సంఘాల గురించి మీకందరికీ తెలిసిందే. వడ్ల కొనుగోలు కేంద్రాలు వాళ్లతో చేయిస్తున్నాము. వారి కాలంలో కొన్న వడ్లు అన్నీ ఏమయినాయో, ఆ లెక్కలు మా ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు చాలా చక్కగా చెబుతారు. మొత్తం మిల్లర్లకిచ్చేసి, అవి ఏమయిపోయినాయో వాటి గురించి మా మంత్రిగారు కరెక్టుగా చెబుతారు. ఇది రాష్ట్ర ప్రజల సొమ్ము అధ్యక్షా. ప్రజల ఆస్థి అది. వేల కోట్ల రూపాయలకి సంబంధించిన విషయం ఇది. వాటిని రికవరీ చేయడానికి మా మంత్రిగారు పడుతున్న బాధ ఏమిటో మాకు తెలుసు. పగలు, రాత్రి కూచుని, కూచుని, లెక్కలు వేసి, చర్చలు జరిపి, ఈ రాష్ట్రానికి రావలసిన బకాయిలు వసూలుచేసి, రాష్ట్ర ఖజానాకి చేరుస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి ఇబ్బందులు రాకుండా ఉండటం కొరకు రాష్ట్రంలో ఉన్న మహిళా సంఘాలకి వారి వారి మండలాల్లో కొనుగోలు కేంద్రాలు పెట్టుకుని, నడిపిస్తున్నారో, కొనుగోలు కేంద్రానికి మనం ఎటూ డబ్బులు కూడా ఇస్తున్నాం కాబట్టి, రేపు వాళ్లకే గోడౌన్లు కూడా శాంక్షన్ చేసి, ప్రతి మండలంలో గోడౌన్ కట్టించే కార్యక్రమం కూడా మహిళలకే ఇవ్వాలని ఈ రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అలాగే రైస్ మిల్స్ కూడా. ఈ మిల్స్ కూడా వాళ్లతో పెట్టించాలని అనుకుంటున్నాము. ఇప్పటికే చాలా క్యాంటిన్లు పెట్టారు. పెట్రోల్ బంకులు పెట్టారు. ఇంకా రకరకాల వ్యాపారాలన్నిటిని కూడా ఐడెంటిఫై చేసి, వాళ్లకు అందిస్తా ఉన్నాం. హైదరాబాద్ నగరంలో హైటెక్ సిటీ ప్రాంతంలో అత్యంత విలాసవంతమైన సంస్థలున్నటువంటి చోట ఈ రాష్ట్రంలో ఉన్న మహిళల కోసం బజార్లు ఏర్పాటుచేసి, ఆ స్థలాన్ని వాళ్లకు అప్పగించడం జరిగింది. ఇది మహిళల కోసం మేమంతా ఆలోచన చేసి, ముందుకు తీసుకుపోతా ఉంటే, హరీష్‌రావు గారు అంటారు, మీరు క్షమాపణ చెప్పండి వాళ్లకు అని. ఎందుకు, ఇవన్నీ చేస్తున్నందుకు క్షమాపణ చెప్పాలా? పదేళ్లు ఈ రాష్ట్రంలో ఉన్న మహిళలను గాలికి వదిలేసి, వడ్డీలేని రుణాలు ఇవ్వకుండా, వాళ్లని ప్రోత్సహించకుండా, అసలు ఆ ఇందిరా క్రాంతి పథకం ఉందనే సంగతి కూడా మరిచిపోయే విధంగా చేసిన మీరా, మేమా క్షమాపణ చెప్పవలసింది?మీరు కదా? హరీష్‌రావు గారూ, మీరు ఆశించిన దాని కంటే బ్రహ్మాండంగా, ఇంకెక్కువ చేస్తాం, కావాలంటే మహిళల కోసం ఇంకా మంచి స్కీం ఉందంటే, నేను మాట్లాడిన తరువాత మీరు క్లారిఫికేషన్ అడిగేటప్పుడు చెబుదురు గాని.

అలాగే LRS గురించి రక్త మాంసాలు గుంజుతున్నరు ప్రజల నుండి అన్నారు. రక్తమాంసాలు గుంజడం ఏంటి అధ్యక్షా? మీ హయాంలో కదా, లే ఔట్లు వేసి, ప్లాట్లు చేసుకుని, మీరు రెగ్యులరైజ్ చేయకుండా, వారిని సరిగా కంట్రోల్ చేయకుండా, మీరు చూసి,చూడనట్లు వదిలేసి, మీరు రిజిస్ట్రేషన్ కూడా బంద్ చేస్తే ప్రజలందరూ వచ్చి అయ్యా మేము బిడ్డ పెళ్లికోసం, కొడుకు చదువు కోసం ప్లాట్ కొనుక్కున్నాము, ఇది రిజిస్ట్రేషన్ కాకపోతే నా కుటుంబమే ఆగమయ్యేటట్లు ఉంది, ఏదో ఒకటి చెయ్యండి అని రాష్ట్ర ప్రజలు అడిగితే క దా, చేసింది. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన వాడిని, నాకు తెలుసు ప్రజల కష్టాలు, రూపాయి రూపాయి పోగేసుకుని ఎక్కడన్నా లే ఔట్ చేస్తే, చిన్న ప్లాట్ కొనుక్కుని, రేప్పొద్దున భవిష్యత్ అవసరాలకు పనికొస్తుందని అనుకుంటారు. అటువంటి వాటిని LRS ఇచ్చి, అది కూడా ట్రాన్స్‌పరెంట్‌గా చేస్తే, అందులో ఇంకా concession కూడా ఇచ్చి, రిజిస్ట్రేషన్ చేస్తా ఉంటే రక్తమాంసాలు గుంజుతున్నారంటున్నారు. ఎవరి రక్తమాంసాలు గుంజుతున్నాం? తప్పు అధ్యక్షా, అలా అనకూడదు.

భూములు అమ్మకానికి పెట్టామన్నారు. ఎక్కడ పెట్టాం, ఎందుకిట్లా గుడ్డ కాల్చి, మీద వేస్తారు? ఈ హరీష్‌రావు గారికి, టిఆర్ఎస్ పార్టీకి అలవాటు, గుడ్డ కాల్చి మీద వేసి, ఇక మేము వేసాం, మీరు కడుక్కోండని చెబుతారు. ఎట్లా అధ్యక్షా ఇది?

This is not correct. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు, చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ అనారోగ్యానికి గురికావడానికి మీరే కారణం, మీ వల్లనే ఇదంతా అయిందని మాట్లాడతా ఉన్నారు. నేను అడుగుతా ఉన్నా. ఈ రెసిడెన్షియల్ స్కూల్స్ అన్నింటిలో కళ్యాణమండపాల్లో లేక మీకు సంబంధించిన వారి బిల్డింగులను కిరాయికి తీసుకునో లేకపోతే దేనికి పనికిరాని బిల్డింగులని వీరికి అంటగట్టో, లేకపోతే వాళ్ల కోళ్ల ఫారాలు బందయితే వాటిని అంటగట్టో బలవంతంగా ఈ రెసిడెన్షియల్ స్కూల్స్‌కి రాయించి ఆ పిల్లలందరినీ అక్కడ కుక్కి, కుక్కి పాఠశాలలు అందులోనే, తరగతి గదులు అందులోనే, వండటం, తినటం అందులోనే శుచి, శుభ్రత లేకుండా గాలికి మీరు పదేళ్లు వదిలేస్తేనే కదా, ఈ రోజు ఆ పిల్లలందరూ ఇబ్బంది పడేది. వాటిని చూసిన తరువాతనే కదా, ఈ పాఠశాలలకి పక్కా బిల్డింగులు ఉండాలి, ఇట్లా కాదు మన బిడ్డ ఉండాల్సింది, ప్రపంచంతో పోటీ పడలి ధనిక రాష్ట్రం తెచ్చుకున్నాం, ఆ ఆదాయం అంత కూడా వాళ్ల భవిష్యత్తు కోసం ఖర్చు పెట్టాలి అని కదా ఈ రోజు ఆలోచన చేసింది? Young India Integrated Residential Schools అని, పక్కా భవనాలతో కట్టేటట్టుగా, ఒకటే సారి 58 స్కూల్స్‌కి మేము శాంక్షన్ ఇచ్చింది? మీలాగా మేము అట్లా వదిలేయలేదే? Can you imagine? 58 స్కూళ్లంటే, 240 రెసిడెన్షియల్ స్కూల్స్ స్థాయిలో ఈ రోజు మేము మొదటి సంవత్సరమే శాంక్షన్ ఆర్డర్ ఇచ్చాము. పదేళ్లు ఒక్క స్కూల్‌కయినా ఇచ్చారా మీరు? మీరు పిల్లల గురించి మాట్లాడితే ఎట్లా? తినటానికి, బయట పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఏమన్నా రేట్లు పెంచారా? మేము ఆలోచన చేశాం. మా శాసన సభ్యులందరూ చూసొచ్చి, ఆలోచన చేశారు. మా మంత్రిమండలి ఆలోచన చేసింది. 40 శాతం ఒకటేసారి డైట్ చార్జీలు పెంచాలని నిర్ణయం తీసుకుని పెంచాము. 200 శాతం కాస్మాటిక్ చార్జీలు పెంచాము. సోప్, ఆయిల్, పెరిగే ఆడపిల్లల అవసరాలు దృష్టిలో పెట్టుకుని, 200 శాతం పెంచాము కాస్మాటిక్ చార్జీలని. అలాగే standard menu declare చేశాము. మేమందరం విజిట్ చేయడమే కాదు, శాసన సభ్యులందరం విజిట్ చేయడమే కాదు, సీనియర్ ఐఎఎస్ అధికారులు కూడా కంపల్సరీగా ఈ రెసిడెన్షియల్ స్కూల్స్‌ని చెయ్యాలని, పర్యవేక్షించాలని చెప్పి, ఈ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి, కావలసిన విధంగా పెద్ద ఎత్తున ముందుకు తీసుకుని పోతా ఉంటే, ఒక స్కూల్ కట్టలేదు, ఒక డైట్ పెంచలేదు, ఒక కాస్మటిక్ చార్జీని పెంచలేదు, పదేళ్లు గాలికి వదిలేశారు. వీళ్లు ఇవ్వాళ రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి, పిల్లల గురించి మాట్లాడుతుంటే ఆవేదన కలుగుతున్నది. It is not fair. మీరు చెయ్యలేదు, వాళ్లకేమీ. మేము బాగా చేస్తున్నాం, మీరు కూడా రండి, భూమి పూజకి. మీ నియోజక వర్గాల్లో కూడా శాంక్షన్ చేస్తాం, కావాలనుకుంటే హరీష్‌రావు గారిని నా నియోజక వర్గానికి ఆహ్వానిస్తున్నాను. కావాలంటే అక్కడ భూమి పూజ కార్యక్రమం కూడా ఆయనతో చేయిస్తా.

8.50 రా. ఇటువంటి స్కూల్స్‌ను ఈ రాష్ట్రవ్యాప్తంగా అద్భుతంగా ఏర్పాటు చేస్తున్నాము. ప్రపంచంతో పోటీ పడే స్థాయిలో మన విద్యార్థులను తయారుచేస్తున్నాము. ఈ దేశం గర్వించే స్థాయిలో దేశంలోని అన్ని రాష్ట్రాలు వచ్చి చూసే విధంగా తెలంగాణ మోడల్ స్కూల్స్‌ను అభివృద్ధి చేస్తున్నందుకు మీరు దీనిని దీవించాలని, పిల్లలు బాగుపడతారని 100 శాతం వృద్ధి చేస్తామని తెలియజేస్తూ, దీనికి మీరు కూడా సహకరించాలని కోరుతున్నాను, yes let's do it.

హరీష్‌రావుగారు అడిగిన ప్రశ్నలన్నింటికీ నేను సమాధానాలు చెప్పాననే అనుకుంటూ, ఇంకా లోన్ వేవర్‌కు ఏం చేయలేదు, నియోజకవర్గాలవారీగా ఏం చేయలేదు అంటున్నారు. మహాలక్ష్మి పథకంలో ఏం చేయలేదు అంటున్నారు. వీరు ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి కూడా ఏం చేయలేదని అన్నారు. ఇతర సభ్యులు సాంబశివరావు గారు కూడా అడిగారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయానికి వస్తే దాదాపు రూ. 829.12 కోట్లు, ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్‌కి దాదాపు రూ.167.28 కోట్లను విడుదల చేయగా, వీటిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు, మిగతా విద్యార్థులకు కూడా గతంలో ఉన్న దాని కంటే ఇంకా నెంబర్‌ను పెంచి ఇవ్వాలన్న నిర్ణయాన్ని ఈ రాష్ట్రప్రభుత్వం తీసుకున్నదని తెలియజేస్తూ, ఇంకా కొన్ని చేయవలసిన వాటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా స్ట్రీమ్‌లైన్ చేస్తున్నాము. మీరు 10 సంవత్సరాలు అస్తవ్యస్థం చేసిన ఆర్థిక వ్యవస్థను మేము గాడీలో పెట్టి స్ట్రీమ్‌లైన్ చేసి

వీటన్నింటికి prioritize చేసి ఈ సంవత్సరం ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చేసే బాధ్యత నేను తీసుకుంటున్నాను. Don't worry, we will see to that, everything will be properly channelized.

అదేవిధంగా మిత్రులు అక్బరుద్దీన్‌గారు ఓల్డ్ సిటీలో కావలసిన రోడ్ల గురించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా.. ఆ రోడ్లకు సంబంధించి ఇప్పటికే ఒక మీటింగ్‌ను పెట్టుకోవడం జరిగింది. భవిష్యత్తులో ఆ ఏరియా డెవలప్‌మెంట్‌కు సంబంధించి ఇన్‌ఛార్జ్ మంత్రిగారు, ఇతర శాసన సభ్యులతో కలిసి మీటింగ్‌ను అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే ఏర్పాటు చేసి వారు అడిగిన వాటికి పరిష్కారాలు చేయడానికి..,

మిస్టర్ స్పీకర్:- పెద్దల సభలో అందరూ ఎదురుచూస్తున్నందున మీరు కంప్లీట్ చేయండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అదే విధంగా కూనంనేని సాంబశివరావుగారు చెప్పిన వాటిని నోట్ చేసుకోవడం జరిగింది. వాటన్నింటిని తప్పనిసరిగా అటెండ్ చేస్తాము. మీరు చేసిన సూచనలన్నింటినీ we are always taking it seriously Sir and we definitely ఆచరణలోకి తీసుకొని ఆచరిస్తాము. మహేశ్వర్‌రెడ్డిగారు చేసిన సూచనలు పూర్తి స్థాయిలో అమలు చేస్తామని చెబుతూ, మీకు ఇంకా అనుమానాలుంటే you are most welcome, you can further give me a representation, we will sort it out. హరీష్‌రావుగారికి వారి సభ్యులకు నేను చెప్పేదేమంటే, don't worry. ఈ గవర్నమెంట్ ప్రజల ప్రభుత్వమని, ప్రజల కోసం పనిచేస్తుందని, ప్రజల కోసమే తప్పనిసరిగా ప్రతి పైసా ఖర్చు పెడతామని, మీలాగా గాలిలో మేడలు కట్టి ప్రజలను మభ్యపెట్టమని సవినయంగా తెలియజేస్తూ ముగిస్తున్నాను.

MR. SPEAKER:- Now, the House is adjourned to meet again at 10.00 A.M. on Saturday, the 22nd March, 2025.

(The House, then adjourned at 8.55 P.M. to meet again at 10.00 A.M. on 22nd March, 2025.)

***

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."